

ఆంధ్రసచిత్రవార
పత్రిక
10-3-67



త్వరలో విడుదల!
శ్రీ స్వాతీ ఫిలిమ్స్ సమర్పించు
శ్రీ విజయ లక్ష్మి పిక్చర్స్ వారి
శివలీలలు
(ఈస్ట్మన్ కలర్)
మాటలు-పాటలు: శ్రీశ్రీ స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: A.P.నాగరాజన్
సంగీతం: K.V.మహదేవన్-T.చలపతిరావు నిర్వహణ: పింజల
నిర్మాతలు: G.S.A.సాంబశివరావు, P.L.గణపతిరావు B.A.
ఆంధ్రా: శ్రీలక్ష్మీనారాయణ పిక్చర్స్ నైజాం: ఉషా ఫిలిమ్స్ సీడెడ్: నవభారత్ ఫిలిమ్స్

ఉత్తరాలు

కథలు

"సముద్రం" కథ నిజానికి చాల బాగుంది. హాస్యరసంతో కూడిన ఈ "సముద్రాన్ని" వ్రాసిన శ్రీ ఇస్మాయిల్ గారికి నా ధన్యవాదములు.

కె. ఎమ్. శాస్త్రి (విజయవాడ)

* * *

ఈ వారం (10—2—67) పత్రిక కొంచెం ఆలస్యంగా చదవడం జరిగింది. ఇస్మాయిల్ గారి 'సముద్రం' చదివి, చిన్న స్మైయిల్ వేశాను. కథ మొత్తంలో, కథలోని సందర్భాన్ని అంత తొందరగా మర్చిపోగలమని వేననుకోను.

వై. సత్యనారాయణ (నిజామాబాదు)

* * *

ఈ వారం (17—2—67) పత్రికలో "వెచ్చని కన్నీరు" కథకు వేసిన చిత్రము క్రొత్తదనంతో ఆకర్షణీయముగా వున్నది. కాని చిత్రకారుని పేరు కనిపించలేదు. తెలియచేయగలరా!

కె. వి. పార్థసారధి (సికింద్రాబాదు)

* * *

10—2—67 సంచికలో ప్రచురించిన కథలు చాలా బాగున్నాయి. జి. వెంకట్రామారెడ్డి గారి "పిడోక్కలు" నన్ను ముగ్ధుణ్ని చేసింది. నిజంగా చెప్పాలంటే పార్వతి లాంటి హృదయము కలవారు ఈ లోకంలో చాలా తక్కువ. పార్వతి పాత్ర నన్ను ఉద్రూత [illegible]చింది. ఈ కథను ప్రచురించిన ఎడిటర్ గారికి మరియు రచయిత అయిన వెంకట్రామారెడ్డి గారికి నా హృదయపూర్వక అభినందనాలు.

యం. రంగయ్య (హైదరాబాదు)

* * *

ఈ వారం (24—2—67) 'నావిదేశ యాత్ర' ఆనందప్రంగా 'గోల్డ్ ఫింగర్' 'రామ్ శాస్త్రి' లతో 'ప్రేమ్ నగర్‌లో ఒకరోజు' గడిపి, ఆతర్వాత 'పుత్ర ఛాతం'తో మొదలయిన 'జాహ్నవి హైమవతుల' 'సత్యనారాయణ వ్రతం' దర్శించి 'గజరాజు' తో

'లోకంపోకడ'లను గురించి 'ఆపీ యిపీ' మాట్లాడి 'మెదడుకి మేత' వేశాను. 'గోవా చరిత్ర'ను మననం చేసుకుంటూ 'తొలి యవ్వన దశలో పెళ్ళిళ్ళు 'ఎందుకు?' అనే దాని మీద వచ్చిన 'ఉత్తరాల'కు సమాధానం దొరక్క 'పుస్తకాలు' తిరగేస్తూ 'చిత్రల హరి'లో మునిగిపోయాను. ఇదీ నా 'వారఫలం.'

వల్లూరి రంగరావ్ (పెద్దకొత్తపల్లి)

* * *


"వెచ్చనికన్నీరు" కథా రచయిత ఎంతో చక్కగా కలం నడిపిస్తున్నారు. వర్ణది చాలా కోప స్వభావం. తన ప్రేమని పైకి చెప్పలేక లోపదాచలేక గంభీరత గలది. కలహాంవలన ప్రేమస్థాయి పెరుగుతుంది. వాటినే ప్రణయకలహాలుఅంటారు.అందుకే "అద్వాయి తాన్నయినా అర్థం చేసుకోవచ్చు ఆడదానిని అర్థం చేసుకోలేము." ఇంత చక్కనికథ వ్రాసిన శ్రీయర్రంసెట్టి శాయిగారికి నాధన్యవాదాలు. అలాగే "మమత" కథగూడా స్త్రీలోవున్న మాతృప్రేమని తెలియ జేస్తుంది. యీ మాదిరి కథలు రచయిత తరచు వ్రాయగలరని ఆశిస్తున్నాను.

తంగెళ్ళ వెంకటసూర్యనారాయణశర్మ,
(విజయవాడ—1)

* * *

10—2—67 వ తేదీ సంచికలో ప్రచురించిన కథ "సముద్రం" చాలా అద్భుతంగా ఉంది. అటువంటి కథను ప్రచురించి పత్రిక పై మాకున్న మంచి అభిప్రాయాన్ని తొలగించి వేశారు. అటువంటి కథ రాయుడానికి రచయితకు ఎలా మనసొప్పిందో! ఇది అమెరికా కాదని, భారతదేశమని రచయితగారికి మనవి చేస్తున్నాము. ఇకమీదనైనా ఇటువంటి కథలు ప్రచురించరని ఆశిస్తున్నాము.

ప్రసాద్‌కుమార్ (బెంగుళూరు.)



మెదడుకి మేత

17—2—67 పత్రికలో మెదడుకి మేత అన్న వ్యాసంలో గోలకొండ గుర్తులని గురించి చదివాను. అవి నేను చదువుకుంటున్న రోజులు. రేపు చరిత్ర పరీక్ష. నా రూమ్‌మేట్ బట్టీ పడుతున్నాడు. అతను జ్ఞాపకం చేసుకుంటున్నది ఇలా ఉంది "వేపపుల్ల—అక్బరు—చీపురుపుల్ల—జహంగీరు — కొబ్బరిపుల్ల శివాజీ వగైరా. ఇదేం నాకు అర్థం కాలేదు. ఏమిట్రా అని అడిగాను. పరీక్షలో కాపీ చేయటానికి చిన్న చీటీల మీద పైన చెప్పిన వాళ్ల చరిత్రలు రాశాడు. ప్రతి చీటికి రకరకాల పుల్లలు అంటించాడు. అవన్ని జేబులో పెట్టుకున్నాడు. పరీక్ష హాలులో అన్ని కాయితాలు తీయడం సాధ్యంకాదు కాబట్టి తనకు కావలసిన కాయితం తీసుకోవటానికి ఈ "గోలకొండ" గుర్తుల జ్ఞాపకం చేసుకుంటున్నాడు. మొగలు సామ్రాజ్యం రాజులను గుర్తు పెట్టుకోవటానికి "బహాఅజషా" అన్న పదం జ్ఞాపకం పెట్టుకోమని మా మాస్టారు చెప్పారు. బాబరు, హుమాయూన్, అక్బరు, జహంగీరు, షాజహాన్ ప్రతి రాజు పేరు యొక్క మొదటి అక్షరంతో తయారు చేయబడ్డది.

దీన్ని మానసిక శాస్త్రంలో "ప్రిన్సిపల్ ఆఫ్ అసోసియేషన్" అంటారు. తెలుపు చూస్తే—నలుపు మెత్తది చూస్తే— గట్టిది జ్ఞాపకం వస్తాయి. మనవాళ్ళు బజారుకు వెళ్ళేటప్పుడు ఏదైనా వస్తువు కొనుక్కురావటానికి అది జ్ఞాపకం ఉంచటానికి కొంగుకు కాని జేబు రుమాలుకుగాని చిన్న ముడి వేసుకుంటారు. ఆ ముడి చూడగానే జ్ఞాపకం వస్తుంది.

అయితే వ్యాసంలో చెప్పినట్లు ఇది మనకు ఎంత వరకు ఉపయోగకరం అన్న విషయం చూడాలి. ఏదో అష్టావధానాలు చేసుకునే వాళ్ళకు లేక ప్రత్యేక విద్య ప్రదర్శించుకునేందుకు తప్ప నిత్యజీవితంలో అంత ఉపయోగకరంగా ఉండదు. చిన్న చిన్న విషయాలు జ్ఞాపకం ఉంచుకోవటానికి ఈ ప్రిన్సిపల్ ఆఫ్ అసోసియేషన్ ఉపయోగపడుతుంది. అంటే అది పూర్తిగా నిరుపయోగం అయిందని కాదు నా ఉద్దేశం. జ్ఞాపకశక్తికి సహాయంగా ఉండే ఒక ఉపకరణం మాత్రమే అని నా ఉద్దేశం.

కె. రామారావు ఎమ్. యిడి. (హైదరాబాదు)

కార్టూన్లు


కార్టూన్లు పూవుకు, తావి వంటివి. పత్రికకును ఈ కార్టూన్లు ఎంతో వన్నెను చేకూరుస్తున్నాయనటంలో ఏమీ సందేహంలేదు. పుష్కలంగా కార్టూన్లను వేస్తున్నందుకు మీకునా అభివందనములు.

24—2—67 సంచికలోని కార్టూన్లన్నీ బాగున్నాయి. 29వ పేజీలోని "జయదేవ్" గారి చిత్రం చాల నవ్వు గొల్పింది. చిత్రకారునికి నా అభివందనలు.

కాండ్రేగుల వెంకటనాగేశ్వరరావు,
(అనకాపల్లి)

వ్యాసాలు

జమునారమణారావు గారి "నా విదేశయాత్ర" పత్రికకు ఒక ఆకర్షణగా ఉంది. వారుచూపినపద్ధ


త్వరలో
వస్తూంది!
శరత్ బాబు
అమూల్యకథకు
నూతన రూపకల్పన.
Vasu Movies
ప్రత్యగాత్మ
సమర్పించు
వాసు మూవీస్ వారి
మా వదిన
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
ప్రత్యగాత్మ
నిర్మాతలు
బాబూరావు
ప్రసాద్
సంగీతం
అశ్వత్థామ
కెమెరా
యం.కె.రాజు
పూర్ణా రిలీజ్

జాజు జాజిపువ్వుల్లోని మొక్కలకు చెందిన 'పారి, పారి ట్యాంక్స్'.

కుమారి నిర్మలామోహన్
(మద్రాసు—24)

వైజ్ఞానిక గాధావళి

'సర్పగంధి 'సర్పిల' అని పిలువబడే మొక్కపేరే తెగ అది యెవరన్నారు డాక్టరుగారూ?' అని అడుగుతూ, 'హేమాద్రి'గారు 'బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా'కు చెందినవారు, 'అది నిటారుగా రెండు అడుగుల యెత్తువరకూ పెరుగుతుంది.'' అని వ్రాశారు.

ఈవిర్ధ్వష్ట వర్ణనకు మాత్రు కృతజ్ఞత. దీనిని మొదట 1949 అక్టోబరులో 'ది బ్రిటిష్ హార్ట్ జర్నల్'లో

Statement about ownership and other particulars about newspaper

ANDHRA SACHITRA VARAPATRIKA

1. Place of Publication . Madras
2. Periodicity of its publication : Every Friday
3. Printer's Name : Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address: 6&7, Thambu Chetty Street, Madras-1.
4. Publisher's Name : Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address : (As above)
5. Editor's Name: Sri S. Sambhu Prasad
   Nationality Indian
   Address: 29, Chamier's Road, Madras-28'
6. Names and addresses of individuals who own the newspaper and partners or share-holders holding more than one percent of the total capital.

NAMES	ADDRESSES
1. Mr. S. Sambhu Prasad	29, Chamier's Road, Madras-28.
2. Mrs. S. Kamakshamma	Do
3. Mr. S. Nageswara Rao	Do
4. Mr. S. Radhakrishna	6 & 7, Thambu Chetty Street, Madras-1.

I, S. Radhakrishna, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

S. RADHAKRISHNA,
Signature of Publisher.

1-3-67

ఉత్తరాలు

ప్రచురించిన రుమ్మింజాల్ వకీల్ గారి (ఆ)వ్యాసాప్పే ఎత్తివ్రాసిన ఒకపుస్తకములో "large climbing or twining herb" అని చదివి, 'climbing' అన్నమాటకు "ప్రాకే" గదా అని తరువాత 'తీగ' సామాన్యానుభవము తోంచి ఇచ్చాను. తరువాత ఆ గాధలో వేరూ, బిళ్లలూ ముందు గుణాలూ మాత్రమే రాశాను.! నాకు బొమ్మ లభ్యపడలేదు. — డాక్టర్:

'ఎప్పుడూ అందంగా కనిపించాలి'

'ఎప్పుడూ అందంగా కనిపించాలి' అనే శీర్షికను ప్రవేశపెట్టినందుకు మీకెప్పుడూ అభినందనీయులే! కాని, శ్రీమతి విద్యా కనకతంగం గారి వ్యాసాల వలన స్త్రీలు ఎప్పుడూ 'అందంగా' కనిపించి పురుషుల హృదయాలను దోచుకోగలరు; మరి మా పురుషుల మాటేమిటి? కాలేజీ విద్యార్థులమైన మేము మా హృదయాలను అన్యాయముగా శ్రీమతి విద్యాగారి పుణ్యమా అంటూ స్త్రీలు దొంగిలించుకుపోతుంటే చూస్తూ వూరుకోవలసినదేనా? వారి హృదయాలను కూడా, మా అందంతో, శ్రీమతి విద్యాలాంటి వాళ్ల సహాయముతో 'ఎప్పుడూ అందంగా' కనిపించి కాజేయడానికి దారిలేదా?

కె. ఎ. నాయుడు,
(తిరుపతి)

సీరియల్

ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రిక 17—2—67 సంచికలో ప్రారంభించబడిన సీరియల్ "జాహ్నవి హైమవతులు" ప్రారంభదశలోనే అత్యుత్తమంగా నున్నది. కాని "ఆనందారామం" గారు ఒక చిన్న పొరపాటు కావించినారు. అదేమన, హైమవతిని గురించి వ్రాస్తూ "......ఆరోజుల్లో వెలమల కుటుంబాల్లో స్త్రీలు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లేవారు కారు. పురాణ కాలక్షేపాల్లోవాళ్ళకు ప్రధానమైన చదువు......''అని వివరించినారు. కాని తరువాత మరియొక సందర్భమున హైమవతి తల్లియగు సీతమ్మగారిచే యీమాటలనిపించినారు "ఎబార్షన్కు ప్రయత్నించాను కాని......''

పురాణ కాలక్షేపాలద్వారా విజ్ఞాన సముపార్జన గావించేటి స్త్రీ ఆంగ్లపదమైన "ఎబార్షన్" వాడుట సముచితముగా లేదు. యిక ముందైనా "ఆనందరామం'గారు యిట్టి పొరపాట్లు దొర్లకుండా చూస్తారని ఆశిస్తాను.

అకుల వెంకటేశ్వర్లు
(గుంటూరు)



మ్యాధిల్లీ లేఖ

మేము ఆంధ్ర సచిత్రవారపత్రికను చాలాకాలంగా చదువుతున్నాము. ముఖ్యంగా పత్రిక కొనగానే శ్రీ కృష్ణగారి 'మ్యాఢిల్లీలేఖ' చదువుతుంటాము. ఈ వారం 17—2—67 పత్రికలో ఉత్తరాల శీర్షికలో మ్యాఢిల్లీలేఖను విమర్శిస్తూ శ్రీ పి. దక్షిణామూర్తిగారు అసాల్వరంనుండి వ్రాసారు. ఆయన శ్రీకృష్ణ గారి మ్యాఢిల్లీలేఖలను తప్పుగా అర్థం చేసుకున్నారనుకుంటాము. (క్షమించాలి. నా అభిప్రాయం మాత్రమే!)

గోవధ నిషేధం గురించి శ్రీ కృష్ణగారు చక్కగానే విమర్శించారు. ఇంతకుక్రితం పత్రికలో శ్రీకృష్ణగారు విమర్శించినట్లు, 'అమ్మ పెట్టా పెట్టదు అడుక్కు తిన్నా తినివ్వదు' న్నట్లు గాతసవాళ్ళగోవు తగిన విధంగా సంరక్షించలేక వాళ్ళ స్వార్థం చూసుకుంటారేతప్ప ఈ గోవు విషయమై సరియైన జాగ్రత్తలు తీసుకోనప్పుడు— యిట్లాంటి ఆందోళనలు శుద్ధ దండగేననిపిస్తుంది.

శ్రీకృష్ణగారు పేర్కొన్నట్లుగ హైందవుల ముఖ్య సిద్ధాంతం "జీవహింస చేయరాదు" అట్లాంటప్పుడు ఒక్క గోవధ నిషేధించాలి అని జైనులు, క్రిష్టు పరిస్థితులతో పట్టుపట్టి నిరాహారదీక్షను బూనడం ప్రభుత్వాన్ని యింకా యిరకాటంలో పెట్టడమే స్పష్టంగా కనబడుతుంది. ఒక్క జైనమతస్థులే కాదు మిగతా ప్రజలు కూడా యిట్లాంటి పరిస్థితుల్లో ఆందోళనలు లేవదీయడం సరియైన పద్ధతికాదు.

శ్రీ కృష్ణగారి మ్యాఢిల్లీలేఖవలన దేశం ప్రస్తుతం ఏ పరిస్థితుల్లో ఉందో చక్కగా విదితమవుతుంది. ఆయన నిష్పక్షపాతంగా అందరిని విమర్శించుతున్నారు. ఇట్లాంటి విలువైన విషయాలను ఆంధ్ర సచిత్ర వారపత్రిద్వారా పాఠకులకు అందిస్తున్న శ్రీ కృష్ణగారికి అభినందనములు.

చెంబూరి లక్ష్మణరావు (భువనేశ్వర్)

* * *

శ్రీ కృష్ణగారు వ్రాసిన మహమ్మదీయులు— అన్మదాదులు! అను శీర్షిక మ్యాఢిల్లీలేఖలో ప్రచురించారు. అది చూచిన తరువాత ఈ ఉత్తరము వ్రాయాలనిపించింది. మీరు మహమ్మదీయుల నలా తోసి పారేస్తుంటే చూడలేక పోయాను. భారతదేశంలో తెలుగు స్టూడెంట్సు ఎలాగున్నారో, ఉర్దూ చదివేవాళ్ళు కూడ అలాగే ఉన్నారు. స్కూళ్ళలో ఉర్దూ వుండడము లేదు. కనుక ఉర్దూ స్టూడెంట్సుకి ఎంత యిబ్బంది కలుగుతుందో ఎలా తెలుస్తుంది. మహమ్మదీయులకు నలుగురిని వివాహం చేసుకునే అధికారముంది. చేసుకుంటున్నారుకూడా. శ్రీ కృష్ణుడే ఎనిమిది మందిని వివాహం చేసుకుంటే తక్కినవారు చేసుకుంటే తప్పేముంది? హిందువులలోకూడా చేసుకుంటున్నారు. అది యుగాక మొదటి భార్యకు విడాకు లివ్వకుండా రెండవ భార్యను పెళ్ళి చేసుకుంటే శ్రీ కృష్ణ జన్మస్థానంలో వేస్తారని వ్రాశారు. అలా ఎక్కడా జరగడములేదు. ఏగిని కారణము లేకుండగానే ఇందిరాగాంధి మహమ్మదీయుల నియమాల్ని సంరక్షిస్తామని ఎలా చెప్తారు?

రెహానా (ఆకివీడు)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 10—3—'67
పరాభవనామ సం॥ మాఘ శుద్ధ చతుర్దశి
సంపుటము : 59 సంచిక : 26

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1

చందా వివరాలు : 10-2-1967 మొదలు

భారతదేశం

పోస్టుద్వారా

సంవత్సర చందా	22.40
6 మాసముల చందా	11 20
3 మాసముల చందా	5.60
విడిప్రతి	0.40

ఇతరదేశాలకు
ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	42.00
అర్ధసంవత్సర చందా	21.00

విషయానుక్రమణిక



రాజధానిలో కాంగ్రెసు పరాజయం-
పరాజయం వెనుక రాజకీయాలు!

ఢిల్లీలో జరిగిన సాధారణ ఎన్నికలు కాంగ్రెసు పతనావస్థకు ఒక ఉదాహరణ. మొత్తం ఏడు లోక్‌సభ స్థానాలలోను ఆరుస్థానాలు జనసంఘానికి లభించాయి. అంతే కాకుండా, లాలా గుల్జారీలాల్ నందా 'పెంపుడు బిడ్డ'లాంటి ఢిల్లీ 'మెట్రొపాలిటన్ కౌన్సిల్'ను కూడా జనసంఘం పూర్తి మెజారిటీతో ఆక్రమించేసుకుంది. లాలా గుల్జారీలాల్ నందాగారి ప్రియాతి ప్రియమైన 'మెట్రొపాలిటన్ కౌన్సిల్'ను జనసంఘం ఆక్రమించింది అంటే, కేంద్ర ప్రభుత్వాన్ని ముక్కుతో పొడిచినట్లయింది.

భారత రాజధానిలో వేర్వేరు పార్టీలు పరిపాలన సాగించేటప్పుడు ఎదురయ్యే ప్రమాదాల్ని, సర్దార్ పటేల్, పండిట్ గోవిందవల్లభ్ పంత్ గార్లు ధయులా రూపి చూపి ఉన్నారు. తమ పూర్వీకుల నుంచి తెలుసు సంగతుల్ని ఎంచుకున్నారు లాలా గుల్జారీలాల్ నందా. ఒకరి తెలివితేటల్ని తేరువు దానవి ప్రయోగించినప్పుడు నాశనమైపోతామనే ఒక నమ్మకం నిర్ధారించుకున్నారాయన. ఆయన ఒక్కరే మహా తెలివైనవారు, మిగతావాళ్లంతా బడుద్ధాయిలనా అనే మరో గట్టి నమ్మకం ఆయనకుంది.

ఢిల్లీలో ఎన్నికలు, శ్రీమతి ఇందిరా గాంధీకి తీరని ఆశాభంగం కలిగించాయి. శ్రీమతి గాంధీ శ్రీ మెహర్‌చంద్ ఖన్నాను సమర్థించి ఎలాగో కష్టపడి నిలబెట్టారు. అయినప్పటికీ ముదిలపడి పోయారు. శ్రీయుత ఇందర్ గుజ్రాల్ గారున్నారు, ఆయన కావలసినంత అప్రతిష్ఠ మోసుకొచ్చారు. వీరిద్దరూ కలిసి చౌధరీ బ్రహ్మప్రకాశ్‌గారి నాయకత్వాన్ని ధ్వంసంచేసి వూరుకున్నారు.

బ్రహ్మప్రకాశ్ అధినేతృత్వం వహించిన కాంగ్రెసు వర్గం ఒకటుంటే, కాంగ్రెసులోనే మళ్ళీ— మెహర్‌చంద్ ఖన్నా, లాలా శ్యామ్‌నాథ్ గార్లు నాయకత్వం వహించిన మరో భిన్నవర్గముంది. వీరిద్దరూ శ్రీమతి గాంధీ మంత్రివర్గ సభ్యులే! ముఠాతత్వము, పరస్పర వినాశకరమైన అంతర్యుద్ధాలు, కాంగ్రెసు ఓటములకు కారణమైనాయి. ఖన్నా, శ్యామ్‌నాథ్ గార్ల చొరవవల్లనే ఢిల్లీ కాంగ్రెసు ఇంత అధ్వాన్నంగా తయారయిందన్నా తప్పులేదు. భిన్నవర్గాలు ఎప్పుడు లేవాయి? అంగీకారం కుదరని దెక్కడ? అనే ప్రశ్నలకుసమాధానం సులువుగానే దొరుకుతుంది. లాలా గుల్జారీలాల్ నందా కొంతమందిని పోగేసి, 'వీరు కాంగ్రెసు పార్టీ పునాదిరాళ్లు' అన్నారు. ఆ పప్పులు మనదగ్గరేం ఉడకవు, అన్నారు శ్రీ బ్రహ్మప్రకాశ్. ఈ గ్రూపు వుంది చూశారూ, ఇది ఇష్టారాజ్యంగా ధారాదత్తం చేసుకున్నట్లుగా అధికారం చెలాయించాలని చూసింది. మరి లాలా గుల్జారీలాల్ నందా వూరుకుంటారా? కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నియంతృత్వానికి సహిస్తుందా? లేదు. అందరూ ఒక్కుమ్మడిగా మోజుపడి అలా కుదరదంటే కుదరదు అన్నారు. రాజాగారు తలుచుకుంటే ఏం జరక్కుండా వుంటుంది గనక? శ్రీయుతులు 'ఖన్నా—శ్యామ్‌నాథ్ అండ్ కంపెనీ' వారిని ఎలాగైతేనేం, గెలవడం జరిగింది. వారేయే మార్గాల్ని అవలంబించారో,— ఆ మార్గాల పటిష్ఠత ఎంతవరకువుందో, వారిని సమర్థించిన వారి బలం ఎంతటిదో, ఖన్నా— శ్యామ్‌నాథ్ అండ్ కంపెనీ దివాలా తీసినప్పుడు అందరికీ తెలిసిపోయింది! ఇది, ఢిల్లీ ప్రజలు కాంగ్రెసు పరువు ప్రతిష్ఠల్ని గంగలో కలిపారని, అంతవరకు సరిపెట్టుకుంటే కాదు! మెహర్‌చంద్ ఖన్నా, శ్యామ్‌నాథ్ గార్లు ఎవరైతే నాయకత్వానికి రావాలని వాంఛిస్తున్నారో, వారి పరువు కూడా తీసేశారు ఢిల్లీ ప్రజలు. అంతే కాదు, కాంగ్రెసు ఢిల్లీ పరిపాలించాలనే తలంపునే మట్టుపెట్టేశారు. ఇంతకంటే అవమానం ఏముంది?

ఢిల్లీలో కాంగ్రెసు ఈ విధంగా చెరిగిపోడానికి రెండు కారణాలున్నాయి. మొదటి కారణం— కాంగ్రెసు అంటే అయిష్టత. జనసంఘం ఉద్దేశాల చేత, ఆదర్శాలచేత, ఆకర్షింపబడి ప్రజలు జనసంఘానికి వోటు వేశారనుకుంటే అది సరికాదు. కాంగ్రెసును అసహ్యించుకొంటున్న కారణంచేత జనసంఘానికి వోటు వేశారు. మార్పు కావాలని



ఈనెల 26న మద్రాసు లింక్‌ఫూట్‌లో జరిగిన బ్రహ్మాండమైన సభలో వేదికమీదవున్న అఖిలపక్ష సమైక్యసంఘం నాయకులు. ఎడమనుంచి శ్రీయుతులు శివజ్ఞానగ్రామణి, మహమ్మద్ ఇస్మాయిల్, అణ్ణాదురై, రాజాజీ.

కోరుకున్నారు ప్రజలు. వీళ్ళకళ్ళు దృష్టిలో పెట్టుకొని, తమ తమ సేవకులకు ప్రభుత్వం కొన్ని అవకాశాల్ని కల్పించింది. ఎన్నో ఆశల్ని చూపింది. ఇంత చేసినా ప్రభుత్వ సేవలో ఉంటున్నవారు, ముఖ్యంగా మధ్య తరగతి గుమస్తాలందరూ కట్టుగా తమ తమ వోట్లన్నిటినీ కాంగ్రెసు వ్యతిరేక పక్షాలకే ఇచ్చారు!

కాంగ్రెసు చేస్తున్న సమగ్ర ప్రచారం దృష్ట్యా అది చేస్తున్న ప్రయోగాందృష్ట్యా, ప్రజలు స్థైర్యాన్ని వదిపోతున్నారు. పండిత పీతాంబరపంత్‌గారు అధిష్టించిన ప్రణాళికా సంఘంయొక్క కుశాగ్రబుద్ధి శాఖ, నిరంతరంగా చెమటోడ్చి పని చేస్తోంది పాపం! ఘనమైన, అతిఘనమైన, మహాఘనమైన ప్రణాళికల్ని తయారు చేయడానికి అవసోపాలు పడిపోతోంది. శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు, సాహసం లేకుండా అభివృద్ధి లేదు, అభ్యుదయ మంటకంటే ఉండదు, అని. ఆమె అనలంటే ఏమిటో ఎప్పుడన్నా ఎరుగుదురా అని? శ్రీమతి గాంధి చెప్పిన సాహసమంటే ఏమిటి? సాధారణ పౌరుడు, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజ, మరింత మరింతగా కష్టాల్ని భరించాలని కదూ!

ఢిల్లీలో కాంగ్రెసు పతనానికి రెండవకారణం అధికారంకోసం పీకులాట. శ్రీ క్రిష్ణనాయర్‌తో సహా, ఎంతో మంది అనుభవమున్న కాంగ్రెసు నాయకులు పార్టీని విడిపెట్టి ఇండిపెండెంట్లుగా నిలబడ్డారు. కాంగ్రెసుతో వున్న రెండువర్గాలూ ఒకదానితో ఒకటి కొట్లాడుకొంటున్నాయి, వ్యతిరేక ప్రచారాలు చేసుకుంటున్నాయి. ఉదాహరణకు కావాలంటే, క్రిష్ణనాయర్‌కు ఖన్నా— శ్యామ్‌నాథ్ వర్గంవారి బలం ఉంది!

గర్వంతో పైకేగని క్రిందికి చూడని శ్యామ్‌నాథ్, ఖన్నాలు సరాసరి వెళ్ళి గోతిలో పడ్డారు. వారి గర్వమే వారి పతనానికి కారణమయింది. గర్వభంగమూ అయింది. వీరి పుట్టుపూర్వోత్తరాలు ఒకసారి పరిశీలిద్దాం: లాలా శ్యామ్‌నాథ్, ఢిల్లీలోని ఒక ఉన్నత వంశానికి చెందినవాడు, మంచి లాయరు. ఆయన, ఢిల్లీ మునిసిపల్ కమిటీకి అసిస్టెంట్ సెక్రటరీ అవాలని ఉవ్విళ్ళూరి పరాజయం పొందారు. ఆయన పెళ్ళి కూడా ఒక పెద్ద సంపన్న కుటుంబంలోనే అయింది. పూర్వ చరిత్ర గొప్పదే, ఢిల్లీకి నాలుగు సంవత్సరాలు మేయర్‌గా వెలుగొందారు, అయిదు సంవత్సరాల డిప్యూటీ మంత్రి భోగం. 1962 ఎన్నికల్లో ఆయన ముఖ్యంగా ముస్లింల వోట్లబలంతో లోకసభలో స్థానం సంపాదించుకున్నారు. ఆయన గాని, ఖన్నా గాని, వారి వారి నియోజకవర్గాల్ని మళ్ళీ తిరిగి చూస్తే ఒట్టు! నిజం చెప్పాలంటే, వారి గర్వాంధకారంలో వారిని ఎన్నుకున్న ప్రజ అసలు కనిపించలేదు. ప్రజ గొర్రెల మందేమీ కాదుగా, కొమ్ములు విరగ్గొట్టి కూర్చోబెట్టారు!

మనం, ఇదివరకు ఇందర్ గుజ్రాల్ అనే మహానుభావుడి పేరు స్మరించుకున్నాం. ఆయనగారు ఒక పంజాబీ వ్యాపారి. ఆయన శ్రీమతి ఇందిరాగాంధి స్నేహ సౌభాగ్యాల నీడలో చల్లగా హాయి ననుభవిస్తున్నారు. ఇది శ్రీమతి గాంధి రాజ్యసభకు ఎన్నికైన తర్వాత విషయం. శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రధాన మంత్రిగా ఉండగా శ్రీ గుజ్రాల్, శ్రీ మోహన్‌చంద్‌ఖన్నా పరివారంలో ఒకరుగా వుండేవారు. శ్రీమతి గాంధి అధిపత్యం స్వీకరించగానే పొత్తలు ఫిరాయింప బడ్డాయి. శ్రీయుత ఖన్నాగారు శ్రీ ఇందర్ గుజ్రాల్ పరివారంలోకి మారిపోయారు! శ్రీ కామరాజుతో శ్రీమతి గాంధి తగూ పెంచుకోడానికి కారణం శ్రీ ఇందర్ గుజ్రాల్. శ్రీ బ్రహ్మప్రకాశ్‌గారి 'మొఘల్‌షాహి' వంటి ఏక నాయక పాలనను తీవ్రంగా ఖండిస్తున్నానంటూ ఆమె బల్లగుద్ది చెప్పారు. ఈ ఎన్నికలు 'మొఘల్ షాహి'నే కాకుండా 'గుజ్రాల్ షాహి'ని కూడా పడగొట్టి మూరుకున్నాయి. తీగ లాగితే డొంకంతా కదిలింది. డొంకలో ముళ్ళన్నీ కాంగ్రెసును గుచ్చుకున్నాయి! ఈ హోరాహోరీ పోరాటంలో నష్టం ఎవరిది? శ్రీమతి గాంధిని తిరిగి ప్రధాన మంత్రిగా ఎంచవలసిన్నూ ఢిల్లీనుంచి వచ్చే ఆరు వోట్లూ నష్టపోయాయి!

మంగళూర్ పోర్టు

ప్రస్తుతం, మంగళూర్ పోర్టును అభివృద్ధి పరచాలంటే ప్రపంచ బ్యాంకునుంచి అప్పు పుట్టాలని, లేకపోతే అంతగా అవకాశం ఉండదని ప్రభుత్వము చెబుతోంది. హాల్దియా పోర్టు కెలాగైతే ఒక రిపోర్టును తయారుచేశారో, అలానే మంగళూర్ పోర్టుకు కూడా ఒక రిపోర్టును శ్రీ యస్. జె. కాంత్ తయారు చేశారు. స్వదేశీ తయారీలతోను, కొంత విదేశీమారక ద్రవ్యంతోను దీని అభివృద్ధిని ఆలోచించవచ్చును, అన్నారు. ఇప్పటి మంగుళూర్ పోర్టు ప్రాజెక్టు రిపోర్టు పూర్తిగా ప్రపంచబ్యాంకుమీద ఆధారపడి వుంది. ప్రపంచ బ్యాంకునుంచి తీసుకున్న అప్పుద్వారా కొన్ని లాభాలు ఉన్నాయి. విదేశీమారక ద్రవ్యం విరివిగా లభిస్తుంది గనక ప్రాజెక్టు పని కుంటుపడానికి అవకాశం వుండదు. ప్రాజెక్టుకు సంబంధించిన 85 శాతం అవసరాలు విదేశాలనుంచే తీర్చుకోవలసి వుంటుంది. 15 శాతానికంటే స్వదేశీ ఉత్పత్తి ఆదుకోలేదు. అందుచేత ప్రభుత్వం ఇరుకున పడింది. భారత తయారీలు మార్కెట్టులో నిలవాలంటే, పెట్టుబడి మీద $2\frac{1}{2}$ శాతం రక్షణ సుంకం చాలదు, అని అభిప్రాయపడుతున్నారు.

ప్రపంచబ్యాంకు పరిస్థితి అందరికీ తెలిసిందే. భారతదేశానికి ప్రత్యేకించే అవకాశాలు అది కల్పించలేదు. కాగా, అందులో సభ్యత్వం పొందిన దేశాలన్నీ, అప్పుతీసుకున్న దానికి సరిపడిన స్వదేశీ తయారీలను ఎగుమతి చేయడానికి మాత్రమే ఎక్కువ మొగ్గు చూపిస్తాయి. ప్రపంచ బ్యాంకు కూడా ఒక ప్రాజెక్టుకు సహాయం చేసేముందు, తన ఆదాయాన్ని లెక్కజూసుకుని, బాకీ తీర్చే పద్ధతిని దృష్టిలో ఉంచుకుని, అప్పుడు సహాయం చేయడానికి ముందుకొస్తుంది. బొకారో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టుబడి అధికంగా పెరిగి పోడానికి కారణం స్వదేశీ తయారీల ధర ఎక్కువవడమే.

ఇప్పుడున్న ఇనుము ఎగుమతి అవకాశాలను దృష్టిలో వుంచుకున్నట్లయితే మంగుళూరు రేవొర్టును ఎంత తొందరగా అభివృద్ధి చేస్తే అంత మంచిది. ఒకవైపు హాల్దియా ప్రాజెక్టుకు భారీగా వెచ్చిస్తూ, మంగుళూర్ ప్రాజెక్టును విస్తృతి పరచటానికి సరిపడిన విదేశీ మారకద్రవ్యంలేదు, అంటోంది ప్రభుత్వము. త్వరలో సానుకూలమౌతుందని ఆశిద్దాం.

లోకం పోకడ

—ప్రస్తుతం అంచనాలనిబట్టి పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసు పార్టీ విజయం పొందుతుందని నిస్సందేహంగా చెప్పొచ్చు. ఏదో అద్భుతమే దీనిని మార్చగలదు.

వీకెండ్ రివ్యూ (18.2.67).

* * *

—ఆయన (కామరాజు) తమ సీటుని తిరిగి, 15000 కి తగ్గని పెద్ద మెజారిటీతో, గెల్చుకుంటారు.

లింక్ (19.2.67)

* * *

—మోహన్ గెలిచారు!

బ్లిట్జ్ పత్రిక శీర్షిక (18.2.67)

* * *

—రాజకోట్ ఎన్నిక ఫలితం చెప్పటం కష్టం కాని మసాని గెలుపు అవకాశాలు తక్కువ.

లింక్ (19.2.67)

* * *

—నెలముందు ఈశాన్య బొంబాయి నియోజకవర్గంలో ఎన్నిక ప్రచారం మొదలయినప్పుడు చాలామంది కాంగ్రెసు అభ్యర్థి జార్జి ఫెర్నాండెజ్‌పైన తేలిగ్గా గెలుస్తారని అనుకున్నారు. నేడు ఎంతో సాహసికూడా అలా అనలేడు!

ఆర్గనయిజర్ (19.2.67)

* * *

—లోకసభ ఎన్నికలలో ఢిల్లీ ప్ర. కాం. క. అధ్యక్షుడు బ్రహ్మప్రకాష్ (ఔటర్ ఢిల్లీ) మోహన్‌చంద్‌ఖన్నా ([illegible]) శ్యామ్‌నాథ్ (చాందినీచౌక్)లకి ఏవిధమయిన కష్టమూ ఉండదని ఎదురుచూడబడుతున్నది.

లింక్ (19.2.67.)

* * *

—ఢిల్లీ కాంగ్రెసు జనసంఘ్‌ని ఓడిస్తుంది.

బ్లిట్జ్‌లో పత్రిక శీర్షిక (18.2.67)

* * *

—1967 లో శ్రీ ఎస్. కె. పాటిల్‌కి నక్షత్రాలు అద్భుతమయిన బహుమానం యిస్తాయని చెప్పవచ్చు.

'కరంట్' పత్రిక వారఫలాల శీర్షికలో అబంతో జెయిన్.

* * *

—అంటే కాంగ్రెసుకి (మద్రాసు) అసెంబ్లీలోని 234 సీట్లలో 124 మాత్రమే వస్తాయన్న మాట.

స్టేట్స్‌మన్ (15—2—67.)

* * *

—డా. హరేకృష్ణ మహతాబ్ గురించి ప్రస్తావిస్తూ, "ఆయన వోడిపోతారు" అన్నారు బిజూపట్నాయక్.

—యు.ఎన్.అయి ఇంటర్వ్యూ (17.1.67)



బాండ్ ఉద్దేశించినట్లు ఆ అమ్మాయి తోవు కొట్టింది. ఇక ఏదో జరుగుతుంది.
'వీలైనంత నిదానంగా పోతాను......'

'గట్టిగా బ్రేక్ వేయాలి......'

క్రాష్.......!



స్పోర్ట్స్ కారు నడుపుతున్న వ్యక్తివైపు ఒప్పుకుంటున్నట్లుగా చూశాడు బాండ్. కళ్లజోడు తీసేసరికి ఆమె ఎంతో అందంగా కనిపించింది......

'డామ్ ఫూల్! ఏమనుకున్నావ్......?'


'భలే! గూబ గుయ్యుమంది......'



బాండ్ గోల్డ్ ఫింగర్‌ని వెంబడించాలనుకున్నాడు. ఆస్పోర్ట్స్ కారుని కదలకుండాచేసి మంచిపనిచేశాడు...
'నే నెంతగానో చింతిస్తున్నాను. ఇదిగో ఈ వెయ్యి ఫ్రాంక్‌లను తీసుకోండి—మీకు జరిగిన నష్టానికి సరిపోతాయి......'

'మళ్లీ మీరు కార్లో ప్రయాణం చేస్తే—చూడాలనుంది, కానీ ఈ రాత్రికే నే నొకర్ని కలుసుకోవాలి......'
'అక్కర్లేదు!'

'నాక్కూడా జెనీవాలో పనుంది. తప్పకుండా వెళ్లాలి...రెండు గంటల్లో మీరు నన్నక్కడికి చేర్చగలరు. ఏమంటారు? ప్లీజ్.......?'



బాండ్ సందేహించాడు. తనతోబాటు ఆ అమ్మాయిని జెనీవా తీసికెళ్తే ఇంకా గోల్డ్‌ఫింగర్ వెంబడే ఉంటాడు........


'సరే! మిమ్మల్ని అక్కడికి తీసికెళ్లటం నాకూ సంతోషమే!'

'ఇదుగో డబ్బు. నే వొచ్చేంతలోగా ఓ పిక్నిక్ లంచ్ ఏర్పాటు చెయ్........'

'థాంక్స్......'

'వాళ్లకి మీ పేరు ఏమని చెప్పాలి......?'

'సోమ్స్. మిస్ టిల్లీ సోమ్స్ అని చెప్పండి. జెనీవాలోని బర్గ్వెస్‌లో నన్ను కలుసుకోమని చెప్పండి...'



పదిహేను నిమిషాలతర్వాత వాళ్లు బయల్దేరారు. బాండ్ గోల్డ్ ఫింగర్‌ని వెంబడించాడు, కాని ఈ టిల్లీ సోమ్స్ ఎవర్ని వెంబడించినట్లు...?

'నా దగ్గర కొంత సాసేజి, రొట్టె, కొద్దిగా మాకాన్ ఉన్నాయి భోజనానికి......'


'బాగుంది'

'ఎంతకాలం ఈ ప్రాంతాల్లో ఉంటారు?'

'తెలీదు. డివోన్‌లో స్విస్ విమెన్స్ కోసం ఏర్పాటు చేసిన గోల్ఫ్ నేను ఆడుతున్నాను. మీరెంత కాలం ఉంటారు?'

ఆమె ఏదో దాస్తూవుందని బాండ్ గ్రహించాడు. అయితే ఎందుకని?

'నా పని అవటాన్ని బట్టి...'



స్విస్ సరిహద్దు వద్దకి వస్తూండగా హోమర్ ధ్వని విపరీతంగా వినిపించడం మొదలైంది. బాండ్‌కి ఆదుర్దా ఎక్కువైంది......

'తేలిగ్గా తీసుకోడం మంచిది. కస్టమ్స్‌లో గోల్డ్‌ఫింగర్‌ని పట్టుకోడం మంచిదికాదు!'

'ఏమిటా మోత......?'

'మాగ్నెటో చెడిపోయింది. రాత్రికి సరిచేయాలి.'

ఆమె తృప్తిపడినట్లు కన్పించింది. బాండ్ వూపిరి పీల్చుకున్నాడు. సరిహద్దులో గోల్డ్ ఫింగర్ ఆచూకీ ఏమీ కన్పించలేదు.


(ఇంకా ఉంది)

ఎన్నికలు

రాష్ట్రాలు

ద్రావిడ మున్నేట్ర కజగం

1967 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో అందరినీ ఆశ్చర్య చకితులని చేసిన పెద్ద విశేషం ఒకటే—మద్రాసురాష్ట్రంలో (అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ్ రాష్ట్రంలో) ద్రావిడ మున్నేట్రకజగం సాధించిన అఖండవిజయం. ఈ పార్టీ మద్రాసు శాసనసభలో స్పష్టమైన మెజారిటీని గెలుచుకోవటమే కాక (234లో 138) లోక్‌సభ




శ్రీనివాసన్ : విద్యార్థి నాయకుడు...

సీట్ల పోటీలో 100కి 100 విజయం సంపాదించుకుంది (25 పోటీచేసి 25 గెలిచింది)!

ద్రా. ము. క. నాయకుడు లోక్‌సభకి ఎన్నిక అయ్యారు (కాని త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కావటానికి తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు వార్తలు వెలువడ్డాయి.)

ఇంత పెద్ద పరాజయాన్ని పొందిన కాంగ్రెసు పార్టీ భవిష్యత్తుగురించి (ఈ రాష్ట్రంలో) పెద్దగా ఆలోచించవలసిన అవసరంలేదు, కాని, 'నాయకు' లనిపించుకున్న ఒకరు కూడా గెలవకపోవటం వారి "ప్రాప్యదృష్టి"ని స్పష్టంగా నిరూపించింది! ఒకప్పుడు వేర్పాటు వాదాన్ని చాటిన ద్రా. ము. క. నేడు దానిని అంతగా పట్టించుకోనట్లు ఆ పక్షం నాయకుల ప్రకటనలు తెలుపుతున్నాయి. ఇంతకీ ముందు ఇక్కడి కాంగ్రెసు నాయకులు ద్రా. ము. క. భయం చూపించి కేంద్రంలో ఎన్నో సాధించారు. పార్టీ లే వేరయిన తర్వాత 'కేంద్ర—రాష్ట్ర సంబంధాలు' ఎలా ఉంటాయో చెప్పటం కష్టంకాని ఢిల్లీ లోక్‌సభలో కాంగ్రెసు బలం బాగా తగ్గిపోవటం వల్లా, మద్రాసులో ఏర్పడబోయే ప్రభుత్వం నాయకుల మీద కనీసం ప్రస్తుతానికి శ్రీ సి. రాజగోపాలాచారి గారి ప్రభావం బాగా ఉన్నట్లు తెలియటం వల్లా ఇవి క్షీణించవేమోనని ఊహించినా తప్పు లేదనిపిస్తుంది!



కాంగ్రెస్ నాయకుడు!...

కాంగ్రెసు

ఇక తక్కిన ముఖ్య రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, హర్యానా, కాశ్మీర్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, మైసూరు—వీటిలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడుతాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు తప్పకుండా ఓడిపోతుందని ఎందరో 'రాజకీయ నిపుణులు' జోస్యం చెప్పారు! కాని ఆ రాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ ద్వారకా ప్రసాద్ మిశ్రా వారి జోస్యాలని సునాయాసంగా నిరాధారం చేశారు.

పై 8 రాష్ట్రాలలోనూ 'నాయకత్వం పోటీలు' కూడా ఇంచుమించు ప్రశాంతంగానే నడిచిపోవచ్చు, ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అంగీకమత్యాన్ని గురించి మాట్లాడినా, శ్రీ జనెం చెంచు సుబ్బారెడ్డిగారు ఎన్నికల ముందు తామూ పోటీ చెయ్యనున్నామని ప్రకటించినా..




నాయకురాలు...




తరవెనుక నాయకుడు.



సి. ఎన్. అణ్ణాదురై : ద్రవిడ నాయకుడు...



పార్టీ నాయకుడు...




పోటీ నాయకుడు...

సమస్యలు

బీహార్, కేరళ, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో ఏ ఒక్కపార్టీకీ మెజారిటీ రాలేదు. అయితే కేరళలో ప్రభుత్వ నిర్మాణంగురించి పెద్ద చిక్కు ఉండదేమో అని ఊహించ



మళ్ళీ నాయకుడు ?...



సిండికేట్ నాయకుడు...

వచ్చు. ఎందుచేతనంటే, అక్కడి కాంగ్రెసుని ఎదిరించిన ప్రముఖ పక్షాల వారందరూ ప్రస్తుతానికి వామపక్షం కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ గారి నాయకత్వాన్ని స్వీకరించారు. (ఈ రాష్ట్రంలోని 133 అసెంబ్లీ సీట్లకీ కాంగ్రెసుకి 9 మాత్రమే వచ్చాయి!)

ఈ వ్యాసం రాసే సమయానికి రాజస్థాన్‌లో కాంగ్రెసు పార్టీ కొందరు ఇండిపెండెంట్‌లతో కలిసి ప్రభుత్వం ఏర్పరిచే ఒప్పందాలు చేసుకున్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ ఒప్పందాలు ఫలిస్తే, కాంగ్రెసు బలం 92 అవుతుంది. మొత్తం సీట్లసంఖ్య 184 అయినా ఒక కాంగ్రెసు అభ్యర్థి శ్రీ దామోదరంలాల్ వ్యాస్ రెండు నియోజకవర్గాల నుంచి గెలవటం చేత 'శాసనసభ బలం' 183 మాత్రమే ఉంటుంది! ఇక్కడ స్వతంత్ర పార్టీ బలం 49, జనసంఘం బలం 22, ఇండిపెండెంట్ల బలం 11. వీరందరూ కలిసి 82 మాత్రమే అవుతారు. కమ్యూనిస్టులు, ఎస్.ఎస్.పి. వీరిలో కలవక పోవచ్చు.

ఒరిస్సాలో శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నాయకత్వం క్రింద ఎన్నికలలో పోటీ చేసిన 'జనకాంగ్రెస్' 23 సీట్లని, స్వతంత్రపార్టీ 49 సీట్లని సంపాదించుకోవటంతో ఇక్కడ స్వతంత్ర పక్షం నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వం నిర్మించవచ్చు.

పశ్చిమబెంగాల్‌లో బంగ్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీ అజయ్ ముఖర్జీని కాంగ్రెసుని ఎదిరించిన ప్రతిపక్ష నాయకులు తమ నాయకుడుగా ఉండటానికి అంగీకరించినట్లు ఒక ప్రకటన చేశారు. వారి బలం 150, కాంగ్రెసు బలం 127, శాసనసభ మొత్తం బలం 280.

పంజాబ్ ఎప్పుడూ కాంగ్రెసుకి సమస్యలు సృష్టించిన రాష్ట్రమే! 104 సీట్లలో 48 సంపాదించుకున్న కాంగ్రెస్ పార్టీ ఇండిపెండెంట్ల సహాయంతో (వారిసంఖ్య 9) ప్రభుత్వం ఏర్పరిచే ప్రయత్నాలు చెయ్యవచ్చు.

దేశానికి ముగ్గురు కాంగ్రెసు ప్రధానమంత్రులని ఇచ్చిన ఉత్తరప్రదేశ్ పరిస్థితి అయోమయంగా ఉంది. (ఈ వ్యాసం రాసే సమయానికి) వెలువడిన



2 సిండికేట్ల నాయకుడు...

407 ఫలితాలలో కాంగ్రెసుకి 188, జనసంఘంకి 96, కుడి కమ్యూనిస్టులకి 15, ఎస్.ఎస్.పి.కి 41, స్వతంత్రపార్టీకి 12, పి. ఎస్. పి.కి 11, ఆర్. పి. ఐ.కి 9, ఇండిపెండెంట్లకి 35 వచ్చాయి.

మెజారిటీకి 213 అవసరం. ఈ రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం నిర్మించాలంటే చాలా కష్టం. జనసంఘం, స్వతంత్ర పరిపాలించటం కూడా కష్టమే— వారి మొత్తం బలం 108. వారితో కమ్యూనిస్టులు, ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి. లు కలవకపోవచ్చు.

బీహార్ శాసనసభ 318 సీట్లకి ఈ వ్యాసం రాసే సమయానికి 306 ఫలితాలు వెలువడ్డాయి.

వీటిలో కాంగ్రెసుకి 122 మాత్రమేవచ్చాయి ఇండిపెండెంట్ల సంఖ్య 22 మాత్రమే.

స్వతంత్ర 4, జనసంఘం 26, జనక్రాంతిదళ్ 23 కలిసినా మొత్తం 53 మాత్రమే వస్తుంది.

కుడి కమ్యూనిస్టులు 4, ఎడమ కమ్యూనిస్టులు 4, పి. ఎస్. పి. 18, ఎస్. ఎస్ పి. 63 కలిసినా

(69 వ పేజీ చూడండి)



ప్రజల నాయకుడు!..



రచయిత్రి కథ

శ్రీమతి పరిమళా సోమేశ్వర్

ఆమె మిస్ మాధవి, బి.ఏ.

ఒక సెంట్రల్ గవర్నమెంటు ఆఫీసులో స్టెనోగా పని చేస్తోంది.

ఆమె చదువుకునే రోజుల్లో విద్యార్థులందరి లాగానే వారపత్రికలంటే మహా మోజుగా ఉండే దామెకు. అందులో కొందరు రైటర్సుమీద హీరో (హీరోయిన్) వరషిప్ కూడా పెంచుకుంది.

పత్రికలు అతిగా చదివే వాళ్ళందరి లాగానే ఆమెకి కూడా తనూ ఒక పెద్ద రైటర్నవాలనే కోరిక ప్రబలంగా ఉండేది. మనలో మనమాట—ఒకటి రెండు కథలు వ్రాసి పత్రికలకు పంపటం, అవి ఎక్స్ట్రా స్టాంపులు అతికించకపోయినా సురక్షితంగా తిరిగి ఆమె వద్దకే రావటం కూడా సంభవించింది. ఇంకు వ్రాయటానికింక ఎబిలిటీ రాలేదనుకుని ఆ ప్రయత్నాలను తాత్కాలికంగా విరమించుకుంది.

కాని వ్రాయాలన్న కాంక్ష మాత్రం ఆమెలో బలంగా నాటుకుపోయి ఉంది.

బి. ఏ. ప్యాసయిన తరువాత ఒక్క సంవత్సరంలోనే టైపు, షార్టుహాండ్ లోయర్లూ, హయ్యర్లూ కూడా పాసయి వెంటనే ఉద్యోగంలో చేరింది మాధవి.

వయస్సు, జీవితానుభవం పెరగటంతో ఆమె మేధస్సు కూడా వికసించింది. సహజంగా ఆమెలో రచనాశక్తి ఉండటం వలన తన మేధస్సులో జనించే భావాలకు ఒక స్పష్టమయిన రూపాన్నికూడా యివ్వ గలుగుతోంది. దానికి తోడు విద్యార్థి దశలోలా ఉద్యోగంలోకి చేరిన తరువాత యింటికి వచ్చికూడా చదువవలసినవి కాని, వ్రాసి అవవలసిన విషయాలు కాని ఏమీ లేనందున చాలినంత టైము లభించటంతో ఆమె నాలుగైదు రచనలు చెయ్యగలిగింది. అందులో తనకి బాగా నచ్చిన కథనొకదానిని నాలుగైదు సార్లు దిద్ది నీటుగా ఫెయిర్‌కాపీచేసి తనకిష్టమైన 'ప్రగతి' సచిత్ర వారపత్రికకు పంపింది మాధవి.

ఆ కథ పంపిన నెలరోజుల వరకు తన కథ అచ్చవుతుందా లేదా అన్న ఆరాటంతోనే గడిపింది. ప్రతి వారం పత్రిక రాగానే విషయ సూచికలో తన కథ పేరుందో లేదో చూసి నిరుత్సాహపడటం జరిగేది. తరువాత క్రమంగా ఆ విషయాన్ని కూడా మర్చిపోసాగింది.

ఒకరోజు సాయంత్రం ఆఫీసు నుండి యింటికి వచ్చేసరికి ఆమె తమ్ముడు పరుగెత్తుకుంటూ ఎదురొచ్చి చెప్పేడు "అక్కా! నీ కథ పడిందే పత్రికలో" అంటూ. మొదట అర్థం కాలేదామెకు.

"ఏం కథరా?" అనడిగింది.

"అదేనే రెండునెలల క్రితం నన్ను పోస్టు చెయ్యమని యిచ్చేవే "స్టెనోగర్ల్" అన్న కథ. అది 'ప్రగతి'లో అచ్చయింది."

అప్పటికి అర్థమయింది సంగతంతా.

"ఏదీ పత్రిక చూపించు" అంటూ లోపలికి పరుగెత్తింది మాధవి.

టేబుల్ మీద పడి ఉన్న 'ప్రగతి' తీసి విషయసూచిక చూసింది. అందులో 'స్టెనోగర్ల్' పద్నెనిమిదవ పేజీలో ఉన్నట్లు తెలుసుకుని గబగబ పేజీలు తిరగవేసింది.

అవును. తను వ్రాసిన కథే అది!

ఓ పక్క స్పష్టంగా తనపేరు కనిపిస్తున్నా, యిది కలా, నిజమా అన్న సంశయం కలిగిపోయిందామెకు. ఓసారి ఆదరాబాదరా కథంతా చదివింది. అవును. స్వయంగా తన చేత్తో వ్రాసిన కథే!

ఆమె ఆనందానికి అవధులు లేవు. మరల మరల అచ్చులో ఉన్న తన పేరును తనివితీరా చూసుకుంది. ఆమె వాస్తవిక ప్రపంచంలోకి తిరిగి రావటానికి కనీసం గంటయినా పట్టి ఉంటుంది. మొదటి రచన అచ్చయినపుడు కలిగే ఆ ఆనందం ఆ రచయితకే అర్థం అవుతుంది.

తన చిరకాల వాంఛితం యీడేరటంతో, ఎప్పుడూ తను చదివి ఆనందించే పుస్తకంలో తన పేరు కూడా ఉండటంతో తన జీవితంలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమయిందనుకుంది మాధవి.

కాని చిన్ననాటి కల యీ రూపంలో ఎప్పుడైతే నెరవేరిందో ఆమె జీవితంలో అప్పుడే 'ట్రాజిక్ ఎలిమెంట్సు' కూడా ప్రవేశించసాగినయ్.

మర్నాడు ఆదివారం అవటం వలన ఆఫీసుకు

వళ్ళకుంటా యింట్లోనే ఉండిపోయింది మాధవి. ఆ రోజల్లా కూర్చుని కనీసం పన్నెండు సార్లన్నా చదివింది తన కథను. చివరికి సాయంత్రం అయేసరికి ఆ కథ సంగతి పాతబడిపోయింది. ఎప్పుడు తెల్లవారుతుందా, ఆఫీసు వాళ్ళు తన కథను గురించి ఏం ప్రశంసిస్తారా అని ఉందామెకు. తెల్లవారింది.

ఈ రోజు మాధవిలో నిన్నటి ఉత్సాహోద్రేకాలు లేవు కాని ఆఫీసులో అడుగు పెడుతుంటే అంతకు ముందులేని ఆత్మవిశ్వాసం, ఒకరకమైన ఠీవి కనబడ్డాయి ఆమె నడకలో.

ఆఫీసుకు వెళ్ళగానే తన కొలీగ్—కమల తనని కంగ్రాట్యులేట్ చేస్తుందనుకున్న మాధవికి ఆశాభంగమే కలిగింది.

కమలా వాళ్ళ యింట్లో 'ప్రగతి' పత్రిక కొంటారు. అందులో ప్రచురితమయ్యే ప్రతి కథనూ పొల్లు పోకుండా చదువుతుంది కమల. మరి తన కథను గురించి ఏం మాట్లాడదే? అసలు తనా కథ చూసిందో లేదో! చదివినా తను వ్రాసిందో కాదోనని వూరుకుందా? తను యింటి పేరుతో సహా వ్రాసిందే తన పేరును. పైగా తను అప్పుడప్పుడు ఏవో వ్రాస్తుంటానని ఆమెకు తెలుసు. సహజంగా ఇలాటప్పుడు ఎవ్వరైనా "ఇలావా కథ వ్రాసింది నువ్వేనా?" అనడుగుతారు. మరి కమల ఏం అడగలేదెందుచేత? తనంతట తాను "నా కథ చదివేవా?" అనడిగితే బాగుండదు. ఇప్పుడెలా? అని ఆలోచిస్తోంది మాధవి. పైగా ఎప్పుడూ నవ్వుతూ తనతో సర్దాగా మాట్లాడే కమల యీ రోజు అదోలకంగా ముభావంగా ఉంది. ఏమయింది కమలకీ రోజు?

మాధవి కేమీ అర్థం కాలేదు.

చివరకు తన సీట్లో కూర్చుని వర్క్ చేసికోసాగింది. అరగంట గడిచింది.

జనరల్ సెక్షన్ నుండి మోహనరావు వచ్చేడక్కడికి. వస్తూనే మాధవిని చూసి "ఏమండీ, ఈ వారం 'ప్రగతి' పత్రికలో "స్టెనోగర్ల్" అన్న కథ వ్రాసింది మీరేనా?" అనడిగేడు.

మోహనరావు మాధవికి కొంచెం దూరపు బంధువు. అందుచేత అతనికి మాధవి యింటి పేరు కూడా తెలుసు.

"అవునండీ" అని సమాధానమిచ్చింది మాధవి కొంచెం సిగ్గుపడుతూ.

మాధవి సెక్షన్‌లోని కొలీగ్సంతా ఆమె వంక వింతగా చూసేరు. అందులో ఒకతను "మీరు కథలు వ్రాస్తారాండీ? ఇంతవరకు ఎప్పుడూ చెప్పలేదే? ఇదివరకు ఏమేం కథలు అచ్చయినయ్?" అనడిగేడు.

"అచ్చయిన నా మొదటి కథ యిదేనండి" అంది మాధవి. ఆమెకు ఒకరకంగా లోలోపల సంతోషంగా ఉన్నా అందరి దృష్టులు తన మీదే ఉండటంతో యిబ్బందిగా ఫీలవ సాగింది.

ఆమె కమల వంక చూసింది.

కమల తమ సంభాషణ విన్నట్లు స్పష్టంగానే తెలుస్తోంది. అయినా ఆమె ఎలాటి ఆసక్తినీ కనపర్చకుండా తన పని చేసుకుపోతుంటే ఆశ్చర్యపోయింది మాధవి.

చివరికి ఆనోటా యీనోటా మాధవి కథ సంగతి ఆఫీసంతా ప్రాకిపోయింది సాయంత్రం అయేసరికి.

మధ్యాహ్నం రెండుగంటల వేళ రోజూలాగానే ఒక రూములో కూర్చుని ఆ ఆఫీసులో ఉన్న ముగ్గురు లేడీస్ లంచ్ తీసుకుంటున్నారు.

మూడవ ఆమె—ఎస్టాబ్లిష్‌మెంటు సెక్షన్‌లో పని చేస్తున్న నీరజ అంది "కంగ్రాట్యులేషన్స్ మాధవీ! నీ స్టోరీ చూసేను. మన ఆఫీసు వాతావరణం అంతా ఉన్నదున్నట్లు దించేసేవే. ఈ కథ చదివిన ఎవరికైనా నువ్వు ఆఫీసులో పని చేస్తున్నట్లు తెలుస్తుంది. చాలా న్యాచురల్‌గా ఉంది స్టోరీ" అంది.

నీరజ చెప్పిన పద్ధతి మాధవి కెందుకో నచ్చలేదు. ఏదో అందామనుకుంది కాని వెంటనే నోరు కట్టేసుకుంది. లంచ్ తీసుకోగానే అర్జెంటు పనుందంటూ నీరజ రోజూ కంటె ముందుగా వెళ్ళిపోయింది.

కమల, మాధవి మిగిలేరు.

వాళ్ళిద్దరూ తమ రూమ్‌కి తిరిగి వస్తుంటే దారిలో అంది కమల. "చూడు మాధవీ నీకు కోపం రాకుండా ఉంటే ఒకటి చెప్పాలనుంది" అని.

ఉదయం నుండీ కమల మౌనాన్ని చూసిన మాధవికి యిలాటి సందర్భం ఏదో వస్తుందని ముందే తోచింది.

"ఏమిటది అడుగు. నేనేమీ అనుకోను" అంది.

కాసేపాగి చెప్పసాగింది కమల.

"చూడు. నువ్వు వ్రాసిన కథలోని కథానాయకురాలు ఒక స్టెనో. ఆమెను ఎంతో సంస్కారవంతురాలిలా చిత్రించేవు. అంతవరకు బాగానే ఉంది. ఆ అమ్మాయి కొలీగ్ శారద వట్టి లైట్‌హార్టెడ్ మనిషనీ, అడ్డమైన వాళ్ళతోనూ చనువుగా తిరుగుతుందనీ ఆమె కారక్టర్ కూడా అంత మంచిది కాదనీ వ్రాసేవు. ఇండైరెక్టుగా అది నన్నవమానించటం కాదూ?"

మాధవి విస్తుపోయింది.

"అందులో నిన్ను ఇన్సల్టు చెయ్యటమేమిటి కమలా! నాకేం అర్థం కావటంలేదు" అంది.

"నువ్వు వ్రాసిన కథలో మన ఆఫీసు వాతావరణాన్ని ఉన్నదున్నట్లు దించేవు. అందులోని కథానాయకురాలు కూడా నీలానే స్టెనో. సాధారణంగా రచయితలు నాయికానాయకుల పాత్రలలో తమని తాము చిత్రించుకుంటారనే అభిప్రాయం ఉంది.

నేను నీలా రిజర్వ్‌డుగా ఉండను. నలుగురితో సోషల్‌గా మాట్లాడినంతమాత్రాన ఆడదానికి కారక్టర్ లేనట్లేనా? స్త్రీవై ఉండీ అందునా రచయిత్రివయి ఉండీ తోటి స్త్రీని యింతేనా అర్థం చేసికోగలిగింది? మన ఆఫీసులో నీ కథ చదివిన వాళ్ళకెవరికయినా అందులోని కథానాయకురాలివి నువ్వేనని తోస్తుంది. అలాటప్పుడు నువ్వు చిత్రించిన శారద పాత్ర నన్నే చూసి వ్రాసేవని వారనుకుంటే అందులో ఆశ్చర్యం ఏమీ లేదు" అన్నది కమల ఆవేశంగా.

"క్షమించు కమలా! నిన్నే శారదగా చిత్రించేననుకుంటే నువ్వు పొరపడ్డావనే చెప్తున్నా. ఏదో కథ కోసం అవసరం వచ్చి అలాటి పాత్రను సృష్టించవలసి వచ్చింది కాని నిన్ను దృష్టిలో ఉంచుకుని కాదు నేను వ్రాసింది. నాకు బాగా పరిచయమున్నదవటం వల్ల మన ఆఫీసు వాతావరణాన్ని నా కథకు బ్యాక్‌గ్రౌండుగా తీసుకున్నాను. అంతే తప్ప అందులోని కథానాయకురాలు గీత నేనూ కాదు, శారదవు నువ్వూ కాదు" అంది మాధవి.

"ఏమో. చదివే వాళ్ళందరికీ ఆ సంగతులేం తెలుస్తయ్! మనిద్దర్నీ తెలిసిన వాళ్ళెవరయినా నన్ను చూసే శారద పాత్రని చిత్రించేవనుకుంటారు" అంది అప్పటికీ యింకా ప్రసన్నురాలు కాని కమల. మాధవి నిట్టూర్చి వూరుకున్నది చేసేదేం లేక.

ఆఫీసులోకి వెళ్ళి తన సీట్లో కూర్చున్న మాధవి తన కథని గురించి ఆలోచించటం మొదలెట్టింది.

ఒక ఆఫీసులో గీత, శారద అనే యిద్దరమ్మాయిలు పని చేస్తూంటారు. అందులో గీత ఉన్నతమైన వ్యక్తిత్వం, నిర్దుష్టమైన శీలం గలదైతే శారద స్వభావం దానికి పూర్తి వ్యతిరేకం.

ఆఫీసులో పనిచేసే మగవాళ్ళందరితోనూ చాలా ఫ్రీగా తిరుగుతుంది శారద. ఆమె కెటువంటి పట్టింపులూ లేవు. 'బాస్' తో సాయంత్రం పబ్లిక్ గార్డెన్సు పోవటానికి కూడా ఏం అభ్యంతరం లేదామెకు. అలాటి అవకాశాలను ఎన్నో ఉపయోగించుకున్న బాస్ స్త్రీలందరూ శారద లాగానే ఉంటారన్న అపోహలో పడి గీతని కూడా అదేవిధంగా 'డీల్' చెయ్యబోతాడు. కాలిజోడు తీసి ఎందుకు లెమ్మని మరల పెట్టేసుకుని అంతకంటె గట్టి మాటలలో బుద్ధి చెప్పి బాస్‌కి కనువిప్పు కలిగిస్తుంది గీత. ఇదీ కథ.

దీన్ని చూసి కమల కోపం తెచ్చుకుందంటే దానికి తనెంత వరకు బాధ్యురాలో తెలియటం లేదామెకు.

మర్నాడు ఆఫీసుకు వెళ్ళి తన సీట్లో కూర్చోగానే ప్యూను వచ్చి చెప్పేడు "అయ్యగారు రమ్మంటున్నారు" అని.

మాధవి నోట్ బుక్కు పెన్సిలు పట్టుకుని లోపలికి నడిచింది. విష్ చేయగానే ఎప్పటిలా బాస్ "కూర్చో" మని సీటు ఆఫర్ చెయ్యనందున నిలబడే ఉంది మాధవి పెన్సిల్ రెడీగా పట్టుకుని.

ఎంత సేపటికీ ఎలాటి వాక్యాలు వినరాక పోయేసరికి తలెత్తి బాస్ వంక చూసింది.

ఆయన ముఖం ధుమధుమలాడుతుంది.

ఉపోద్ఘాతం లేకుండానే మొదలెట్టేడు బాస్. "చూడు మిస్ మాధవీ! నువ్వు రైటరువని విని చాలా సంతోషించేను. కాని నీ చుట్టూ ఉన్న మనుష్యులను హీనంగా చిత్రించి లోకానికి వెల్లడి చెయ్యటమే నీ రచనల ధ్యేయమైతే దానివల్ల చాలా అనర్థాలు కలగవచ్చు. ఏమంటావ్?" అన్నాడు ఆమె వంక చూస్తూ.

"ఎక్స్‌క్యూజ్‌మీ" అని వూరుకుంది మాధవి ఏమనాలో తోచక.

"నీ కథలో మన ఆఫీసు వాతావరణమంతా ఉన్నదున్నట్లు సృష్టించేవ్. అందులోని కథానాయకురాలివి నువ్వేనని ఎవరికైనా యిట్టే తెలిసిపోతుంది. బాస్ లంతా స్త్రీలోలురైనట్లు ఆఫీసుల్లో పనిచేసే స్త్రీలు తమ పాతివ్రత్యాన్ని నిలబెట్టుకొంటానికి కాలిజోళ్ళను కూడా ఉపయోగించవలసినంత ఖర్మ పట్టినట్లు వ్రాసేవు. ఇదంతా చదివితే జనం ఏమనుకుంటారు? నేను మీ సెక్షన్ హెడ్‌నని తెలిసిన ప్రజలు నన్ను గురించి ఎంత నీచంగా ఆలోచిస్తారో గ్రహించేవా? నీలోని రచనాశక్తి నుపయోగించుకోవలసిన మార్గ మిదేనా?" అని అడుగుతుంటే మాధవికి కళ్ళ నీళ్ళ పర్యంతం అయింది.

"క్షమించండి బాస్. నన్ను అపార్థం చేసికొంటున్నారు. మీరూహించుకునే ఉద్దేశ్యాలేమీ పెట్టుకుని

రచయిత్రి కథ

వ్రాయలేదు నేనా కథను. అంతకంటె యింక మీకేమీ వివరించలేను'' అంటూ బయటకు వచ్చే సింది.

మొన్నటి ఉత్సాహం నిన్నటి కమల అభియోగంతో తప్పుగా చల్లారిపోతే యీనాటి బాస్ ఆవేశం తనని నిలువునా కుంగదీసింది. "ఏమిటిది? ఏమవుతోంది తనకి? కథ యిలా అడ్డం తిరిగిందేమిటి?" అని ఆలోచిస్తూ తలపట్టుకు కూర్చుండిపోయిందిమాధవి.

ఆ రోజు సాయంత్రం యింటికి వెళ్లేసరికి యిల్లంతా పిల్లలతో సందడిగా ఉంది. ఏమిటా అని ఆశ్చర్యపోతుంటే "పిన్నీ" అంటూ వాటేసుకున్నా రామెను పిల్లలు. పెద్దక్క పద్మజ బెజవాడ నుండి వచ్చిందని తెలుసుకుంది మాధవి.

రెండు సంవత్సరాల తరువాత పెద్దక్కను ఆమె పిల్లలను చూస్తున్నందుకు సంతోషం వేసిందామెకు.

ఆమెను చూడగానే పద్మజ "రచయిత్రిగారు వచ్చేరే" అంది హాస్యంగా.

మాధవి నవ్వి వూరుకుంది.

రాత్రి భోజనాలయినాక వెన్నెట్లో మంచా లేసుకుని కబుర్లు చెప్పుకుంటున్నారు అక్కా చెల్లెళ్లు. పిల్లలంతా నిద్రపోతున్నారు.

ఉన్నట్లుండి పద్మజ అటూ యిటూ చూసి మెల్లగా అంది "ఏమే మాధవీ! వాడు నిజంగా నీచెయ్యి పట్టుకున్నాడటే" అని.

అసందర్భంగా ఉన్న ఆ ప్రశ్నకు తెల్లబోయింది మాధవి.

"ఎవరక్కా వాడు? నా చెయ్యి పట్టుకోవట మేమిటి?" అంది.

"అదేనే. నువ్వు కథలో వ్రాయలేదూ? అందులో పిలాటమ్మాయిని గురించేగా నువ్వు వ్రాసింది. నిజంగానే మీ బాస్ నీ చెయ్యి పట్టు కున్నాడటే? బాగానే బుద్ధి చెప్పేవులే వెధవకి" అంది పద్మజ.

ఆ స్థితిలో కోపం కన్న ఎక్కువగా జాలేవేసింది అక్కను చూస్తుంటే మాధవికి. "ఛ! అదేమిటక్కా అలాగంటావ్? అది వట్టి కథేనే! ఖర్మ వశాత్తు అందులోని కథానాయకి కూడా నాలాగానే స్టెనో అయినంతమాత్రాన అది నా కథే అయినట్టా? ఛీఛీ! బాస్ నా చెయ్యి పట్టుకోవట మేమిటే అసహ్యంగా! కథ అంటే వట్టి కల్పనే అని తెలి యదూ నీకు?" అంది.

"ఏమోనే. నాకు మాత్రం ఏం తెలుసూ, కథంతా ఆఫీసులో జరిగినట్లు వర్ణించి ఆ అమ్మాయి కూడా స్టెనోనే అని వ్రాస్తే అది నీ కథేనను కున్నానూ" అంది సాగదీస్తూ పద్మజ.

"హే భగవాన్!" అనుకుంది కళ్ళు రెండూ గట్టిగా మూసుకుని మాధవి.

వారంరోజుల్లో ప్రగతి పత్రికవారు ఆమె కథ అచ్చయిన పత్రికతోపాటు పారితోషికం పంపుతూ ఆమె కథలోని శైలి, భాష అన్ని చక్కగా ఉన్నాయనీ, యింకా కొన్నిరచనలు చేసి పంపుతూండమనీ ప్రోత్సా హకరంగా వ్రాసేరు.

దాంతో మాధవికి ఎక్కడలేని ఉత్సాహం కలి గింది. మొదటి కథ అచ్చయిన తరువాత కలిగిన అనుభవాలతో తల బొప్పి కట్టిన మాధవి యీసారి వ్రాసే రచనలలో తన ఆఫీసు వాతావరణం కాని, తనకి సంబంధించిన వ్యక్తులను గురించి కాని, స్థలా లను గురించికాని ప్రస్తావన రాకుండా చాలా జాగ్రత్త పడసాగింది.

మాధవి కథలు ఏ ఐదారు అచ్చయేసరికి ఆమె వివాహం కూడా అయింది.

మిస్ మాధవి అల్లా మిసెస్ మాధవి శేఖర్‌గా మారిపోయింది.

అత్తగారింటికి వెళ్ళేక రెండుమూడు నెలల వరకు ఏం వ్రాయలేదు మాధవి. కొత్త వాతావర ణంలో యిమడటాని కనుకూలంగా తనని తాను తయారు చేసికోవటంతోనే గడచింది కాలం.

తరువాత ఆమె మరల రచనలు చెయ్యాలని సంకల్పించుకుంది.

గృహిణిగా మారిన మాధవి ఆలోచనలలో జీవితాన్ని చూర్చిన ఆమె దృక్పథంలో కూడా మార్పులు వచ్చినయ్. ఈ మార్పులు ఆమె రచనలలో కూడా తమ ప్రభావాన్ని చూపసాగినయ్.

ఒక రచయిత ఎప్పుడూ తన చుట్టూ ఉన్న పరిసరాలని ఆధారంగా తీసుకుని కథాచిత్రం చెయ్య టం సహజం. కథావస్తువు ఏమయినా అతడు తనకి పరిచయమైన ఆ పరిసరాల ప్రభావాన్నుండి మాత్రం తప్పించుకోలేడు.

అందుకే కొత్తగా గృహిణి అయిన మాధవి సామాన్య మధ్యతరగతి కుటుంబాన్ని చిత్రిస్తూ అందులో చదువు సంస్కారం గల ఒక యువతికీ అజ్ఞానురాలైన ఆమె అత్తగారికీ మధ్య జరిగే సంఘర్షణని గురించి వ్రాసింది ఒక కథలో.

ఆ కథ అచ్చయిన తరువాత దానిని చదివిన అత్తగారు వనజాక్షమ్మ ముఖం చిన్నబుచ్చుకుంది.

అత్తగారి ముఖంలోని భావాలను చదివిన మాధవి నాలుక కొరుక్కుంది.

చదవటం పూర్తి చేశాక వనజాక్షమ్మ కళ్ళ జోడు తీసి కోడలి వంక చూసింది.

"ఏమ్మా మాధవీ. నేను నీతో ఎన్నడైనా అంత మూర్ఖంగా ప్రవర్తించేనా?" అనడిగింది.

మాధవి తలవంచుకుంది.

ఆమెకు తన మొదటి కథ తాలూకు అనుభవాలన్నీ జ్ఞప్తికి రాసాగినయ్.

"చూడు మాధవీ ఒక తరానికీ మరో తరానికీ అభిప్రాయాల్లో అభిరుచులలో భేదం ఉండటం సహజం. అలాటప్పుడు ఒకరి అభిప్రాయాలను మరొకరు అర్థం చేసికొని మన్నించటంతోనే రెండు తరాల మధ్య శాంతి యుత సహజీవనం సాధ్యమవు తుంది. అంతేకాని ఒకరి నొకరు ద్వేషించుకుంటూ వారేదో తమకి సహజ శత్రువుగా భావించటంలో అర్థంలేదు. మూడునెలలుగా కలసి ఉండి నువ్వు నన్నర్థం చేసికోగలిగింది యింతేనా? నాలో అజ్ఞానం మూర్ఖత్వంతప్ప మరేంకనపడలేదానీకు? 'అనడిగింది.

మెల్లగా సమాధాన మిచ్చింది మాధవి "అది కాదండీ అత్తయ్యా! నేను సాధారణ కుటుంబాల్లో బాగా చదువుకున్న కోడలు అతి పురాతన భావాలు కల అత్తగారూ ఉంటే ఎలాటి సమస్యలొస్తాయో వ్రాసేనంతే. అంతమాత్రంచేత అత్తగార్లంతా నా కథలోలా మూర్ఖంగా ఉంటారనీ, చదువుకున్న కోడళ్లంతా మంచిగా ఉంటారనీ కాదు నా అభి ప్రాయం. అదటుంచి అసలు కథల్లోని పాత్రలతో మనల్ని పోల్చుకోవటం ఎందుకండీ? మీరెన్నడూ ఆ కథలోని అత్తగారిలా మూర్ఖంగా ప్రవర్తించ లేదే. పైగా మనిద్దరి మధ్యా ఏనాడూ మనస్పర్థలు గాని వాగ్వివాదాలు కాని జరగలేదు. ఏదో లోకసహజ మైన విషయాన్ని వ్రాస్తే అది మనకు కూడా వర్తిస్తుందనుకోవటం పొరపాటు.'

"ఏమో. కాని చూసేవాళ్లే మనుకుంటారు? అత్తగారు ఆమె నెంతో రాచ్చపెట్టి ఉంటుంది. అందుకే స్వానుభవంతో ఆమె యిలాటి కథ వ్రాసిం దని అనుకోరూ మరి జనం?" అంది లేచి వెళ్ళి పోతూ వనజాక్షమ్మ.


మాధవి నీరసంగా కూలబడింది కుర్చీలో.

రాత్రి భర్తతో చెప్పింది విషయం.

అతను కూడా ఆ కథ చదివి "అవును. అమ్మ కోపం తెచ్చుకోవటంలో ఆశ్చర్యంలేదు. తన కోడలు యిలాటి కథ వ్రాసిందంటే ఏ అత్తకయినా

దగ్గు నివారిణి: తిరగబెట్టకుండా దగ్గును యిప్పుడే నిర్మూలించండి. ఖరీదు రు. 157-15 ట్రయల్ రు 12-13 పై.
చెవుడు: పూర్తికోర్సుద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147-15. ట్రయల్ రు. 17-97 పై.
కంటిలోని పొర. పక్వమైనా, కాకపోయినా ఆపరేషన్ లేకుండా రు. 87-97 పైసలకు తప్పక నయం చేయబడును.
జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.
DR. SHERMAN, F C. S.
181, ∩. N .Guha Road, Calcutta-28

అద్భుత వినోద సాధనము



ఏసి/డిసి ఎలెక్ట్రిసిటి లేక బ్యాటరీతో సాహస, ప్రేమ, హాస్యం, పోట్లాటలు, వారల కార్టూన్లు, న్యూయిడ్సులో, మీ అభిమాన నటీనటులు తమంతటతామే సజీవంగా కదలుచూ, నాట్యంచేయు సన్ని వేశాలు సినిమాలో వలె మీ ఇంటియందు చూడవచ్చును. సంతలు, ప్రదర్శనములందు సినిమా ప్రారంభించి డబ్బు సంపాదించండి. మీ తృప్తికి మా పూచీ. సరికొత్త ప్రశస్తమైన-ఎక్కువ అమ్మబడుతున్నది. సూపర్ స్పెషల్ ప్రొజెక్టర్ రు. 45/- 100 అ. ఫిల్ము, 6' × 5' స్క్రీన్, సలహాలు, ఫిలిం లిస్టు ఉచితం. పోస్టేజి రు. 5/-డీలక్స్ స్పెషల్ రు. 25/-20 అ ఫిలిం, 2' × 1' స్క్రీన్ ఉచితం. పోస్టేజి రు 5/- ఫిలిం అదన ఖర్చులు లేక మారు కొన వచ్చును. కొద్ది స్టాకే గలదు. త్వరపడ, నేడే మీ ఆర్డరు పంపండి.
Hollywood Cinema Corpn. (Regd)
(AP) Kalyanpura, Delhi-6.
Pratap/HCC/18267

వస్తుంది కోపం" అన్నాడు. మాధవి నిస్సహాయంగా భర్త వంక చూస్తూ కూర్చుండిపోయింది.

తన తల్లి అమాయకత్వానికి నవ్వుకుని తల్లికి నచ్చచెప్పి తనని ప్రోత్సాహిస్తాడని భావించిన భర్త యిలా మాట్లాడటంతో నీరు గారిపోయింది మాధవి.

"పత్రికలకు వ్రాస్తుంటావేమిటి? ఇదివరకేమైనా వ్రాసేవా? ఇదే మొదటి సారా?" అనడిగేడు భర్త.

"పెళ్లి కాకముందు కూడా నాలుగైదు కథలు అచ్చయినయ్. పెళ్లయినాక వ్రాసిన మొదటి కథ యిదే. వాటిని కూడా చదువుతారా?" అనడిగింది మాధవి.

ఈ మూడునెలలుగా అతని కెప్పుడూ తన రచనలను గురించి చెప్పే అవకాశం కలగలేదామెకు. ఇంకా కొత్త పూర్తిగా పోనందున ఉనంతట తాను ప్రస్తావించి చెప్పటానికి సంకోచపడిందిన్నాళ్లూను.

"రేపు ఆదివారంనాడు చూపించు. తీరిగ్గా చదువుతాను." అన్నాడు శేఖర్ ఆవలిస్తూ.

ఆదివారం మధ్యాహ్నం భోజనాలయినాక తన కథలు అచ్చయిన పత్రికలు తెచ్చి భర్త ముందు పడేసి అప్పడాలు వత్తటంలో అత్తగారికి సాయం చేయటానికని లోపలికి వెళ్లింది మాధవి.

అప్పడాల పనయ్యేసరికి రెండుగంటలు పట్టింది. అప్పుడు లేచి ఉప్మా, కాఫీ చేసి భర్త గదిలోకి తీసుకు వెళ్లింది.

ఆమె వెళ్లేసరికి అతను మంచం మీద పడుకుని ఉన్నాడు ఏదో ఆలోచిస్తూ.

"చదివేరా కథలు?" అనడిగింది భర్తను నవ్వు ముఖంతో.

"ఆ చదివేను" అన్నాడు క్లుప్తంగా శేఖర్.

తలవంచుకుని టేబులు మీద టిఫిను ప్లేట్లు, కాఫీ కప్పులు పెడుతున్న మాధవి భర్త ముఖంలోని భావాలు చూడలేకపోయింది.

మౌనంగా టిఫిను తిని కాఫీ తాగేరిద్దరూ.

భర్త తన కథలను గురించి ప్రస్తావిస్తాడేమోనని చూసింది మాధవి. కాని అతనేం ఆ ప్రసక్తి ఎత్తలేదు.

చివరికి ఉండబట్టలేక ఆమె అడిగింది "ఏమండీ, ఎలా ఉన్నయ్ కథలు?" అని.

"బాగానే ఉన్నయ్!" భర్త ముఖంలోకి చూసిన మాధవి అదిరి పడ్డది.

"అదేం? అంత ముభావంగా ఉన్నారు? మీకు నా కథలు నచ్చలేదు కదూ?" నవ్వు తెచ్చుకుంటూ అన్నది.

"నచ్చటం, నచ్చకపోవటం కాదు ప్రశ్న." అంటూ ఆగిపోయేడు శేఖర్.

"మరేమిటండీ. ఎందుకలా ఉన్నారు?" అనడిగింది ఆత్రంగా మాధవి.

క్షణం సేపు వూరుకుని యిక ఆపుకోలేనన్నట్లు మొదలు పెట్టేడు శేఖర్ "ఏమిటో మాధవీ. ఆ కథలు కథలుగా చదివితే బాగానే ఉన్నయ్. కాని వీటిని నువ్వు వ్రాసేవనుకుంటేనే నా మనసదోలా అయిపోతోంది. నీ ప్రతి కథలోనూ పురుష పాత్రలను కూడా స్త్రీ పాత్రల్లానే ఎంతో నిశితంగా వర్ణించేవు. ఒక పాఠకుడిగా చదివి నిన్ను ఎప్రీసియేట్ చెయ్యగలిగే వాడినేమో. కాని నీ కలం నుండి అలాటి పాత్రలు వచ్చేయనుకుంటే నా హృదయం దహించుకుపోతోంది. అవివాహితురాలైన ఒక యువతి, పురుష పాత్రలను అన్నికోణాల్లో చిత్రించ గలిగిందంటే ఏమనుకోవాలి? నీకు కనీసం అన్నయ్యలు కూడా లేరు కదా. అలాటిది ఒక యువకుడి అలవాట్లు, అభిరుచులు యివన్నీ ఎలా చదవగలిగేవు? అదంతా వట్టి నీ ఇమేజినేషనే అంటే నమ్మ లేకుండా ఉన్నాను."

తన కాళ్ల క్రింది భూమి కదలి పోతున్నట్లుగా అనిపించింది మాధవికి భర్త మాటలు వింటుంటే.

కమల ఆవేశపడిందంటే, బాస్ అపార్థం చేసికొన్నాడంటే, అక్కయ్య అపోహ పడిందంటే, అత్తగారు బాధ పడ్డారంటే తను వారిని అర్థం చేసికొని సానుభూతి చూపగలిగింది. కాని యిప్పుడు భర్త యింత దారుణంగా అనుమానిస్తుంటే ఎలా సహించటం? మిగతావాళ్ల సంగతంతా ఒక ఎత్తూ, జీవిత భాగస్వామి అయిన భర్త దొక ఎత్తూను.

ఎలాగైనా భర్తలో నుండి ఆ అనుమాన పిశాచాన్ని పారద్రోలాలనే ఉద్దేశ్యంతో అంది మాధవి.

"అది కాదండీ. అంత చదువుకున్నవారు, అన్నీ తెలిసినవారు మీరే యిలా మాట్లాడితే ఎలాగండి? రచయిత ఒక విషయాన్ని వర్ణించేడంటే అతడు దానిని స్వయంగా అనుభవించే ఉండాలని నియమమేమీ లేదు. మానవ హృదయంలో జనించే ప్రతి అనుభూతినీ తను స్వయంగా అనుభవించినట్లు వ్రాయటమే రచయితలోని విశేషం. ఈ రకమైన శక్తి రచయితకు పుట్టుకతోనే వస్తుంది. దానికి తోడు తగినంత భాష, ఎక్స్‌ప్రెషన్, కొంత కల్పనాశక్తి కూడా ఉంటే అతను ఉత్తమ రచయితగా చెలామణీ అవుతాడు" అంది.

"నువ్వు చెప్పింది నిజమే కావచ్చు. కాని సమ్‌హౌ ఐ డిస్‌లైకిట్. నువ్వు రచయిత్రివనీ, అలాటి కథలు వ్రాసేవనీ ముందే తెలిసుంటే నిన్ను వివాహమాడటానికి సాహసించి ఉండేవాడిని కానేమో" అన్నాడు.

మాధవి హృదయం అసహ్యంతో, విరక్తితో గడ్డ కట్టుకు పోయింది.

ఇక అతనితో వాదించటం చెవిటి వాడి ముందు శంఖం ఉదినట్లేననుకుని వూరుకుంది.

ఏదేని ఒక విషయాన్ని గురించి తర్కబద్ధంగా చర్చించాలంటే యిరు పక్షాలు ప్రెజుడిస్ లేకుండా, అర్థహీనమూ, సంకుచితమూ అయిన సెంటిమెంట్లుకు తావీయకుండా ఉన్నప్పుడే వాదన రక్తి కడుతుంది.

అందుకే మరేం తర్కించకుండా వూరుకుంది మాధవి. చంద్రశేఖర్ ఆ తరువాత వారంరోజుల వరకు ముభావంగా ఉన్నాడు. తరువాత క్రమంగా ఆ విషయం మర్చిపోయి ఆమెతో మామూలుగానే ప్రవర్తించసాగేడు. గుడ్డిలో మెల్ల—రచనల సంగతి దేవుడెరుగు. కనీసం తన వైవాహిక జీవితమన్నా సుఖంగా జరిగితే అంతే చాలు ననుకుంది, భర్తలో వచ్చిన మార్పును గమనించిన మాధవి.

కాని ఆ రకమైన తృప్తితో ఆమె జీవించలేక పోయింది ఎక్కువకాలం.

అసలు తృప్తి అనేది రచయిత రక్తంలోనే ఉండదు. ఉండకూడదు.

ఒక వ్యక్తి రచనలు చేస్తున్నాడంటే దానికి మిగతా కారణాలెన్ని ఉన్నా అన్నిటికన్నా అతనిలో నిరంతరం సాగుతూండే ఒక రకమైన భావ సంఘర్షణ, ఆత్మద్రోహమే దానికి ముఖ్యకారణాలు. అతనిలో ఉద్భవించే యీ భావవాహినికి అవుట్‌లెట్‌గా అతను రచనలు చెయ్యకపోతే బ్రతకలేడు.


ఈ ఆత్మద్రోహం మాధవిలో తీవ్రంగానే ఉంది. నిల్చున్నా, కూర్చున్నా, ఏ పని చేస్తున్నా ఆమె ఎన్నో విషయాలను గురించి ఆలోచిస్తుంటుంది. చూస్తూండగానే ఆ ఆలోచనలన్నీ వరుసక్రమంతో చేర్చి కథారూపాన్ని దాలుస్తున్నయ్. కాని వాటిని కాగితం మీద పెట్టే ధైర్యం చాలటం లేదామెకు. ఏమి వ్రాస్తే ఎవరే రకంగా అపార్థం చేసికొంటారో, మళ్లీ ఏం ఉపద్రవ మొస్తుందోనని భయపడింది.

కాని యీ రకంగా ఎక్కువకాలం తనని తాను నిగ్రహించుకో లేకపోయింది. దానికి 'ప్రగతి' పత్రిక వారు ప్రకటించిన దీపావళి కథల పోటీ కూడా ఒక కారణం.

చివరకు నాలుగైదురోజులు రాత్రింబవళ్లు కూర్చుని ఓ కథ వ్రాసింది.

భర్త ప్రవర్తన ఆమె హృదయంలో రేపిన ఆవేదన ఆమెను ఆధ్యాత్మికంగా కొన్ని మెట్లు పైకి

(52 వ పేజీ చూడండి)



సీరియల్



జాహ్నవీ హైమవతులు

సి. ఆనందారామం

జరిగిన కథ

ఉమాపతికి ఇద్దరు భార్యలు. హైమవతీ జాహ్నవి లిద్దరూ అక్కచెల్లెళ్లే. సహనం, సానుభూతి హైమవతికి ఆభరణాలయితే, ద్వేషం, అసూయ జాహ్నవి సొత్తు. జాహ్నవికి అవతరంగా జన్మించింది నీరజ. శ్రీరామచంద్రమూర్తి, మనోరమా ఇద్దరూ హైమవతి సంతానం. శ్రీరామచంద్రమూర్తి మెడిసిన్‌లో చేరాడు. ఆడపిల్లలిద్దరూ కాలేజీలో చదువుతున్నారు.

4

సన్నాయి మధురంగా భూపాలంతో ఆలపిస్తోంది. సమస్త ప్రకృతీ ఆ రాగంతో పూగిపోతూంది.

ధనుర్మాసం. వృద్ధ జమిందారిణి అనారోగ్యంగా ఉన్నా ధనుర్మాస వ్రతం మానలేదు. దాసీలు వేడి నీళ్ళు సిద్ధం చేసారు తెల్లవారు జామున. చలిలో తల స్నానం ముగించి పూజామందిరంలో కొచ్చింది జమిందారిణి. హైమ కూడా అత్తగారితోపాటు వ్రతం చేస్తోంది. ఎవరు వారించినా వినక మనోరమ కూడా స్నానం చేసి, తనూ పూజలో పాల్గొంది. వృద్ధ వైష్ణవి శారదాంబ తిరుప్పావై పాశురాలు అర్థయుక్తంగా అతి శ్రావ్యంగా పఠిస్తోంది. కేవలం ఆమె తిరుప్పావై వినటం కోసం అంత తెల్లవారు జామున తన కారులో వస్తుంది రాధాయమ్మ. రాధాయమ్మ కూడా మాజీ జమిందారిణి! వాళ్ళకు స్వంతఆస్థి చాలా ఉండటంవల్ల జమిందారీబిల్లు వచ్చినా అంతగా కృంగిపోలేదు. కొడుకు రాజా యమ్. యస్.సి. చదువుతున్నాడు. కూతురు నళినికి వివాహమయిపోయింది. ఆమె ప్రత్యేకంగా ఈ ధనుర్మాస వ్రతం చెయ్యటానికి పుట్టింటి కొచ్చింది. తల్లితో కలిసి తనూ వచ్చింది తిరుప్పావై వినటానికి.

పూజ, తిరుప్పావై పఠనం పూర్తయ్యాక, తల్లి రాధాయమ్మ కోరగా మనోరమ కీర్తనలు పాడింది.

మనోరమ గొంతులో కోటి కోయిలలున్నాయి. రాగజ్ఞానముంది. అర్థయుక్తంగా, భావావేశంతో పాడుతుంది.

పలుకే బంగారమాయె, పిలిచినా పలుకవేమి—అని మనోరమ పాడుతూంటే ముగ్ధురాలై వింది రాధాయమ్మ.

ఆ తరువాత పెద్దవాళ్ళు పూజామందిరం వదిలి, లోపలి వసారాలో కూర్చుని కబుర్లలో పడ్డారు. నళినీ మనోరమలు అక్కడి నుండి మనోరమ గదిలో కొచ్చేసారు. ఏవో అవస్తా గా ఉమాటా అయ్యాక రాధాయమ్మ—

"హైమవతమ్మా! మనోరమకు సంబంధాలు చూస్తున్నారా?" అంది.

"లేదమ్మా! ఇంకా నీరజకు కుదరలేదు. తరువాత మనోరమకు.."

"అలాగే జరగాలనుకోండి. కానీ ఏ కారణం వల్లనైనా పెద్దమ్మాయి పెళ్ళి కాలస్యమైయితే, చిన్నపిల్ల నలాగే ఉంచేస్తామా? కనీసం చిన్నమ్మాయికైనా చేసెయ్యాలి! అలా ఎంతమంది కవటం లేదు?" హైమ మాట్లాడలేదు. లోలోపల నిట్టూర్పు విడుచుకొంది. ఇద్దరూ తన స్వంత కూతుళ్ళే అయితే అలాగే చేసేది కానీ నీరజ తన స్వంత కూతురు కాదు. ఆ కారణం వల్ల తన బాధ్యత మరింత గురుతరమయింది.

సాధారణ కుటుంబాలోల్లలా పెళ్లికొడుకు అక్కచెల్లెళ్ల నిద్దరినీ చూసి చెల్లెలే కావాలని కోరుకునే అవస్థ పెలస జమిందారీ కుటుంబాల్లో లేదు. పూర్వం అసలు పెళ్లి కూతురిని చూడటానికే వీలయ్యేది కాదు. వాళ్ల ద్వారా, వీళ్ళ ద్వారా విని రూపురేఖలు వూహించుకోవలసిందే! ఇప్పుడిప్పుడు పెళ్లికూతురును చూసుకుంటున్నారు. కానీ, ఆ సమయంలో పెళ్లికూతురు ప్రక్కన దాసీలు తప్ప, కుటుంబంలో స్త్రీ జనమెవరూ ఉండరు. పెళ్ళి కావలసిన చెల్లెలు అసలుండదు. అయినా, నీరజను చూడటానికి కూడా రాకుండానే, మనోరమ నయితే, చేసుకుంటామని కబుర్లు వస్తున్నాయి. ఏం చెయ్యాలో పాలుపోవటం లేదు హైమకు.

సంభాషణ తప్పిస్తూ "మీ రాజాకు సంబంధాలొస్తున్నాయా?" అంది.

"వస్తున్నాయమ్మా! ఏదీ కుదరటంలేదు. మనోరమ లాంటి పిల్ల కావాలనుంది వాడు." ముసిముసిగా నవ్వింది రాధాయమ్మ.

హైమ గుండెలు ఝల్లుమన్నాయి. సాధారణ కుటుంబాల్లోనే, మొగ పెళ్లివారు తమంత తాము పెళ్లి విషయం కదపరు. జమిందారీ కుటుంబాల్లో అసలు ప్రస్తావించరు. అట్లాంటిది రాధాయమ్మ స్వయంగా వివాహ ప్రస్తావన చేసిందంటే, మనోరమ రాధాయమ్మ నెంత ఆకర్షించిందో అర్థమవుతుంది.

"మా మనోరమ ఎంత తపసు చేసుకుంటేనో మీ ఇంటి కోడలవటం!" వికసించిన ముఖంతో అంది హైమ.

"అదేం మాటమ్మా! మనోరమ లాంటి లక్షణమైన పిల్ల మాకు మాత్రం దొరకద్దూ! ఇంతకూ నీరజమ్మకు కుదిరిందా?"

"ప్రయత్నిస్తున్నామమ్మా! ఏమిటో కలిసి రావటం లేదు."

"నీరజమ్మ కోసం మనోరమమ్మను ఉంచెయ్యకండి. ఆమెకైనా చేసెయ్యండి. ఏం చేస్తాం? మన చేతుల్లో ఏముంది?"

"అలా చేస్తే సవతి కూతురు బ్రతుకు పాడు చేసానని నన్ను ఆడిపోసుకోదా లోకం?"

"బుద్ధున్నవా డెవడంటాడా మాట? లోకానికి మిమ్మల్ని తెలియదా? జాహ్నవమ్మను తెలియదా? జాహ్నవమ్మను మీరు సవతిలానే చూసుకున్నారా?"

"ఏమయినా పెత్తనం మీదేసుకున్నాక అన్నీ మోయ్యాల్సిందేనమ్మా ఎంత అవస్థలైనా పడి నీరజమ్మకి పెళ్లి చేసేస్తాం."

"మీది చాలా పెద్ద మనసమ్మ హైమవతమ్మా! మీ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుంది."

హైమ సిగ్గుతో తలవంచుకుంది. జమిందారిణి నిట్టూర్చి "మా హైమవతమ్మ వల్లే ఈ ఇల్లు నిలబడింది." అంది.

"ఇవాళ పాశురం చక్కగా పాడించారు కదమ్మా!" అంటూ హైమ సంభాషణ మార్చింది.

కొంచెంసేపు అదీ ఇదీ మాట్లాడి నళినితో కలిసి రాధాయమ్మ బయలుదేరింది. మనోరమ నమస్కరించింది.

"ఆ గోదాదేవిలాగ నిష్ఠగా వ్రతం చేస్తున్నారు. పాండురంగడి లాటి భర్త దొరకాలి" అని ఆశీర్వదించింది రాధాయమ్మ. మనోరమ సిగ్గుతో కంది పోయింది.

హైమ సూచనగా ఈ విషయం ఉమాపతికి చెప్పేసరికి సంతోషంతో పొంగిపోయాడు ఉమాపతి.

"రాధాయమ్మగారే అన్నారా? మన మనో అదృష్టవంతురాలు. పోనీ మనోరమకైనా చేసేద్దాం—నీరజకు కుదరటంలేదు."

"అలా వీల్లేదు. గట్టిగా ప్రయత్నించండి. కట్నం ఎక్కువైనాసరే ఏదో ఒక సంబంధం నీరజకు నిశ్చయించేసెయ్యండి. తర్వాత మనోను రాజా కిచ్చి చేద్దాం. ఇంతకూ వాళ్ళకు కట్నాలాశ ఎంతుందో?"

"నీరజకు అవకరం కనుక ఎక్కువ కట్నం అడుగుతారు. మరి. మనోకు అంత ఇయ్యగలమా? ఇవ్వకపోతే మంచి సంబంధం వస్తుందా?"

"ఏదో ఆలోచిద్దాంలెండి. ముందు ఎలాగో ఒకలా నీరజకు నిశ్చయం చేసెయ్యండి."

ఆలోచనలతో పగిలిపోతున్న నుదుటిని హైమ మృదువుగా నిమురుతూంటే, నిద్రలోకి జారిపోయాడు ఉమాపతి.

* * *

ఉమాపతి ఆశ్రితవర్గం సంఖ్య హైమ చాలవరకు తగ్గించినా, కొంతమందిని పొమ్మనటానికి మాత్రం హైమకే నోరు రాలేదు. వాళ్ళలో ఒకరు అతికష్టం మీద స్కాలర్‌షిప్‌లతో చదువుకొంటూన్న సాటి కులం వ్యక్తి గోపాలకృష్ణ— గోపాలకృష్ణపై ఇంట్లో ఎవరికీ ప్రత్యేకమైన గౌరవం లేకపోయినా నిరాదరమూ లేదు.

ఆ దివాణంలో అతనికో గది నిచ్చింది హైమ. ఇంట్లో మిగిలిన వ్యక్తులతో ఏ విధమైన ప్రమేయమూ లేకుండా, అతని అవసరాలన్నీ తీరిపోయే వెసులుబాటుంది ఆ భవనంలో.

జాహ్నవి నాటికే ఘోషా పద్ధతి పోతూ ఉంది ఇక నీరజా మనోరమల కాలానికి అది పూర్తిగా పోయింది. అయినా వాళ్ళు ఏ మొగవాళ్ళతోనూ మాట్లాడరు. మాట్లాడవలసిన అవసరమూ రాదు.

ఒకే ఇంట్లో ఉంటున్నా, గోపాలకృష్ణతో నీరజ కానీ, మనోరమ కానీ ఎన్నడూ పెదవి విప్పి మాట్లాడ లేదు. అసలు కంటపడటమే అరుదు. బుద్ధిగా చదువుకునే గోపాలకృష్ణపట్ల హైమకు ఆదరభావం హైమ కాక గోపాలకృష్ణకు సహాయం చేసే మరో వ్యక్తి రాజా. పూర్తి పేరు రాజశేఖరం. రాజశేఖరం, గోపాలకృష్ణ మంచి స్నేహితులైన మాట నిజమే కాని, రాజశేఖరం గోపాల్‌కు చేస్తున్న సహాయానికి కేవలం స్నేహమే కారణంకాదు. దానికి ఒకరకంగా మనోరమే ముఖ్యకారకురాలు. మనోరమ ముఖాన్ని పసితనం వదలకపోయినా, శరీరాన్ని యౌవనం ఆక్రమించుకొంది. ఆమె శరీర ఛాయ 'నేరేడు పేటియసఛాయ! కళ్ళు అమాయకంగా లోకాన్నంతా వింతగా చూస్తున్నట్లుంటాయి. నడకలో మాటలో అణకువ కనిపిస్తూ ఉంటుంది. ఆమె చిరునవ్వు ఆమెకు భగవంతు డిచ్చిన ప్రత్యేక వరం. సన్నగా చిన్నవిగా ఉండే ఆ పెదవులు అరవిచ్చుకుని సౌందర్యానికి నిర్వచనం చెప్పి, ఆకర్షణకు వ్యాఖ్యానం వినిపిస్తాయి. ఎట్లాంటి హృదయాలనైనా ఆకట్టుకొంటుందా చిరునవ్వు. ఈ లోకంలోని వ్యక్తులతో ఏమాత్రమూ సంబంధం లేని ఏ దివ్యలోకాలలోని వ్యక్తో దిగి వచ్చి ఈ లోకపు అల్పపు ఉద్రేకాలను చూసి నవ్వుకొంటున్నట్లుగా ఉంటుంది.

* * *

వాడుక రిక్షావాడు రాలేదు. హోరున వర్షం. బయట రిక్షాలు లేవు. ఏం చెయ్యాలో తోచక వుమెన్స్ కాలేజి గేట్ ముందు నిలుచున్నారు నీరజా మనోరమలు. వర్షంలో తడిసి ముద్దయి పోతున్నారు. 'లోపలకు పోదామ'ంది మనోరమ.

"లోపలుంటే రిక్షాలెలా వస్తాయి? తడిస్తే తడిసాం బయటే నించుందాం" అంది నీరజ.

మనోరమ చలికి వణుకుతోంది. అంతలో ఒక కారు వాళ్ల ముందాగింది.

"మీ కభ్యంతరం లేకపోతే నా కారులో కూర్చోండి డ్రాప్ చేస్తాను" అన్నాడు అందులో ఉన్న రాజా!

మనోరమ సందేహిస్తుండగానే నీరజ "థాంక్స్" చెప్పి ఎక్కేసింది.

"మా చెల్లెలు తడిసిపోతూంది. అందుకని ఎక్కేసాం. పాపం మీకు శ్రమ కలిగిస్తున్నాం." అంది నీరజ.

రాజా వెనక్కు తిరిగి మనోరమను చూసాడు. ఇంకా వణుకుతోంది మనోరమ. రాజాకు జాలి కలిగింది. తన జేబులోంచి రుమాలు తీసి

"కనీసం తల తుడుచుకోండి" అన్నాడు.

"మనోరమ బెదురుగా చూసింది. నీరజ ఆ రుమా



శారదా (REGD) ఆభరణములు
No 638
బంగారు కవరింగ్ చేయబడినవి
5 సం॥ గ్యారంటీ
NO. 785
శారదా గోల్డ్ కవరింగ్ వర్క్స్
చిలకలపూడి PO. మచిలీపట్నం 2



శుభవార్త

మొండి వ్యాధులకు, కడుపునొప్పి, తలనొప్పి, చర్మవ్యాధులు పండ్ల వ్యాధులకు ప్రత్యేక చికిత్స. నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. ప్రతినెల జిల్లా ముఖ్య కేంద్రాలలో మానాడీ ప్రవీణులతో సంప్రోలు మీ జిల్లా తేది కొరకు వ్రాయండి.

రాపూన్ బ్రొదర్స్,

ఖైరతాబాద్, హైదరాబాద్-4 (H. O.

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5-50.

(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్‌రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS,
WAT-7) .Beat No. 13. Aligarh

జాహ్నవి హైమవతులు

అందుకొని మనోరమ తల పైన తుడిచింది.

"థాంక్స్" అని నీరజే అంది.

ఒక్కమాట కూడా మాట్లాడని మనోరమ వంక ఓరగాచూస్తూ "నో మెన్షన్" అన్నాడు రాజా.

ఇంటికి దారి నీరజే చెప్పింది. తండ్రి పేర అడగ్గా చెప్పింది.

ఇల్లు సమీపించేసరికి గోపాలకృష్ణ ఎదరొచ్చాడు. నిజానికి ఆక్షణం వరకూ గోపాల్ తన క్లాసులో ఉన్నాడన్న విషయం కూడా సరిగా గుర్తు లేదు రాజాకి. కానీ ఆక్షణంలో అతణ్ణి చూడగానే ఎక్కడలేని స్నేహమూ ప్రవాహంలా ఉబికింది రాజాలో. 'హలో' అంటూ కౌగిలించుకున్నంత పని చేసాడు. క్షణాలు మీద ఆత్మీయత పెంచేసుకుని భుజం మీద చెయ్యేసి కుశల మడిగాడు.

చలిలో వణుకుతున్న మనోరమను పొదివి పట్టుకుని రాజాకు థాంక్స్ చెప్పి లోపలకు నడిచింది నీరజ.

మనోరమ తడిసి వచ్చిందన్న విషయం ఇంటిల్లిపాదికీ కంగారు కలిగించింది. ఆ కంగారులో వాళ్ళెలా వచ్చారన్న ప్రశ్న అడుగున పడిపోయింది ఉమాపతి కంగారుగా డాక్టర్ దగ్గిరకు పరుగెత్తేరు. జలుబు చెయ్యకుండా మందు తేవటానికి. నీరజ తన బట్టలు మార్చుకోవటం కూడా మరిచిపోయి మనోరమ తల తుడవసాగింది. దాసీ ఎప్పటికప్పుడు కుంపట్లు వెలిగించి మనోరమను మంచం మీద పడుకోబెట్టి వంటి కంతా సాంబ్రాణి పొగ వేసారు. వేరే ఇస్త్రీ మడతల కట్టుకొని జుట్టు ఆరబెట్టుకున్నాక హాయిగా అనిపించింది మనోరమకు. అయినా జలుబు చెయ్యకుండా తను తెచ్చిన మందు త్రాగేవరకూ వదల్లేదు ఉమాపతి.

ఇద్దరు పిల్లలూ తడిసి వచ్చారు. అయినా మనోరమ కెంతటి అపురూపం. తన కూతురును గురించి ఆలోచించిన వాళ్ళే లేరు.

జాహ్నవి మనసున నిరంతరమూ కాల్చే ఈర్ష్యానలం మరింత ప్రజ్వరిల్లింది.

అందరి కంటే నీరజ ఎక్కువగా మనోరమ కోసం తపించిపోవటం మరింత వడగాలిలా తాకింది.

"నువ్వు మాత్రం తడవలేదా? ముందు నీబట్టలు మార్చుకుని నీ తల ఆరబెట్టుకో!" అని హైమ ఒకటికి పదిసార్లు నీరజను హెచ్చరించటం జాహ్నవికి గుర్తు రాలేదు.

మనోరమ చాలా సుకుమారమైన పిల్ల. అందులో తన ఆరోగ్యం కూడా సరిగా లేదు. ఇటీవలే పెద్ద జ్వరం పడి లేచింది. అందుకని అందరూ మనోరమ విషయం ఎక్కువ గాభరా పడుతున్నారు.

ఈ విషయం తట్టలేదు జాహ్నవికి. పగతో నిండి విషాలు కక్కుతూ కాటు వేయటానికి తాను పగ బూనిన వ్యక్తి దొరకని త్రాచులా తన్నుకుపోతూంది జాహ్నవి మనసు.

* * *

రాజాకు గోపాల్ అప్తమిత్రుడయిపోయాడు. అతని కనేక విధాల ఆర్థిక సహాయం కూడా చేస్తున్నాడు. తరుచు గోపాల్‌ను చూడటానికి దివాణానికి వస్తున్నాడు.

కానీ అతనికి మనోరమా దర్శనం మాత్రం అపురూపమే అయింది. గోపాల్ గది దివాణంలో ముందుభాగంలో ఉంది. ఆడవాళ్ళ గదులు బాగా వెనక్కు ఉన్నాయి. సాధారణంగా ఆడవాళ్ళెవరూ ముందు వైపుకి రారు. పాపం రాజా దేవేంద్రుడిలా ఒళ్ళంత కళ్ళు చేసుకుని చూసినా మనోరమ నీడ కూడా కనిపించటంలేదు.

వారాని కొకసారి గదులన్నీ దాసీలతో శుభ్రం చేయించే బాధ్యత తన మీద వేసుకుంది నీరజ. ఆ ఆదివారం కూడా ఇద్దరు దాసీలతో సహా గోపాలకృష్ణ గదిలో కొచ్చింది. గోపాలకృష్ణ వంచిన తల ఎత్తటానికి సాహసించని బుద్ధిమంతుడు. పైగా నీరజ ఎన్నడూ ఒంటరిగా ముందు గదులలోకి వెళ్ళదు. అందుకని హైమ అభ్యంతరం చెప్పలేదు.

"నువ్వెందుకీ పనులన్నీ! వాళ్ళే చూసుకుంటారులే?" అంది హైమ ఒకటిరెండు సార్లు. కానీ నీరజకు పనివాళ్ళ మీద పూర్తిగా వదిలెయ్యటం ఇష్టంలేదు. గోపాలకృష్ణ గదిలో రాజాను చూసి నీరజ ఆశ్చర్యపోయింది. పరిచయ సూచకంగా చిరునవ్వు నవ్వింది. రాజా ప్రతిగా నవ్వి "బాగున్నారా?" అని పలుకరించాడు.

"మీ దయవల్ల" అంది నీరజ నవ్వుతూ.

"మీ చెల్లెలు కులాసానా?" అని అడగాలనుకొని ఏమనుకుంటుందోనన్న భయంతో అడగలేకపోయాడు.

"ఎందుకొచ్చారు?" నీరజ చొరవగా పలకరించింది.

"గోపాల్ నా స్నేహితుడు. అతని కోసం వచ్చాను" 'వంయస్'గా నవ్వుతూ అన్నాడు రాజా.

"మా అదృష్టం" ప్రసన్నంగా నవ్వుతూ వెళ్ళిపోయింది నీరజ. కొంచెం సేపట్లోనే దాసీచే రాజాకూ రాజాతోపాటు గోపాల్‌కూ కాఫీ ఫలహారాలు తీసుకొచ్చింది. మళ్ళీ నీరజ కనపడలేదు. ఎవరి దర్శనం కోసం రాజా అంతరంగం పరితపించి పోతూందో ఆ మనోరమ దర్శనం అసలు కాలేదు.

చివరకు ఒక ఉపాయం ఆలోచించాడు రాజా. తన క్లాసు ఆఖరి పిరియడు ఎగ్గొట్టి వుమన్స్ కాలేజికి ఒక ఫర్లాంగు దూరంలో కాచుకు సరిగ్గా మనోరమా నీరజలు రిక్షాలో వచ్చే సమయానికి ఎదురొచ్చేవాడు. రాజా చిరునవ్వుకు ప్రతిగా నీరజ నవ్వేది. మనోరమ అసలతనిని గమనించేది కాదు. ఒకరోజు రిక్షా ఎదురొస్తుండగా బ్రేక్‌వేసి కారాపాడు. నీరజ ఆజ్ఞ మీద రిక్షా కూడా నిలిచింది. వణుకుతున్న కంఠంతో "మంచి సినిమా వచ్చింది. నేను రేపు వెళ్తున్నాను. మీరూ వస్తారా?" అన్నాడు. నీరజ క్రింది పెదవి కొరుక్కుంటూ కొంతసేపు ఆలోచించింది. చివరకు "ఆలోచిస్తాము. వస్తే వస్తాము. మా కోసం చూడకండి" అంది.

నీరజ చిరునవ్వుతో సమాధానం చెప్పటమే మహాభాగ్య మనిపించింది రాజాకు. దానికి తోడు నీరజ 'నాకోసం' అనకుండా మాకోసం అనటం అతని వీనుల్లో వేణునాదంలా ధ్వనించింది.

ఆ మరునాడు ఆదివారం. ఆ సాయంత్రం నీరజ తను తయారవుతూ మనోరమను కూడా తయారవమని హెచ్చరిస్తుంటే మనోరమ ఆశ్చర్యంగా "ఎక్కడికి?" అంది.

"అబ్బబ్బ! నాన్నగారే నాన్నగారు! నువ్వే నువ్వు!" మృదువుగా విసుక్కొంది నీరజ. మనోరమకు గుర్తొచ్చింది. ఒక్కగంతులో అక్కను సమీపించి

"అయితే నిజంగానే సినిమా కెళ్దామా? ఆయన కూడా..." అని గట్టిగా మాట్లాడుతున్న చెల్లెలి నోరునొక్కేసింది నీరజ.

"హుష్! గట్టిగా అరవకు."

"ఏం?" ఆశ్చర్యంగా అడిగింది మనోరమ.

"ఎవరైనా వింటారు."

"వింటేనేం?"

"నా తలకాయ. నా తల్లివికాదు! త్వరగా బయలుదేరు."

"ఏం చీర కట్టుకోను?"

"ఏదో ఒకటి" విసుగ్గా అంది.

"ఇలా విసుక్కుంటే నేను రానుపో!"

కళ్ళలో నీళ్ళు తిరిగి పోతుండగా బుంగమూతితో కూచుంది మనోరమ. నీరజ విసుగెగిరిపోయింది. ఫకాలున నవ్వుతూ పెట్టె తెరిచి మనోరమ వంటికి సరిపోయే లేత వూదారంగు వెంకటగిరి జరీ చీరే, ముదురు వూదారంగు గద్వాల్ కనుమ జాకెట్టూ తీసిచ్చింది.

"మరి, నేనేం కట్టుకోను?"

మొదటిసారిగా అడిగింది నీరజ.

"నాకేం తెలుసు?" తెల్లబోయింది మనోరమ.

"పోనీ, నే నెందులో బాగుంటానో చెప్పు—"

"ఏ చీరలోనైనాసరే, చక్కగా ఉంటావు—" నిండుగా అంది మనోరమ. నీరజ ఆప్యాయంగా మనోరమ శిరసు చుంబించి తన కిష్టమయిన లేత నీలిరంగు వెంకటగిరి జరీ చీరె కట్టుకుంది. జన్మతః తనకు ప్రాప్తించిన అవకరాన్నిబట్టి నీరజ తన సౌందర్యాని కేనాడు ప్రాధాన్యమియ్యలేదు—తాను సౌందర్యవతినని అనుకోనూలేదు. జ్ఞానం వచ్చిన ఇన్నాళ్ళకు మొదటిసారిగా అద్దంలో తనను తాను చూసుకొని "నేనూ అందంగానే ఉంటాను" అని తృప్తిపడింది. తన అవకరానికి విపరీతంగా బాధపడింది.

అక్క- చెల్లెళ్ళిద్దరూ రిక్షాలో హాలు దగ్గరకు చేరుకునేసరికి రాజా ఎదురుగా వచ్చాడు. ఆతనంతకు ముందే టికట్స్ రిజర్వుచేసేసాడు— నీరజా మనోరమలనుచూసి నవ్వాడు. ప్రతిగా నీరజ మాత్రమే నవ్వింది. ప్రత్యేకం మనోరమ నుద్దేశించి "గుడ్ ఈవినింగ్" అన్నాడు.

"గుడ్ ఈవినింగ్" అంది మనోరమ మామూలుగా. ఆ మాటలకే సంతోషంతో పొంగిపోయాడు రాజా—

మనోరమ ప్రక్కన కూర్చోవాలనే రాజాకోరిక నెరవేరనేలేదు. ముందు మనోరమ కూర్చుంది. ఆ తరువాత నీరజ—ఆ తరువాత రాజా—

తనపక్కన రాజా కూర్చోగానే నీరజ శరీరం అణువణువునా పులకరించింది. కనురెప్పలప్రయత్నంగా అరవాలాయి. చెక్కిళ్ళు రాగాధిక్యాన్నిపొందాయి. పెదవులు ఏవో తీపులతో అదిరాయి. తన సర్వ శరీరమూ తనకు పరిచయంలేని అర్థంకాని ఏ లోకాల లోనో తేలిపోతున్నట్లనిపించింది.

భయంగా—అందంగా—హాయిగా వూగిపోతోంది మనసు. క్షణికంగా శరీరమేదో విచిత్రమైన జడత్వాన్ని పొందింది. మనః ద్విగుణీకృతమైన చైతన్యాన్ని పొంది, ఆ చైతన్యంలో ఈ జడత్వం ప్రతిఫలించి తన అనుభూతి తనకే విచిత్రంగా అనిపించింది. మనోరమ ప్రతి చిన్న కదలికను గమనిస్తూ కూర్చున్నాడు రాజా—

అది తెలుగు సినిమా—తెలుగు సినిమాలలో నవరసాలూ ఉంటాయి సాధారణంగా—ఈ సినిమాలో కరుణరసమే ప్రాధాన్యం వహించింది. తెరమీది విషాద సన్నివేశాన్నిచూసి వెక్కి వెక్కి ఏడవసాగింది మనోరమ—

రాజా తెల్లబోయాడు. నీరజ మనోరమ భుజంమీద చెయ్యేసి బుజ్జగిస్తూ, "ఛ! ఛ! ఇది సినిమా! నిజంకాదు" అంది. రాజా కల్పించుకొని "మనం ఇచ్చిన మూడు రూపాయల్లోనూ, రూపాయివంతే పూర్తయింది. మిగిలిన రెండు రూపాయలకీ అంతా సుఖాంతమవుతుంది. ఫరవాలేదు" అన్నాడు నవ్వులాలులో వోదార్పును కలిపేసి—

అయినా మనోరమ దుఃఖం ఆగలేదు. పచ్చని సుకుమారమైన ముఖం ఎర్రబడిపోయినా, ఇంకా దుఃఖిస్తూనే ఉంది.

రాజా లేచి "ఈవిడ తట్టుకో లేకుండాఉన్నారు. వెళ్ళిపోదాం పదండి" అన్నాడు.

నీరజకు కూడా లేవక తప్పలేదు. సినిమా మధ్యలో లేచి రావటంవల్ల వాడు రిక్షావాడు రాలేదు.

రాజా కారులోనే కూర్చున్నారు. కారులో కూర్చున్నాక కూడా మనోరమ ఏడుస్తూనే ఉంది.

"ఈలోకంలో ఎందుకిన్ని కష్టాలు? ఎందుకంత దుఃఖం? అందరూ హాయిగా, సుఖంగా ఎందుకుండరూ ?" అంది మనోరమ ఏడుస్తూనే.

నీరజ బరువుగా నిట్టూర్చింది. పైకి విరచిమ్మే చిరునవ్వుల మాటున తానే స్వయంగా అంతులేని దుఃఖాన్ని దాచుకొంది. లోకమంతా ఆనందమయం కాదనీ, కాలేదనీ తనకంటె ఎవరికి బాగా తెలుసు?

రాజా మనోరమను విస్తుపోయి చూసాడు. ఈ లోకంలోని సుఖ దుఃఖాల కతీతమైన ఏ దివ్య నందనవనంలోని పారిజాత మీవిడ? ఈ సుకుమారిని కష్టపు గాలి కూడా సోకకుండా తన గుండెలలో దాచుకోగలిగే అదృష్టం తనకు కలుగుతుందా?

"మా పనసతోట మీరు చూసారా?"

నీరజకంఠం అతని ఆలోచనలను భంగపరిచింది.

"లేదు"


"చాలా బాగుంటుంది—ఆ తోటలో చుట్టూ నేను మా మనో మల్లె అంట్లు నాటాం—ఇంకా అక్కడక్కడ గులాబీలు కూడా ఉన్నాయి—మరు, మాలతి, సన్నజాజుల పందిళ్ళు కూడా ఉన్నాయి. నేను, మా మనో రోజూ సాయంత్రం అక్కడికి వెళ్తూఉంటాము."

రాజా కర్థమయింది—నీరజ గడుసుతనమూ, మనోముగ్ధత్వమూ మనసులో పోల్చుకున్నాడు— "అసాధారణమైన తెలివి నీరజది—అపురూపమైన అమాయకత్వం మనోరమది" అనుకున్నాడు.

"ఆతోట అందాలు నేనూ చూడొచ్చా?" . లిపి నవ్వుతో అడిగాడు.


"మీరొస్తే ఆ తోట ధన్యత పొందుతుంది" అంది నీరజ

(సశేషం)



నేషనల్ ట్రాన్సిస్టర్

జపానుచే కనుగొనబడిన జేబు రేడియో అన్ని ట్రాన్సిస్టర్సు, లౌడ్ స్పీకర్సు గ్యారంటీ, జపాను తయారీ.



మీ ఇష్ట ప్రకారము ఎక్కడనైనా సంగీతం, వార్తలు వగైరా వినవచ్చు. ప్రపంచమందలి ప్రతి స్టేషనన్నా విడిగా వినబడునటు గ్యారంటీ. వినటానికి సిద్ధంగ పంపబడును. టార్చి సెల్సుతో పనిచేయును అనువైనది, అందమైనది. 3 సం॥ గ్యారంటీ. డీలక్సు నెం. TR 44 ధర రు.72/– వి. పి. పి. ఛార్జిలు రు. 6/–రేడియో లెదర్ కేసు రు.7/50

INDUSCO (WAP-72)
Beat No. 13, Aligarh.

రు. 8/-లకు మాత్రమే



నవీన డిజైనులలో, రంగులలో మిక్కిలి అందమైన చీరలు. ఒక చీర ధర రు 8/–, 2 చీరలు రు.15/- 3 చీరలు రు. 21/–. డీలక్సు రక రు.10/–. 2 చీరలు రు. 19/– 3 చీరలు రు. 27/–. స్పెష రు. 16/–.2 చీరలు రు. 31/– 3 చీరలు రు.45/–.2 లేక ఎక్కువచీరలు కొ రికి ప్యాకింగు, పోస్టేజి మరియు ఇంపోర్టు టాక్సు ఉచితం.

AMBICA SAREE
BHANDAR (PTW)
6815-Mandelia Road Delhi-7.

ఏజెంట్లు కావలెను

ఉన్నితో పూర్తిచేయబడిన కాశ్మీరీ టోపీ విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. మంచి ఆదాయము. బహుమతులు. శాంపిల్సుకు వ్రాయండి. ఉచితముగా పంపెదము.

KASHMIR BEAUTY HOUSE,
P.B' 38, Jullundur-43.

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేశ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదటతెల్ల వెంట్రుకలు నల్లవిగా మార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధి పరుచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/–.
Bengal Ayurved Bhawan (56)
P.O. KatriSarai, (Gaya) India.

వారఫలం

10-3-1967 శుక్రవారం మొదలు 16-3-1967 గురువారం వరకు.

మేషం : వృత్తివ్యాపారాల్లో మీరు యిది వరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం మధ్యలో అనుకోని చికాకులకు గురి కాగలరు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతి పక్షాల సంచలనం పెరుగుతుంది. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం : ఆదాయం మాట యెలాగ ఉన్నా, అన్ని వ్యవహారాల్లోనూ గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం మధ్యలో లాభిస్తాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. కళాకారులకు మంచి సమయం.

స్త్రీలకు— ఆరోగ్యం బాగానే ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

మిథునం : మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అనుకూలతను సాధించ గలరు. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోష కరమైన వార్తలను వింటారు.

కర్కాటకం . వారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాల్లో శ్రమ అధికంగా ఉంటుంది. నూతన వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

సింహం : ఈవారం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. వృత్తివ్యాపారాల్లో అనుకోని చికాకులు యేర్పడతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో మెప్పుకురాని కార్యభారాన్ని వహిస్తారు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. వారాంతంలో అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య : వృత్తివ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. ఇతరుల మీద ఆధారపడి యేవ్యవహారమూ ప్రారంభించడం తగదు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో శ్రమమీద **అనుకూలత లభిస్తుంది.** పోటీవారితో మాట పట్టింపులు తగవు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండకపోవచ్చును. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

తుల : వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. కొన్ని వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం వలన కార్యభారం పెరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. బంధు మిత్రులను కలుసుకొంటారు.

వృశ్చికం : సామాన్యమైన పనులకుకూడా విశేషమైన ప్రయత్నం చేయవలసి వస్తుంది. వ్యాపారంలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం మధ్యలో లాభిస్తాయి. పోటీవారిలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు : వృత్తివ్యాపారాల్లో కొంచెం శ్రమ కలిగినా, దానికి తగిన ప్రతిఫలం లభించగలదు. వ్యాపార విస్తరణ ప్రయత్నాల ప్రోత్సాహ కరంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయ గలరు. సంతోషకరమైన వార్తలను వింటారు.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

మకరం భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో పోటీ వారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించ గలరు. కొన్ని వ్యవహారాల్లో మీమంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధించ గలరు.

కుంభం : వృత్తివ్యాపారాల్లో యిది వరకు యేర్పడిన చికాకులు తొలగి పోతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు.

మీనం . కొన్ని వ్యవహారాల్లో మీరు యెంత మంచిగా ప్రవర్తించినా అది యితరులకు చెడుగానే కన్పిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో అనుకూలపరిస్థితులు యేర్పడతాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. విలువైన వస్తువులు పోవచ్చును.

—మహేష్



సాయంత్రం మూడు గంటలకు రావలసిన రైలు బండి మరో మూడుగంటలు ఆలస్యంగా వచ్చి—స్టేషన్‌లో ఆగింది. "సెకండ్‌క్లాసు కంపార్ట్మెంట్"లో నుంచి దిగిన మధు—ఒకసారి ప్లాట్ ఫారమ్ అంతా చూశాడు ... తనకోసం ఎవరయినా స్టేషన్‌కు రాక పోతారా అనుకున్న మధుకు ఆశా భంగమే అయింది.. అయినా తాను ఫలానా బండిలో వస్తున్నట్లు ముందుగా ఇంటికి వుత్తరం వ్రాసి వుంటే బండి కట్టించి ఎవర్నైనా పంపించివుండే వాడు తన తండ్రి...... చేతిలోవున్న 'ఎయిర్‌బాగ్' భుజాన వేసుకొని 'టైం' చూసుకున్నాడు మధు. ఆరు గంటలు దాటి అపుడే ఆరు నిముషాలయింది. శీతాకాలం కావటం వల్ల, చలిగాలి అప్పుడే విజృంభిస్తోంది. ప్రయాణం హడావిడిలో 'మఫ్లర్'యినా తెచ్చుకోనందుకు తనను తానే నిందించు కున్నాడు. ప్లాట్ ఫారమ్ మీద ఒక్క మనిషికూడా లేడు. అసలు ఇదివరలో అక్కడ ఏరైలూ ఆగేదికాదు. కానీ ఆప్రక్కన రెండు మైళ్ళ దూరంలోవున్న వూళ్ళో, ఒక నాయుడుగారున్నారు. ఆయనగారు రైల్వే బోర్డులో చిన్న సభ్యత్వం సంపాదించటం వల్ల నైతేనేమి, తన పలుకు బడిని రైల్వే అధికారుల వద్ద ఉపయోగించటం వల్ల నైతేనేమి ఈమధ్య— అంటే సుమారు ఆరు నెలల నుంచీ, అక్కడ బండి ఆపటం జరుగు తోంది. టిక్కట్లు ఇవ్వటం , పుచ్చుకోవటం దగ్గర నుంచి గంటకొట్టటం వరకూ— స్టేషన్ మాస్టరే చూసుకుంటూంటాడు.. ఒక పోర్టర్ ఉన్నాడు కానీ, వాడెప్పుడూ 'కల్లు పాక' లోనే వుంటూంటాడు.....

"హలో! మీరు ఎక్కడకు వెళ్ళాలి"—అని 'రూం'లోంచి ఇవతలకు వచ్చిన స్టేషన్ మాస్టరు—ఒంటరిగా వున్న మధుని ఒక వింత జంతువుని చూసినట్లుగా చూసి ప్రశ్నించాడు.

మధు జవాబు చెప్పి తన జేబులోంచి టికెట్ తీసి ఇచ్చాడు. దాన్ని తీసుకుని తన రూంలోకి వెళ్ళి, మరో నిమిషానికి తిరిగి వచ్చి, గదికి తాళం వేశాడు స్టేషన్ మాస్టరు.

"ఇదిగో! మిస్టర్! నేను నా క్వార్టర్‌కు పోతున్నాను. మళ్ళీ రేపు మధ్యాహ్నం వరకూ ఇక్కడ ఏబండీ ఆగదు. ఒకవేళ మీ వాళ్ళెవరూ రాకపోయి—నువ్ ఇక్కడే ఈరాత్రికి వుండి పోవాల్సి వస్తే —అదిగో—ఆకనబడేదే నా క్వార్టర్...అక్కడికి వచ్చేయ్!......'యూకెన్ స్పెండ్ దిస్ నైట్ విత్‌మీ!' — అంటూ దాటి పోతున్న రైలు పట్టుకునేందుకు ప్రయత్నించే ప్రయాణీకునిలా వెళ్ళిపోయాడు.

అతని హడావిడి చూసి నవ్వుకొని స్టేషన్‌బయటకు నడిచాడు మధు. చేలగట్టు పుచ్చుకొని నాలుగు మైళ్ళు నడవాలి. తన చిన్నతనంలో దాదాపు ప్రతిరోజూ — చేలగట్లమీద పడి—మైళ్లతరబడి నడిచేవాడు. ఇప్పుడు బొత్తిగా నడవటం అంటే చిరాకు కలుగుతోంది తనకు.

సిగరెట్ ముట్టించి నడక ప్రారంభించాడు మధు.

అలవాటయిన దారే అయినా—ఆ సందె చీకటిలో ఎత్తుపల్లాలనీ, గతుకుల్నీ అధిగమించి వేగంగా నడవటం కష్టమే నని పిస్తోంది. దూరంగావున్న మామిడి చెట్లు ఆ నల్లని చీకటిలో మరింత నల్లగా—వికృతంగా కనిపిస్తున్నాయి ఎంత నడచినా నడవవలసింది చాలా మిగిలినట్లు ఫీలయ్యాడు మధు మళ్ళీ గడియారం చూసుకున్నాడు. 'రేడియం డయల్'లోని ముళ్ళు ఏడుగంటలయినట్లు చూపిస్తున్నాయి.

చలి బాధ భరించలేక నల్లటి చీకటిని కప్పుకొని టందుక ప్రయత్నిస్తోంది సంధ్య. మధు హృదయాన్ని మటూ ఆలోచనలు ముసురుకుంటున్నాయి.

మడిసిసే ఫైనలియర్ వదువుతూన్న మధు వెంటనే ఎయర్రా రమ్మని తండ్రి వద్దనుండి వచ్చిన టెలిగ్రాం చూచుకొని అక్కడకు వచ్చాడు. మధు స్వగ్రామానికీ రైలు స్టేషనుకూ దాదాపు ఆరు మైళ్ళ దూరం ఉంటుంది. చేలగట్లు పుచ్చుకుంటే నాలుగు మైళ్ళే!...

అంత హఠాత్తుగా బయల్దేరి రమ్మని తన తండ్రి టెలిగ్రాం ఎందుకు ఇచ్చాడో ఎంత ఆలోచించినా అర్థం కాలేదు మధుకు. ఒకవేళ ఎవరయినా తనకు పిల్లను ఇస్తామని వచ్చి వుండొచ్చు. ఏమైనా తాను రాధను తప్ప మరొకర్ని పెళ్లి చేసుకోకూడదని ఆక్షణాన తీర్మానించు కున్నాడు. అయినా రాధ తనకోసమే పుట్టిందని తన చిన్నపుడు అందరూ అనుకునే వారు. ఇప్పుడు కాదంటే అయిపోతుందా?......

ఆలోచిస్తూనే 'నాగమ్మగుడి' దగ్గరకు వచ్చేశాడు మధు. ఇక మైలు దూరం నడిస్తే తన వూరు చేరు

సరసమైన ధరకు స్థాపితమైన రకపు ఉక్కు

టాటా స్టాక్ యార్డ్ నుండి మీకు కావలసిన కంట్రోల్డ్ మరియు రి కంట్రోల్డ్ ఉక్కు సరకులు కొనునప్పుడు సరసమైన ధరకు మీ పనికి కచ్చితముగా సరిపోవు స్థాపితమైన రకపు ఉక్కు లభించును. ప్రతి అవస్థయందు శాస్త్రీయ పద్ధతులలో నిపుణులచేత పరీక్షించబడి ఉత్పత్తి చేయబడునది యీ ఉక్కు.

అంతేకాక మీకు లభించునది మరికొంత ...ఉక్కును వుపయోగించునప్పుడు మీకు కలుగు సమస్యలను పరిష్కరించుటకు టెక్నికల్ విషయాలలో (మీకు అవసరమైనప్పుడు) వుచితముగా సలహాలు, సహాయము ఇవ్వబడును.

టాటా స్టీల్ వారి పదకొండు బ్రాంచ్ ఆఫీసుల వర్గము, యీ పరిశ్రమలోనున్న అన్ని వర్గములకంటెను విస్తారమైనది. సర్వసమానముగా ఖాతాదారులకు మర్యాదగా సేవచేయుటకు తోడ్పడుచున్నది. ఈ మర్యాద, నిష్పక్షపాతములతో కూడిన సేవ మొదటినుండి, అనగా గత అర్ధ శతాబ్దమునుండి, కంపెనీవారు అనుసరించు నీతి సూత్రము.

మీకు కావలసిన ఉక్కు సరకులకు మీ సమీపమందున్న మా బ్రాంచ్‌కి దయచేయుడు.

ది టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెని లిమిటెడ్

హెడ్ సేల్స్ ఆఫీసు: 43బి, నేతాజీ సుభాష్ రోడ్డు, కలకత్తా 1

బ్రాంచిలు:

108 ఆర్మేనియన్ స్ట్రీట్
మద్రాసు

126 సరోజినీదేవి రోడ్డు
సికందరాబాద్

80-1 మహాత్మా గాంధీ రోడ్డు
బెంగళూరు

ఆంధ్రా బ్యాంకు బిల్డింగ్స్ (3rd ఫ్లోర్)
రాజా రంగయ్యప్పారావు స్ట్రీట్
విజయవాడ

'మినర్వా బిల్డింగ్
మహాత్మా గాంధి రోడ్డు
ఎర్నాకులం

TN 3519-1

కోవచ్చు. చాలామంది— చందాలు వేసుకొని అవూరు గ్రామదేవత అయిన 'నాగమ్మ'కు గుడి కట్టించారు. దాని ప్రక్కనే నుయ్యి... ఆరెండింటికీ వెనకాల— వూడలు దిగిన మర్రిచెట్టు... అవూరిమీదుగా వెళ్ళే చాలా మంది ప్రయాణీకులు అక్కడి దేవతకు మ్రొక్కుకొని కాసేపు చెట్టు క్రింద సేద తీర్చుకొని మరీ వెడుతూంటారు.

మధు ఎన్నో సార్లు రాధను ఆచెట్టుక్రింద కలుసుకున్నాడు. ఇద్దరూ ఆదేవత ఎదుట ఎన్నో వాగ్దానాలు చేసుకున్నారు.

గుడిదగ్గరకు వచ్చిన మధు ఒకసారి తన చేతులు జోడించి ఆ గ్రామ దేవతకు నమస్కరించి ముందుకు నడిచాడు.

"బావా!"......

అక్కడి నిశ్శబ్దాన్ని చీల్చుకొని వచ్చిన ఆ పిలుపుతో అప్రయత్నంగా ఆగిపోయాడు మధు. చిర పరచితమయిన ఆ పిలుపు వచ్చిన దిక్కుకు చూశాడు.

అంతా చీకటి......

"ఇక్కడ బావా! ఈచెట్టు దగ్గరవున్నాను." మర్రిచెట్టు దగ్గరకు మంత్రముగ్ధునిలా నడచాడు మధు. వూడలు దిగిన ఆచెట్టుక్రింద కూర్చొని వుంది రాధ.......

"ఏమిటి రాధా? ఇంతరాత్రి..... ఒంటరిగా ఇక్కడా?" మతిపోయిన వానిలా అడిగాడు మధు...

"తప్పలేదు బావా! నిన్ను కలుసుకునేందుకు ఇది తప్ప వేరే మార్గం లేకపోయింది. నిన్ను వెంటనే రమ్మనమని మావయ్య టెలిగ్రాం ఇచ్చినట్లు తెలిసింది. నువ్వెలాగా ఈరాత్రికి వస్తావని— ఇక్కడ కూర్చొని— ఎదురు చూస్తున్నాను..."

"నీకేం పిచ్చిపట్టిందా? వూరు వచ్చినవాడ్ని మీయింటికి రాకుండా పోతానా? ఇంత చీకట్లో ఇల్లువదలి పెట్టి వచ్చావా? ఎవరికైనా తెలిస్తే ఏమవుతుంది?.....ఏం పని రాధా ఇది?...." మధు మాటలు ఆవేశంగా వున్నాయి.

"ఆవేశపడకు బావా! నేనిలా వచ్చినట్లు ఎవరికీ తెలియదులే—అయినా నీకో ముఖ్య విషయం ఇచెప్పాలనే వచ్చాను!"

"ఏమిటి?"......

"మావయ్య నీకు వేరే సంబంధం నిశ్చయించాడు. పాతిక వేలు కట్నం ఇస్తారట"— రెండ క్షణాలు ఆగింది రాధ..

"ఈ గుడిలోని దేవత సాక్షిగా నిన్ను ఏనాడో నాభార్యగా స్వీకరించాను. ఈనాడు పాతిక వేలకు ఆశ పడి నీకు ద్రోహం చేస్తాననుకోకురాధ! అవసరమయితే ఈ నిజాన్ని మానాన్నకు చెప్తాను"

"కట్నానికి నువ్ ఆశపడక పోవచ్చు. కానీమావయ్యకు కావలసింది డబ్బు.. మనపెళ్ళి సంగతి మాట్లాడ టానికి ఆమధ్య ఒకసారి అమ్మ మీ యింటికి వెళ్ళింది. చిన్ననాటి మాటలన్నీ మరచిపోయి అంతస్తులకు విలువగట్టి ఆస్తిపాస్తులు లేని మమ్మల్ని చాలా అవమానించాడు మావయ్య. నాపెళ్ళికయ్యే ఖర్చు తాను భరిస్తాననీ, ఉన్నత స్థితికి చేరుకొనే నీమీద ఆశలు పెంచుకోవద్దనీ హెచ్చరించాడు." రాధ గొంతు గాద్గదికమయింది.

రాధ

"అలా ఎన్నటికీ జరుగదు రాధా! జరుగనివ్వను." రాధను తన దగ్గరకు తీసుకొన్నాడు మధు.

"కానీ జరిగి పోయింది బావా! అంతాజరిగి పోయింది... నీకు సంబంధం ఖాయపరచాడు మావయ్య......తాంబూలాలు కూడా పుచ్చుకున్నారు. మావయ్య చేసిన అవమానానికి అభిమానంతో క్రుంగి పోయింది అమ్మ.. 'నాకూతురు పెళ్ళికి అయ్యే ఖర్చు ఒకరు భరించ వలసిన ఖర్మ తనకేం పట్టలేదు' అంది. నీపెళ్ళికన్న ముందే నాపెళ్ళి జరిగి పోవాలని పంతం పట్టి మూడురోజులలోనే నాకు ఒక వరుణ్ని తీసుకొచ్చింది. నన్నేంచేయమంటావ్ బావా?" ఏడుస్తూ మధు గుండెలపై వాలిపోయింది రాధ...

'భయపడకు రాధా! ఏమైనా మనపెళ్ళి జరిగి తీరుతుంది. అన్ని ఏర్పాట్లూ నేను చూస్తాను పద.... ఇంటికి పోదాం"— అంటూ రాధను ఓదార్చి ఆమెను తీసుకొని ముందుకు నడిచాడు మధు. ..

"నువ్ ముందు నడు బావా! నేను తరువాత వస్తాను!. ఇద్దరం కలసి వెడితే చూసినవాళ్ళు అనుమానిస్తారు"—అంటూ తన చేయి విడిపించుకొంది రాధ.

అయిష్టంగానే ఆమెను వదలి బయల్దేరాడు మధు. మరో అరగంటకు వికలమయిన మనసుతో ఇంటికి చేరుకున్నాడు.

"రేపుదయం బస్‌లో వస్తావనను కున్నాను!" అన్నాడు సావిట్లో—కుర్చీలో కూర్చొని చుట్ట కాలుస్తున్న పరంధామయ్య.

"కొంప మునిగినట్లు టెలిగ్రాం ఇస్తే వెంటనే రావలసి వచ్చింది..విషయం తెలిస్తే అసలు రాక పోయే వాడిని"— నిర్లక్ష్యంగా జవాబు చెప్పి లోపలకు నడిచాడు మధు.

ఆరాత్రి ఇక ఏవిషయమూ ప్రస్తావించటానికి పరంధామయ్యకు అవకాశం దొరకలేదు.

* * *

"నువ్వు నామాట తీసెయ్యవని తెలుసుండే వాళ్ళకు మాట యిచ్చాను"—

"నిజమే! నీమాట నేనెప్పుడూ గౌరవించాను. కానీ ఇది నాజీవితానికి సంబంధించిన సమస్య. కనీసం నాకు నచ్చిన పిల్లను పెళ్ళి చేసుకునేందుకైనా స్వతంత్రం లేదా?........"

"అంతటి తగని పిల్లను తీసుకొచ్చి నీకు కట్టబెట్టటాన్కి నేనేం మూర్ఖుడ్నికాను. ఇదిగో ఈ ఫోటో చూడు!.. పిల్ల బంగారు బొమ్మలా వుంది. కట్నం కూడా వేలకు వేలు యిస్తున్నారు. వాళ్ళు తొందర పడితే— ఏవేలాగా అభ్యంతరం చెప్పవని తాంబూలాలు పుచ్చుకొన్నాం— వచ్చే నెలలో ముహూర్తాలు కూడా వున్నాయి." అంటూ తన లాల్చీ జేబులోంచి ఫోటోఒకటి తీసి మధుకు ఇచ్చాడు. పరంధామయ్య.

"అవన్నీ నాకనవసరం! నేను రాధను తప్ప వేరే వర్ని చేసుకో దల్చుకో లేదు"— నిగునిశ్చయంగా చెప్పాడు.


ఆమాటతో పరంధామయ్య నిశ్చేష్టుడయ్యాడు. కొన్ని క్షణాలకు తేరుకొని—

"రాధ చచ్చి పోయిందిరా!" అన్నాడు...

.. ..

"వాళ్ళమ్మ తొందపడి ఎవడ్నో వయస్సు మళ్ళిన వాడ్ని తీసుకు వచ్చి వాడితో రాధకు పెళ్ళి చేయటాన్కి ముహూర్తం పెట్టించింది. పెళ్ళి మూడు రోజు లుండనగా వూరి చివర నూతిలో దూకి ఆత్మాహుతి చేసుకొంది రాధ....అప్పుడే ఇవాల్టికి నెలరోజులు కావస్తోంది!"—

పరంధామయ్య మాటలకు మధు అచేతనుడయ్యాడు.



జరిగిన కథ

రామదాసును హత్యచేసి, ఆయన దాచుకొన్న దంతా ఎవరో దోచుకుపోయారు. అంతక్రితమే సత్యమూర్తితో తన కథ కొంత చెప్పారు రామదాసు. ప్రకాశం తన సుగర్ ఫ్యాక్టరీలోసత్యమూర్తికి ఉద్యోగం ఇచ్చాడు. ఆ చుట్టుప్రక్కల ప్రకాశానికి చాల పరపతి ఉంది. అతనికి దామోదరం నమ్మిన బంటు. భానుమతిని వశపరచుకుంటే కావలసినంత ఆస్తి దక్కుతుందని అందుకు దామోదరం ప్రయత్నిస్తున్నాడు. సత్యమూర్తి, భానుమతి పరస్పరం ఆకర్షించుకున్నారు.

సుప్రభాతం (సీరియల్)

రంగధామ్

19

సమ్మె శాంతియుతంగా జరగాలని సత్యమూర్తి కోరిక. కాని ఉద్రిక్తులైన కార్మికులు మొదటిరోజున మిల్లులో పనికోసం వెళ్తున్న వారిపై దౌర్జన్యంగా ప్రవర్తించారు. అందుకు సత్యమూర్తి విచారించాడు. తను కోరినట్లు శాంతియుతంగా సమ్మె జరుగకపోతే, తన నాయకత్వం వదులుకుంటానని బెదిరించాక, వాళ్ళు దారిలోకి వచ్చారు. రెండురోజులు జరిగిన సమ్మెకు అధికారులు లొంగకపోయేసరికి, సమ్మెదారులు చాలామందికి ధైర్యం సడలిపోయింది. కొందరు మెల్లిమెల్లిగా పనిలోకి జారుకు[illegible]. నిర్జీవమయిన ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభమయ్యే సూచనలు కన్పించాయి. ప్రకాశం ఈ పనివాళ్ళమీద కక్ష గట్టాడు. తాను పిసమంతైనా వాళ్లకు లొంగి దల్చుకోలేదు.

మూడవనాటి సాయంకాలం, సత్యమూర్తికి సమ్మె జయప్రదమవుతుందనే నమ్మకం పోయింది. ఏం చెయ్యాలో తోచక ఇంట్లో కూచున్నాడు. మర్నాడు ఫ్యాక్టరీ తిరిగిపనిచేసే సూచనలు కన్పించాయి. ఆ రాత్రి అతను చాలా కలత జెందాడు. ఏమీ తోచక స్టేషనువైపు వెళ్ళాడు. అక్కడ గోపాలన్ కన్పించాడు. సత్యమూర్తిని చూడగానే, "ఏం సత్యమూర్తీ, ఎలాగుంది సమ్మె?" అని అడిగాడు. తన నతన వేళాకోళం చేస్తున్నాడేమోననిపించింది.

"చాలామంది పనిలోకి వెళ్తున్నారు. కాని మాకింకా ఆశవుంది."

"సమ్మె చాలావరకూ చెడిపోయిందంటున్నారు. ప్రకాశానికి రేపు ఫ్యాక్టరీ తిప్పగలనని ధైర్యం వుంది. మరి నువ్వేం చేస్తావు?"

"అదే ఆలోచిస్తున్నాను."

"నేనొక విషయం చెప్తాను విను. అసలు మీరు సమ్మె చెయ్యనేకూడదు. గాని, చేసిన తరువాత అపజయం పొందకూడదు", అన్నాడు గోపాలన్.

"అవును."

"కాని ప్రకాశం పట్టుదలకు భయపడి చాలామంది సమ్మె విరమించదల్చుకున్నట్లు తెలుస్తోంది."

"అదీ కొంత నిజమే."

"అసలునేనొక విషయం చెప్తాను విను. మీరూధికే [illegible] కాని, సమ్మె తప్పక జయమవుతుంది. [illegible]? ఇక ఎలక్షనులు రాబోతున్నాయి. ప్రకాశానికి వోట్లు కావాలి. అందుకు అతనికి అందరి మంచి కావాలి. కార్మికులకు తప్పకుండా ఉపకారాలు జరుగుతాయి. ఇప్పుడు సమ్మె జయప్రదమైతే తన ప్రతిష్ఠకు భంగమని చూస్తున్నాడు గాని, లేకపోతే మీకోరికలు తప్పక ఈపాటికి నెరవేర్చివుండేవాడు.' అన్నాడు గోపాలన్. అతనామాటలు అంటున్నప్పుడు సత్యమూర్తితో మరిద్దరు కార్మికులున్నారు. ఒకడు వీరయ్య అనే బాయిలర్ ఫైర్‌మన్— మరొకడు సీరాస్వామి అనే డ్రైవరు.

వీరిద్దరికీ గోపాలన్‌మాటలు చాలా అర్థవంతంగా స్ఫురించాయి. అవి వినగానే వాళ్లకు మంచి ఉత్సాహం వచ్చింది. ప్రకాశం ఎలక్షనులకు ఎలాగా నిలబడతాడు. అతనికి పడవలసిన వోట్లు తమచేతిలో చాల వున్నాయి. వాటిని పొందాలంటే తమకు కొంతైనా మంచిజరగాలి. కాని, "మనిషిని ఇరుకులోపెట్టి మన కోరికలుసాధించుకునేకన్నా, మనహక్కులను న్యాయంగాపోరాడి సాధించుకోవడం అవసరం' అన్నాడు సత్యమూర్తి.

"దానివల్ల పనులు సాధ్యంకావు. అవసరం వచ్చినప్పుడు రాజకీయ చతురత ఉపయోగించాలి" అన్నాడు గోపాలన్.

ఆరాత్రి వర్కర్లందరివద్దకూ సత్యమూర్తి వెళ్ళి సమ్మె నెలాగైనా జయప్రదం చెయ్యాలని బోధించాడు. రామస్వామీ, వీరయ్యకూడా అందరికీ సమ్మె తప్పక జయప్రదమవుతుందని బోధపరిచారు. మరునాడు పనివారంతా మిల్లుగేటుదగ్గర పికెటింగ్ చేసి, ముమ్మరంగా సమ్మె సాగించదల్చారు.

తను ఆశించినట్లు సమ్మె బలహీనమయ్యే బదులు, బాగా బలవంతమైందని తెలిసేసరికి ప్రకాశం ఉగ్రుడయ్యాడు.

అంతకుముందు రాత్రి ప్రకాశం తను అనూయాయులనందరినీ పిల్చి, పనివాళ్ళను కలుసుకుని వాళ్ళ ధైర్యం సడలేటట్లుచేసి, సమ్మె విరమింపజేసుకునేటట్లు చెయ్యమని చెప్పాడు. కాని అలా జరిగేబదులు సమ్మె బలవంతమెలా అయిందని, రంగారావునూ, బదరీని అడిగాడు. వాళ్ళు తాము చాలామంది కార్మికులను కలుసుకున్నామనీ, అందరూ రాబోయే ఎలక్షనులను దృష్టిలో పెట్టుకుని, ప్రకాశం తప్పకుండా తమ కోర్కెలను తీర్చగలడనే ధైర్యంతో వున్నారనీ, వాళ్లచేత సమ్మె మాన్పించడం అసాధ్యమనీ అన్నారు.

అదివిన్నాక తను ఫ్యాక్టరీ పూర్తిగా మూసేసి, వాళ్లకు తగినపాఠం చెప్పాలని అనుకున్నాడు క్రోధోద్రేకంలో. కాని దామోదరం అందుకు ఒప్పుకోలేదు. చాలాకొద్ది రోజులలో ఎలక్షనులు రాబోతున్నప్పుడు అలాంటిచర్య చాలా ప్రమాదకరమనీ మళ్లీవోట్లకోసం ఆపనివాళ్లవద్దకే తాము వెళ్లవలసి వస్తుందనీ అన్నాడు. చాలాసేపు ప్రకాశం, దామోదరం చర్చించుకున్నాక సమ్మె నాయకుల్ని పిలిచి కొంతవరకు పనివాళ్ల కోరికల్ని మన్నించ దల్చుకున్నారు. వెంటనే సత్యమూర్తినీ మరియితర ప్రముఖ కార్మికులనూ పిలిపించి వాళ్ల కోరికలను తెలియబర్చమన్నారు.

అంతవరకూ ప్రకాశం యొక్క ఉపకారాన్ని పొందుతూ, ఆ సమయంలో ప్రకాశానికి వ్యతిరేకంగా ప్రవర్తించవలసి వచ్చినందుకు సత్యమూర్తి కొంత విచారించాడు. కాని సంఘశ్రేయస్సుకోసం వ్యక్తిగత భావాలకు ప్రాధాన్యత ఇవ్వకూడదని తన భావాలనణచిపెట్టి, ప్రకాశంతో, కార్మికసంఘ కార్యదర్శిగా సంప్రతింపులు ప్రారంభించాడు. వాళ్ల కోరికలు విన్నకొద్దీ ప్రకాశానికి మనసులో క్రోధం హెచ్చినా, అది తరుణం కాదని వోపికపట్టాడు.

కార్మికులు కోరిన మొదటికోరిక, నాథన్‌ను మేనేజరుగా తొలగించమని. అందుకు ప్రకాశం ఎంతమాత్రం ఒప్పుకోలేదు. కాని ఇతరమైన కొన్ని కోరికలు, కరువుభత్యం గురించీ, సెలవుల గురించీ, పనివాళ్ళ సర్వీసులగురించీ కోరిన కోరికల కంగీకరించి, చివరకు ఫ్యాక్టరీని మరొక రెండేళ్ళు విజయవంతంగా నడిపిస్తే తక్కినకోరికలన్నీ తీరుస్తానన్నాడు. తమ కోరికలన్నీ నెరవేరకపోయినా, కొంతవరకైనా నెరవేరాయని కార్మికులంతా సంతోషించారు వెంటనే సమ్మె విరమణ జరిగింది. సత్యమూర్తిని అందరూ పొగడసాగారు.

తానిందువల్ల సాధించింది చాలాకొంచెమైనా సత్యమూర్తికీ సమ్మెచాలా తృప్తిని కలిగించింది. ఒకపనిని సాధించామనే ఆత్మవిశ్వాసం కలిగింది అంతేకాకుండా తను తన ఆదర్శాలకోసం పోరాడాలనే కృతనిశ్చయం కూడా కలిగింది. కార్మికులంతా అతనిని గౌరవించి, నాయకుడిగా అభిమానిస్తుంటే, ఇన్నాళ్లనుండి అతనిలో నిద్రిస్తున్న ఏదో చైతన్యశక్తి మేలుకున్నట్లైంది. తననందరూ ఒక ప్రముఖవ్యక్తిగా పరిగణించడం చాలా క్రొత్త అనుభవం. అది మనిషిలో చాలా మార్పుతెస్తుంది. దానివల్ల కొందరు ఉచ్ఛస్థితికీ వెళ్తారు, కొందరు పతనమవుతారు.

ఇదిజరిగిన కొద్ది రోజులకు ఒకనాడు ప్రకాశం సత్యమూర్తిని తనయింటికి పిలిపించాడు. సత్యమూర్తి సాయంకాలం ఆరుగంటలకు అతనిని కలుసుకోడానికివెళ్ళాడు. గదిలో ప్రకాశం ఒక్కడూ కూచుని వున్నాడు. సత్యమూర్తిని తనకెదురుగా కూర్చుండమని సైగ చేశాడు. సత్యమూర్తి కూచున్నాడు.

"మీచెల్లాయి విషయమేమైనా తెలిసిందా?" అని ప్రశ్నించాడు ప్రకాశం. ఫ్యాక్టరీ విషయాల గురించి చర్చిస్తాడేమోననుకున్న సత్యమూర్తికి ప్రకాశం స్వంతవిషయాలడగటం కొంత 'రిలీఫ్' కల్గించింది.

"లేదు" అన్నాడు.

వంటవాడు కాఫీ తెచ్చాడు. గదిలో మెర్కురీలైటు వెలుగుతోంది. గది చిన్నదైనా దానినిండా అందమైన రెండు సోఫాలు, నాలుగు కుర్చీలూ, ఒకటీపాయ్ వున్నాయి. పైన 'స్ట్రాబోర్డు' తో 'ఫాల్సురూఫింగు' చెయ్యబడింది. అందులోనుండి ఫాను తిరుగుతోంది. గోడలకు కొట్టిన పచ్చని 'డిస్టెంపరూ', గోడలమీద వేలాడుతున్న నాలుగు అందమైన పెయింటింగులు ముచ్చటగా వున్నాయి. అందులో ఒకటి దామెర్ల రామారావు గీసిన 'సిద్ధార్థరాగోదయం.'

ఇద్దరూ కాఫీ తీసుకున్నారు. తరువాత ఏం మాట్లాడాలా? అని ఇద్దరూ ఆలోచిస్తున్నట్లుంది. మళ్లీ ప్రకాశమే మాట్లాడాడు.

"అమ్మగారు కులాసాయేనా?"

"ఆ!." అన్నాడు సత్యమూర్తి, ప్రకాశం ఎందుకిలా మొదలెట్టాడా అని ఆలోచిస్తూ, తనుకూడా ప్రకాశాన్ని స్వంత విషయాలడిగితే ?

"నేను ప్రస్తుతం తిరుపతి వెళ్తున్నాను. తిరిగి వచ్చేసరికి పదిహేనురోజులు పడ్తుంది. నేను తిరిగి వచ్చేలోగా కార్మికులలో ఏ అలజడీ రాకుండా చూడాలి. అది చెప్పాలనే పిలచాను."

"ఎటువంటి అలజడీరాదు. మొన్న నువ్వు వాగ్దానం చేసినట్లుగా అన్ని పనులూ జరిగితే, కార్మికులకు ఎంతో సంతృప్తి కరంగా వుంటుంది."

"అవన్నీ ప్రస్తుతంలో జరపడం కష్టం. కాని కొన్నాళ్లకు ఎలాగైనా నెరవేరుస్తాననుకో....." అని ప్రకాశం అంటూంటే సత్యమూర్తి ఆశ్చర్యపోయాడు 'అంటే నువ్వనేది, మొన్న నువ్వు యిచ్చిన వాగ్దానాలు వట్టి నోటిమాటలేగాని, క్రియలోకి రావంటావు." అన్నాడు.

"అంతేననుకో. చూడు, ఎలక్షన్లు వస్తున్నాయి. ప్రస్తుతం నాకు చాలా డబ్బుకావాలి. అందువల్ల, నేనన్నట్లుగా కరువుభత్యం పనివాళ్లకు ప్రస్తుతంలో పెంచలేను. తక్కిన ఒప్పందాలు కూడా అమలులోకి రావడం కొంతకాలం దాకా సాధ్యంకాదు. అందువల్ల కార్మికులలో అలజడి రాకుండా, పనులు నిర్విఘ్నంగా జరిపించే బాధ్యత నీది." అన్నాడు ప్రకాశం.

"అది కుదరదు ప్రకాశం. నువ్విలా మాట మారుస్తే ఎంత అపఖ్యాతి పాలవవలసి వస్తుందో వూహించు. నిన్నునమ్మి పనిలోనికి వచ్చిన కార్మికుల ఆశలన్నీ నిరాశఅయితే వాళ్ల హృదయం ఎంత క్షోభిస్తుందో ఆలోచించు."

"అదంతానాకు తెలుసు. వాళ్లని నువ్వేదో చెప్పి సమాధానపర్చు."

"ఏమని చెప్పమంటావ్?"

"ప్రకాశం వూళ్లోలేడని, అతను రాగానే మాట్లాడుతాననీ, ఇదనీ, అదనీ, మొత్తానికి వాళ్ళు సమ్మెకు దిగకుండా పని చేయించు."

"అది నావల్లకాదు."

"నువ్వు నా మనిషివా? వాళ్ల మనిషివా? మూర్తి నిన్ను ఇక్కడికి పిలిపించి ఉద్యోగ మిచ్చింది ఇందుకేనా?"

"అదివేరే విషయం. అందుకు సర్వదా నీకు నేను కృతజ్ఞుణ్ణి. కాని ప్రస్తుతం మనం చర్చిస్తున్న విషయం నాకు సంబంధించినది కాదు. తమ రక్తం ధారపోసి నీ ఫ్యాక్టరీకి లాభాలు తెచ్చిపెట్టూ, నిన్ను సకల భోగభాగ్యాలలో తులతూగేట్లు చేస్తూ, తాము అర్ధాకలితో అర్ధనగ్నంగా జీవిస్తున్న కార్మికుల సంగతి. వాళ్లనధోగతి పాలు చెయ్యకు."

"వాళ్లను ఎక్కడ వుంచాలో నాకు తెలుసు. వాళ్ల బాగేదో నీకన్నా వాళ్లకు బాగా తెలుసు. నువ్వు కాకపోతే మరొకనాయకుడు దొరుకుతాడు. కాని నువ్వువాళ్ళకు నాయకుడవడం నాకు చాలా సంతోషం. ఇన్నాళ్ళూ నీ గురించి నేనంతగా పట్టించుకోని మాట వాస్తవమే.కాని నీలో ఇంత ప్రతిభవుందని నేనూహించలేదు. వాళ్లందరినీ, మనకుకావలసిన పద్ధతి లో నడిపించు. చాలా త్వరలోనే నీకొకమంచి ఛాన్సు తగిలేట్లు చేస్తాను." అన్నాడు ప్రకాశం, చిరునవ్వు లోలకబోస్తూ.

"నువ్వుపొరబడ్డావు ప్రకాశం. నేను అలాంటి వాణ్ణికాను. నేను చెయ్యదల్చుకున్న పనిని భగవంతుని యందు విశ్వాసంతో, త్రికరణశుద్ధిగా చేస్తాను. నేనుమొదట కార్మికుల విషయం అసలు పట్టించుకోనేలేదు. కాని రానురాను వారిమీద అత్యాచారాలు అధికమౌతూండే సరికి, చూస్తూ సహించలేక కార్యరంగంలోకి దిగవలసి వచ్చింది. అంతేకాని, ఇందులో అంతరార్ధమేదైనాగాని, రాజకీయాలుగానీ లేవు."

"కావచ్చు. కాని ఇప్పుడు నువ్వొక స్థానం సంపాదించుకున్నావు. అది సరిగా ఉపయోగించుకుంటే, నీకు చాలా లాభిస్తుంది."

"నన్నంత నీచుణ్ణిగా భావించకు."

"నీతులు పలుకుతున్నావా మూర్తీ! ఇది కలికాలం అని జ్ఞాపక ముంచుకో. మంచిగా పోవాలనుకున్నవాడు, శుద్ధ అవివేకి."

"ఏకాలమైనా మంచి మంచే, చెడు చెడే. కాలం మారినంతమాత్రాన వాటి ప్రభావం పోదు. ఏవో కొన్ని అవకాశాలు కలిసి వచ్చినంత మాత్రాన చెడే శాశ్వత జీవన విధానంలో పనికొచ్చేదికాదు కలికాలం.



వొచ్చేపోయేది మంచి మాత్రమే."

"పొరబడుతున్నావ్ సూర్తి, కాలంతో పాటు ధర్మం కూడా మారింది. ఇది ఎవరికి వారు బాగుపడ వలసిన కాలంగాని, ఒకరికోసం త్యాగం చెయ్యవలసిన రోజులు కావు. రాజకీయాలు లేందే పనులు జరుగవు. ఇంత డబ్బు నేనెలా సంపాదించానంటావు?"


"దామోదరం కుతంత్రాలవలన."


సుప్రభాతం

"రైట్. ఏది మంచిగా బ్రతికి సవ్వమాత్రం సంపాదించావో చెప్పు. మూడేళ్లక్రిందట నీతో చేసిన వారెంతమంది నా ఆశ్రయం సంపాదించుకుని బాగా డబ్బు గణించారు. నువ్వు ఒక్కసారైనా నా వద్దకువచ్చి, ఫలానాది కావాలని కోరుకున్నావా? అది చేతకానితనం. ఈనాడు పెద్ద నాయకుడిలా పని వాళ్ల మంచిచెడులు గురించి మాట్లాడడానికి వచ్చావు వాళ్ల గతి ఏమయితే నీకేం? ముందు నీదారి నువ్వు చూసుకో."

"అది నా అదృష్టం కాదు ప్రకాశం. నేను నీ భావాలన్నీ మునుపే పసిగట్టాను. ప్రపంచంలో చెడ్డనే చూశావు నువ్వు. కుతంత్రాలే ఫలించడం ఎరుగుదువు, దుర్బుద్ధి యొక్క ప్రభావం మీదే నీకు నమ్మకం కుదిరింది. అది పూర్తిగా నీతప్పు కాదు. అయినా నీ విచక్షణాజ్ఞానం కూడా ఉప యోగించవలసిన అవసరం వుంది. అప్పుడునీకుకొన్ని విషయాలు తట్టాయి. నేను ఉపకారం యొక్క మాధుర్యం చవి చూశాను. త్యాగంయొక్క మన శ్శాంతిని అనుభవించాను, సేవలో జీవితాన్నంకితం చెయ్యడంలో ఉత్పన్నమయ్యే పరమానందం తెలుసు కున్నాను. లోకంలో చెడు చెడునే తెస్తుంది. నీకెంత మంది శత్రువులున్నారో నీకు తెలుసు, మంచిమంచి నుత్పత్తిస్తుంది. ఒక దుర్మార్గుడి దురహంకారం వల్ల రెండవ ప్రపంచ సంగ్రామం జరిగింది. కాని చివరకు అది వాడినే అంతం చేసింది. ఒక మహాత్ముడి సంకల్పం, త్యాగనిరతి, అహింసా పథంలో సాగి, నలభై కోట్ల జీవరాసుల శృంఖలాలను విడగొట్టి స్వాతంత్ర్యం కల్పించింది, వారిలో వ్యక్తిగత కష్టాలు భరింపలేక నమ్మిన ఆదర్శం వదులుకోవడంకన్నా, అసలు ఆద ర్శమేలేకుండా, జడుడిలా, పశువులా జీవించటం మేలు. నేను నీభావాలకు తల ఒగ్గుతాననే భ్రమను విడిచి పెట్టు. నువ్విచ్చిన వాగ్దానాలనే నువ్వు నెరవేర్చు."

కొద్ది నిముషాలు ప్రకాశం ఏమీ మాట్లాడలేదు. అతని మనస్సులో అకస్మాత్తుగా కొన్ని ఆలోచనలు మొదలాయి. అతనికి సూటిగా కఠినంగా ఇంత వరకూ ఎవరూ నువ్వు చెడ్డమార్గంలో వెళ్తున్నావని చెప్పలేదు. సత్యమూర్తి మాటలు అతన్ని కొద్దిగా కదిలించాయి. సత్యమూర్తి ఉద్రేకంలో ఇంకా మాట్లాడసాగాడు. "చెడుమార్గంలో వున్న ఆకర్షణ నాకు తెలుసు. కాని దానినుండి తప్పించుకోందే మానవుడికి మనశ్శాంతి లేదు. డబ్బూ, అధికారం వున్నంతమాత్రాన జీవితంలో సుఖం లభించదు. పరుల శ్రేయస్సు నీ సంఘ శ్రేయస్సుని కోరడం లోనూ సాధించడంలోనూ సుఖంవుంది. మనం చెడు మార్గంలో వెళ్తున్నప్పటికి కొంతమందికి మంచి జరుగుతోంది కాబట్టే అదే సరైన మార్గంలా కన్పించ వచ్చు. దానిలో చాలా భ్రమలు కల్గించే శక్తి వుంది. కాని చెడువల్ల జరిగే మంచి, మంచికాదు. అది చెడు యొక్క వేరొక రూపం. ఎప్పుడో అది, పెంచిన పాములా, పోషించినవాళ్ళే కాటేస్తుంది. మంచి మార్గంలో వెళ్లేవాడికి, చెడు ఎదురైనప్పటికీ, అది చివరకు మంచిగానే మారుతుంది. మనకు స్వాతం త్రం వచ్చాక చాలామంది అనేక దుర్మార్గాలుచేసి డబ్బు సంపాదిస్తున్నారు. అవినీతి, ప్రబలి పోవడమే గాక, అది సాధారణమై పోయింది. కాని మన కళ్ల ఎదుటనే అనేక విషయాలు కన్పిస్తున్నప్పటికీ, మనం వాటిని తెలుసుకోలేక పోతున్నాం. ఒకప్పుడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం ఈనాడేమ యింది? భారతదేశంలోని ఎందరు భార్యల, తల్లుల ఉసురు తగిలిందో, అది పూర్తిగా దిగజారిపోయింది. రెండుమహా ప్రపంచ సంగ్రామాలలో మనకు కని పించినదేమిటి? దురాశ ఎక్కడ్నుంచి ప్రారంభమైందో చివరికి ఆదేశమే పతనమైపోయింది. అటువంటిబు







నిరుత్సాహము బద్ధకమూనా?
అజీర్ణమువల్ల కావచ్చు

మీ జీర్ణశక్తిపోతే మనస్సు సుస్థిరంగా ఉంచుకోలేరు. విసుగు చెందుతూ ఉంటారు. ఎడతెరపిలేకుండా ఇంటి పనులన్నీ చక్కబెట్టుకోవలసిన ఇల్లాళ్లు అజీర్ణంవల్ల బాధపడలేరు. హ్యూలెట్స్ మిక్స్చర్ వాడండి. అమోఘంగా పనిచేస్తుంది. కడుపులో ఇది రక్షణపూతగా ఏర్పడుతుంది. బాధకలిగించే ఆమ్లరసములను సరిపరచి తిన్న ఆహారము జీర్ణించుటకు ఉపకరిస్తుంది.

హ్యూలెట్స్ మిక్స్చర్ చంటిపిల్లల జీర్ణాశయ రోగములకుకూడా మంచిది. విరేచనములకు నల్లమందు కలిపిన హ్యూలెట్స్ మిక్స్చర్‌ను వాడండి. హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి ఉపకరించును.





C. J. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A నయనియప్ప నాయక్ స్ట్రీటు, మద్రాసు-1

JWT/CJH/335.

హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి ఉపకరించును

అనవేళొక చిక్కుప్రొంటే హిట్లరు ప్రపంచాన్ని కబళించి వేసేవాడు. కాని, విధి అనే దొకటుందనీ, భగవత్సంకల్పం మానవుడి ప్రయత్నంకన్నా గొప్పదనీ నిరూపించడానికి, అది అమెరికనుల చేతుల్లో పడింది. ఇదంతా మనకు ఆలోచిస్తే కనిపించే సృష్టి విచిత్రం. మంచిగా ఆలోచించి మంచికోసం పోతే ఏవనులగా వెయ్యలేమని నువ్వు అనుకుంటున్నావేమో, మంచిని చాతకానితనంతో పోల్చినప్పుడలాగావే అన్పిస్తుంది.

ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్

లైసెన్సు అక్కరలేదు. అమెరికన్ మోడల్. దొంగలు, క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉలా...స ప్రదర్శనాలు, యాత్రలు, ... ప్రత్యేకం నది. ఆటోమేటిక్ 50 షాట్లు ఏర్పాటు గలది తేలికైనది. ఇందు నుండి పేలువదు నిప్పు రవ్వలు మిమ్ము ... ...డును. ధర: 50 షాట్లు జర్మన్ మోడల్ నెం. 99 రు.15/50. వి.పి.పి. చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ ... 3/50. అదనపు షాట్లు 100కి రు. 5/-



JAPAN AGENCY (WAPT.15)
PHAPALA, ALIGARH

3 నెలలు ఉచిత బహుమతి



అందమైన స్త్రీలకు నిక్కో నూతనమైన ఆకర్షణీయమైన డిజైనులతో రంగులలో సరిక్రొత్త కాశ్మీర్ ఆర్ట్ చీరెలు వచ్చియున్నవి. పెద్ద సైజులలో మాత్రమే ... ... రు. 1 ... చీరెరు. 11 ... రు. 20లు; 3 కి రు. 28లు; 4 ... రు. 36/- రెండు లేక అంతక... ... ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గు... ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.

ARVIND AGENCIES (WAPT-22)
P. B. 1408, Delhi-6.

ఆపరేషన్ లేకుండా!

స్త్రీ సంజీవని నెం. 3
ముట్టు నొప్పి: బహిష్టు శూల

సమస్తదీర్ఘ, మొండి ముట్టుతయపు నొప్పి బహిష్టు శూలలను అతిశక్తివంతము, విశ్వసనీయమునైన, అపూర్వ మూలికలచే మాచే తయారు చేయబడిన దివ్యౌషధ సేవచే ఆశ్చర్యకరముగా సోదరిమణులు స్వస్థత నొందుటయే గాక మాతృత్వమును కూడా పొందియున్నారు. పథ్యములేదు.

వెల: 10-00 పోస్టేజి, ప్యాకింగ్ అదనం.

శ్రీ నాగార్జున మూలికా కుటీరం, తెనాలి (ఆంధ్ర)

సుప్రభాతం

కాని గాంధీజీని ఉదాహరణకు తీసుకో. ఆయన ఎంత గొప్పకార్యం, మంచిద్వారా సాధించాడు! మనిషిలో ప్రతిభ, కృషి వల్ల ఘనకార్యాలు సాధిస్తాడు గాని మంచిని వదులుకొని చెడుని అనుసరించడం ద్వారా కాదు. నువ్వు ఈ విషయాలు పూర్తిగా ఆలోచించి, నువ్వు కార్మికులకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో ఒక నిర్ణయానికి రా!'' అని సత్యమూర్తి లేచాడు.

అంతవరకూ అన్నిమాటలూ మౌనంగా విన్న ప్రకాశం, సత్యమూర్తి లేచి వెళ్తుంటే, అతనివైపు చూసి మౌనంగా తలూపాడు. సత్యమూర్తి వెళ్లిపోయాడు. ప్రకాశం చాలాసేపు అలాగే కూచున్నాడు. అతని మనస్సులో ఏవేవో దృశ్యాలు మెరిగాయి. ఒంటరిగా ఆగదిలో కూచుని జీవితపు పాతపుటలు తిరగేసుకున్నాడు. తను ఎటువంటి పరిస్థితులలో, ఈస్థితికి వచ్చాడో ఆలోచించుకున్నాడు. తన చుట్టూ వున్న వ్యక్తులు ఎంత ప్రమాదకరమైన వ్యక్తులైనప్పటికీ, తనంటే వాళ్లు ఎందుకు భయపడేదీ తనకు తెలుసు. సత్యమూర్తికి కార్మికుల మనస్తత్వం ఏం తెలుసు? మూడు నిముషాల్లో వాళ్లందర్నీ సత్యమూర్తికెదురు తిరిగి, అతన్ని చావగొట్టేట్టు చెయ్యగలడు. కాని సత్యమూర్తిమీద తన కుట్రని ప్రయోగించటం ఇష్టంలేదు. అలాంటివాళ్లు కూడా తనకు కావాల. ప్రతివ్యక్తిలోనూ తనకు పనికివచ్చే గుణాలుంటాయి. వాటిని తను ఉపయోగించుకోవాలి. సత్యమూర్తి అమాయకుడని ఇంతకాలం అనుకుంటూ వచ్చాడు తను. అతను అమాయకుడు కాడనీ ఆలోచనాపరుడనీ తెలుస్తోంది. సత్యమూర్తి అన్నమాటలు మరొకరి నోటవెంట వినివుంటే తను పట్టరాని క్రోధంతో వాళ్లను అవమానించేసి వుండేవాడు. కాని సత్యమూర్తి సంగతి వేరు. అతను తనను చిన్నప్పటినుండీ ఎరుగును. తన హృదయాన్ని బాగా అర్థం చేసుకున్నవారిలో సత్యమూర్తి ఒకడు. సత్యమూర్తి తను కోరిన నైచ్యానికి దిగడు. అందువల్ల ఫ్యాక్టరీ కార్మిక సంఘానికి మరొక నాయకుణ్ణి చూడాలి. అతను తిరుపతివెళ్లి వచ్చాక చెయ్యవలసిన ప్రయత్నం. ఈలోపల సత్యమూర్తి కోరినట్లు, తన వాగ్దానాల్ని నెరవేర్చడమే సరైన పద్ధతి.

* * *

భానుమతి పరీక్షలయిపోయాయి. సెలవుల్లో ఆమె చెయ్యవలసిన కార్యక్రమం గురించి ఆలోచించసాగింది. రామవరంలో జరిగిన విషయాలన్నీ సత్యమూర్తి ద్వారా ఆమెకు తెలుస్తున్నాయి. ఆమె రామవరం వెళ్లివచ్చాక సత్యమూర్తి రెండుసార్లు విశాఖపట్నం వచ్చి భానుమతిని కలిశాడు. కార్మిక సంఘానికి నాయకుడిగా తన అనుభవాలన్నీ ఆమెతో చెప్పాడు. ఈ రెండుసార్లూ వాళ్లిద్దరూ బీచిలో కూచుని మాట్లాడుకున్నారు. సత్యమూర్తి ఇకనుంచీ తను వారానికొకసారైనావచ్చి భానుమతిని కలుస్తానన్నాడు. ఇద్దరి భావాలు చాలవరకూ ఏకీభవించడంవల్ల, ఇద్దరిలోనూ స్నేహం అభివృద్ధి పొందసాగింది. మనియార్డరు రహస్యం అలాగే వుండిపోయింది. సత్యమూర్తి ఎంత ప్రయత్నించినా అది తెలలేదు.

వీరిద్దరినీ సన్నిహితం చేస్తున్నది, పరస్పరం ఒకరియందొకరికిగల గౌరవభావమేగాక, ఏదో అజ్ఞాత సంబంధంకూడ వున్నట్లనిపించేది. సాధారణంగా ఇద్దరి మనస్సుల్లోనూ ఒకేరకపు భావాలు కల్గుతూండేవి. వేరాయి మగవాళ్లను దూరంగావుంచే భానుమతి, సత్యమూర్తి విషయంలో పూర్తిగా నిర్భయంగా వుండసాగింది. దానికి కారణం సత్యమూర్తి యొక్క నిర్మల అంతఃకరణ ఒక్కటేకాక, భానుమతిపైని సత్యమూర్తికీ, అతనిపై ఆమెకూ ఒకవిధమైన అనురాగం జనించింది. అది వారిమనసులోనిండి, ఒకరినొకరు చూసుకునేటప్పుడుకలిగే ఆనందం ద్వారా, ఒకరికోసం ఒకరు ఎదురుచూడడం ద్వారా వ్యక్తమయ్యేది.

ఎన్నిపనులున్నా వారానికొకసారి విధిగా ఇద్దరూ కలుసుకుని రెండుమూడు గంటలు, బీచిలోనో, భానుమతి ఇంటివద్దో మాట్లాడుకుంటూండేవారు. మనియార్డరుగురించి భానుమతి రామవరం వచ్చి వెళ్లాక రెండు నెలలుగడిచి, రెండు మనియార్డరులు వచ్చినా, సత్యమూర్తి, అసలు వ్యక్తిని పట్టుకోలేక పోయాడు. ఆ అజ్ఞాత వ్యక్తి, ఎవరో ఇతరులద్వారా పోస్టాఫీసుకు మనియార్డరు పంపుతున్నాడుగాని, తను బయల్పడటంలేదు. మూడవ నెలకూడా అలాగే జరిగింది.


ఆరోజు జూన్ పదిహేనవ తారీఖు. సాయంకాలం అయిదుగంటలైంది. భానుమతి, అలా వెళ్లివస్తానని ఇంట్లోచెప్పి బీచివైపు బయల్దేరింది. ఆమెమనసు సత్యమూర్తికోసం వెదుకుతోంది. బస్సుస్టాండువద్ద అప్పుడే బస్సు దిగుతున్న సత్యమూర్తిని చూడగానే ఆమెమనస్సు రెక్కలు విప్పిన పావురంలా ఎగురసాగింది. ఆమె తెల్లనిచీర కట్టుకుని, తెల్లనిరవిక వేసుకుంది. ముఖంమీద సన్నటి, పొడుగుపాటి బొట్టు పెట్టుకుంది. వాల్జడవదులుగా వేసుకుంది. ఆమె నిరాడంబరతలో ఉత్పన్నమైన అందాలు సత్యమూర్తిని కొద్దినిముషాలు ఆమెవైపు దీక్షగా చూసేట్లుచేసాయి. అతను వేసుకున్న పంచే, లాల్చీకూడా తెల్లనివే సన్నగా, పొడుగ్గా, తెల్లగావుండే అతనివిగ్రహంకూడా భానుమతిని ఆకర్షించింది. అదే మొదటిసారిగా వారిద్దరిలోనూ స్త్రీ, పురుషభావం జనించింది. తన ప్రక్కనే వున్నా, తనవైపు తీరగా చూస్తున్నాడనే భావం, ఆమెలో సంతోషమూ, సిగ్గూ కలిగించింది. తన కోసం ఎదురుచూసి తను కన్పించగానే విప్పారిన ముఖంతో తనను కలుసుకున్న భానుమతిని చూస్తూ తనలో ఏదో ఒక అజ్ఞాతశక్తి మేలుకుని తను మరిచిపోయిన జీవిత మాధుర్యాన్ని తన కళ్లముందు ప్రత్యక్షం చేస్తున్నట్లనిపించి ఎంతో ఉత్సాహం కలిగింది సత్యమూర్తికి.

ఇద్దరూ బీచివద్ద కొంతసేపుగడిపి, తరువాత భానుమతి ఇంటికి వెళ్దామనుకున్నారు. ఆరోజు మనియార్డరు వచ్చిందని భానుమతి చెప్పింది. దానికి సత్యమూర్తి ఆ క్రితంరోజంతా కూడా పోస్టాఫీసవద్ద పడిగాపులు పడ్డాననీ, కాని ఈసారికూడా, రైల్వే పోర్టరు సింహాద్రిడబ్బు తెచ్చి కట్టాడుగాని, అసలు వ్యక్తి రాలేదని చెప్పాడు. ఒక విషయం పట్టుకు కనిపెట్టానన్నాడు. అదేమిటంటే సరిగ్గా దామోదరం ఆ ప్రాంతాల్లోలేని సమయం చూసుకుని వస్తున్నాడు. సింహాద్రి ఆరోజు కూడా దామోదరం పోస్టాఫీసువద్ద కాసాడు. కాని మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రక్క హోటలుకి వెళ్లాడు. సరిగ్గా ఆ సమయంలో సింహాద్రి వచ్చి కట్టేశాడు. అదే తనకు విచిత్రంగా వుంది.

(సశేషం)

జీవన్‌టోన్

రిజిస్టర్డు నెం. 218726



పత్రికలలో ప్రకటన చేసిన ఔషధాలను సేవించి, ఫలితాలను పొందనివారు అనేకులున్నారు. కాని జీవన్‌టోన్‌ను కొనుక్కొని దానిని ఉపయోగించి ప్రయోజనం పొందండి. జీవన్‌టోన్ కేవలం వనస్పతి కొవ్వు నుంచి తయారు చేయబడినది. జంతువుల కొవ్వు చేరుట వల్లనే యీ అనుకోనటువంటి బలిష్టతకు కారణమని కొందరనుకొందురు. కాని అది యిందు చేర లేదు.

జీవన్‌టోన్ గుణములు:

ఎంత మంచి ఆహారము తిన్నా ఎముకల పోగువలె, బలహీనంగా ఉండేవారు కొంతమంది ఉన్నారు. అట్టివారికి జీవన్‌టోన్ మంచి బలాన్ని, లావును, బరువును ఇస్తుంది. ఆకలి లేనివారికి మంచి జీర్ణశక్తి నిస్తుంది. ఇది బలహీనత, కాళ్ళు చేతులు తేలిపోవుట, తల తిరుగుడు, రక్తహీనతలను పోగొట్టి, పరిపూర్ణమైన దేహారోగ్యాన్ని, పుష్టిని ఇస్తుంది. శరీరం ఎరుపు ఛాయ పొందటానికి జీవన్‌టోన్‌తో టొమాటోలు తీసుకోండి. ఆరోగ్యవంతులకు కూడ జీవన్‌టోన్ మంచిది.

జీవన్‌టోన్ తీసుకొన్నప్పుడు మీరు కొంత శరీరవ్యాయామం చెయ్యటం మంచిది. లేకపోతే మీ శరీరం అనవసరంగా లావెక్కుతుంది. కావలసిన బరువు, బలిష్ఠత చేరిన వెంటనే జీవన్‌టోన్ సేవించడం నిలపడం మంచిది. స్థూలకాయులు జీవన్‌టోన్ తీసుకొనుట మంచిదికాదు. స్త్రీలు బహిష్టుకాలంలో తీసుకొనకూడదు.

వెల: **450** గ్రాములు. రూ. **10/-** *వి. పి. పి. కి వ్రాయండి*

JOTHI HOSPITAL

POST BOX No. 1413. 32, VENKATANARAYANA ROAD, MADRAS-17.

Resident Doctor: **Dr. DAMODARAM,** M.A. I.A.D.S.

పిల్లల వ్యక్తిత్వం

"పిల్లలకి వ్యక్తిత్వం ఏమిటి?" అంటూ ఆశ్చర్య పడే వాళ్ళూ వుంటారు. పిల్లలనగానే తల్లితండ్రుల మాట జవదాటకుండా బుద్ధిగా చదువుకుని క్లాసులో ఫస్ట్ ర్యాంక్ సంపాదిస్తే చాలని చాలామంది తల్లి తండ్రులు అభిప్రాయపడడం చూస్తూ వుంటాం. పిల్లలకి కూడా అభిరుచులూ, అభిప్రాయాలూ, యిష్టాయిష్టాలు వుంటాయని గుర్తించి వాటిని గౌరవించాలనీ, తద్వారా పిల్లలకి సంతోషం కలిగించాలని ఆలోచించరు యిలాంటి వాళ్ళు.

"నాకీ గళ్ళ షర్ట్ వద్దు. ఆ ఎర్రది కావాలి" అని పేచీ పెట్టిన కుర్రవాడిని తల్లి,

'నీ మొహం! ఇదే యిప్పటి ఫాషన్. ఇదే వేసుకోవాలి నువ్వు" అని బలవంతం చేస్తుంది.

రంగు పెన్సిళ్ళతో తెల్లకాగితం మీద కాకి, పిల్లి, ఎలుక, ఏను బొమ్మలు గీసి ఆనందించే ఎనిమిదేళ్ళ కుర్రవాణ్ణి "వెధవాయీ, నీకు ఇంగ్లీషులో వచ్చిన మార్కులెన్నో జ్ఞాపకం వున్నాయా! ఏమిటా పిచ్చి గీతలూ, అప్రయోజకుడా!" అని చివాట్లు వేసే తండ్రులు అనేకమంది. వాడు గీస్తున్న పిచ్చిగీతలు ఏమిటి? ఆ గీతల్లో ఏవైనా చిత్రాలు రూపుదిద్దుకుంటున్నాయా? ఈ పిల్లవాడు భవిష్యత్తులో చిత్రకారుడు కాగలడేమో అని ఒక్కక్షణం ఆలోచించి, వాడికి డ్రాయింగు పుస్తకం ప్రెజెంట్ చేస్తే, పిల్లవాడు తండ్రిని ఎంతో గౌరవిస్తాడు. చదువుతోపాటు చిత్రకళ నొక హాబీగా అభ్యసించి తద్వారా ఎంతో ఆనందాన్ని పొందగలుగుతాడు.

నిత్యజీవితంలో మనం నిర్వర్తించవలసిన విధులెన్నో వుంటాయి. ఇవి తప్పించుకోడానికి వీలు లేనివి. ఇందువలన మనస్సుకీ శరీరానికీ పరిశ్రమ కలుగుతున్నది. ఈ పరిశ్రమ వలన పొందిన అలసట తీర్చుకోడానికి మనస్సుకీ శరీరానికీ కూడా విశ్రాంతి కావాలి. ఈ విశ్రాంతి సమయాలలో మనస్సుకి ఉల్లాసం కలిగే కార్యక్రమాల కోసం మనం ఎదురు చూస్తూ వుంటాం. చిత్రకళ, సంగీతం, తదితర లలితకళలూ, మనస్సుకీ ఉల్లాసాన్నీ, ఉత్తేజాన్నీ కలిగిస్తాయి. వ్యక్తిలో ఆర్ద్రతను నింపుతాయి. హృదయాన్ని స్పందింప జేస్తాయి. నిత్యజీవిత విధుల్లో వేడెక్కిన మెదడుపై పన్నీటి వర్షం కురిపిస్తాయి. పిల్లలకి కూడా ఇలాంటి ఉత్తేజకరమైన హాబీలు వుండాలి. ఎప్పుడూ చదువుతూ నీడపట్టున కూర్చునే పిల్లలకీ, చదువుకూ, ఆటలకూ, తదనుగుణంగా కాలాన్ని కేటాయించి వివిధ విషయాల్లో నైపుణ్యం సంపాదించగలిగే పిల్లలకీ ఎంతో తేడా వుంటుంది. పిల్లలు పెద్దవాళ్ళై వ్యక్తులుగా, పౌరులుగా బ్రతకడానికి ధైర్యం. నిజాయితీ, ఓర్పు, నేర్పు, లౌక్యం యిలా ఎన్నో గుణాలు అవసరం. చదువుతోపాటు యివన్నీ నేర్చుకోలేని వాళ్ళు మానసికంగా దుర్బలులై ప్రతి సమస్యకూ యితరుల సలహా సంప్రతింపులపై ఆధారపడి బ్రతుకుతూండడం మనం చూస్తూనే వున్నాం. పిల్లలకి మంచి బట్టలు కుట్టించడం, చక్కగా అలంకరించడం, మంచి పాఠశాలలో చేర్పించడం అవసరమని ఎలా అనుకుంటున్నామో, వాళ్ళ మనోభావాలు ఏ గతిని వున్నాయో, వాళ్ళ అభిరుచులు ఎలాంటివో, అన్నీ గమనించడం అంతకన్నా ముఖ్యం అనుకోవాలి. కేవలం గమనించడమే కాదు. హద్దు మీరినప్పుడు పిల్లలను సరిదిద్ది అదుపులో పెట్టడం కూడా చాలా అవసరం. పిల్లలను సమర్థులైన వ్యక్తులుగా సరిదిద్దడం చాలా కష్టమైన పనే నిజానికి. ఇందుకు తల్లితండ్రులకు ఎంతో ఓర్పూ, నేర్పూ అవసరం. ముఖ్యంగా పిల్లలకు తమపై ప్రేమాదరాలు నశించకుండా చూసుకోవాలి. అందుకే ఎప్పుడూ వాళ్ళని ఆజ్ఞాపిస్తూ, వాళ్ళని ప్రతి విషయానికీ విమర్శిస్తూ, వాళ్ళ యిష్టానికి విలువలేనట్లు ప్రవర్తించే తల్లితండ్రులంటే పిల్లలకి భయం తప్ప గౌరవం వుండదు. వాళ్ళ చాటున యిష్టం వచ్చినట్లు అల్లరి చేసి వాళ్ళు రాగానే 'గప్‌చుప్' అయిపోతారు. కానీ తల్లితండ్రులపై గౌరవంతో అల్లరి మానరు. అందుకే పిల్లలకి ప్రతి విషయమూ స్నేహపూర్వకంగా చెప్పాలి.

"నీళ్ళల్లో ఆడితే తంతాను" అంటారు కొందరు పిల్లల్ని.

"నీళ్ళల్లో ఆడితే జలుబు చేసి జ్వరం వస్తుంది. డాక్టర్ ఇంజక్షనిస్తాడు. బడికి వెళ్ళకపోతే పాఠాలు పోతాయి. పరీక్షల్లో మార్కులు రావు" అనే వాళ్ళూ వున్నారు. రెండోరకం వాళ్ళ పిల్లలు నిజంగా నీళ్ళల్లో ఆడరు. నాన్న చూస్తే తంతాడని కాదు. పరీక్షలు జ్వరం, ఇంజక్షన్లు—యివంటే అయిష్టం—మొదటిరకం వాళ్ళ పిల్లలు నాన్న ఆఫీసు కెళ్ళగానే నీళ్ళల్లో ఆడడానికి బయల్దేరతారు. మరికొందరు వాదిస్తుంటారు. వీళ్ళు పిల్లలకి వూరికే పిరికి మందు పోసి వాళ్ళని ఒట్టి అసమర్థులుగా తయారు చేస్తారు.

"చీకట్లో ఒకతెవూ వెళ్ళకే తల్లీ—పాములుంటాయి. నీకేం కావాలో చెబితే నేను తెచ్చివ్వనూ!" అంటారు ఏడేళ్ళ పాపతో. గృహావరణలో పాములుండడం అరుదు ప్రతియింట్లోనూ టార్చిలైట్లు వుండే రోజులు కదా యివి! "టార్చి తీసి కెళ్ళు పాపా!" అంటే పాప టార్చి తీసికెళ్ళి తన పని పూర్తి చేసుకుని రాలేదూ? ఈ పాపకి ఇరవై ఏళ్ళొచ్చినా చీకటంటే భయం పోదు. నిద్రపోతున్నప్పుడు కూడా పెద్ద లైటు వెలగాలంటుంది. అంతే కాదు, చీకట్లో నుంచి ఏ వస్తువు కావాలన్నా పరుల సహాయం కావాలి. ఈ భయం ఆ జన్మాంతం అంటి పెట్టుకునుంటుంది. పెద్దదై పెళ్ళాడి భర్తతో వెళ్ళి వంటరిగా గడపాలంటే, అతనికి నైట్ డ్యూటీ లుండే ఉద్యోగం అయితే ఇంక ఆ పిల్ల అవస్థ చూడాలి!


చీకటి మాట అలా వుంచండి. గాజుగ్లాసులు, ప్లేట్లు, కప్పులు యిలాంటి వాటిని చాలామంది పిల్లలకి యివ్వరు. "నువ్వు పగలేస్తావు. నీ మొహం, నేనిస్తాలే నాన్నగారికి కాఫీ" అంటారు.

ఇందువలన పిల్లల్లో ఆత్మవిశ్వాసం పోవడానికి అవకాశం వుంది. నిజంగానే నేను పగలేస్తానేమో అని భయం. పది, పదకొండేళ్ళ పిల్లలు గాజుగ్లాసు ఎందుకు పగలగొడతారు! అలాకాక, "జాగ్రత్తగా తీసుకెళ్ళమ్మా!" అని ఒక్కసారి చెబితే చాలు. ఆ వయస్సులో పిల్లలకి పనులు చేయాలంటే చాలా సరదా వుంటుంది. చక్కగా నేర్చుకుంటారు కూడా.

"నువ్వు స్టౌ దగ్గరకు రాకు. ఫ్యాన్ స్విచ్చి వేయకు, రేడియో పెట్టకు, లైట్లు వెయ్యకు" యిలా శాసిస్తారు కొంతమంది తల్లులు...

పిల్లలకి రేడియో పెట్టాలని, ఫ్యాన్ వేయాలని, ఎంతో కుతూహలంగా వుంటుంది. మరీ చిన్నపిల్లలయితే సరే. కొంచెం పెద్దపిల్లలు, ఎనిమిదేళ్ళపైన పిల్లలు ఫ్యాన్ జాగ్రత్తగానే పెట్టగలరు. రేడియో కూడా ఒక్కసారి చూపిస్తే పెట్టగలరు. లైట్ వేయగలరు. ఇక వాళ్ళని ఎందుకు శాసించడం!

"రేడియో మెల్లిగా ఆన్ చెయ్యాలి, వాల్యూం బాగా తగ్గించి మీటరు మార్చాలి, బ్యాండ్ కూడా అలాగే మార్చాలి. ఫలానా స్టేషన్ ఫలానా చోట



వస్తుంది'' అని ఒక్కసారి చెబితే పిల్లలు నేర్చుకుని రేడియో చాలా జాగ్రత్తగా పెడతారు.

అలాకాక అసలు రేడియో ముట్టుకోవద్దని ఆజ్ఞాపిస్తే ఎవరూ చూడకుండా ఒక్కసారి గబగబ అన్ని స్టేషన్లూ తిప్పేసి, ఏ వాల్యూం కంట్రోలో పెడగొట్టేసి ''నేను ముట్టుకో లేదమ్మా' అని అబద్ధా లాడేస్తారు.

పిల్లలకి చిన్నతనం నుంచీ వస్తువులను జాగ్రత్తగా వాడుకోడం నేర్పాలి. పొదుపుగా వాడుకోడం, జాగ్రత్తగా పెట్టుకోడం, అలవాటు చేయాలి. అందువలన వాళ్ళకి అప్పగించిన వస్తువులను గురించి మనకి బెంగ వుండదు. ఆడపిల్లలు చాలామంచి రిబ్బన్లూ, గాజులూ, వీటి విషయంలో చాలా జాగ్రత్తగా వుంటూ వుంటారు. రంగురంగుల రిబ్బన్లూ, బట్టలతో మ్యాచ్ అయ్యేవి ధరించడం ఫ్యాషన్ కదా! రిబ్బన్లు వారానికొకసారి ఉతుక్కుని దాచుకోడం సమయాలకు సరిపడేలాగ వాటిని ధరించడం పిల్లలకు నేర్పాలి. అందువలన పెద్దయిన తరువాత బట్టలు మాయకుండా ధరించడం. ఇల్లూ వాకిలీ శుభ్రంగా వుంచుకోడం, డబ్బును పొదుపుగా వాడుకోడం అలవడతాయి. చిన్నతనంలో వస్తువులను విచ్చలవిడిగా వాడేసి ప్రతిదీ అజాగ్రత్తగా చూసుకునే పిల్లలకి పెద్దయిన తరువాత కూడాల గుణాలే అంటి పెట్టుకుని వుంటాయి. అంచేత పిల్లల వ్యక్తిత్వం ఎలా నిర్మితమౌతోందో ఒకకంట కనిపెట్టి వుండాలి తల్లితండ్రులు. చదువులో ఆటల్లో, లలితకళల్లో అన్నింటిలో కుతూహలం కలిగించాలి. వాళ్ళ ఉత్సాహంగా ఆశావహంగా వుండేటట్లు చేయాలి. స్వతంత్రంగా ఆలోచించే శక్తినీ, తమ పనులు తాము చేసుకోగలిగే శక్తినీ వాళ్ళకి కలిగించాలి

కొంతమంది పిల్లలు మరీ అమాయకంగా చాలా మెత్తగా వుండి, బళ్ళో అన్నీ పారేసుకోడమో, ఎవరి చేతనో దెబ్బలు తినడమో చేసి ఏడుస్తూ వస్తారు వాళ్ళు తల్లితండ్రుల సానుభూతిని ఎక్కువగా ఆశిస్తారు. ఈ సానుభూతి యాచకత్వం పిల్లల్లో పెరగనివ్వకూడదు.

''నీ పెన్సిల్ ఎవరు లాక్కున్నారో, వాడి దగ్గరకి వెళ్ళి వాణ్ణి బెదిరించి తెచ్చుకో! నీకేం భయంలేదు. ఇవ్వనంటే మాస్టారికి చెప్పు'' అని ధైర్యం చెప్పాలిగాని ''నేనడుగుతా వుండు ఆ వెధవని. మా పిల్లాడి పెన్సిల్ ఎందుకు లాక్కున్నావని. వాడితో స్నేహం మానెయ్'' అనకూడదు. పిల్లల తగాదాల్లో పెద్దలు తల దూర్చడమంత తెలివితక్కువ మరొకటి వుండదు.

ఏ విషయంలోనైనా తల్లి పిల్లలను కోప్పడు తున్నప్పుడు తండ్రి వాళ్ళని సమర్థించి వాళ్ళ ఎదుటే ఆవిణ్ణి తిట్టడం, అలాగే తల్లి తండ్రిని అనడం చేయకూడదు. ఇందువలన పిల్లలకి తల్లి అంటే గౌరవం చెడుతుంది. తండ్రి ఆఫీసు నుంచి రాగానే తల్లిమీద పితూరీలు చెబుతారు. ఈ గుణం పెద్దైన తరువాత వివిధ రూపాలు దాలుస్తుంది. అందుచేత ఒకళ్ళు పిల్లల్ని కోప్పడినప్పుడు రెండవవాళ్ళు చూసీ చూడనట్లు ఊరుకోవాలి. పిల్లలు వచ్చి తమ ఎదుట కంప్లయింట్ చేస్తే, ''మీరు అల్లరి చేశారు గనుక కోప్పడ్డారు. ఇంకెప్పుడూ చేయకండేం!'' అని చెప్పాలి.

అక్కచెల్లెళ్ళు, అన్నతమ్ముల మధ్య ఐకమత్యం వుండేలాగు, వాళ్ళు ఒకరొకరు ప్రేమగా చూసుకునే లాగా పిల్లలకు సుశిక్షణ యివ్వాలి. వాళ్ళల్లో వాళ్ళకి తగాదాలు రావడం సహజం. ఈ తగాదాల్లో తల్లి తండ్రులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. పిల్లలందర్నీ సమానంగా ప్రేమించగలగాలి. వాళ్ళకి కుట్టించే బట్టల్లోగానీ, ఏ విషయంలోగానీ సమానత్వాన్ని పాటించి వాళ్ళ మనస్సుల్లో ఎటువంటి అసూయకూ తావివ్వకూడదు. కొందరు పిల్లలు ప్రతి చిన్న విషయానికి అలిగి, మారాం చేసి తాము కోరింది పొంది తీరాలని పట్టుబడతారు. ఈ మంకు పట్టు అలవాటు పడిన పిల్లలు కోపిష్ఠులుగా, అసహన పరులుగా ఎదుటి వారిని ఏమాత్రం అర్థం చేసుకో లేని వారుగా తయారవుతారు. ఈ అలకలు అలవాటు చేయకూడదు పిల్లలకి.

''నా కిప్పుడు వాళ్ళ వేణూ బంతి లాంటిది లేకపోతే అన్నం తినను'' అని మొండికేస్తాడు ఆరేళ్ళ రాముడు. అమ్మ బ్రతిమిలాడుతుంది. ఎన్నో చెబుతుంది. వాడు వినడు. ఏడుస్తాడు. క్రిందపడి దొర్లుతాడు. అమ్మకి కోపం వచ్చి వీపు మీద రెండు వేస్తుంది. వాడి ఏడుపు శ్రుతిమించి రాగాన పడుతుంది. ఈలోగా నాన్న వస్తాడు. రాముని సముదాయిస్తాడు. బజారుకి తీసుకెళ్ళి బంతి కొనిపెడతాడు. రాముతో అమ్మ మాట్లాడదు. అయినా వాడికి అమ్మంటే లక్ష్యంలేదు. నాన్న మంచివాడు. ఏది కావాలంటె అదే కొనితెస్తాడు. వేణూ మూడు చక్రాల సైకిల్ కొనుక్కున్నాడు. అలాంటి తెస్తేగానీ అన్నం తిననని మొండికేశాడు మళ్ళీ రాము. రాము నాన్న దగ్గర డబ్బుల్లేవు. అందుకని ఎన్నో చెప్పాడు. రాము వినలేదు. నాన్న కూడా రెండు అంటించాడు.

''నాన్నా మంచివాడు కాదు'' అనుకున్నాడు రాము. వాడికి అమ్మ మీదా నాన్న మీదా కోపం వచ్చింది.


''వాడికి మీరే నేర్పారు ఈ మొంకుతనం'' అన్నది తల్లి

ఇద్దరూ వాదించుకున్నారు.

అయితే ఏం లాభం, రాముకి ప్రతిదానికీ పట్టు బట్టడం, అది సాధించలేక ఏడవడం అలవాట యింది. బంతి కోసం మారాం చేసిన నాడే, ''ఇవ్వాళ కొనరు, నీ యిష్టం అన్నం తింటే తిను లేకపోతే లేదు. నాన్నగారి దగ్గర డబ్బుల్లేవు. రేపు యితే కొనిపెడతారు'' అని కచ్చితంగా చెప్పితే ఏమవుతుందో ఆలోచించండి. వాడు కొంచెంసేపు బింకంగా వుండి, మీరిహ వాణ్ణి సాగదీయరని తెలిసిరాగానే పిల్లలా వచ్చి అన్నం తింటాడు. పిల్లలకు చనువూ యివ్వాలి. ఒకొక్కసారి వాళ్ళ దగ్గర మనం బెట్టుగానూ వుండాలి. పరిస్థితులతో రాజీపడడం, వివేకంగా ప్రవర్తించడం వాళ్ళకి అలవడడం యిలాగే కదా మరి! చిన్నతనంలో రూపుదిద్దుకునే వ్యక్తిత్వమే పెద్దైన తరువాత ఉపకరించేది.

పిల్లలు చదివే పుస్తకాలను, వాళ్ళు ఆడే ఆటలను, పిల్లల స్నేహితులని కూడా మనం కనిపెడుతూ వుండాలి. స్నేహితుల ప్రభావం పిల్లల మీద ఎక్కువగా వుంటుంది. అంచేత స్నేహితులు ఎలాంటి వారో, వాళ్ళ స్నేహం వలన మన పిల్లల్లో ఎలాంటి మార్పు లొస్తున్నాయో గమనించి ఎక్కడి కలుపు మొక్క నక్కడే నిర్దాక్షిణ్యంగా పీకి వేయాలి. పిల్లల మీద ఎంత దయగా ప్రేమగా వుంటామో ఒకొక్క సమయంలో అంత కఠినంగా కూడా ప్రవర్తించ గలిగే ధైర్యం తల్లితండ్రులకి వుండాలి. ఇది పిల్లల మంచి కోసమేనని సంగతి ఎప్పుడూ గుర్తు వుంచుకోవాలి. ధైర్యస్థైర్యాలు, ఉత్సాహం, సూక్ష్మగ్రహణ శక్తి పిల్లలకి అలవడాలని ఎంత ఆత్రుత చూపుతామో అలాగే వాళ్ళల్లో దయా, క్షమ మొదలైన మానవత్వపు లక్షణాలు మొలకెత్తి పెరిగి పుష్పించేలా చూడాలి. పిల్లల మధ్య ఐకమత్యాన్ని ప్రేమానురాగాలనీ వృద్ధి పొందనివ్వాలి. మన పిల్లలను మనం డాక్టర్లను చేసినా, ఇంజనీర్లను చేసినా, విదేశాలకు పంపించి చదువు నేర్పించినా ఒక్కటి మాత్రం మరువకూడదు. వాళ్ళను పరిపూర్ణమైన వ్యక్తులుగా తయారు చేయాలి. ధైర్యవంతులుగా, స్వశక్తి మీద బ్రతకగలిగే వారుగా ఆత్మవిశ్వాసాన్ని విడలేని వాళ్ళుగా, సంఘానికి సత్సేవకులుగా తయారు చేయాలి. ●

—''వి. ఎస్.''



బాపు నరహరి

విధి తెచ్చిన మార్పు



సముద్రంలో పుట్టిన అల నీటిపై జారుతూ ఒడ్డువరకు వచ్చి అక్కడ కూర్చొని ముచ్చట్లాడుకొంటున్న ఇద్దరు వ్యక్తులను చూసి వెనక్కు జారిపోయింది, సముద్రంలోకి.

“నాజీవితంలో అటువంటి రోజును చూస్తాననుకోలేదు.’ అన్నాడతను ఆకాశంలో అలుముకొన్న నల్లని మేఘాలవైపు చూస్తూ.

నేనాశ్చర్యంగా అతన్ని చూస్తూ నిశబ్దంగా కూర్చున్నాను.

“ఆ రోజును జీవితంలో మర్చిపోలేను. నాజీవిత సర్వస్వం ఆ రోజుతో అంతమైంది. దానికి కారణం ఈ అర్థం లేని ప్రకృతి. ఆరోజునుండి ప్రయత్నించాను ఆత్మహత్య చేసుకుందామని. కాని ఆశ నన్ను చావనీయటం లేదు.” అతను ఆగి నిట్టూర్చాడు.

అతని కళ్ళల్లోకి చూస్తుండి పోయాను.

సముద్రపు గాలి పీల్చి, అక్కడి వాతావరణం అనుభవించటానికి వచ్చిన అనేకమందికి న్యాయం చేకూరుస్తుంది సముద్రం. అనేకహృదయాలకు చల్లదనాన్నందిస్తుంది. తల్లి చేతిని పట్టుకొని తప్పటడుగులతో నడుస్తున్న పాప, సముద్రపు నురుగును జుర్రుకోవాలన్నట్టు తన బుల్లి బుల్లి చేతులతో వెనక్కు పరిగెత్తుతున్న నీటిని రమ్మని గొడవ చేస్తోంది. పాప తల్లి చిరునవ్వుతో ఏదో చెబుతోంది. సముద్రపు హోరులో ఆ తల్లి చెప్పే మాటలు కలిసి పోతున్నాయి.

అతను తిరిగి చెప్పటం ప్రారంభించాడు.

“జీవితానికి సర్వస్వం తనే అనుకొనే వ్యక్తి పోయాక బ్రతికి లాభం ఏమిటి? నాకు జీవితం అంటే అర్థం తెలిసిన వ్యక్తి దూరమైనా నేనిలా బ్రతికి ఉన్నానంటే మీరే చెప్పండి నేనెంతగా ఆవ్యక్తి కోసం ఆశపెట్టుకున్నానో!?’

నేనతని ధోరణికి తికమక పడసాగాను.

“మీరు ఆత్మహత్య చేసుకోక పోవటానికి కారణం ఆవ్యక్తి ఇంకా ఉందన్న ఆశ వల్లనా?’ కొద్దిగా జంకుతూ అడిగాను.

“అవును”. అతను వత్తిపలికిన తీరు, ఆ కంఠస్వరపు కాఠిన్యం నన్నాశ్చర్య పరిచాయి.

“లోకం లోని ప్రతి వ్యక్తికీ ఆశ అనేది సహజం” అన్నాను నాలోనేను గొణుక్కొంటున్నట్టు.

“ఈలోకమంటే నాకసహ్యం.” అతను నుదురుకు పట్టిన చెమటను తుడుచుకొంటూ అన్నాడు.

“లోకం మీకేం అపకారం చేసింది?” అతని సంస్కార హీనమైన మొహం లోకి చూసి ప్రశ్నించాను.

“ఈ లోకం చేయబట్టే నేనావ్యక్తిని ప్రేమించింది, చివ్వరికి పోగొట్టు కొన్నదీనూ” సగం కాలిన సిగరెట్టు చివర్ని బొటని వ్రేలితో తడ్తూ అన్నాడు.

“నేను చెప్పే విషయం వింటే మీరు లోకాన్నంతగా చులకన చేయరు.” అన్నాను ఇసకను చేతితో కుప్ప చేస్తూ.

“చెప్పండి” అన్నాడతను ఏదో ఆలోచిస్తూ.

“ఓ సిగిరెట్టు ”అన్నాను నాదగ్గర అయిపోయినట్టు.

అతనో సిగిరెట్టును సగం తుంచి ఇచ్చాడు.

“మా స్వగ్రామం ఖమ్మం దగ్గిరి చింతకాని” అన్నాను ప్రారంభిస్తూ.

అతను పొగను బలంగా పీల్చి కాల్చుకొమ్మన్నట్టు తన సగం కాలిన సిగరెట్టును నాకిచ్చాడు.

అతని ముక్కను తిరిగి ఇచ్చేస్తూ అన్నాను “మీ దాన గుణం నాకు నచ్చిందండి.”

అతను పెద్దగా నవ్వాడు.

“ఊఁ! చెప్పండి” అన్నాడతను నవ్వాపుతూ.

కుప్పగా చేర్చిన ఇసుకను చెదరగొడ్తూ

చెప్పసాగాను.

"మాయింట్లో నేనే పెద్దవాడిని, అందుకే మాఅమ్మా నాన్నగారు నన్నెంతో గారాబంతో పెంచేవారు. కాని 'విధి' నా నాల్గవ ఏట మా నాన్న గార్ని మాకు దూరం చేసింది. కేవలం మా నాన్నగారి జీతపు రాళ్ల మీద ఆధారపడిన మాకు లోకం చీకటి కూపంగా మారింది. నిరాధారమైన మా కుటుంబానికి సహాయంగా ఊళ్ళోని పెద్దలంతా చందాలు ప్రోగు చేసి మాకు కుట్టుమిషను కొనిచ్చారు. నా కోసం మా అమ్మ అలవాటులేని ఆ పని నేర్చుకొని మా జీవన నౌకకు చుక్కానైంది.

నాకు ఆరవ సంవత్సరం రాగానే మా ఇంటి ప్రక్కనే ఉన్న పంతులుగారు నన్ను బడిలో చేర్పించారు. ఆయనగారి ధర్మమా అని స్కాలర్‌షిప్ సంపాదించి చదవసాగాను.'' చెప్పటం ఆపి పూర్తిగా కాలిపోయిన సిగిరెట్టు ముక్కను విసిరేసాను.

సముద్రం మా దగ్గరకురావాలని విశ్వప్రయత్నం చేస్తూంది. చిన్నపాప, తల్లి, రెండుచేతులను పట్టుకొని తప్పటడుగులతో నడుస్తూ కనుమరుగై పోయింది.

అతను నా కథను ఆసక్తిగా వింటు రెండవ సిగిరెట్టు ముక్క అంటించి ఇచ్చాడు. నేను దాన్ని అందుకొంటు చెప్పసాగాను. "ఆ రోజుల్లోనే వసుంధరతో నాకు పరిచయం ఏర్పడింది.''

"వసుంధరంటే?'' అన్నాడతను ఆశ్చర్యంగా మొహం పెడుతూ.

"నాతో కలిసి చదివిన స్నేహితురాలు. మా ఇంటికి దగ్గర్లో ఉండేవారు. వసుంధర రోజు దైవపూజ కని గులాబీలు తెచ్చి ఇచ్చేది. ఒకరోజు ఇంట్లో అమ్మ లేని సమయాన గులాబీలు తెచ్చింది. పూలను అందుకొంటూ అడిగాను, "వసూ! ఎందుకివి?'' అంటూ

"దేవుడికి'' అంది తలవంచుకొని.

"దీని స్థానం ఎక్కడో తెలుసా?'' అన్నాను చిరునవ్వు నవ్వుతూ.

"ఉహూ!'' అంది తల ఎత్తకుండానే.

"నీ నల్లని కురులలో ఎర్రని గులాబి'' అన్నాను.

ఆమె తలవంచుకొని సిగ్గుతో పారిపోయింది. మా ఇద్దరి మధ్య ప్రేమ బీజంగా ఉపకరించిన ఆ గులాబీలను ప్రేమతో ముద్దు పెట్టుకొన్నాను.''

"మీ ఇద్దరికి అంతకుముందు పరిచయం ఉందా?'' అడిగాడతను సూటిగా పొంగుతున్న వీటిని చూస్తు.

"అంతకుముందే ఆమెతో చనువు ఉండేది.''

"తరువాత......'' అన్నాడతను దృష్టి మరల్చకుండానే.

కాలచక్ర భ్రమణంలో చిక్కుకొని పెరిగిన మా ప్రేమ అంతస్థుల ధాటికి ఆగలేకపోయింది. మా విషయం తెలిసిన వసుంధర తల్లితండ్రులు నన్ను వేడుకొన్నారు, బెదిరించారు, వసుంధరని మరిచిపొమ్మని. కాని నా సమాధానం వారికి నిశ్శబ్ద రూపంలోనే ఉండేది. వారు వసుంధరకు సంబంధాలు చూసేవారు. కాని మా ప్రేమ విషయం ఎలా తెలిసేదో కాని, ఆసంబంధాలు వెనక్కు తిరిగిపోయేవి.''

అతను నిట్టూర్చాడు.

"అవి నేను మెట్రిక్ పాసైన రోజులు. ఓ రోజు మా పంతులుగారు పిలిచి ఏదైనా ఉద్యోగం వెతుక్కొని తల్లి ఋణం తీర్చుకొమ్మని చెప్పారు. ఆ రోజు రాత్రే వసుంధరతో చెప్పకుండ అమ్మం రైలెక్కాను. ఉద్యోగం కోసం చెప్పులరిగేలా తిరిగాను. వారం గడిచాక గుమాస్తాగా ఆరవైరూపాయిల ఉద్యోగం దొరికింది. అమ్మకు, వసుంధరకీ శుభవార్త చెప్పి తీసుకెళ్దామని చింతకాని జేరాను. కాని వూహించనంతగా మారిపోయింది నా జీవితం.''

సముద్రంలో హోరు వినసొంపుగా లేదిప్పుడు. అతను శిలా ప్రతిమలా కూర్చుండిపోయాడు.

"రైలు దిగిన నాకు ఎదురైన పంతులుగారు నిశ్శబ్దంగా కన్నీళ్ళు తుడుచుకొంటూ "దురదృష్టవంతుడివోయ్'' అంటు వెళ్లిపోయారు.

ఆయోమయంలో పడిన నేను ఇంటివైపు గబగబా నడిచాను. జనసమర్దాన్ని చూసి నేను తోసుకుంటూ లోనికెళ్ళాను. ఇల్లు కాలిపోయింది. నన్ను చూసిన ఇల్లు కోపంగా పొగలు కక్కుతోంది. ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోయాయి. తల తిరుగుతున్నట్లనిపించింది.

"పాపం ఒక్కగానొక్కడని ఎంతో కష్టంతో పెంచిందా మహాతల్లి, దురదృష్టవంతుడు.''

నాకు 'అమ్మ' జ్ఞాపకం వచ్చింది. "అమ్మా'' అన్నాను పొగలోకి చూస్తు. "ఇంకెక్కడమ్మ నాయినా...'' లీలగా వినిపించాయా మాటలు. అంతే. ఆపై జరిగిన సంగతి నాకు తెలియదు.

కళ్ళు తెరిచేసరికి చుట్టూ వూరిపెద్దలు కనిపించారు. డాక్టర్ నాకు ఇంజెక్షన్ ఇస్తున్నాడు. జరిగినది మెల్లిగా జ్ఞాపకం చేసుకోసాగాను. నాకు అమ్మ జ్ఞాపకం వచ్చింది. 'అమ్మా!' నాకు అమ్మ లేదు. తల తిరుగుతున్నట్లనిపించింది. ఒంటిపై మైకం కమ్మింది. నాల్గవరోజు కొద్దిగా తేరుకొన్న నన్ను 'డిస్చార్జి' చేశారు. ఆసుపత్రి వెలుపలికి రాగానే అమ్మ జ్ఞాపకం వచ్చింది. మెల్లిగా ఇల్లు చేరాను. కప్పులేక, నల్లగా మాడిపోయిన గోడలు దర్శన మిచ్చాయి. ఇంట్లో ఏమీలేదు. కళ్ళారా చూసుకోవటానికి అమ్మ శవంకూడా లేదు. నా కన్నీళ్ళు చూసి జాలిపడే మానవులు కరువైయారు, రోజంతా తిండి లేకుండా గడిపాను. ఆకలంటున్న నా ప్రేగుల్ని ఓదార్చటం నాతరం కాలేదు. అమ్మ ఉండి ఉంటే?

నేను మనసు శాంతించేదాక లోకాన్ని దూషించాను. ఏకాకినైన నాకీ లోకంలో తోడెవరు? ఏనాడూ నన్ను వదిలి ఉండని అమ్మ నాకు చెప్పకుండ ఈలోకం వదిలి వెళ్ళిపోయింది. హృదయం, కడుపు, మెదడు అన్నీ ఒక్కసారిగా భగ్గుమన్నాయి'' చెప్పటం ఆపి రెండవ సిగిరెట్టు ముక్కను అవతల పారేశాను.

అతని కళ్ళ నుండి నీరు కారటం గమనించాను

జనసమర్దం పలుచబడసాగింది. సముద్రం గొణగటం మానలేదు. చీకటి పూర్తిగా అలుముకొంది.

చీకటిలో దూరంగా కొన్ని విద్యుత్ దీపాలు మాత్రం మమ్మల్ని విచిత్రంగా చూస్తున్నాయి.

నా కధకు సానుభూతిగా అప్పుడప్పుడు వాన తుంపర్లు పడసాగాయి.

అతను ఆలోచిస్తు వింటున్నాడు.

"చలి కూడ నా బాధలకు తోడైంది. రాత్రల్లా పిచ్చిగా ఆ కాలిన ఇంట్లో తిరిగాను. తెల్లతెల్లవారుతూండగా అలసిన శరీరం మత్తుగా వాలిపోయింది.

కళ్ళు తెరిచేసరికి పూర్తిగా తెల్లవారింది. జనం నన్ను వింతగా చూస్తున్నారు. అందరి వైపు విరక్తిగా చూస్తూ లేచాను. ఇల్లంతా గాలించాను. శూన్యమైన నా జీవితానికి మిగిలింది శూన్యమే. నా సర్టిఫికెట్లు బూడిదగా మారి నా కాలిక్రింది గాలిలో కలిసిపోయింది.

ఏ బాధ కోర్చినా మానవుడు ఆకలి బాధకోర్వ లేడు. తిండి దొరకని ఆ పరిస్థితిలో నన్ను చూసి నాకే జాలేసింది. బిచ్చమెత్తాలంటె అభిమానం అడ్డొచ్చింది. అయినా అభిమానాన్ని చంపుకొన్నాను.

వసుంధర! మొదట జ్ఞాపకం వచ్చింది. మెల్లిగా వసుంధర ఇంటివైపు నడిచాను.

వసుంధర ఇంట్లో పెళ్ళి ఆనందం క్రమ్ముకొనుంది. పచ్చని తోరణాలు, ఇల్లంతా పెళ్ళి సందడితో నిండి ఉంది. అది ఎవరి పెళ్ళి ఉత్సవమో వూహించాను. మెల్లిగా నడుస్తూ ఇంటి ఆవరణలోకి ప్రవేశించాను. దూరంగా ఒక గదిలో వసుంధరను పెళ్ళి కూతురిగా అలంకరిస్తున్నారు. దూరం నుండి దివి నుండి దిగివచ్చిన దేవకన్యలా కనుపించింది. వసుంధర నన్ను చూసింది. తరువాత జరిగిందేమిటో తెలుసా?''

అతను వింటున్నాడు నిశ్శబ్దంగా.

చీకటిలో సముద్రపుగాలి ఎలా ఉంటుందో అన్న ఆసక్తితో ఇద్దరు దంపతులు చేతిలో చేయి కట్టుకొని మా ముందుగా నడిచి వెళ్ళిపోయారు.

"వసుంధర వచ్చింది'' అన్నాను ఎండిన నోటిని చప్పరిస్తూ.

"తరువాత?'' అన్నాడతను నీరసంగా.

"నన్ను చూసి వసుంధర ఉలిక్కిపడింది. నా ఆకారం అప్పట్లో బికారి కంటె కడుహీనంగా ఉంది. నన్ను లోనికి రమ్మని ఆహ్వానించింది.

రానన్నాను.

తోటలోకి రమ్మంది.

ఇద్దరం తోటలో మల్లె తీగ చాటుకెళ్ళి నుల్చున్నాము.

వసుంధర పెళ్ళికూతురు దుస్తుల్లో నా కాళ్ళకు చుట్టుకొని ఏడుస్తూ అంది. 'నన్నెక్కడికన్నా తీసుకెళ్ళండి, నన్ను వదిలిపోకండి.'

నవ్వాలో ఏడ్వాలో తోచలేదు. అందంగా మెరుస్తున్న వసుంధర భుజాలు పట్టుకొని లేపాను. నా గుండెల్లో తల దాచుకుని చొక్కాంతా కన్నీటితో తడిపేసింది.

'వసూ! నా పరిస్థితి చూసే అంటున్నావా?' అన్నాను విరక్తిగా నవ్వుతూ.

"అన్నీ నిర్ణయించుకున్నాను. పదండి వెళ్లిపోదాం.'' అంది నా చెయిపట్టిలాగుతూ. వసుంధర కళ్ళ నుండి జారిన నీటిని తుడుస్తూ అన్నాను. 'చూడు వసూ నిన్ను పోషించలేని అసమర్థుడ్ని నా దగ్గర ఏం తిని బతుకుదామని?' ఓదార్చాలని చూశాను.

'మీరేది తింటె అదే చాలు మీ సాన్నిధ్యంలో ఉండటం మించి నేనేమీ కోరలేదు.'

"వసూ! నీకు సర్వసుఖాలనొసగే భర్త లభించబోతున్నాడు...''

నా నోటికి వేళ్ళు అడ్డం పెడ్తూ అంది. 'మీరటువంటి మాటలనకండి.'

'వసూ' గంభీరంగా ఒక పిలుపు మా వెనుకగా వినవచ్చింది. వసుంధర అన్నయ్య మెల్లిగా నడుస్తూ మా దగ్గరికి వచ్చాడు. వసుంధర చేయిపట్టి దూరంగా

గుంజి పిడికిలి బిగించి నా పెదవులపై బలంగా కొట్టాడు. పెదవులు చిట్లి రక్తం చిమ్మింది.

'గెట్ అవుట్ యూ ఫూల్' అంటూ అరిచాడు వసుంధర మధ్యలో కొచ్చింది. అతను వసుంధరను ప్రక్కకునెట్టి నన్ను రక్తం కక్కుకునే దాక కొట్టి నౌకర్లతో తరిమేయమని చెప్పాడు. వసుంధర అప్పటికే మూర్ఛపోయింది. ఆమెను లోనికి తీసు కెళ్ళారు.

నేను ఆకలి బాధ దెబ్బల బాధతో వూరు విడిచి పొలిమేర్లలో ఉన్న తోటలో ఒక చెట్టుకింద నిద్దుర పోయాను. తోటమాలి నన్ను చూసి జాలిపడి రక్తం తుడిచి కడుపు నిండా అన్నం పెట్టాడు. నా కథ విని కన్నీళ్ళు కార్చాడు.

మరుసటిరోజు ఉదయం భోజనం చేసి వూరి వైపు బైలుదేరాను. వూరంతా తిరిగి రాత్రి వూరి గుడి మంటపంలో నిదుర పోయాను.

మధ్యరాత్రి మెలుకువ వచ్చేసరికి పెళ్ళి వాయిద్యాలు గుడిలో నుండి వినిపించాయి. లేచి కళ్ళు నలుపుకొంటూ గుడిలో కెళ్ళి ఓ చీకటి మూలలో నిలబడ్డాను. ఎవరో దంపతులు దేవుని ఆశీర్వాదం కోసం వచ్చారు. 'మేనా'లో నుండి వసుంధర భర్తతో దిగుతూ కనుపించింది. కళ్ళు పెద్దవిచేసి చూశాను. చాలా బాగా కుదిరింది ఈడుజోడు. తృప్తిగా ఆనంద బాష్పాలు తుడుచుకొన్నాను. మనసులోనే ఆ దంపతులను ఆశీర్వదించి అక్కడుండలేక వూరి వైపు వడివడిగా నడుస్తూ వెళ్ళిపోయాను. వారంరోజులు పిచ్చికుక్కలా తిరిగాను. అలవాటులేని తిరుగుడు, నిరాహార స్థితి నన్ను క్షయవ్యాధి సంక్రమించిన వాడికిమల్లె చేశాయి.

నా స్వంతవూళ్ళో వుండటం కష్టమనిపించింది, మెల్లిగా రైలుస్టేషన్ వైపు నడిచాను. సాయంత్రం నీళ్ళతో కడుపు నింపుకొని నిద్దురపోయాను. మగత నిద్దుర పట్టింది, ఎన్నో రైళ్ళు ఆగకుండాపోయాయి. తెల్లతెల్లవారుతూండగా మద్రాసు వెళ్ళే రైలు పెద్ద శబ్దంతో వచ్చి ఆగింది. స్టేషన్‌లో జనం ఎక్కువగా లేరు. అక్కడక్కడ మాత్రం ప్రయాణీకులు ముచ్చట్లాడు కొంటున్నారు. అటు ఇటు చూసి ఒక డబ్బాలో ఎక్కబోయాను. ప్రక్కనే

విధి తెచ్చిన మార్పు

డబ్బాలో వసుంధర భర్తతో ఎక్కడం చూశాను. క్షణం ఆగి నేనూ ప్రక్కనే డబ్బాలో ఎక్కేశాను.

రైలు పెద్ద శబ్దంతో ముందుకు సాగిపోయింది!

* * *

మానవుడు అన్ని ప్రాణుల్లోకి అదృష్టవంతుడు. నవ్వటం, ఏడవటం, మెదడు నుపయోగించటం, అన్నీ ప్రసాదించాడు దేవుడు. మానవుడికి ప్రాణం పోసి అతని కోసం ప్రకృతిని సృజించి వారితో ఆట లాడే దేవుడు అపూర్వ శక్తిసంపన్నుడు. నన్ను భగవంతుడు న్యాయాధికారిగా చేశాడు. కావలసినంత ధనం ఇచ్చాడు, లోకంలో నటించమన్నాడు. నా కర్తవ్యంగా నేను ఎందరికో ఉరిశిక్ష విధించాను. అందులో న్యాయం, అన్యాయం చేసినవారందరూ ఉండేవారు. నా ఉద్యోగ ధర్మానికి చెవులున్నాయి కాని కళ్ళులేవు.

నాకా న్యాయవాది వృత్తి మీద గౌరవం తగ్గనారంభించింది. ఎంతవరకు న్యాయం చేకూరుస్తున్నానో తలచుకొంటె చాలా బాధనిపించేది.

ఒకసారి కోర్టులో అన్యాయం అని తెలిసినా కోర్టు కట్టుబాట్లని ఎదిరించలేక ఒక పేదవాడికి ఉరిశిక్ష విధించాల్సి వచ్చింది. అతని భార్య రోదన నా హృదయంలో లావాలాంటి మంటను రేపింది. పేదలపై సానుభూతితో నా హృదయం నిండింది. ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాను.

లోకంలో శాంతి కోసం స్వేచ్ఛగా తిరగాలన్న కోరిక కలిగింది. రోజు సాయంత్రం బీచ్‌కి వెళ్ళేవాడిని, అనేకరకాల వ్యక్తులను చూసేవాడ్ని. ఒకరోజు నా కనిపించింది. పేద జీవనంలోగల ఆనందాన్ని చూస్తే??? రోజు పేదవాడి దుస్తుల్లో బీచ్‌కి వెళ్ళటం అలవాటు చేసుకున్నాను. కలిసే వారితో హృదయపూర్వకంగా మాట్లాడేవాడ్ని.

ఓరోజు సాయంత్రం బీచ్‌లోఉన్న పడవ చాటున కూర్చొని సిగిరెట్టు వెలిగించి త్రాగుతున్నాను. అతను గబగబా వచ్చి నా ప్రక్కగా కూర్చున్నాడు. నేనతని వైపు ఏం కావాలన్నట్టు చూశాను.

"క్షమించాలి ఓ సిగిరెట్టుందా?" అని అడిగాడు. మాట్లాడకుండా ఇచ్చాను.

సిగిరెట్టు అంటించి "మిమ్మల్ని రోజు ఇక్కడే చూస్తూంటాను." అన్నాడతను రింగులుగా పొగను వదుల్తూ.

"అయితే రోజు మీరు నన్ను గమనిస్తున్నారన్నమాట."

"అవు" నన్నట్టు తలూపాడతను, నేనాలోచించి చెప్పాను. "తిండిలేక ఉద్యోగం లేక మలమల మాడే పేదవాడిని."

అతను పిచ్చిగా నవ్వాడు. "నేను జీవితం కోసం వెతికే పిచ్చివాడిని. వెతికి వెతికి అలిసిపోయాను." అన్నాడతను. "అవును నా భార్యే నా జీవితం. ఆమె కోసం ఆత్మహత్య చేసుకొని జీవిస్తున్న వెర్రివాడ్ని." అతను ఇసుకలో వెళ్ళగింతల పండుకొని అన్నాడు.

అతను జీవితంలో పెద్ద దెబ్బ తిన్నవాడిలా కనుపించాడు.

అప్పటి నుండి రోజూ అతను కలిసేవాడు. లోకాన్ని ఓపిగ్గా గంటల తరబడి తిట్టేవాడు. విచిత్రమైన తత్వం అతినిది. అతని బాధను ఉపశమింప జేయాలను కొన్నాను. బాగా ఆలోచించాను. ఒక కథ అల్లాను. కథ ద్వారా అతనికి లోకంపై గల ఏహ్యాభావం పోగొట్టాలని నిశ్చయించాను.

అందుకే ఓ రోజు అతన్ని తీరికగా కూర్చోపెట్టి వుత్సాహోత్మకంగా కథ ప్రారంభించాను...

* * *

బీచ్ నిర్మానుష్యమైంది.

మేఘాలు మెల్లిగా విచ్చుకొని పల్చబడసాగాయి పల్చని మబ్బుల గుండా చుక్కలు మసకమసగా కనబడుతున్నాయి.

అతను నా కథ మంత్రముగ్దునిలా వింటూ కూర్చున్నాడు. క్షణం నిశ్శబ్దంగా దొర్లింది

అతనిలో చలన మేర్పడింది. "మిమ్మల్నే! ఆపేశారేం? చెప్పండి!" అన్నాడు నవ్వుతూ. నా కథకు అతను అంతగా చలించటం చూసి నాకు కొద్దిగా గర్వం కలిగింది. తిరిగి చెప్పటం ప్రారంభించాను.

* * *

"రైలు మద్రాసు వైపు పరుగెత్తసాగింది. నా హృదయం వసుంధరతో అల్లుకొనిపోయింది. నా జీవితంలో కలిగిన మార్పు తలచుకొని కృంగిపోయాను.

రైలు చీకటిని చీల్చుకుంటూ వెళ్ళసాగింది. నేను వసుంధర నూహించుకొంటూ బాధను మర్చిపోసాగాను. రైలు వూయలలాంటి వూపుకు మెల్లిగా కునుకు పట్టసాగింది. బెర్త్ ఎక్కి నిదురపోయాను.

నిద్దుర లేచేసరికి నాచుట్టూ నీళ్ళుండటం చూసి ఆశ్చర్యపోయాను. చాలాసేపటికి రైలుప్రమాదంలో చిక్కుకున్నదని తెలుసుకొన్నాను. మెల్లిగా లేచి దొరికిన వ్యక్తినల్లా నీటి బైటకి లాగసాగాను. నేను అలిసిపోయేదాక చాతనైనంత మందిని రక్షించాను. అదృష్టం బాగుండి వసుంధరను రక్షించగలిగాను. కాని ఎంత వెతికినా ఆమె భర్త కనబడలేదు. ఎంతో వెతికాం అతని జాడే దొరకలేదు."


అతని వదనంపై నీటి బిందువు లేర్పడ్డాయి.

"అయితే వసుంధర కులాసాగా ఉందా?" అడిగాడు ఆతురతగా.

"ఉంది" అన్నాను కథ పొడుగిస్తూ.

"ఎక్కడ?" అడిగాడతను.

"నాతోనే, నేను చెప్పేది వినండి" అన్నాను.



మీ జుత్తును ఆరోగ్యంగా నిగనిగ లాడేలాగు వుంచుతుంది

బ్రిల్‌క్రీమ్

సర్వోత్తమ హేర్-డ్రెస్సింగ్





కేవలం బ్రిల్‌క్రీమ్ మాత్రమే

- చక్కగా జుత్తు దువ్వుకొనడానికి సాయపడుతుంది. జుత్తు జిడ్డు కాదు. చెదరి పోదు.
- చాలా పొదుపు అయినది. ఒక్కసారి రాస్తే చాలు రోజంతా జుత్తు రేగదు.
- దీనిలో చేర్చిన అద్వితీయమైన మిశ్రమము మాడును పోషించి, జుత్తును బాగా పెంచుతుంది.
- మీ జుత్తు యొక్క సహజ రంగును బయలు పరచును.

మీరు కూడా బ్రిల్‌క్రీమ్ ఉపయోగించడం మొదలు పెట్టండి

ప్రపంచమంతటా లక్షలాది మంది సొగసుకారులు ఉపయోగించేది.

అధైర్య పడవద్దు

శాస్త్రీయమైన, విజ్ఞమైన SEX-ADVICE పొందవచ్చును. మీకు ఉన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డా. రత్నం&సన్స్, (Estd 1904)

మలకపేట బిల్డింగ్స్, New
(అజంపూరా మార్కెట్ వద్ద)
హైదరాబాద్—36 ఆం. ప్ర.

క్లియరెన్స్ అమ్మకం

నవీన, అందమైన డిజైనులలో, రంగులలో కాశ్మీర్ బ్యూటీ ఆర్ట్ చీరలు, పెద్ద సైజు స్పెషల్ డీలక్స్‌రకం రు. 10/- రెండు రు. 19/- మూడు రు. 27/ నాలుగు రు. 35/- ఒకే పార్శిల్‌లో రెండు లేక ఎక్కువ చీరలు కొనువారికి బ్లౌజ్‌పీసు మరియు ఒకజత ఇయర్‌టాప్స్ ఉచితం. స్టాకు పరిమితం. ఆర్డరు వెంటనే పంపండి. అడ్రసు యింగ్లీషులో వ్రాయండి.



L. D. AHUJA & SONS (WAP)
Post Box No. 1346 Delhi-6,

ఉచితము! **ఉచితము!!!**

తెల్ల మచ్చలు

మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించియున్నది. యీ మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, అపైనకొన్నిరోజుల్లో నే పూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగా ఒక పాకెట్ మందుఇవ్వబడును. నకిలీనుచూచి మోసపోకండి.

Bengal Ayurved Bhawan
P. O. Katri Sarai (Gaya) India

తెల్లమచ్చలకు ఉచిత వైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము "Swetari" తెల్ల మచ్చలను కొద్ది రోజులలో తొలగించును. సాంఘిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగా యివ్వబడును. వెంటనే వ్రాయండి.

Sri Krishna Chandra Vaidya
(A P) P. O. Katrisarai (Gaya)

విధితెచ్చిన మార్పు

"ఇద్దరం ఆమె భర్త కోసం వెతికి వెతికి విసిగి పోయాం. చివ్వరికి ఆశలు వదులుకొని మద్రాసు వచ్చాము. వసుంధర నాతోనే మద్రాసులో ఉండి పోయింది. ఆమె సంసార సుఖాలను అనుభవించకుండానే భర్త పోవటం శోచనీయమైన విషయం.

ఆమె బాధ చూడలేక అడిగాను.

"వసూ, జరిగిందానికి బాధపడుతూ కూర్చుంటే జీవితంలో బాధ తప్పితే ఏమీ మిగలదు. నీకు అభ్యంతరం లేకపోతే నిన్ను నేను వివాహం చేసుకొంటాను, మొదట్లో ఆమె నిరాకరించింది కాని తరువాత తన అభిప్రాయం మార్చుకొన్నది. నన్ను వివాహం చేసుకొన్నది. ఇప్పుడు వసుంధర నా భార్య."

నిర్మానుష్యమైన బీచ్ చీకటిలో కూర్చున్న నేను అంత కథ పొల్లు పోకుండా చెప్పగలిగినందుకు సంతోషించాను.

అతను అయిదు నిమిషాలు నిశబ్దంగా ఉండి పోయాడు.

అంత చీకటిలో అతని మొహంలోని భావాలను చదువలేకపోయాను.

అతను మెల్లిగా మాట్లాడాడు కంఠం బొంగురుగా ధ్వనించింది. "మీరు చాలా కష్టాలు అనుభవించారు. నాకథ వినండి. మీరు రోజూ నా గూర్చి అడిగే ప్రశ్నలకు నా కథ సమాధానమవుతుంది"

తిరిగి ఆకాశంలో మేఘాలు నల్లగా క్రమ్ముకోసాగాయి అతను లేచి నిలబడ్డాడు పెదవుల మధ్యగ సిగిరెట్టు ఉంచి, అగ్గిపుల్లగీచి వెలిగించాడు. అగ్గిపుల్ల వెలుతురులో అతని మొహాన్ని పరిశీలించాను. అతని మొహంలో అనేక క్రొత్త మార్పులు కనుపించాయి ఆ మార్పులను పరిశీలించేలోపులో పుల్ల పూర్తిగా కాలి మంట ఆరిపోయింది

అతను నల్లటి సముద్రంవైపు తిరిగి సిగిరెట్టు త్రాగుతూ చెప్పుకొని పోతున్నాడు.

"నేను పుట్టి పెరిగింది హైదరాబాదులో. మా నాన్నగారు డాక్టరు. తను ఆర్జించిన ధనంతో ఇల్లు కట్టారు నన్నెంతో గారాబంగా పెంచారు నేను మెట్రిక్స్ పూర్తి చేసాను విదేశాలకు వెళ్తానన్నాను ఒక్కగానొక్కడినని విదేశాలకు వెళ్ల నివ్వ లేదు

నాకు తెలియకుండా పెళ్లి నిశ్చయించారు నాన్నగారు నాకు నిర్ణయించబడిన పిల్ల మా మామ కూతురు. వాళ్లు చలా ఆస్తిపరులు ఫోటో చూసి పిల్లను వప్పుకున్నాను"

అతని కంఠస్వరం తీవ్రంగా ఉంది. అతను మాట్లాడే ప్రతిమాట సముద్రపు హోరును ఛేదించి ప్రతి ధ్వనిగా వినిపిస్తున్నాయి. కదలకుండా కూర్చున్న నేను వింటున్నను

ఆకాశం మెరిసింది ఉరుము ఉరిమింది. సముద్రం భయంకరంగా నవ్వుతోంది.

"పెళ్లి స్థిరపడింది.పెళ్లి ఇంటికి తరలివెళ్లాము. పెళ్ళి బ్రహ్మాండంగా జరిగింది.

మొదటి రాత్రి, నాకో క్రొత్త జీవితాన్ని చవి చూపింది. తెల్లని చీర నీలిరంగు జాకెట్, త్రాచు లాంటి నల్లని జెడ, నవ్వు మొహంతో గదిలోకి తీసుకెళ్ళాయి

వాటిని నేను రక్తాన్ని పంచిపెట్టింది నా సజీవన ప్రదాయిని. మొదటిరోజు పూలపాన్పు దగ్గర నిలబడిన నా భార్య కళ్లల్లో కన్నీళ్ళు చూసి ఆశ్చర్య పోయాను.

"ఎందుకీ కన్నీళ్ళు" అడిగాను.

"ఆనందభాష్పాలు" అంటూ వంగి పాదాలకు నమస్కరించింది.

ఆమెతో వాళ్ళ గ్రామంలో గడిపిన వారం స్వర్గాన్ని చవి చూపింది నా భార్య.

జీవితాన్ని పూర్తిగా అనుభవించటానికి 'హనీమూన్' కని బైలుదేరాం. మీరన్న విధి తన బాహువుల్లో నన్నిముడ్చుకొంది. మిరెక్కిన రైలే నేనూ ఎక్కాను నా భార్యతో.

రైలు బైలుదేరింది. బహుశా గమ్యానికి" అతని హృదయాంతరం నుండి భారంగా వెలువడుతున్నాయీ మాటలు.

ఆ పెట్టెలో ఇద్దరమే ఉన్నాం. రైలు వూపుని పడిపోయింది. ఆమె కళ్ళలోకి చూస్తూ అడిగాను.

"ఏం బెంగగా ఉందా?"

ఆమె నా హృదయంపై వ్రాలింది. కన్నీళ్ళతో నా షర్టు తడిసింది. ఆమె అలాగే నిద్రపోయింది. నేనూ అంతే కాని మెలుకువ వచ్చేసరికి నా తల తిరిగినంత పనైంది రైలు ప్రమాదంలో చిక్కుకొన్నది. నా భార్యేదీ? . లేదు .ఎక్కడికోపోయింది.

జీవితం, లోకం అంటే విరక్తి కలిగింది.

మద్రాసు వచ్చి నా భార్యను మర్చిపోవాలని త్రాగుడు అలవాటు చేసుకున్నాను. కాని మత్తులో ఉన్నంతవరకే సుఖంగా ఉండగలుతాను. తరువాత నా భార్య జ్ఞాపకం వస్తూంటుంది.

అందుకే నా హృదయాన్ని చంపుకొన్నాను. కేవలం జీవిస్తున్నానంటే హృదయంలేని శరీరం మాత్రమే"

అతను సిగిరెట్టు బలంగా పీల్చి క్రింద పడేసి ఇసుకలోకి త్రొక్కాడు దాని జీవితం అంతమైంది.

అతను తల నా వైపు త్రిప్పి అన్నాడు.

"నా భార్య సుఖాన్నే నేనెప్పుడూ కోరుతాను. ఆమె సుఖమే నా సుఖం. నా భార్య పేరు ఇంతవరకూ చెప్పలేదు కదూ? ఆమె పేరు వసుంధర. ప్రస్తుతం మీ భార్య. ఆమెకు నా ఆశీర్వాదాలు తెల్పండి."

అతను తల త్రిప్పి సముద్రం వైపు గబగబా నడువసాగాడు.

అతని చివరి వాక్యానికి శిలా ప్రతిమలా ఉండిపోయిన నేను అతను చాలా దూరం వెళ్లేవరకు తేరుకోలేదు

"ఆగండి, నేను చెప్పింది కేవలం కల్పితం మాత్రమే, ఆగండి" నా అరుపులు సముద్రపు హోరులో కలిసిపోయాయి.


పెద్దగా మెరిసింది మబ్బు.

ఉధృతంగా లేచే అలలు పొంగుతూ వచ్చాయి. సముద్రం చేతులు చాచి అతన్ని కౌగిలించుకొన్నది. అతను పెనుగులాడలేదు

లేచి నిల్చున్న నేను ఆ బీచ్‌లో ఏకాకినైయ్యాను. సముద్రపు హోరు నన్ను దూషిస్తున్నట్లుగా ఉంది. నా కళ్ళలో అప్రయత్నంగా నీళ్ళు నిలిచాయి. వెనక్కు తిరిగిన నన్ను వెక్కిరిస్తున్నట్లు కనిపించాయి, దూరంగా రోడ్డుపై వెలిగే దీపాలు.

నల్లని మబ్బులు జాలిగా వర్షపు జల్లులను కురిపించింది. ●





క్రిమిసంహారక పదార్థాలతో తయారుచెయబడిన నిటాల్‌ను డాక్టర్లు సిఫారసు చేస్తారు. చర్మానికి హాయిని చేకూర్చి, శుభ్రపరుస్తుంది.

★ చక్కని సువాసన.

నిటాల్ మొటిమల మందు సురక్షితంగా, హాయిగా, పూర్తిగా మొటిమలను తొలిగిస్తుంది. చర్మంలోనికి పోయి, ముమ్ముందు తిరిగి మొటిమలను లేవకుండా చేస్తుంది. లోపలికంతా పోవడంచేత మొదలంటా మొటిమలను తీసివేస్తుంది. మొటిమలు ఎండి పడిపోగలవు. దీన్ని వాడిన తర్వాత ఇతర దోషాలేమీ వుండవు. మచ్చలుగాని, గుంటలుగాని పడవు.

యువతీ యువకులందరూ వాడవచ్చు. చర్మాన్ని శుభ్రపరచి, నునుపు తేల్చి నిగనిగలాడుతూ యౌవ్వనం ఉట్టిపడేటట్లు చేస్తుంది.

వాడే విధము—ప్యాకెట్‌లో వున్నది

7 రోజుల మొటిమల చికిత్స

ఉత్పత్తిదారులు :
కొచ్చిన్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్
నవరత్న హౌస్, మంత్రా రోడ్, కొచ్చిన్-2,

మద్రాస్, ఆంధ్రప్రదేశ్, మైసూర్ అండ్ కేరళ రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్లు :
గణపతి అండ్ కం., 103-104, లింగి చెట్టి స్ట్రీట్, పోస్టు బాక్సు నం. 1986, మద్రాస్-1.

ప్రఖ్యాత కెమిస్టులందరివద్ద లభించును.

సీరియల్

రామశాస్త్రి

వి. ఎస్. సుక్తాంకర్

10

(జరిగిన కథ: గొప్పపండితుడూ, అమిత న్యాయశీలి అయిన రామ్‌శాస్త్రి ప్రభూణే వద్ద చదువుకున్న పేష్వా మాధవరావ్ గురువు ఆదేశం ప్రకారం ధర్మబుద్ధితో పరిపాలిస్తూ ఉంటాడు. 'వేర్ బిగార్' వంటి చెడు పద్ధతులని రద్దు చేస్తాడు. కాని, ఆరోగ్యం సరిగ్గా ఉండక చిన్నవయస్సులోనే మరణిస్తాడు. రామ్‌శాస్త్రి బానిసత్వం నుంచి విడిపించిన శ్యామా, ఆమె భర్త చంఫాజీ రాజకుటుంబానికి విశ్వాసంతో సేవచేస్తూ ఉంటారు. చనిపోయే ముందు మాధవరావ్ తన తరువాతి పేష్వా కాబోయే నారాయణరావ్‌ని జాగ్రత్తగా కాపాడుకోమని చంఫాజీని హెచ్చరిస్తాడు.)

"ఘర్థానీ!..ఘర్థానీ!.."

పేష్వా రాజభవనంలో శ్యామా వెర్రిగా పరిగెత్తుతూ ఆవేదనతో కూడిన కంఠస్వరంతో చంఫాజీని పిలుస్తోంది. ఆమె దేహమంతా వణికిపోతోంది.

శ్యామా అరుపులు విన్న ఇతర రాజభవన సేవకుల ఆశ్చర్యానికి అంతులేదు. ఎంతో అణకువగా, మర్యాదగా నడుచుకునే ఆమెని చూస్తే వారందరికీ ఎంతో గౌరవ భావం ఉండేది. అటువంటి శ్యామా ఇప్పుడు మొగవారి మధ్య ఇలా భర్త కోసం అరుస్తూ పరిగెత్తుతోందంటే వారికి నమ్మ శక్యం కాకుండా ఉంది. (ఘర్థానీ' మహారాష్ట్రంలో కొన్నివర్గాలలో స్త్రీలు తమ భర్తలని పిలవటానికి వాడే మాట—రచయిత.) కాని శ్యామా మాత్రం వీరినెవరినీ గమనించే స్థితిలో లేదు.

"ఘర్థానీ! ఘర్థానీ!" అని అరిచే శ్యామా కంఠం రుద్ధమయిపోయింది. కాళ్ళు తడబడుతున్నాయి. కన్నీరు ధారలుగా ప్రవహిస్తోంది. ఎలాగో తన అన్వేషణ కొనసాగించింది. చివరికి చంఫాజీ ఉన్న ప్రదేశానికి చేరుకుంది. అతను కోట బురుజులలో ఒకదాని వద్ద మంచుని ఉన్నాడు. చంఫాజీ వాలకం కూడా సంతోషంగా లేదు. లోపలి కలవరపాటు అతని ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది. అంతకిముందే అతనొక పుకారు విన్నాడు. అది విన్నప్పటి నుంచీ అతని మనస్సు మనస్సులో లేదు. ఆ పుకారులో నిజమేమయినా ఉంటే ఏవిధంగా నడుచుకోవాలో పేష్వా సంరక్షకదళం వారితో చెప్తున్నాడు.

"ఘర్థానీ! అయ్యో ఘర్థానీ వాళ్ళొచ్చేస్తున్నారు. ఆ రాక్షసులు.." శ్యామా ఇక చెప్పలేకపోయింది. ఆయాసపడుతూ వారిని బురుజు పైభాగానికి తీసుకువెళ్ళింది. వణుకుతున్న తర్జనితో ఆకాశంలో దూరంగా చెలరేగుతున్న దుమ్ము వంక చూపించింది.

"మన అనుమానాలు నిజమయ్యాయి!" చంఫాజీ గొంతుక కూడా వణికింది. "ఆ జంతువులు ఇక్కడికే వస్తున్నాయి! ఆ కసాయి వారి ఉద్దేశం ఇప్పుడు బాగా బయటపడిపోయింది! వారంతా ఘర్దీలే!" (ఘర్దీలంటే పేష్వా సైనికదళంలోని కాలిబంట్లు.)

"శ్యామా, మన ప్రభువు పట్ల మన విశ్వాసం రుజువు చేసుకునే రోజు ఇదే! మన సర్వస్వం అర్పించి మన యజమానినీ యజమానురాలినీ రక్షించుకోవాలి! నా సంగతంటావా మన పేష్వా నారాయణరావ్ సాహెబ్ వారి అడుగుపడే చోట నా తలపడుతుంది! నువ్వెటువంటి దానివో నాకు తెలుసు! గంగాబాయి సాహెబ్ వారిని కాపాడే బాధ్యత నీది.." చంఫాజీ మాటలు శ్యామాకి కొత్తబలం తెచ్చాయి. ప్రేమపూర్వకంగా అతనికి నమస్కరించి కన్నీరు తుడుచుకుని అంతఃపురం వైపు పరిగెత్తింది.

చంఫాజీ క్షణం ఆలస్యం చెయ్యకుండా రాజభవన ద్వారం వద్దకి పరిగెత్తి అక్కడి కాపలావారితో తలుపులు మూయ్యమని చెప్పాడు. కొందరిని వాటిని కాపలా కాస్తూ ఉండమని చెప్పి రాజమందిరం లోపలికి పరిగెత్తాడు. ఒక్కొక్క గదికీ వెళ్ళి రాజసేవకులందరినీ హెచ్చరించాడు. వారికి ధైర్యం చెప్పి ప్రోత్సహించాడు. తమ ప్రాణాలనయినా ధారపోసి తమ ప్రభువుని కాపాడాలన్నారు.

"సర్జాఘటక్! నువ్వు నాతో రా! తక్షణం పేష్వా వారి శయనమందిరానికి పోదాం!" అని రక్షకదళంలో కెల్లా వీరుడని పేరు పొందిన ఘటక్‌ని తన వెంట తీసుకువెళ్ళాడు.

"సర్జా! మన పేష్వా వారికి ఈ సంగతేమీ తెలీదు! వారు భోజనం చేసి నిద్రపోతున్నారు... రఘోబా వారు సింహాసనం మీద కన్ను వేసిన సంగతి నీకు తెలుసు. వారి భార్య ఆయన్ని మించింది... ఇద్దరూ తులాజీని కొందరు ఘర్దీలతో ఇక్కడికి పంపుతున్నారు. ఏదో ఘోరమయిన కుతంత్రం పన్ని ఉంటారు.." దారిలో చంఫాజీ పరిస్థితిని వివరించాడు.

"అవును. ఇదంతా కొన్నిరోజులుగా మనం ఎదురు చూస్తున్నదే గా చంఫాజీ! నువ్వు చెప్పినట్లే మేమూ మేలుకునే ఉన్నాము కదా!"

"మీ విశ్వాసం నాకు తెలియనిదా! అయినా మరొక విషయం చెప్తాను విను..గంగాబాయి సాహెబ్ వారు త్వరలో తల్లి కాబోతున్నారు కదా? ఆ అడ్డు కూడా తీసి పారెయ్యాలని ఆ రాక్షసుల పన్నాగం! సింహాసనానికి మన ప్రభువుల సంతతి మిగలకూడదని వాళ్ళనుకుంటున్నారు.."

"ఈ అనుమానాలన్నీ మన పేష్వా వారికి మనమెలా చెప్పగలం చంఫాజీ?" కొన్నిరోజులుగా వారందరినీ బాధించిన ప్రశ్ననే ఘటక్ వేశాడు.

చంఫాజీ సమాధానం ఇవ్వలేక తన వేగాన్ని మరికొంత అధికం చేశాడు.

"ఘర్దీలు వచ్చేశారు!"

"రాజభవనాన్ని చుట్టేస్తున్నారు!"

అంతఃపురం అప్పటికే ఈ కేకలతో ప్రతిధ్వనించింది.

"సిద్ధంగా ఉండండి! లోపలికి వచ్చిన ఘర్ది తల కొట్టెయ్యండి!"

"మరాఠా వీరులంతా సిద్ధంగా ఉండండి!"

రాజభవన ద్వారం వద్ద పై వివాదాలు వినిపించాయి. ఇంచుమించు ఒక వందమంది భటులు అక్కడ పోగయ్యారు. అందరూ యుద్ధానికి సిద్ధంగా ఉన్నారు. స్త్రీలు కూడా కొందరు కత్తులు చేత పట్టుకుని అక్కడికి వచ్చారు.

ఇంతలో శ్యామా గంగాబాయిని అంతఃపురంలో ప్రత్యేకంగా నిర్మించిన ఒక అంతర్ గేహ మందిరంలోకి తీసుకువెళ్ళి ఆమెకి సాయుధరక్షణ కూడా ఏర్పాటు చేసింది. తనూ కొందరు పరిచారికలతో అంతఃపుర ద్వారం మెట్ల వద్ద కత్తులు పట్టుకుని నుంచుంది.

దూరంగా సైనికుల అరుపులతో బాటు ఆయుధాల తుముల ధ్వనులు వినిపించాయి.

"చంఫాజీ ఉండగా మనకేమీ భయంలేదు!" అన్నది శ్యామా పక్కనే నుంచున్న ఒక అమ్మాయి.

"ఈ ఘర్దీలు తోక ముడిచి పారిపోతారు చూస్తూ ఉండండి," అన్నది కత్తి పట్టుకున్న మరొక యువతి. అంటూ ఉండగానే రాజభవన ద్వారం వద్ద కోలాహలం అధికం అయింది. ఆయుధాల ఆఘాతాల శబ్దాలతో బాటు గాయాలు తిన్న వారి ఆర్తనాదాలు మిన్నుముట్టాయి. విజయం ఎదురు చూస్తున్న అంతఃపుర స్త్రీజనం ఆశలు అడియాశలే అయ్యాయి.

తమ అధికసంఖ్యల వల్ల ద్వార రక్షకులని ఓడించిన ఘర్దీలలో కొందరు అక్కడికి వచ్చారు.

"భగవంతుడా మా యజమానురాలిని రక్షించే శక్తిని మాకు ప్రసాదించు!" అంటూ శ్యామా వారి మీదకి వెళ్ళింది. అనుకోకుండా ఆడవారితో యుద్ధం చెయ్యవలసి వచ్చినందుకు ఘర్దీలు ముందు కొంచెం వెనక్కి తగ్గారు. శ్యామా వారిలో ఒకరిని గాయపరిచింది కూడా కాని వారు త్వరలోనే కోలుకుని ఆమెని నిరాయుధురాలిని చేశారు. ఘర్దీలలో ఒకడు శ్యామాని అవతలగా తోసి వేశాడు. ఆ తోపుకి ఆమె నేల కూలి తల మీద దెబ్బ తగిలటంతో స్పృహ కోల్పోయింది. తమ నాయకురాలి దుస్థితిని చూసిన ఇతర పరిచారికలు రోషంతో పోట్లాడినా ఘర్దీల ధాటికి తట్టుకోలేకపోయారు. కొందరు ఆ హంతకుల ఖడ్గాలకి బలి అయ్యారు.

"గంగాబాయిని పట్టుకురమ్మన్నాడు తులాజీ, రండి!" అంటూ ఘర్ది నాయకుడు ఒకడు అంతఃపురంలోనికి చొచ్చాడు. అయితే, ఎంత వెతికినా ఆమె వారికి కనిపించలేదు.

ఇంతలో, "జయ్ రఘో! జయ్ రఘో!" అన్న

నినాదాలు దీర్ఘంగా వినిపించాయి. వాటిని విన్న ఈ ఘర్ది నాయకుడు క్రూరంగా నవ్వాడు.

"మనవాళ్ళు తమ పని ముగించారన్న మాట! రండి పోదాము.. నారాయణరావు రక్తాన్ని మన కళ్ళతో చూద్దాము." అంటూ వెళ్ళిపోయాడు.

పేష్వా నారాయణరావ్ హత్య వార్త రాజభవనం అంతా పాకిపోయింది. అక్కడి నాది శోకాలు ఘర్దిల విజయ నినాదాలలో మునిగిపోయాయి.

అప్పుడే స్పృహ వస్తున్న శ్యామాకి సయితం ఈ కోలాహలం యొక్క అర్థం తెలిసిపోయింది. ఆ ఘోష ఒక సునిశిత దీర్ఘ ఖడ్గంగా మారి తన గుండెల్లోకి దిగిపోయినట్లయింది. పేష్వా నారాయణరావ్ మరణించినప్పుడు తన చంఫాజీ ప్రాణాలతో ఉంటాడా, అన్న భయంకరమయిన అనుమానం ఆమెని ఆవరించింది. వేటగాడి దెబ్బ తగిలిన కపోతం లాగ వణికిపోతూ నారాయణరావ్ మందిరం వైపుకి పరిగెత్తింది. దారిలో ఎక్కడ చూసినా మృత కళేబరాలు కనిపించాయి. నారాయణరావ్ పడక గదిలో ఆమెకి ఒక భయంకర దృశ్యం ఎదురయింది. ఘర్దీ, రక్షకభటుల శవాల మధ్య చంఫాజీ, పేష్వా దేహాలు కూడా కనిపించాయి. శ్యామా ఒక్క కేకవేసి తమ ప్రభువయిన నారాయణరావ్ కాళ్ళ వద్ద కూలి పోయింది. భక్తిపూర్వకంగా వాటిని స్పృశించి చంఫాజీ దేహం పక్కనే మోకరిల్లి అతన్ని చేతుల్లోకి తీసుకుంది. అదే సమయంలో చంఫాజీ కళ్ళు తెరిచాడు. "ఘర్దానీ!" అంటూ శ్యామా అతన్ని తన గుండెలకి హత్తుకుంది. మళ్ళీ అతన్ని నెమ్మదిగా నేల మీద పడుకోపెట్టి, పక్కనే ఉన్న జలపాత్రం తెచ్చి అతని ముఖం మీద నీరు చల్లింది.

"తల్లీ జగదంబా! నా నొసటి కుంకుమని చెరిపి వెయ్యక! నాకీ వరం ప్రసాదించు.." అంటూ మనస్సులోనే ప్రార్థించుకుంటూ అతని ముఖాన్ని మృదువుగా తుడిచి జలపాత్ర నోటికి అందించింది.

"శ్యా..మా.. శ్యామా" అస్పష్టంగా, బల హీనంగా వెలువడ్డాయి చంఫాజీ ఈ మాటలు.

"ఘర్దానీ!" శ్యామాకి ఏడుపు ఆగలేదు.

"శ్యామా...ఏడవకు... చెప్పేది విను.. నేను చెప్పినట్లు చెయ్యి." అని ఆయాసపడుతూ ఆగి పోయాడు చంఫాజీ

"ఘర్దానీ! ఘర్దానీ.. నువ్వు చెప్పినట్లు నేనె ప్పుడు చెయ్యలేదు! నీఆజ్ఞని నేనెప్పుడు కాదన్నాను?" శ్యామా వెక్కిళ్ళ మధ్య అడిగింది.

"శ్యామా! మన పేష్వా వారిని చంపింది సుమేర్ సింగ్, ఖరగ్‌సింగ్‌లు..నాకు..నాకు బలమయిన గాయాలు తగలటంతో నేను చచ్చిపోయాననుకుని వాళ్ళు ఈ గదిలోనే తమ రహస్యాలు గట్టిగా మాట్లాడుకున్నారు." చంఫాజీ కొన్ని క్షణాలు ఆగి మళ్ళీ ఇలా చెప్పుకుంటూ వెళ్ళాడు. "వాళ్ళతో జోహార్‌సింగ్ అనే వాడొకడు కూడా వచ్చాడు.. అవిటి కాలివాడు.. పచ్చ తలపాగా చుట్టుకున్నాడు. రఘోబా హత్య చెయ్యమని రాసి ఇచ్చిన ఆజ్ఞాపత్రం వాళ్ళ దగ్గరే ఉంది! ఆ రాక్షసుడి దుష్టబుద్ధి తెలిసినవాళ్ళు..అతను మళ్ళీ ఏమి ద్రోహం చేస్తాడో అని జోహార్‌సింగ్‌కి దాన్ని ఇచ్చి దాచమన్నారు. చివరికి రఘోబా ఈ హత్యలో తనకి సంబంధం లేదని రుజువు చెయ్యటానికి దాన్ని చేజిక్కించుకుంటే వాళ్ళ గతి ఏమి కావాలి?.."

ఇంతసేపు మాట్లాడటంతో చంఫాజీకి బాగా ఆయాసం వచ్చింది. శ్యామా మృదువుగా అతని ముఖం తుడిచి మరికొన్ని చుక్కల నీరు తాగించింది.

"ఈ రాత్రి ఎవరూ రాజభవనంలోకి రావటానికి వీల్లేదుట. వెలుపటానికీ వీల్లేదుట! ఇదీ ఘర్ది నాయకుని ఉత్తరువు...కాని 'ఆనందీ—రఘో' అన్న రహస్య పదాలని అన్న వారిని మాత్రం వదులుతారుట!

శ్యామా మాట్లాడలేక అతన్ని మరింత దగ్గరగా హత్తుకుంది.

"శ్యామా, నే చెప్పేది జాగ్రత్తగా విను! నేచెప్పిన మాటల సహాయంతో రాజభవనం బయటపడు.. ఆ జోహార్ సింగ్ వెంటే రహస్యంగా వెళ్ళి ఎక్కడ దాక్కున్నాడో తెలుసుకుని రామ్‌శాస్త్రిగారితో చెప్పు..జరిగిందంతా వారికి చెప్పు..!"

"ఘర్దానీ! నిన్నిలా వదిలి వెళ్ళమనకు! ఈస్థితిలో నిన్ను వదిలి ఎక్కడికి వెళ్ళగలను!" అన్నది శ్యామా గద్గదంగా "నాతోటి పరిచారికల సాయంతో నిన్నిక్కడ నుంచి తీసుకువెళ్ళి పోతాను" నిన్ను రక్షించుకుంటాను!.."



జోహార్‌సింగ్ వీటిని వాడి బయటపడ్డాడు.."

"ఘర్దానీ ఇక మాట్లాడక..ఆయాసం వస్తోంది." అని శ్యామా అతన్ని వారించపోయింది.

"శ్యామా, నే చెప్పేది విను! ఇది నా చివరి ఆజ్ఞ అనుకో...!"

"ఘర్దానీ అంతమాట అనకు! నేనింకా నీ ఆజ్ఞలు ఎన్నో తీసుకుంటాను! నా కుంకుమ చెరిగిపోకుండా చూడమని జగదంబకి మొక్కుకున్నాను. ఆ తల్లి నా మొర ఆలకించి తీరుతుంది. నే నీలోకాన్ని పునిస్త్రీగానే వదిలి వెళ్ళిపోతాను."

చంఫాజీ ముఖంలో చిరునవ్వు సన్నగా మెరిసి మాయమయిపోయింది. "శ్యామా, నీ కుంకుమ కన్నా ఎన్నో లక్షల రెట్లు పవిత్రమయినది మన మరాఠా సామ్రాజ్య సింహాసనం ప్రతిష్ఠ! దానిని నిలబెట్ట గలిగిన దానివి నీవకర్తవే..."

చంఫాజీ ముఖంలో ఆవేశ రేఖలు వెలిశాయి. "దేవుడా! నేనెన్నడూ నా దేశానికిగాని, తోటి మానవుడికి గాని ద్రోహం చెయ్యలేదు! నా మొర ఆలకించి నా ఈ భార్య స్వార్థాన్ని పోగొట్టి స్వామి సేవకి మించిన కర్తవ్యం లేదని ఆమెకి తెలిసేట్లు చెయ్యి! నా ఈ దేహం శాశ్వతమయినది కాదని ఆమెకీతెలుసు.. తను కనక ఈ సమయంలో, మరాఠా సింహాసనం కోసం, నేను చెప్పిన పనిచేస్తే శాశ్వతమయిన కీర్తి మిగులుతుంది కదా!.."

చంఫాజీ మాటలు శ్యామా మీద మంత్రం లాగ పని చేశాయి. ఒకక్షణం ఏదో ఆలోచనలో మునిగిపోయింది. వెనువెంటనే చేతుల్లోని భర్తని నేల మీదకి దించి అతని పాదాలకి నమస్కరించింది. కన్నీరు తుడిచి చివరి సారిగా అతని నుదుటి మీద ముద్దు పెట్టుకుని అశ్వశాల వైపు పరిగెత్తింది.

(సశేషం)



నా ప్రక్కన ఖాళీగావున్న బెడ్ మీదకి ఓ వ్యక్తిని స్ట్రెచర్ మీద తీసుకొచ్చి చేర్చారు. స్పృహలేదతనికి. ఇవతల బెడ్ మీదున్న రాజన్న అడిగాడు.

"ఏం బాబుగారూ! ఆ కుర్రాయనకేం జబ్బో?"

"ఏమో రాజన్నా ఎలా తెలుస్తుంది!"

రాజన్న అనే అతను గూడా రెండ్రోజుల క్రితమే ఎడ్మిట్ అయ్యాడు. బందరు ప్రక్కదే ఏదో పల్లెటూరట అతనిది. వ్యవసాయం వృత్తి. ఈ వివరాలు మర్నాడు బాధ తగ్గినప్పుడు అతనే చెప్పాడు.

డాక్టర్ వచ్చి నా ప్రక్క బెడ్ మీద వ్యక్తికి ఏదో ఇంజక్షన్ ఇచ్చాడు.

నేను పాత పేషెంట్ నవడంవల్ల నావేపు ఓ చిరునవ్వు పారేశాడు.

"ఏమయింది సార్, ఇతనికి." అడిగాను.

"ఇది ప్రేమ జబ్బు మాష్టారూ! లవ్ ఎఫయిర్! ఫెయిలయేప్పటికి వళ్ళు మండి విషం త్రాగాడట" అని వెళ్ళిపోయాడు డాక్టరు.

"ఏటయ్యా! డాటరు బాబు అంటారు?"

"ఇతను ప్రేమ విఫలమయేసరికి విషం తీసుకొన్నాడట!"

"అరెరెరె! నా శావా బాబూ! సావంటే దీన్ని తరగా ఎంత సవకయి పోయిందో!.. సావంటే నా మటుకు నాకు సచ్చే భయం బాబూ! నువ్వు నమ్మూ నమ్మకపో! ఆ!.." రాజన్న మాటలు వింటూంటే నవ్వు వచ్చింది నాకు.

చావంటే ఎవరికి మాత్రం భయం వుండదు? కాని కొన్ని కొన్ని పరిస్థితులు మనిషికి చావు కంటె కూడా భయంకరంగా కన్పిస్తాయి. అప్పుడే వాటి నుంచి తప్పించుకోడానికి మనిషి చావుని ఆహ్వానిస్తాడు.

రాత్రి పదయింది. హాస్పిటలంతా నిశ్శబ్దమయిపోయింది. నిద్రపోవడానికి ప్రయత్నించసాగాను.

ప్రొద్దున్న లేచే రికి ఏడయిపోయింది. రాజన్న అప్పటికే లేచి కూర్చున్నాడు. "లెగిశారా బాబూ! ఘాట్టాడ్డానికోరూ లేక మీరెప్పుడు నెగుస్తారా అని సూస్తుండా!"

నవ్వి పేస్ట్, బ్రష్ తీసుకొని బాత్‌రూం వేపు నడిచాను. తిరిగిరాగానే అన్నాడు రాజన్న.

"వాళ్ళిద్దరినీ రాత్రేళ తీసుకొచ్చారు బాబూ! పాపం! ఆళ్ళకే టయిందో ఏమో!" మా ఎదుటి లైన్‌లో రెండు బెడ్‌ల మీద ఇద్దరు వ్యక్తులు పడుకొని వున్నారు. నాప్రక్క బెడ్ మీదతను లేచి కూర్చున్నాడు. మనిషి చాలా నీరసంగా కన్పడుతున్నాడు. గడ్డం బాగా పెరిగి నిజంగా భగ్నప్రేమికుడులానే కన్పడుతున్నాడు. ఎదుటి లైన్‌లో వాళ్ళిద్దరూకూడా లేచారు. ఒకతనికి సుమారు ముప్పై ఏళ్ళ లోపు వుంటుంది వయసు. మనక కళ్ళజోడు వుంది. మనిషి చాలా విచారంగా వున్నాడు. రెండో అతనికి ఓ ఇరవై సంవత్సరాల వయసుంటుంది. బట్టలూ క్రాపూ చూస్తూంటే చదువుకొనే కుర్రాడిలా అనిపించాడు.

"ఏమండీ! ఇప్పుడెలా వున్నారు?" సంభాషణ ప్రారంభించడానికి వాళ్ళిద్దరినీ ఉద్దేశించి అడిగాను.

"థాంక్యూ సర్... అయామ్ ఆల్‌రైట్ నవ్!" కళ్ళజోడతను జవాబిచ్చేడు.

"ప్రస్తుతం ఈ గదిలో వున్నది మనం ఆరుగురమే. ఏదో ఒకటి మాట్లాడుకొంటూంటే అందరికీ టైమ్ పాసవుతుంది!" అన్నాను అందరి వంకా చూస్తూ.

"కరెక్ట్ గురూగారూ! ముందస్తుగా మన గురించే క్లుప్తంగా తెలుసుకొందాం!" అన్నాడు అతని ప్రక్కని కుర్రాడు.

'ముందు నేనే చెప్తాను "పేరు సారధి. కొంత కాలం రైల్వేలో చేశాను. హైఫీవర్‌లో ఇక్కడకు చేరాను."

నా ప్రక్కనున్న వ్యక్తి వంక చూశాం అందరం. తప్పదన్నట్లు మాట్లాడేడతను.

"పేరు రామకృష్ణ! రిజర్వ్ బాంక్‌లో పని..." ఇంకేమీ చెప్పలేదతను.

ఎదురుగా వున్న కళ్ళజోడాయన చెప్పేడు.

"ప్రసాద్! లాయర్‌గా మూడేళ్ళ ప్రాక్టీసుంది.."

కుర్రాడు అన్నాడు "నా పేరు మోహనరావండీ! ప్రస్తుతం బి. ఏ. ఫైనల్ ఇయర్‌లో వున్నాను" అందరం రాజన్న వంక చూశాము. అతను ఖంగారు పడ్డాడు.

"చెప్పు రాజన్నా...నీ పేరు... నీ వృత్తి..." భయపడుతూనే చెప్పే డతను.

"నాపేరు రాజన్న బాబూ! ఎవసాయం సేత్తాను.'

ఇంతలో సుశీల వచ్చింది నాకు కాఫీ టిఫిన్ తీస కొని.

"సుశీ ఆ బ్రెడ్ అందరికీ పంచు! వాళ్ళు నలుగురూ గెస్ట్స్..." అన్నాను నవ్వుతూ. అందరికీ తలో రెండు స్లైస్ ఇచ్చి కాఫీ కూడా అయిదుగురికీ ఇచ్చింది.

"మీ కోసం తెచ్చినవన్నీ మాకు పెట్టేయడం బావుండ్లేదు సార్! ' అన్నాడు మోహనరావు.

"మరేం ఫర్వాలేదు. మీ కోసం ఏమయినా ఫలహారాలు వస్తే అవి మేమూ తీసుకుంటాంలెండి!" అంది సుశీల నవ్వుతూ.

"అబ్బే! మీరు కలలో కూడా అనుకోకండి వదినగారూ! మనకి తెచ్చేవాడె వడూ లేడు!" వరస కలిపేస్తూ అన్నాడు.

బ్రెడ్ తినేసి 'చీర్స్' అన్నాడు మోహనరావు కాఫీ గ్లాసు పైకెత్తి.

"అందరం "చీర్స్" అన్నాము.

"అదేటి బాబూ!" అన్నాడు రాజన్న గ్లాసు ఎత్తి.

"ఏమీ లేదు రాజుగారూ! ఇదో పెద్ద జబ్బు!" అన్నాడు మోహనరావు.

"కాని దానికి మందులేదు." అందించాను.

అందరం నవ్వుకొన్నాము.

సాయంత్రమయేసరికి అందరం మరింత సన్నిహితులయ్యేము.

"మీరు చాలా విచారంగా వున్నార్సార్! మేం ఇంత మందుండగా మీరలా వుండటం ఏం బావుండ లేదండీ!" రామకృష్ణ నుద్దేశించి అన్నాడు మోహనరావు. పేలవంగా నవ్వేడతను.

"చెప్పండి మాస్టారూ! కష్టాలుంటే వాటిని దాచుకోకూడదు. ఆప్తుల దగ్గర చెప్పేస్తే వాటిని అందరికీ పంచేసినట్లవుతుంది. మానసికంగా మీకు బోలెడు రిలీఫ్ దొరుకుతుంది. మీ కథ చెప్పెయ్యండి!" మోహనరావు తిరిగి అన్నాడు.

రామకృష్ణ కొద్దిగా ఆవేశపడ్డాడు. "ఏం చెప్పనండీ!.. శశి నాకు దక్కలేదు. ఆమె మరొకరిదయి పోయింది. ఆమె లేకుండా నేను బ్రతుకలేను...నిజం సార్!..నావల్లకాదు"

కళ్ళనిండా నీరు నిండిపోయింది. ఒక్కక్షణం ఆగి తిరిగి అన్నాడతను.

"అంచేతే చద్దామనుకొన్నాను కాని భగవంతుడు కూడా నాకు 'విలన్' అయిపోయాడు మాస్టారూ! కనీసం చావను గూడా చావనీ టంలేదు.."

అతని కంటి వెంబడి నీరు కారిపోయింది.

"ప్రేమ కథాండీ!" ఉత్సాహంగా అడిగాడు మోహనరావు "మీరేం అనుకోపోతే పూర్తిగా చెప్పెయ్యగలరూ?"

"ఉహూ!..లేదండీ.. చెప్పలేను.. మళ్ళీ అన్నీ గుర్తు కొస్తాయి..వద్దు.." పిచ్చివాడిలా తల పట్టుకొన్నాడతను.

కాసేపయిం తర్వాత తిరిగి మోహనరావే అన్నాడు,

"ఒక్క విషయంలో మీరాలోచించాలి గురూగారూ! నిజమే! మీ శశిని మీరు పొందలేకపోయారు. కానీ మీరు ఆత్మహత్య చేసుకుంటే మాత్రం మీ శశి మీకు లభిస్తుందా?... పైగా ఆమెనీ బాధ పెట్టిన వారవుతారు. మీ సంగతెత్తులుస్తే ఆమె కూడా చనిపోయేందుకు ప్రయత్నించొచ్చు.. ఏం ప్రయోజనం?.. బ్రతికుంటే ఆమెని ఎప్పుడయినా దూరం నుంచయినా చూసుకొంటుండొచ్చు. ఆఫ్‌కోర్స్... నేను మీకు చెప్పదగ్గవాణ్ణి కాదనుకోండి. కానీ, నాకలా అనిపిస్తోంది. నేనెప్పుడూ, ఏ పరిస్థితుల్లోనూ చావును ప్రిఫర్ చెయ్యన్సార్! నా సంగతే ఉదాహరణకు తీసుకోండి. చిన్నప్పుడే తల్లి పోయింది. పన్నెండేళ్ళ వయసొచ్చే సరికి ఫాదర్ కూడా చనిపోయాడు.ఒక్కణ్ణి! ఒక్కణ్ణే మిగిలాను మాస్టారూ! ఎవ్వరూలేరు కొన్నాళ్ళు మా పేటలో వాళ్ళు తిండి పెట్టారు. తరువాత వాళ్ళూ మానేశారు రెండేళ్ళు వీధుల్లో తిరిగానండీ! ఓ రోజు మా మదర్‌కి కజిన్ అవుతాడట ఒహాయన నా కోసం వెదుక్కొంటూ వచ్చాడు. ఆ మావయ్యకి పిల్లల్లేరుట. ఆయనతో పాటొచ్చేశాను. ఇంతవరకూ ఆయనే చదివించాడు. కాని ఈమధ్యనే ఇంట్లోంచి గెంటేస్తానంటున్నాడు మేరీతో తిరుగుతున్నానని తెలిసి! ఓ! మేరీ మీకు తెలియదు కదూ! మాయింటి ప్రక్కనున్న పోస్టుమాస్టరు గారమ్మాయి లెండి! మేము ప్రేమించు కొన్నాం! ఇద్దరం వీలయితే పెళ్ళి చేసుకొందామని కూడా అనుకొన్నాం. కాని ఖచ్చితంగా పెళ్ళాడాలని 'రూల్' పెట్టుకోలేదు. ఒకవేళ మేరీకి మరొకరితో వివాహమయినా ఇద్దరం ఎటువంటి విచారమూ పడం. ఇదండీ నాకథ.. అందేత సార్! ఏమయినాసరే చావు మాత్రం చేతులారా తెచ్చుకోగూడదని నిర్ణయించుకొన్నాను..."

రామకృష్ణ మోహనరావు వంక ఆశ్చర్యంగా చూస్తూ వింటున్నాడు. అతని మొఖంలో కొద్దిగా మార్పు వచ్చింది.

"మీరు చెప్పింది నిజమేగానీ, అందరికీ అది సాధ్యపడదు తమ్ముడూ!" అంతవరకూ మౌనంగా వున్న లాయర్ అన్నాడు.

"నా సంగతే తీసుకో! స్టూడెంట్ లైఫ్‌లో నేనూ నీలాగానే అనుకొనేవాణ్ణి. ఆత్మహత్య చేసుకునే వాళ్ళంటే విపరీతమయిన కోపం కలిగేది నాకు—

"పరిస్థితుల నెదుర్కోలేని పిరికి వాళ్ళని" పించేది. కాని కొన్నిరోజుల క్రితం నేనే ఒకానొక సంఘటన మూలాన ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించేను." ఆగాడతను.

"మీ కభ్యంతరం లేకపోతే కాస్త వివరంగా చెప్పండి!" అడిగాను.

అతను సిగరెట్టు వెలిగించబోతే నర్స్ వచ్చి లాగేసుకొంది. "మీరు త్రాగడానికి వీల్లేదంటూ."

"సిస్టర్! ఎక్కడోచోట ఎవరితోనయినా ఓ సిగరెట్ దుకాణం ఓపెన్ చేయించండి. హాస్పిటల్లో పట్టుబడిన సిగిరెట్ పాకెట్లు అక్కడ అమ్మేసుకోవచ్చు!" నవ్వుతూ అన్నాడు మోహనరావు.

"నువ్వు బయటకురా బ్రదర్! నీతోనే ఓపెన్ చేయిస్తాను!" అంది నర్స్ నవ్వుతూ.

"అమ్మో! దేవాంతకురాలు సార్! నా 'జోకు'ని విసిరవతల పారేసింది"

కొద్దిక్షణాలాగి లాయరే ప్రారంభించేడు, "మాది కొంచెం పెద్ద కుటుంబమే అని చెప్పుకోవచ్చు. నాకు ఇద్దరు అక్కయ్యలూ, ఇద్దరు చెల్లెళ్ళు ఒక తమ్ముడూ వున్నారు నాన్నగారు మా అందరికీ పెద్ద చదువులు చెప్పించేరు. మా పెద్దక్కయ్య డాక్టరు, రెండో అక్కా, నేనూ ఇద్దరం 'లా' డిగ్రీలు ఒకేసారి తీసుకొన్నాం. ఒక చెల్లాయి ఎంవీ, మరో చెల్లాయి బి. యెస్సీ చదువుతున్నారు తమ్ముడు బి. ఇ. చదువుతున్నాడు

మొన్న వేసవిలో అందరం నార్త్ ఇండియా టూర్ బయల్దేరాం. 'టూర్' లాస్ట్‌లో ఆగ్రా వెళ్ళాలని అనుకొన్నాము. కళ్ళకి కట్టినట్లుంది నాకింకా. పౌర్ణమినాడు అందరం 'తాజమహల్' చేరుకున్నాం. అక్కడ మాలో మాకు వివాదం కూడా వచ్చింది. "తాజమహల్" చాలా గొప్ప కట్టడం" అంటూ షాజహాన్‌ని పొగడడం ప్రారంభించేరు అక్కయ్యలు. నేనూ చెల్లాయి ఇద్దరం ఒకటయి వారిని ఖండించాము. "ప్రజల ధనం షాజహాను దుర్వినియోగం చేసేడంటూ". ఆ రాత్రంతా దాన్ని గురించి పోట్లాడుకుంటూనే వున్నాం. మా పెద్దక్కయ్య ఉడికిపోయింది. నీతో మాట్లాడనంటూ మూతి బిగించేసింది.

ఇంటికి తిరుగు ప్రయాణం కట్టేము. దోవలో .. అర్ధరాత్రి..రైలుప్రమాదం.. పడే ముందు ఇబ్బానికి పైబెర్తు మీద నిద్రపోతున్న చిన్న చెల్లి "అన్నాయ్" అంటూ కేకవేసి నన్ను కౌగిలించుకొంది భయంతో .. అంతే! కళ్ళు తెరచేసరికి నేను క్రిందపడి వున్నాను, నా మెడ చుట్టూ చెల్లాయి చేతులు అలానే వున్నాయి. 'చెల్లాయ్' అంటూ ఆమెని కుదిపాను. కాని..కాని.. ఆమె పలుకలేదు. తరువాత గమనించాను. ఆమె శరీరానికి తలలేదు..అబ్బ.. చెప్పలేనండీ.." లాయరు శరీరమంతా చెమటలు పట్టేసినయి.

"అంతే! ఒక్కడినే మిగిలాను..మిగతా అందరూ నన్నొదిలేశారు. అందరూ. చనిపోయారండీ. అందరూ! నా దుఃఖం పంచుకోడానికి ఒక్కచెల్లాయి యినా మిగల్లేదు.." దుఃఖం ఆగక పళ్ళు బిగపట్టి తలవంచేసుకొన్నాడతను "ఇంక ఎవరి కోసం బతకాలి?.. అందుకే ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించాను. లాభం లేకపోయింది. చావుబ్రతుకుల మధ్య హాస్పిటల్లో చేర్చారు. బ్రతికించారు నన్ను. కాని అప్పట్నుంచీ మరో జబ్బు మొదలయింది. నిన్న సాయంత్రం అదే సంఘటన గురించి ఆలోచిస్తూంటే అలాగే స్పృహ లేకుండా పడిపోయానుట. ఎవరో తీసుకొచ్చి 'ఎడ్మిట్' చేసేరిక్కడ."

వాళ్ళ ముగ్గురి కథలూ విన్న తరువాత అర్ధరాత్రి నాకు నిద్ర పట్ట లేదు. నర్స్ వచ్చి అందరికీ ఏవో టాబ్‌లెట్స్ ఇచ్చి వేసుకోమంది. ఆమె వెళ్ళిపోతుంటే "సిస్టర్! ఓ రిక్వెస్ట్!" అన్నాడు మోహనరావు.

"ఏమిటి?" అందామె వెనక్కుతిరిగి.

"సిస్టర్! ఎంచక్కా! మా సిస్టర్ మంచిది కదూ! ప్లీజు, బృందావన్‌లో "యాల్ ట్విస్టర్" పెట్టారుంది. సెకండ్ షో కెళ్ళి వెంటనే వచ్చేస్తాను"

"సారీ బ్రదర్! వీల్లేదు!" వెళ్ళిపోయింది నర్స్.

"ప్లీజు సిస్టర్..." ఆమె వెంబడే పరుగెత్తాడతను.

ఓ అయిదు నిముషాల తర్వాత తిరిగివచ్చేడు.

"ఛ ఛ! ఈ నర్స్ మంచిదికాదు సార్!. ఎవాళ

చావు

వీలులేదు.. కావాలంటే రేపెళ్ళమంటోంది. రేపటి వరకూ ఆ పిక్చరుండొద్దూ..'' ఉసూరుమంటూ బెడ్ మీద కూలబడ్డాడతను.

అతని బాధ చూస్తే నాకు నవ్వాగటంలేదు.

''అరె! అరె!'' అంటూ లేచి మంచం క్రింద దూరాడతను ''ఎలుకలు సార్! నర్స్ ఇచ్చిన టాబ్లెట్స్ ఎత్తుకుపోతున్నయి...స్ప్రింగ్ బిళ్ళల్లా వున్నాయి కామోసువాటికి... హారి! ఒక్కటి కూడా లేకుండా ఎత్తుకుపోయినయి సార్!''

''ఆల్‌రైట్! ఎదవుతోంది.. ఇహ నిద్రపోధామండీ! నిద్ర దేహమునకు ఆరోగ్యమిచ్చును. గుడ్ నైట్ టు ఆల్!''

ప్రొద్దున్న రాజన్న గొంతు విని మెలుకువ వచ్చింది.

''నువ్వేమన్నా సెప్పు బుల్లోడా! ప్రేమిస్తం ఏమిటంటు! శానాటసం కాపోతే! మా కాలంలో పరాయి ఆడపిల్లెంక కన్నెత్తి సూస్తే సాలు! వూళ్ళో ఉడాళ్ళంటిరూ కర్రి ఎక్కలి రగ్గాటే సేవోరు. ఆ!''

''పోవయ్యా! నువ్వింకా మీ రోజుల్లోనే వున్నావు. ప్రేమించుకోడంలో వున్న మజా నీకేం తెల్సని. కావాలంటే ఇప్పటికయినా మించిపోయింది లేదు. మీవూళ్ళో ఎవరయినా ఓపిల్లని ప్రేమించిచూడు.''

''ఓరి సిన్నోడా! నేను సక్కగా తిరగటం నీకిట్టం లేదల్లే వుంది!''

''ఏం మోహన్రావుగారూ! ప్రొద్దున్నే వాదనలోకి దిగారు..'' నవ్వుతూ ప్రశ్నించాను.

''గుడ్మార్నింగ్ సార్!..ఆ! ఏదో కాలక్షేపానికి మొదలెట్టాన్లెండి!''

ఏడుగంటలకల్లా సుశీల కాఫీ టిఫినూ తీసుకొచ్చింది. ఉప్మా అందరికీ సర్ది గ్లాసుల్లో కాఫీ పోసింది.

''వదినగారూ! ఉప్మా చాలా మోతగా వుందండీ! ఏమాత్రమిష్టరూ! మీ కభ్యంతరం లేపోతే, హాస్పిటల్ నుంచి బయటపడ్డాక రోజూ మీ యింట్లో టిఫిన్ చేయడానికి పర్మిషనివ్వండి!''

''తప్పకుండా రండి..'' అన్నాను నవ్వుతూ.

''మరి మేమో!'' లాయరు, రామకృష్ణ ఇద్దరూ అడిగేరు.

''అందరూనండి! అందుకే బహువచనం ఉపయోగించాను...'' సుశీల వెళ్ళిపోయింది.

అప్పుడే హాలు గడప దగ్గర నుంచున్న పాపని గమనించాను. ఏడెనిమిదేళ్ళుంటవేమో.

''ఇట్రా పాపా! ఎవరు కావాలి?..'' పిలిచాను.

''చాలా ముద్దొస్తుందండీ! పాప!'' రామకృష్ణ అన్నాడు.

''భలే వారేనండీ! ముద్దొస్తుందని మెల్లగా అంటారేం? రోజూ ఈ పాపని ముద్దెట్టుకొని, ఓ చాక్లెట్ ఇవ్వందే కాలేజీకి వెళ్ళేవాణ్ణికాదు సార్! కాని కొన్నాళ్ళ తరువాత పాప కంటె వాళ్ళక్కయ్య బాగా ముద్దొస్తున్నట్లనిపించింది. అంతే రకీమని ఆవిడ నేనూ ప్రేమలో పడిపోయేం. మేరీ చెల్లెలండి! పేరు విజీ!''

మోహన్రావు దగ్గరకు చనువుగా వెళ్ళింది పాప.

''ఏమండీ! మరే! అక్కయ్య మీకీ వుత్తరం ఇమ్మంది!''

''ఓహో! లవ్ లెటర్! ఎవరూ వినకండి సార్. పైకి చదవడం అలవాటు నాకు.' మై డియర్ మోహన్, నిన్ను 'డబుల్‌డెక్' గాడు హాస్పిటల్లో చేర్పించదగ్గర్నుంచి నాకు ఎంతో భయంగా వుంది. నా అనుమానం అసలు నిన్నూ నన్నూ కలుసుకోకుండా చెయ్యాలని నిన్ను అక్కడ చేర్పించేడేమో! నిన్న రాత్రంతా నిద్రలేదు. నిద్రపోయిన గంట సేపూ నువ్వే కలలో..

''కట్..కట్..'' అరిచారు లాయరు ''స్వవిషయాలు పబ్లిక్ చేస్తున్నావు తమ్ముడూ! మేరీ తరపున నీ మీద చర్య తీసుకొంటాను..''

''ఇంతకీ ఆ డబుల్ డెక్కెవరు?...''

''మా మావయ్యని పేరి అలా అని ముద్దుగా పిల్చుకొంటుంది లెండి!''

''గుడ్‌మార్నింగ్ టు ఆల్!'' డాక్టర్ రౌండ్ కొస్తున్నారు. నిశ్శబ్దం! విజ్జీకి ఏదో చెప్పి పంపించేశాడు మోహన్రావు.

మధ్యాహ్నం స్పృహ లేకుండా పడిపోయాడు లాయర్. రాత్రి తొమ్మిది వరకూ మగతగానే పడుకొన్నాడు. మోహన్రావు, రామకృష్ణ, రాజన్న నేనూ పదిగంటల వరకూ ఏవేవో మాట్లాడుతూనే వున్నాం. కొద్దిగ కళ్ళు విప్పి చూశాడు లాయరు.

''ఎలా వుంటుసార్ వంట్లో!'' అడిగాడు మోహన్రావు.

''ఆల్‌రైట్ నవ్'' అంటూ నీరసంగా నవ్వాడతను.

మర్నాడు ప్రొద్దున్న నిద్ర లేచేసరికి ఏడయిపోయింది. రామకృష్ణ మళ్ళీ మొదటి కొచ్చేశాడు. కిటికీలోంచి బయటకు పరాంగా చూస్తూ కూర్చున్నాడు. రాజన్న కాళ్ళ మధ్య తలపెట్టుకొని మౌనంగా కూర్చున్నాడు. లాయర్ పడుకొనే పిచ్చివాడిలా పైకి చూస్తున్నాడు.

''ఏమండీ..మోహన్రావ్.. మనకికలేడు సార్!''

గుండె ఝల్లుమంది నాకు అతని ప్రక్క ఖాళీగా వుంది ప్రక్కత్త దుప్పటిపరచి వుంది


''రాత్రి రెండింటికి.. హఠాత్తుగా గుండెనొప్పి వచ్చిందండి!. శ్వాస అందలేదు . ఆక్సిజన్.. ఇచ్చినా లాభం లేపోయింది!'' రామకృష్ణ కళ్ళ వెంబడి నీరు కారిపోయింది. లోపలకు వస్తున్న సుశీల అప్రతిభురాలయి నుంచుండిపోయింది. ఆమె చేతిలో టిఫిన్ గిన్నె క్రిందపడిపోయింది...

అప్పుడే లోపలకు వస్తోంది విజ్జీ..

''ఆ పాపకేం జవాబు చెప్తారిపో'' తల తిరుగుతున్నట్లనిపించింది నాకు.

''చావుని గురించి మాకు ధైర్యం చెప్పి తను వెళ్ళిపోయాడ్సార్!'' వచ్చే ఏడుపుని బిగపడుతూ అన్నాడు రామకృష్ణ...

''గుడ్ మార్నింగ్ టు ఆల్...'' లోపలకు వస్తోంది నర్స్......





పుష్పము మీ అదృష్టం చెప్పగలదు


మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకుఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ,మీరు వ్రాయుతేదీ, వేళవివరములున్నూ, మీసరియైన చిరునామా, వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములో మీకు జయముకలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిషేధములు,లాటరీ,అకస్మాత్ద్రవ్య లాభముమొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1.25 పై.లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహములేమైనాఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మాపూచీపై పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసుచేయబడును. ఒకసారిపరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI,
(A W. P.) Post Box No. 86, JULLUNDUR CITY.

చౌక
+
మన్నిక
=
జెన్సోలిన్
రంగు

జెన్సోలిన్ ప్లాస్టిక్ వాల్ ఫినిష్ ధర తక్కువే అయినా అనేక రంగులలో. అతి అందమిచ్చే శ్రేష్ఠమైన రంగు.

జెన్సోలిన్ సింథటిక్ ఎనామెల్ క్విక్ డ్రైయింగ్ ప్రకాశవంతం చేసి కొత్తదనం చేకూరుస్తుంది. అనేక అందమైన రంగులనుంచి మీకు నచ్చినదానిని ఎన్నుకోవచ్చు.



ఉత్పత్తిదారులు: జెన్సన్ & నికల్సన్ ఎక్కువగా అమ్ముడవుతున్న రోబియాలక్ ఉత్పత్తిదారులు!

రాతిదేముడు

ఎం. పి. శకుంతల

అలవాటుగా బాల్కనీలోకొచ్చి నిలచింది నీలమణి రోజూ ఆవేళకు అక్కడ నిలబడడం ఆమె దిన చర్యలో ఒక భాగం. ఏది మరచిపోయినా అది మరచిపోదామె.

దూరంగా సైకిల్ బెల్ వినిపించింది. ఆ మోత ఆమెకు బాగా పరిచితమైనదే. రెండు నిమిషాలలో బెల్లు మ్రోగిన సైకిలు నీలమణి మేడ ముందు నుండి వెళ్ళి కనుమరుగయింది. క్రింద నుండి పైకెగబ్రాకిన "మాలతీ లతను" పరిశీలనగా చూసి ఆమె నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకొంటూ తన గదిలో కొచ్చింది.

మనసుకేదో బాధనిపించింది. ఏదో మరచిపోనా లనుకున్న దానిలా నాల్గైదు పుస్తకాలు తీసి ఒక్కటీ నచ్చక తిరిగి యథాస్థానంలో వుంచేసింది. పై అలమారులో వున్న భాగవతం మీద నిలచిందామె దృష్టి. తీసి పేజీలు తిరగవేసింది. అలవాటు ననుసరించి ఇష్టమైన పుటలు తిరగవేసి ఆగిపోయిం దామె చేతి వ్రేళ్ళు.

"అబ్బా!, రాధాదేవికి ప్రసూనాలపై ఎంత బాంధవ్యం" అనుకుంది నీలమణి. ఆమె వూహాప్రపంచంలోని మానసచోరుడు శ్రీహరిగానూ, మల్లెలూ మాలతులూ వున్న ఆ బృందావనం, తనతోటగానూ, తానే రాధగానూ, భావించు కొంటుంది. మానస చోరుడు, వూహాలలోనే కాక, వాస్తవంలో కూడా చోరుడే అయాడు.

గౌరి వచ్చి కూజాలో మంచినీళ్ళు పోస్తూంటే ఇహంలోకి వచ్చింది నీలమణి. రెండు సంవత్సరాలు ఆమె ఒకే విధంగా ఆలోచిస్తున్నాకూడా విసుగు లేకుండా భరిస్తూంది.

లేచి గ్లాసునిండా నీళ్ళు తెచ్చుకొని త్రాగి భగవద్గీత తీసుకొని మునిమాపు మసకలు ప్రసరించే వరకూ చదివింది. పనిపిల్ల గౌరి వచ్చి గోపాలుని మందిరంలోని జ్యోతిలో నెయ్యివేసి వెలిగించి వెళ్ళిపోయింది. భగవద్గీత మందిరం ప్రక్కగా వుంచి ఆరఘడియదాకా అలా విస్మృరాలై వుండి పోయిందామె. భోజనానికి పిలవాలని వచ్చిన గౌరి నీలమణిని చూచి పలుకరించ లేక మరలి వెళ్ళి పోయింది. మరికొంత సేపటికి పిలవాలని వచ్చిన గౌరి కూడా అలాగే వుండి పోయింది.

ప్రక్కకి తిరగ బోయిన గౌరి చేయి తగిలి టేబిల మీదున్న తాళాలు క్రింద పడి ఖంగున మ్రోగాయి. ఉలిక్కి పాటుతో వెనుతిరిగింది. దీపకాంతిలో విషాదం తొణికే ఆమె కనులలో తళుక్కుమని మెరిశాయి కన్నీటి బిందువులు.

గౌరి వెంట మౌనంగా క్రిందికి దిగిన ఆమెకు భోజనం సరిగా సహించనే లేదు. అర్ధభోజనం తోనే లేచి తనగదిలో కొచ్చి పడుకుందామె. మరొక సారి ఆమెకు మనో నేత్రంలో కనుపించి ఆమెను మైమరపించాడు శ్రీహరి.

* * *

"అమ్మడూ! ఈ కుర్రాడెవరో అంటున్నాడు చూడమ్మా" అంటూ పిలిచారు రఘుపతిగారు. లోపల లేసులల్లు కొంటున్న నీలమణి కుతూహలంగా బయటకి వచ్చి చూసింది. సన్నగా బలహీనంగా ఉన్న తెల్లటి యువకుడు నేలచూపులు చూసుకొంటూ కూర్చుని వున్నాడు. అతడేదో తాతయ్యను సహాయ మడగటానికి వచ్చి వుంటాడని భావించు కొందామె. అతని అసహాయ స్థితి కెంతైనా జాలి కలిగిందామెకు.

"చూడబ్బాయ్! ఈ ఇల్లు ఆమెది. ఇంతవరకూ అద్దెకిచ్చి ఎరుగదు. ఏం. అమ్మడూ? ఇతనికొక గదికావాలట ఇద్దామా?"

నీలమణి ఆలోచించకుండా తల వూపింది. ఆమె తలవూపటంతోనే సంతోషంగా చూశాడా యువకుడు.

నేను చెప్పలేదటోయ్! మా నీలమ్మ చాలా మంచిదని? తాతగారు అన్న మాటలకు "అవు" నన్నట్లు తలూపాడు శ్రీహరి. అతని అవస్థకి ఫక్కున నవ్వబోయి తిరిగి ఆపుకొంది నీలమణి.

గౌరివెంట ఒక పెడగా వున్న తోట బంగళాలోకి వెళ్ళిచూసుకొచ్చాడు శ్రీహరి. సమస్త వసతులతోనూ వున్న ఆ చిన్న పెంకుటిల్లును చూసి అతనికి దిగులు పట్టు కొన్నది. అంత విలువైన ఇంటికి తను "అద్దె ఇవ్వగలనా?" అనుకొని వాపోయాడు. వేరు గత్యంతరం లేదు గనుక ప్రస్తుతం దానిలోనే వుండి వేరిల్లు దొరకగానే పోవచ్చని సరిపెట్టు కొన్నాడు.

తిరిగి నీలమణి దగ్గరా రఘుపతిగారి దగ్గరా సెలవు తీసుకొని వెళ్ళిపోయాడు శ్రీహరి. మొదటిసారి అతనలా మృదువుగా చెప్పి వెళ్తుంటే గేటు దాటేవరకూ చూస్తూ వున్న నీలమణి గబగబా మేడమీద బాల్కనీలోకి వెళ్ళి కంటి మరుగయే వరకూ అతనినే చూస్తూ నిలబడింది. స్తంభాన్నానుకొని చూస్తున్న ఆమెకి అతను వెళ్ళిపోగానే స్తంభాన్నానుకొన్న మాలతీ లతను చూచిన నీలమణి మృదువుగా పువ్వులాగే నవ్వుకొంది. ఇంతవరకూ ఒక్క సారి కూడా ఏభావంతోనూ చెదరని ఆమె మనస్సు ఈనాడెందుకో తీరని భావావేశంలోకొరిగి పోతున్నట్లనిపించింది.

వెనుకనే పైకి వచ్చిన గౌరి నీలమణి భుజం మీద చేయి వేసింది. తననూ తన స్థితినీ గమనించిన గౌరిని చూడటానికి సిగ్గుపడి పోయిందామె. గౌరి అందించిన పూజా సామాగ్రినందుకొని వేణు గోపాలునికి అర్చన జరిపి జ్యోతి వెలిగించింది.

తెల్లగా విశాలంగా వున్న ఆమె ఫాల భాగాన జ్యోతి వెలుగు ప్రసరించి సింధూరం లేని ఆమె నుదుట పూర్ణ సింధూరంగా మెరిసింది. ఆమెను చూచిన గౌరి ఉసూరుమని నిట్టూర్చి క్రిందికి వెళ్ళిపోయింది.

తనుపుట్టిన పది రోజులకే సూతికావాతానికి తల్లి చనిపోగా తాతయ్యా, అమ్మమ్మల పెంపకంలో పెరుగుతున్న నీలమణికి ముద్దులూ ముచ్చట్లూ తీరట అమ్మమ్మ ప్రేరేపణతో, ఎనిమిదేళ్ళవయసుకే బాల్యవివాహం చేశాడు తాతయ్య. తండ్రి వుండినా ఒకటే, లేక పోయినా ఒకటే స్థితి. మొదటి భార్యచని పోగానే మామగారితో తెగతెంపులు చేసుకున్నాడు.

నీలమణికి పన్నెండు సంవత్సరాలు నిండకమునుపు స్కూలు నుండి ఇంటికి వస్తున్న ఆమె భర్తకి దారిలో పాము కరవగా చావు సంప్రాప్తమై వైధవ్యం ప్రాప్తించింది. మనుమరాలికి పట్టిన దుర్గతికి కుమిలిపోయిన అమ్మమ్మ మంచం పట్టిన ఆరునెలలు తిరక్కుండానే ఈ లోకాన్ని విడిచింది. చిన్నతనంలోనే అన్ని దెబ్బలకు తట్టుకొన్న ఆమె హృదయం బాధపడటం మానేసింది. భర్త తరపున వున్న ఆస్తి వారసులు కాకుల్లాగా అత్తమామలను వేధిస్తూంటే, స్వయంగా ఆమెను వెంటబెట్టుకొని రఘుపతిగారే వెళ్ళి దాయాదుల బారినుండి వారిని తప్పించి వారి జీవిత పర్యంతమూ మరొకరు ఆ ఛాయలకు రాకుండా కట్టుదిట్టం చేశారు.

పనిదైన నీలమణిని తమ దగ్గర కొంతకాలం తాతగారిదగ్గర కొంతకాలం ఉంచవలసినదిగా అత్తమామలు కోరితే కాదనలేక రఘుపతిగారలాగే పంపిస్తున్నారామెను. యుక్తవయస్సు ప్రాప్తించిన నీలమణికి స్వయంగా అత్తగారే నుదుటకుంకుమ పెట్ట బోయిన నాడు తనకు తానే స్వయంగా వద్దని నిరాకరించింది.

తిరిగి వివాహం చేయటం తప్పు కాదనీ, జరిపించవలసినదనీ అటు తరుపు బంధువులూ ఇటు తరుపు బంధువులూ అన్న మీదట రఘుపతిగారు కూడా ఒప్పుకొన్నారు. నీలమణిమాత్రం సుముఖురాలు కాలేదు.

తాతయ్య ఆస్తికి ఏకైక వారసురాలైన నీలమణిని వివాహ మాడటానికి బంధుకోటిలోని యువకులు ముందుకు వచ్చినా, నీలమణి అయిష్టాన్ని చూచి అడగటానికి సాహసం చేయలేక పోయారు. తాతయ్యకి కొంచెం కూడా దిగులు వలదనీ తానెప్పటికీ రఘుపతిగారి మనుమరాలిగా అందరిలోనూ గౌరవంగా జీవిస్తానని పదేపదే తాతయ్యను ఒప్పించిన మీదట మనుమరాలి గురించి ఎట్టి దిగులూ లేక నిర్మలమైన జీవనం గడుపుతున్నారాయన.

రోజూ సాయంకాలం నీలమణి చదివే భారత భాగవతాలకి రఘుపతిగారు అర్థాలు చెప్తూంటే వినటానికి గానూ వీధిలో వున్న ఆడవాళ్ళంతా వచ్చి కూర్చుంటారు. అందరికీ నీలమణి మీదే

అపార గౌరవం.

ఎవరు ఏది కావాలని రఘుపతిగారి చెంతకు వచ్చినా మనుమరాలికే ఆ బాధ్యత వదిలి తన ధ్యానంలో లీనమవుతారాయన. నిజమైన స్థితిగతులు విచారించిన మీదటనే వారికి సహాయం చేస్తుం దామె. అపాత్రదాన మివ్వటాని కామె ఎప్పుడూ ఒప్పదు.

ఆదినం తాతగారు పిలిచి శ్రీహరికి ఇల్లు అద్దెకివ్వాలని వివరిస్తే ముందు ఒళ్ళుమండు కొచ్చినా! అతనినీ, అతని పేదరికాన్నీ చూసి కరిగిపోయిందామె.

తత్ఫలితంగానే శ్రీహరి మనసరత్నం తోపాటు ప్రవేశించ గలిగాడు వారింట. రోజు ఉదయమే పాలూ పెరుగూ కూడా రఘుపతిగారింటినుంచే అందుకొనేది శ్రీహరి తల్లి. కూరగాయలు కూడా అడక్కుండానే వారింటి పెరట్లో పండేవి పంపే వారి ఆకారణ ఆదరణకి భయం వేసినా ఆఫీసులో అందరికీ అదేవిధంగా సాయం చూపి మౌనం వహించాడు శ్రీహరి. అష్టదరిద్రాలుగా జీవిస్తున్న నీలమణిని చూస్తే అంతులేని సానుభూతి ఏర్పడింది శ్రీహరికి. లకనే తల్లికి కూడా నీలమణి పైన అంత ప్రేమ. క్రమంగా శ్రీహరికి రఘుపతిగారి నిర్భయంగా మాట్లాడటం అలవాటయింది.

నీలమణి ప్రతి సాయం కాలమూ పూలచెట్ల నీళ్ళు కేది మళ్ళు చేస్తూంటుంది. శ్రీహరి బయటనుంచి వచ్చేసరికి ఆమె చేసేపని అదే రోజూలాగా గౌరి ఆమెకు సహాయంగా లేకపోయేసరికి, తన కున్న ఏమవు కొలదీ వేయుతున్న ఆమె చేతినుంచి బొక్కెన తను అందుకొని చేదటం ప్రారంభించాడు. నీలమణి కూడా నూతిపక్కనుంచి దారి కట్టి వస్తున్న నీటిని మరుగ్గా అన్ని పాదులకూ పోయేటందుకు దారులు తీస్తూంది.

మనుమరాలికి సహాయం చేయాలని రాబో తున్న రఘుపతిగారు దూరంనుండే వారిద్దరినీ చూసి తమ ప్రయత్నాన్ని విరమించు కున్నారు. ఆదినం మొదలు, నీటిపనికి గౌరి సహాయం రావడం మానుకుంది. సరిగా నీలమణి తోటలో ప్రవేశించే వరికి గౌరి తీరని పనిలో చిక్కుకు పోయేది. రెండురోజులు శ్రీహరి సహాయంతో మళ్ళకి పాదులకీ నీరుపట్టిన నీలమణి రోజూ అతను వచ్చాకనే నీళ్ళుపోసేపని ప్రారంభిస్తూంది.

శ్రీహరి ఆదినం చాలా ఉత్సాహంగా నీళ్ళు చేదుతున్నాడు. అంతలో వాళ్ళమ్మగారు కాఫీ తీసుకొచ్చి నూతిగట్టు మీద వుంచి వెళ్ళారు. అతని చేతినుండి బొక్కెన అందుకొనే సమయంలో శ్రీహరి మోచేయి నీలమణి నుదుటికి టక్కున తగిలింది. భయం భయంగా ఆమె కళ్ళలోకి చూశాడు తను. రాబోతున్న నవ్వును పెదవుల మాటునే దాచినా! నీలమణి కనులుమాత్రం ఫక్కుమని నవ్వుతున్నట్లని పించాయతనికి. అలా ఆడపిల్ల గేలిగా నవ్వుతున్నందుకు సిగ్గనిపించింది. ఈసారి బిగ్గరగా నవ్వేసింది నీలమణి.

“ఎందుకోఅంత నవ్వు, నాక్కూడా చెప్పేస్తే నేనూ నవ్వుతాను!”

“ఆహా! అలాగైతే తప్పక చెప్తానులెండి. మీ అమ్మగారిక్కూ నన్ను చూసినప్పుడల్లా కూతురు లేనిలోపం తీరిపోతున్నదట. నేను లేకపోయినా ఆమె ముచ్చట తీరుతుందని గ్రహిస్తున్నాను.”

“అంటే నేనుకూడా మీలాగా అమ్మాయినే అనుకొంటున్నారన్న మాట!”

“అని నేనుకేమిగా విచారనుకున్నా నాకభ్యంత రంలేదు.”

నాటి వెన్నెలలో వికాలమైనా సరే ఆరుబయట గడుపుతుంది నీలమణి. శ్రావణమాసంలోని పౌర్ణమి కూడా మబ్బుల తెరలనుండి మసకగా కనిపిస్తూంటే మాలతీ లతా నిండుగా పూసిన పూలలోకి తన్మయత్వంతో చూస్తున్నది. పిట్టగోడవానుకొని వున్న ఆమెకు నూతి దగ్గరగానున్న జాజి పందిరి దగ్గరున్న ఆకారం చూడగానే కుతూహలం కలిగి, తిరిగి చూచింది. “పందే



నీలమణి మాటల్లోని చమత్కారానికి తనుకూడా మనసారా నవ్వేశాడు. ఆదినం మొదలు ఇద్దరూ చనువు మరి కొంచెం పెంచుకొని ఆత్మీయులయారు.

మిత భాషి అయిన శ్రీహరికి నీలమణి మర్మ భాషణం కొంచెం కొంచెం అర్థమయినా గ్రహించని వాడిలా వుండి పోతున్నాడు. పున్నమి

హం లేదు, శ్రీహరీ”

జాజిపూలు రోజా పూసి వట్టిపే రాలిపోతాయి. మనుమరాలిని మార్చాలనీ, ఆమెను కుంకుమ తోనూ పూలతోనూ చూడాలనీ విశ్వ ప్రయత్నం చేసి, ఇకమార్పులేదని విరమించుకున్నారు రఘుపతిగారు.

“రోజా పూసీ ఒడిలి రాలిపోయే ఐదుల్ని ఏటేని

మీకే ధరించవచ్చుకదా" అన్న శ్రీహరి మాటలే నీలమణి మనస్సులో కదులుతున్నాయి. ఆ దినం మొదలు పూలన్నా వాటిసువాసనలన్నా సంపూర్ణమైన ఇష్టం ఏర్పడి పోయింది.

నెమ్మదిగా దిగివచ్చిన నీలమణిని, గమనించని శ్రీహరి, తను కోసుకున్న పూలను దోసిటవుంచుకొని మృదువుగా వాసన చూస్తున్నాడు. ప్రక్కనే అడుగుల శబ్దం కావటంతో ఈ లోకంలోకి వచ్చాడు శ్రీహరి.

"ఏమిటి తపస్సమాధిలో వున్నారు! నిద్ర పోలేదా?"

"ఉహూ" నిద్రపోదామనుకొని ముసుగుపెట్టుకొనే సరికి గుప్పు మని జాజి పూలు నామీద దాడి చేశాయి. మరి నిద్ర రాక వెంటనే ఇక్కడికొచ్చి కూర్చున్నాను. నిజంగా మీరు వేయించిన ఈతోట ఈ వెన్నెల్లో ఎంత అందంగా వున్నదీ! నేనే కవిసైతేనా! అయితే ఒక చిన్న లోపం."

"ఏమిటో ఆలోపం చెపితే సరిదిద్దుకుంటాం!'

"మరేంలేదు. ఇన్నిన్ని పూలు ఇలా వృధాగా వాడిపోయేకన్నా ఏ ఆడపిల్లలకైనా ఇవ్వచ్చని నా అభిప్రాయం. అదీకాక మీరైనా వీటిని ఉపయోగించవచ్చుకదా! మీరు పూజించే దైవాలకు మాలల్ని వేయవచ్చు. ఏమంటారు?"

"అంతేనా, మరింకేవుపయోగమూ లేదంటారా?' అని నీలమణి వేసిన ప్రశ్నకు కొంచెం ఆలోచించాడు శ్రీహరి. నల్లని మేఘాల్లా నీలమణి మనసు నిండా రకరకాల భావాలు ముసురుకొన్నాయి. వివేకం, మసక వెన్నెల లాగా కాంతి ప్రసరిస్తోంది. నీలమణిలో నిద్రాణమైవున్న స్త్రీత్వం కొంచెం కొంచెం, ముందు కొస్తోంది. నిండు జలసరసులాంటి ఆమె జీవితంలో శ్రీహరి కనిపించగానే పెద్దదైన కొండరాయి పడినట్లయి అలలు రేగి కంపించ సాగింది.

మరొక సారి అతనిని కదపాలను కొన్న నీలమణి, విరమించుకొని, విచ్చిన జాజి పూలను పమిటలోకి కోయటంలో నిమగ్న మయింది.

"ఆమె మీద కురుస్తున్న వెన్నెల, ఆమెను

రాతిదేవుడు

తాకగానే వింతగా మెరుస్తున్నదా! లేక, ఆమె కట్టిన తెల్లటి జాజి పూలవంటి నూలుచీర మెరుస్తున్నదా! అదీకాక ఆరెంటినీ మించిన ఆమె దేహచ్ఛాయ మిసిమి బాగుందా?" అనుకొని కలవర పడ్డాడు శ్రీహరి.

"పాపం ఇంతటి అందమూ పరదాలవెనుక మరుగైపోయి వాసన లేని పువ్వులా గతించిపోవలసినదేనా?"అనుకున్నాడు శ్రీహరి. తనికామెను చూడగానే విపరీతమైన జాలికలిగింది.

దోసెడు పూలు కోసుకున్న నీలమణి గబగబా మేడ మీదికి వెళ్ళిపోయింది. వెనుదిరిగి శ్రీహరిని చూడాలని బలమైన కోరిక కలిగినా నిగ్రహించుకొని తనగదిలోకి పోయి "గోపాలుని మందిరం" ముందు మోకరిల్లింది. పాలరాతిలో మలచ బడ్డ గోపాలుడు కదలక మెదలక చిద్విలాసంగా మురళిని పట్టుకొని వుండిపోయాడు.

అట్టే చూసిన నీలమణి తను తెచ్చిన పూలను గోపాలుని పాదాలముందు రాసిగా పోసింది. ఎందుకో నీలమణికి వేదాంతం పుట్టుకొచ్చింది. బాధ పడుతున్న మనసుకి స్వాధీనం చిక్కినట్లయింది. ఆరాత్రికి గోపాలుని మంధిరం ముందు కొంగు పరచుకొని కరువుతీరా నిద్రపోయింది తను కన్న కలలనిండా రాధా మాధవుల రాసలీలలే వుండటం చేత, లేస్తూనే శుభంగా భావించింది. ఉదయమే తాతతో పాటు తనూ పూజలో పాల్గొన్నది.

రఘుపతిగారు మాత్రం ఆమెను వింతగా పరికించారాదినం. ఫలహారం తీసుకొని తల ఆరబెట్టుకొంటున్న ఆమెకు, నూతిదగ్గర స్నానం చేస్తున్న శ్రీహరి కనిపించాడు. నెమ్మదిగా మెట్లు దిగి పూల మొక్కల్లోకి ప్రవేశించింది. క్రమంగా అన్నిమొక్కలు చూసుకొంటూ నుయ్యిదగ్గరున్న శ్రీహరిని చేరుకుంది.

"ఏమిటిలా వచ్చారు పూలకోసమా?"

"అహా, కాదు. పూజచేసి చాలా సేపయింది. కానీ............! పూజలందుకున్నవాడెక్కడ కనబడలేదు. మళ్లీతిగినూ మాలతీ లతనూ, అడుగిదామని వచ్చాను.

"ఓ! మీకు పూల భాషకూడా వచ్చున్నమాట! బాగుంది ఇంతకీ మీ గోపాలుడు జాడ తెలుసుకొన్నట్లేనా?"

"ఓ తెలిసింది. అయితే ఒకచిక్కు, ఆమాధవుడికి పూజచేసింది నేనేనని ఎంతమాత్రం తెలియటం లేదు. పాపం ఎంత చెప్పినా ఉలుకూ పలుకూ లేకుండా గడిపేస్తాడే గాని పూజచేసిన భక్తురాలి బాధేమిటో గ్రహించడుకదా!"

"చాలా చక్కగా వుంది వర్ణన. ఇంకా గొప్పగా వుంది కల్పన! క్రమంగా సుప్రసిద్ధ కవయిత్రులయే అవకాశం వుంది. ఇంకా చెప్పండి ఆగిపోయారేం!"

"నేనిప్పుడు చెప్పింది కేవలం వర్ణనగానే వుందంటారా?"

"ఖచ్చితంగా వుంది. ఎంతో సహజంగా కూడా వుంది!" నీలమణి మనసుకి గ్రహించ శక్యం కాని ఆవేశం కలిగింది. ఇంకావిడ మరచి ఏమో చెప్పాలనీ, ఇంకా అతనికి చేరువగా వెళ్ళాలనీ బలమైన కోరిక కలిగింది.

అతని వయిపుచూసి నీలమణిలోని ఆవేశం చప్పగా చల్లారిపోయింది. అమాయకంగా నవ్వుతున్న అతనిలో నీలమణి పట్ల గౌరవభావం తొణికిసలాడుతూంది. అతని చూపులలో తన చూపులు కలవగానే చప్పున తలదించుకొంది నీలమణి.

ఆమెకు తెలియకుండానే ఆమె పాదాలు మేడమీదికి దారితీసి గోపాలుని పాలరాతి విగ్రహం ముందు నిలబెట్టాయి. చిద్విలాసంగా నవ్వుతున్న గోపాలుడికి బదులు, శ్రీహరే మందిరంలో నిలచినట్లు భ్రాంతి కలిగింది నీలమణికి... పలుకని పాలరాతి విగ్రహం లాగే నీవు కూడా "రాతి శ్రీహరివేనా?" అనుకొని కనులు మూసుకొంది. రాత్రి తను రాసిగా పోసిన పూలను చూచింది. అవి వడిలి పోయి వున్నాయి.


ఉదయంతాను నైవేద్యంగా వుంచిన వెండిపళ్లెంలోని వెన్నప్రక్కనున్న జ్యోతి వేడికి కొంచెం కొంచెమే కరుగుతూంది. వెలుగుతున్న జ్యోతిలాగే నీలమణి మనసుకూడా దహించి పోయింది. భారంగా మూసిన ఆమె సోగకనులనుండి రెండేరెండు నీటి బిందువులు జారి మందిరం ముందు పడ్డాయి.

మధ్యాహ్నం తాతయ్యతో మాట్లాడుతున్న నీలమణికి శ్రీహరి తల్లివచ్చి, శుభవార్త చెప్పిపోయింది. "అదే శ్రీహరి పెళ్ళివార్త" నీలమణిమనసు వుద్వేగ తరంగాలతో పొంగిపొర్లిపోయింది. "సంతోషంతోనా? విచారంతోనా?" అనేదిరఘుపతిగారికి కూడా బోధపడలేదు.

మారుతున్న నీలమణిలోని స్వభావాన్ని చూసి మురిసిపోయిన రఘుపతిగారికి తీరని ఆఘాతం సంభవించింది. శ్రీహరి పెళ్ళి నెలదినాలలోనే కావటమూ, అత్తగారికి అతనిభార్య ఒకేకూతురు కావటమూ కారణంగా అతను తల్లితోసహా తరలివారింట కాపురం పెట్టాడు.

రోజూ స్కూలుకి వెళ్ళాలంటే నీలమణిఇంటి ముందునుండే వెళ్ళాలి. ప్రతిసాయంకాలమూ బడి వదలగానే వెళ్లే అతన్ని బాల్కనీనుండేచూసి సంతృప్తి చెందేది నీలమణి.

* * *



ఉదయమేలేచి స్నానంచేసి పూజకు వుపక్రమిస్తున్న నీలమణికి "శ్రీహరికి కొడుకు కలిగాడంటూ" వార్త మోసుకొచ్చింది గౌరి మనస్ఫూర్తిగా సంతోషించింది నీలమణి పసివాడికి బట్టలూ, బాలింతకి పసుపు కుంకుమలూ ఒకపళ్ళెంలో పేర్చివుంచింది నీలమణి ఎదురింటిశ్రీలక్ష్మి బడినుండిరాగానే, ఆపిల్లతోనే పంపించాలని ఎదురుచూస్తోంది బడివిడిచే సమయంలో బాల్కనీలో నిలబడి చూస్తున్న నీలమణికి శ్రీహరిదర్శనం కాలేదు "దేవాలయంలో వరుసగా నిలబడిన చివరి భక్తునికి వేళమించినదనే నెపంమీద పూజారితలుపుమూస్తే, ఎంతబాధ కలుతుందో" శ్రీహరి కనిపించక నీలమణి అలాగే మథనపడింది బడిపిల్లలూ, మాష్టర్లూ అందరూవెళ్ళినా శ్రీహరి జాడలేదు "అనుమానంకలిగి శ్రీలక్ష్మిని రమ్మని కబురుపంపించింది ఆపిల్లవస్తూనే, శ్రీహరి మాష్టారు బడికి రాలేదని కారణం ఏకరువు పెట్టింది ఆసంగతి వింటూనే నిలువునా వణికిపోయింది నీలమణి "నేనెలాగూ అభాగ్యురాలనే! నామానసికక్షోభ అతన్ని వెన్నాడి ఆపదలపాలు చేయలేదుకదా?" అనుకున్నది ఆదర్దాగా గౌరిని పిలిచి, శ్రీహరి ఇంటికి పంపించింది

తిరిగివచ్చిన గౌరివెంట రఘుపతిగారు కూడా వెళ్ళి భార్యశవం దగ్గర హృదయవిదారకంగా ఏడుస్తున్న శ్రీహరికి కర్తవ్యం బోధించి దహన సంస్కారం పూర్తయేదాకా వుండి తిరిగివచ్చారు ఏడ్చిఏడ్చి నీరసించిన నీలమణిని పళ్ళెంలోని పసుపుకుంకుమలు వెక్కిరించాయి

శ్రీహరి తల్లివచ్చినప్పుడల్లా ఆమెవెంట పసివాడిని తీసుకొచ్చేది వాడుచెంత ఉన్నంతకాలం మైమరచిపోతుంది నీలమణి పిల్లవాడికి సంవత్సరం నిండకముందే "తనతోనే కలిసి టీచరుగా పనిచేస్తున్నామెను పెళ్ళిచేసుకున్నాడ శ్రీహరి అతని రెండవ భార్యకి పసిపిల్లవాడిమీద ఎంతమాత్రమూ సహనం చూపగల నేర్పులేక పోయింది ఒకనాడు నీలమణి ముందే వాపోయింది శ్రీహరితల్లి ఆరాత్రి కలిగిన ఆలోచనలకి ఫలితంగా మరునాటి ఉదయం తాతగార్ని సలహాకోరింది మనుమరాలి అభిమతాన్ని సమర్థించే ఆయన వెంటనే ప్రయత్నించమన్నారు

బాల్కనీనుండి వీధిలోకి చూస్తున్న నీలమణికి దూరంగా వస్తున్న శ్రీహరి, అతనిభార్యా కనిపించారు వెంటనేతాతయ్యని పిలిచి చెప్పింది భార్యను పంపించేసి నీలమణి గదిలో కూర్చుని ఆమె కోరిక విన్నాడు

వెంటనే మారు చెప్పక ఇంటికి వెళ్ళిన శ్రీహరి మరొక పదినిముషాలకల్లా చంటిపిల్లవాడిని తీసుకొచ్చి నీలమణి చేతికి అందించాడు పురిటినొప్పు లన్నింటికీ సహించి, తదుపరి కలిగిన బిడ్డను చూసుకొన్న కన్నతల్లిలా పొంగిపోయింది ఆమె

"నీలమణి! ఈబిడ్డను నీకు మనస్ఫూర్తిగా ఇస్తున్నాను మరెన్నడూ నేను తిరిగి అడుగను మీఇంటన పెరిగే విల్బాగ్యలెంతముందో! వారిలో వీడుకూడా ఒకడుగా పెరిగినా చాలు!"

"వూరుకోండి శ్రీహరిగారూ! వీడు ఈదినంనుండీ నాప్రేమకూ, సమస్త భాగ్యాలకూ వారసుడుగా పెరుగుతాడు భయపడకండి ఎప్పుడు చూడాలన్నా మీకు శంకవద్దు, నిర్భయంగా రండి వీడికి తల్లి ఎలాగూలేదు తండ్రిని కూడా మరచిపోయేలాగ చేయరుకదా?"

"నీలమణి అందరికీ కన్న తల్లివంటిది వాడికి కన్నతల్లి లోటేమిటి తల్లీ!" అన్నారు రఘుపతిగారు


నీలమణి శ్రీహరిని సూటిగా చూసింది నీలమణి కనుల్లో అతన్ని దూరంచేసుకోలేని భయం కదులుతూంది బిడ్డకోసమైనా తనకంట పడతాడని భావించిన ఆమెకి, నిశ్చలంగా కూర్చున్న అతన్ని చూస్తూంటే మందిరంలోని దేముడు గుర్తువచ్చాడు నవ్వుకుంది నీలమణి ●

కేశవర్ధిని

నిడుపైన నిగనిగలాడు కేశములకు

మా యితర తయార్లు

- కేశవర్ధిని రెడీ మిక్సెడ్ హేర్ ఆయిల్
- కేశవర్ధిని షాంపూ (రోస్ & చందనం)
- సౌగంధిక ఫవర్ డస్ట్ & బేతింగ్ పౌడర్




ఆహ్లాదకరమైన స్నానమునకు

బెంగాల్ కెమికల్స్ గోల్డెన్

సాండల్ వుడ్ సోప్

శ్రీగంధంయొక్క మనోహరమైన సుగంధం, స్నానానంతరం కూడా మిమ్ములను దినమంతా ఉల్లాసంగా ఉంచును






బెంగాల్ కెమికల్

కలకత్తా * బొంబే

కాన్పూరు * ఢిల్లీ



పేరుకీ, వ్యక్తి జీవితానికీ, ఎక్కడో తప్ప, సాధారణంగా సామ్యం కుదరదు

అలాంటి వ్యక్తే లక్ష్మమ్మ ఆమె వృత్తి అడుక్కుతినటం లక్ష్మమ్మను తెలిసిన వారెవరూ ఆమెను అంత తొందరగా మరిచిపోలేరు

వంటచేతో పెట్టిన దిష్టి బొమ్మలా, ఉంటుంది లక్ష్మమ్మ పూచికపుల్లలాంటి దేహాన్ని కప్పేస్తూ ఆచ్ఛాదనగా నిల్చిన వో రంగు తెలియని వస్త్రం మట్టి కొట్టుకుపోయి ఆమె దేహపు రంగుతో పోటీ చేస్తూ, ఎడం కాలికీ అతుక్కుపోయిన వెండికడియం, ఆభరణాలు లేకపోయినా, వాటి గుర్తుగా చెవులకూ, ముక్కులకూ మిగిలిన చిల్లులు ఇదీ లక్ష్మమ్మ స్వరూపము కానీ ఆమెను మరిచి పోలేకుండా జేసేవి ఇవి కావు దాని క్కారణం వేరేవుంది

లక్ష్మమ్మ అడుక్కుతినటంలో ఓ వైవిధ్యం ఉంది ఆమె, మామూలు భిక్షగాళ్ళలా పైసా, రెండుపైసలూ అడగదు ఏకంగా పావలాతో మొదలెడుతుంది అది ఆవిడ కనీసపుపాట ఆపైన, వ్యక్తుల్నిబట్టీ, హోదాల్నిబట్టి ఆపాట పెరుగుతూంటూంది దానికి గరిష్ఠ పరిమితిలేదు అలాగని అడిగిన వాళ్ళంతా అడిగినంతా ఇచ్చేస్తారనుకోవడం సబబు కాదు ఆమె అడిగిన దాంట్లో సగమైనా ఇవ్వకుండా తప్పించుకు పోయిన వాళ్ళు లేరనేది మటుకు, నూటికి నూరుపాళ్ళూ నిజం ఆమెను తొందరగా మరిచిపోలేక పోవటానికి కారణం ఇదే

ఆమెను కోర్టువీధిలో చూసిన వాళ్ళంతా చిత్రముగా కథలల్లి, చూడని వాళ్ళకు కూడా చెబుతుంటారు ఆమె, కేశాలు లేని తలమీది ముసుగును సవరించుకొంటూ, నవ్వుతూ ఎదురొచ్చిందంటే ఎంతటివాళ్ళైనా తాము కూడా నవ్వుతూ తమకు వీలైనంత ఇచ్చి తప్పుకుంటారు 'ఒక సామాన్య భిక్షకురాలికి ఈ ఆధికారమేమి' టని ఆమె సంగతి తేల్చుకొందామని బయలుదేరిన కొంత మంది కుర్రకారు భంగపడి వచ్చారన్న సంగతి అందరికీ తెలుసు అప్పట్నించి లక్ష్మమ్మకు ఆ వీధిలో అడ్డేలేదు

కానీ, లక్ష్మమ్మకీ కొన్ని నియమాలున్నాయి కోర్టు వీధికి తప్ప మరేవీధికీ వెళ్ళి అడుక్కోదు ఆ ఒక్క కోర్టు వీధిలోనే ఆవిడ కనిపించని సమయం, ఆమె తిరగని ప్రదేశం లేదు పొగొద్దున్నే, హోటల్లోకొస్తున్న వాళ్ళను చూస్తుంటుంది పాతవాళ్ళైతే "ఏంబాబూ కులాసానా? పద, కాఫీ తాగుదాం" అంటుంది కొత్తవాళ్ళయితే, "నిన్నెప్పుడూ చూడలేదే నాయనా, కొత్తగా వచ్చావా ఈ వూరికి? ఓ అర్ధరూపాయి ఇస్తావా? ఏదో దేముడి సినిమా వచ్చిందట, చూశొస్తాను" అంటుంది కొంతమంది కొత్తవాళ్ళు ఆమెని చూసి చీదరించుకొన్నా, వదలకుండా వెళ్ళి, హోటల్లో వాళ్ళ పక్కనే కూచొని, వాళ్ళు తినే తినుబండారాల వంక చూస్తుంటుంది హోటల్ ప్రొప్రయిటర్ కూడా, చూసీ చూడనట్లు వూరుకొంటాడు ఆ దెబ్బతో, "ఇదేం పీడరా బాబూ!" అనుకొంటూ, దక్షిణ సమర్పించుకొని, ఆమెను వదిలించుకొంటారా కొత్తవాళ్ళు

వీలైనప్పుడల్లా కోర్టు లోపలికి వెళ్ళి, అక్కడి వాదుల్నీ, న్యాయవాదుల్ని కూడా అప్పుడప్పుడు వో చూపు చూస్తుంటుంది ఆమె అడుక్కోవడంలో దీనత్వం ఉండదు అర్థింపు అసలే కనిపించదు ఇచ్చిన అప్పును వడ్డీతోసహా వసూలు చేసుకొనే అధికారం ఉంటుంది ఆమె మాటలలో ఓసారి కేసు జరుగుతున్నపుడు కోర్టు గదిలోకి వెళ్ళి, జడ్జిగారిని ఒక రూపాయడిగి, ఆయనగారు ప్యూన్ చేత ఆమెను గెంటించబోతుంటే, "న్యాయం చెప్పే ప్రభువువి, నన్నిట్లా గెంటించెయ్యడం

న్యాయమేనా!" అని ఇంతమందిలో పెద్దగా అడిగి, ఆయన దగ్గర్నుంచి రూపాయి తీసుకుని మరీ కదిలిందని ప్రతీతి.

కానీ ఈమెకు వెరపక తప్పించుకొని పోయే వాళ్ళూ ఉంటారు. అయినా, ఆమె నుంచి తప్పించుకొన్నా, ఆమె మాటల్నుంచి మాత్రం తప్పించుకో లేరు వాళ్ళు. 'నాయనా, బాబూ' అన్న నోటి తోనే, ఆ వీధి వీధంతా వినపడేలా తిడుతుంది, రకరకాలుగా, వింత వింతలుగా. "నీ మొదలారిపోనూ, నాకు పెట్టించకుండా అంత తిన్నావ్ అరుగుతుందిట్రా వాళాప్పి, తాడి చెట్టులా ఉన్నావ్, నీకెంత కాష్టం కావాలో" మొదలైనవి ఆమె తిట్టే తిట్లలోని కొన్ని మచ్చుతునకలు.

'సినిమా చూడాలనీ', 'కాఫీ తాగాలనీ' సంపాదించిన డబ్బుల్ని ఆమె అందుకు వినియోగించదు. ఆ సంగతి ఇచ్చేవాళ్ళకూ తెలుసు. ఆ డబ్బుల్ని, రొండిన ఉన్న గుడ్డసంచిలో భద్రంగా దాచుకొంటుంది. ఆ సంచి ఆమె శరీరంలో ఒక భాగం. ఏదన్నా అవసరముంటే చేతిలో డబ్బుంటే ఖర్చు పెడుతుందేగానీ, ఆ సంచినిమటుకు తాకదు. అది ఆమె రెండో నియమం.

ఎవరేం తిట్టినా అసహ్యించుకొన్నా పట్టించుకోదామె. తన పని ముగించుకొని, చిన్నగా 'ఇల్లు'అనబడే నాలుగు గోడల మధ్యకు చేరుకొంటుంది. అక్కడ ఆమెను పలకరించే వాళ్ళుగానీ, "తిన్నావా లేదా" అని అడిగేవాళ్ళుగానీ లేరు. ఓ చింకి చాప, చిరుగుల బొంత, రెండు మూడు పాతగుడ్డలు, ఓ మట్టి పొయ్యి, ఓ చీపురు, నాలుగైదు పాత్రలు, చినిగి చివికిపోయిన భగవద్గీత పుస్తకం, ఇవీ ఆమె ఆస్తి. డబ్బు దాచుకోవడానికి పెట్టెలాంటి దేవీ లేదు. బహుశా ఆమె రొండికంటే భద్రమైన పెట్టె మరొకటి లేకపోవచ్చు. ఆ ఇంట్లో ఎప్పుడూ రాత్రుళ్ళు దీపం వెలగదు. 'చీకటి భూతం' అని పిలుస్తా రామెను, పక్కింట్లోని మేస్త్రీ రంగయ్య పిల్లలు.

అతిసామాన్యంగా గడచిపోతున్నఆమెజీవితంలో ఆ రోజుకో ప్రాముఖ్యం ఉంది. అలవాటుతప్పి ఆరు గంటలకే నిద్రపోయిన ఆమె మర్నాడు ఉదయం అయిదుగంటలకే లేచింది. ఎవరో లేపినట్లయితే.

పక్షుల కలకలారావాలు ఆవుదూడలు చేస్తున్న 'అంబా' అనే ధ్వనులు వినిపించి ఒక్కసారి ఎన్నడూ లేని పులకరింత ఏదో కలిగిందామెలో. బలవంతాన కళ్ళుతెరిచింది. ఎదురుగా మసకవెలుగులో ఓ ముద్దులు మూటగట్టే మొహం!

ఆమెకు జీవితంలో ఆప్యాయతంటే ఏమిటో తెలియదు. తెలియజేసేటందుకు కన్నబిడ్డలుగానీ తెలియజెప్పేందుకు బంధువులుగానీ లేరామెకు. ఆ సమయంలో ఏదో మధురానుభూతికి లోనయ్యింది. స్వప్నంలా ఉన్న ఆవాతావరణంలో ఏంచేస్తున్నదో తెలియకుండానే ఆముద్దులు మూటగట్టే మొహం గల పిల్లవాణ్ణిగట్టిగా గుండెలకు హత్తుకొంది.

భ్రమతు ఆమెను తొందరలోనే విడిపోయింది. కళ్ళుతెరిచి ఎదురుగా చూసిన లక్ష్మమ్మకి గుండె పగిలినట్లయింది.

ఇల్లంతా ఎక్కడచూసినా నోట్లూ చిల్లరా చిందరవందరగా పడిఉన్నాయి. వాటిమధ్యగా రాజాధిరాజులా ఠీవిగానిల్చుని చూస్తున్నాడు మేస్త్రీ రంగయ్య అయిదేళ్ళకొడుకు రాము. చుక్కల్లా తళతళలాడుతున్న నాణాలమధ్య చంద్రుడిలా మెరిసిపోతున్నాడు. ఏదో ఘనకార్యంచేసినట్లుగా వాడి పెదవులమీద ఇంద్రధనస్సులాంటి నవ్వు వెలుగుతోంది.

లక్ష్మమ్మకు కోపం ఎప్పుడూ రాదు. అలవాటుగా ఇచ్చేవాడు ఏనాడైనా తప్పించుకొన్నా 'ఇదెక్కడి శనిరా బాబూ!' అని కొత్తవాళ్ళెవరైనా తిట్టుకొన్నా అలవాటుచొప్పున తిడుతుందేగానీ కోపంమాత్రం రాదు. లక్ష్మమ్మకు కోపం రావాలంటే ఆమె ఆరో ఇంద్రియమైన. ఆడబ్బుసంచికేదన్నా అపకారం జరిగితేనే. కొంతమంది కాలేజీ కుర్రాళ్ళు పేరుపెట్టినట్లు, అది ఆమెకు 'వల్నరబుల్‌పాయింట్.'

ఇప్పుడుజరిగింది అంతసామాన్యమైనది కాకపోయినా, మరొకరికైతే లక్ష్మమ్మ కొచ్చినంత కోపం వచ్చేదికాదు. ఆమె ఆకోపంలో వణికిపోయింది. అడుగులు తడబడుతూంటే, నేలమీదపడ్డ చిల్లరా,నోట్లూ ఆతృతగా పోగుచేసింది. మూలమూలలకూ, గడపలేని వాకిలి బైటకూవెళ్ళి, ఒకటికి నాలుగుసార్లు వెతికి వచ్చి, వోపిగ్గా దొరికిన డబ్బంతా లెక్క పెట్టింది అందులో ఒక అర్ధరూపాయికాసు లేదు.

"అమ్మో! అర్ధరూపాయే!" అనుకొన్నది ఆదుర్దాగా. మళ్ళీ ఒక సారివెళ్ళి పక్కనున్న మురికికాలవ, ఎదురుగానున్న పెంటకుప్ప గాలించింది. కానీ కొత్తగా తయారు చెయ్యబడ్డ ఆ అర్ధరూపాయికి, నిలకడ తక్కువలా ఉంది. అందుకే, అది లక్ష్మమ్మ చేతి కొచ్చినంత సేపుకూడా ఉండకుండా, చేజారి కనుమరుగైంది.

కాళ్ళు చేతులు ఆడలేదు ఆమెకు. కళ్ళనుంచి నిప్పులు రాలుతుండగా, రామువైపు చూసింది. వాడింకా నవ్వుతున్నాడు చిద్విలాసంగా. తనేంచేశాడో రాముకి తెలియదు, చెంపమీద 'ఛెళ్ళు' 'ఛెళ్ళు' మని దెబ్బలు పడినాకూడా.

లక్ష్మమ్మదెబ్బలకు, రాముచెంపలు పొంగాయి. తను చేసినపనికి ప్రతిఫలంగా, బుగ్గలమీద అయిదు వేళ్ళ గుర్తులు ఎర్రగా మిగిలాయి. మల్లెపూవు లాంటి నవ్వు పెదవులమీద నుంచి తొలగిపోయి ఆ స్థానంలో రోదన చోటు చేసుకొంది. పెద్దగా ఏడవటం మొదలెట్టాడు.

ఆతర్వాత పక్కింట్లోంచి కాంతమ్మ రావడం, కొడుకు నెత్తుకొని వెళ్ళిపోవడం, లక్ష్మమ్మకు లీలగా కనిపించింది. కాంతమ్మ తిట్లు అస్పష్టంగా వినిపిస్తున్నాయి ఆమె చెవులకు.

"ఓసి నీచేతులు పడిపోనూ, పిల్లాడిని కొట్టటానికి చేతులెలా వచ్చాయే. గొడ్డుమోతుదానా! దిక్కుమాలినదానివి అట్లాగే పడుండక, నీకిదేం పోయేకాలమే పాడుముం....."

లక్ష్మమ్మ శిలలా వింటోంది. ఆమెకు తలతిరుగుతున్నట్లుగా ఉన్నది. పోయిన అర్ధరూపాయికాసు ఒకవైపూ, పొంగిన రాముచెంపలు మరోవైపు కన్పిస్తున్నాయి. రోజంతా, కాళ్ళనే చెప్పులుగా అరిగించుకొని తిరిగి సంపాదించిన అర్ధరూపాయి పోయినబాధ పీడిస్తున్నది. జీవితంలో ఎన్నడూ తెలియని కొత్త అనుభూతిని కలిగించిన రామును కొట్టినబాధ అంతకంటే తొలిచి వేస్తున్నది.

కళ్ళముందు రాము చిరునవ్వుమొహం "మోడు లాంటి నీజీవితానికి, పిల్లల్ని కొట్టడం ఒకలెఖ్ఖా?!" అన్నట్లుగా కనిపించింది. తలపగిలి పోతుంటే, రెండు చేతులతో గట్టిగా పట్టుకొని "అమ్మా!" అను కొన్నది బాధగా లక్ష్మమ్మ.

ఓదార్పటానికి ఎవరూ రాలేదు. ఓదార్చే తల్లిదండ్రులు, లక్ష్మమ్మకు రాబోయే కష్టాల్ని చూసి తీర్చ లేమన్నట్లుగా ముందే జాగ్రత్తపడి చచ్చిపోయారు. లక్ష్మమ్మ భర్త 'ఓదార్పు'కు అతీతుడుగా, పిచ్చి వాడయి పోయాడు. కారణం అతనికితప్ప మరెవరికీ తెలియదు. ఆతర్వాత కొన్నాళ్ళకు అతడు చచ్చిపోయాడన్నారంతా. లక్ష్మమ్మ ఆమాటల్ని విన్నది. కానీ, ఆమెకు అతను ఉన్నప్పటికీ, పోయినప్పటికీ, తేడా తెలియలేదు. ఎవరో తెలియజెప్పిన తరువాత, బొట్టు చెరిపేసుకొని, తలమీద ముసుగు కప్పుకోవటం మొదలెట్టింది అప్పట్నుంచి ఆమెను ఓదార్పటానికి ఎవరూ మిగలలేదు, ఆ అవసరమూ రాలేదామెకు.

ఈనాడు నిజంగా ఓదార్పు కావలసివచ్చినప్పుడు, జీవంలేని ఇల్లు, కళాకాంతులులేని గోడలు, వెక్కిరిస్తూ కన్పించాయి.

మండిమండి బొగ్గులా మిగిలిన గుండెతో మగతగా మళ్ళీ నిద్రలో మునిగిపోయింది లక్ష్మమ్మ.

* * *

మళ్ళీలేచేసరికి బయట చల్లగా ఉన్నది. కానీ లక్ష్మమ్మకు మటుకు ఒళ్ళంతా భగభగమండుతున్నట్లుగా అనిపించింది. లేవలేకపోయింది.

పక్కింట్లోంచి సన్నగా మూలుగు వినిపిస్తోంది. అప్పటిదాకా కరుడుగట్టుకు పోయినబాధ, అగ్ని పర్వతంలా ప్రేల్చి, గుండెంతా వ్యాపించింది. ఈ వరకె యాతన ఆమెకు అంతకుముందెనడూ అనుభవం కాలేదు. అననుభూతమైన ఆ ఆవేదన ఏమిటో ఆమెకు అర్థం కావటంలేదు. కానీ ఆమె మనసు ఏదో కావాలని వాంఛిస్తోంది. ఒక్కక్షణం తనుఎన్నడూ ఎరుగని ఆనందంలో ముంచేసిన ఆ అవ్యక్తానుభూతిని, శాశ్వతం చేసుకోవాలని వాంఛిస్తున్నదామె మనసు. లేని శక్తిని తెచ్చుకొని, మెల్లగా పక్కింట్లోకివెళ్ళి తొంగి చూసింది. చేయరాని తప్పిదమేదో చేశానన్న భావన ఆమెను ముందుకు సాగనీయలేదు.

రాము కుక్కి మంచంలో పడుకొని మూలుగుతున్నాడు. ఇంట్లో ఎవరూలేరు. లక్ష్మమ్మకు కొద్దిగా ధైర్యంవొచ్చింది. మెల్లగా నడుస్తూవెళ్ళి, మంచం పక్కన కూచొని, రాముతలమీద చెయివేసి నిమర సాగింది. అలా చేస్తున్నప్పుడు ఆమెకేదో తృప్తి కలిగింది. కాసేపటికి మూలుగుతగ్గి రాము నిద్రలో మునిగి పోయాడు. లక్ష్మమ్మ రామువంక కాసేపలాగే చూసింది. బొంగరంలా తిరిగే కుర్రాడు నిశ్చలంగా పడుకొని ఉన్నాడు.

"తనవల్లనేగా!" అనుకొన్నదామె. తెల్లగా, విశాలంగాఉన్న ఫాలభాగం చూస్తుంటే, ఎన్నడూ కలగనట్లుగా, ముద్దుపెట్టుకోవాలనే భావం కలిగిందామెలో. వంగి, నిద్రపోతున్న రాము నుదుటిని తన పెదవులతోతాకబోయి, ఎవరో చెప్పిన మాటలు గుర్తుకొచ్చి ఆగిపోయింది లక్ష్మమ్మ.

ఏదో చప్పుడువిని వెనక్కు తిరిగిన లక్ష్మమ్మ కాంతమ్మ దృష్టిలో పడింది. కాంతమ్మ కాళిలాహుంకరిస్తూ "మళ్ళీఏం చేయటానికొచ్చావే రాక్షసీ"

లాటూనచ్చి, లక్ష్మమ్మను లేవదీసి ఓ తోపుతోసింది.

అదేపని మరెవరన్నా చేసినట్లయితే, లక్ష్మమ్మ వాళ్ళతాతముత్తాతల్ని బయటికి తెస్తూ తిట్టేది. నడిబజార్లో ఐనాసరే, వాళ్ళను పట్టుకొని, దులిపి, వాళ్ళ అంతంచూసి మరీ వదిలేది.

కాని ఇప్పుడుమాత్రం ఏం మాట్లాడకుండా బయటికి నడచింది, గోడకుకొట్టుకొని, తలనుంచి చిందిన రక్తపు బొట్లను తుడుచుకొంటూ.

* * *

ఒకరోజంతా పస్తున్నందువల్ల కలిగిన నీరసానికి, లక్ష్మమ్మతన గది గోడకు వారగా బల్లిలా అతుక్కుపోయి పడుకొని ఉంది. పక్కింట్లో ఏదోఅలజడి.

డాక్టర్‌రావడం, రామును పట్నానికి తీసుకెళ్లాలనడం, లీలగా తెలుస్తుంది లక్ష్మమ్మకు. ఆమాట వినగానే పక్కింట్లో ఏడుపులు మిన్నుముట్టాయి. లక్ష్మమ్మనిట్టూర్పు విడిచింది. ఆ నిట్టూర్పులోనుంచి సెగలు సెగలు వెళ్లాయి.

ఆమె ఆలోచిస్తున్నది. తను పుట్టింది అడవిలో మానులా. తనను 'ఛీఛీ' అన్నవాళ్ళమధ్య నవ్వుతూ తిరిగింది. తన బ్రతుకంతా నీచంగా గడిచిపోయింది. 'పాపం' అన్నవాళ్ళుగానీ దయచూపినవాళ్ళుగానీ లేకుండాజేసుకొని తనకుతానే సర్వం అనుకొని జీవించింది.

కాని అంతకంటే జీవితముందనీ దారీ తెన్నూ లేని తన జీవితంలో ఒకపిల్లవాడు వెలుగులు చిమ్ము

నైవ కించిత్కరోమీతి

తాడని ఆమె వూహించలేక పోయింది. ఆవెలుగు ఆమెకు అపరిమితమైన ఆనందాన్ని ఎన్నడూ ఎరుగని తృప్తిని ప్రసాదించింది. తన జీవితంలో కడతేరిపోవాలంటే ఆవెలుగును ఆరిపోకుండా నిలుపుకోవాలని ఆమె ఆరాట పడుతున్నది ఆనాడు.

కొడుకుని పట్నంతీసుకొని వెళ్ళి బాగుచేయించుకొ రాలేని రంగయ్యనిస్సహాయత ఆమె మనసులోమెదులుతోంది. అయితే రాము బ్రతకడా?....వీల్లేదు!

తన డబ్బుతనకేనాడూ సుఖం ప్రసాదించలేదు. డబ్బనంతా సంచిలో దాచి, దాన్ని కాలసర్పంలా భావిస్తూ ముట్టుకోలేదు ఇన్నాళ్ళు. నిజమే. అది నిజంగా తనకు కాలసర్పం లాంటిదే! డబ్బులు దొరకని రోజులలో, పస్తులున్నా పడుకొన్నది గానీ, ఆ సంచిని తాకలేదుతను. కసిరికొడుతుంటే, కాళ్ళావేళ్ళా పడి సంపాదించిన ఆసొమ్ము తనకేవిధంగానూ ఉపయోగపడలేదు తను దానికికాపలాదారు మాత్రమే. తనను, జీవితంలో ప్రేమాభిమానాలకు దూరంజేసి, హాలాహలం చిమ్మిన ఆపాపిష్టి డబ్బు, ఇప్పుడువేరొకరి జీవితం బలి తీసుకో బోతున్నది. అలా జరగటానికి ఎంతమాత్రం వీల్లేదు. దీన్ని వదిలించుకొని తనను రక్షించుకోవాలి!!

ఆయాసంగా లేచిందిలక్ష్మమ్మ. సన్నగా వినిపిస్తున్న ఏడుపుకు చేరువగా నడిచింది. రంగయ్యా, కాంతమ్మ, దయ్యంలా నడిచివచ్చిన లక్ష్మమ్మనుచూశారు. వాళ్ళ మొహాల్లో అసహ్యం స్పష్టంగా కనిపిస్తోంది.

లక్ష్మమ్మ, మెల్లగా కాంతమ్మదగ్గరకువెళ్ళి,రొండిన ఉన్న ఆమె శరీరభాగాన్ని విడదీసి, కాంతమ్మచేతిలో ఉంచింది.

కాంతమ్మ ఆశ్చర్యపోయింది. 'నిజమేనా' అనుకొన్నది. 'దీన్ని పుట్టుకొన్నందుకే తనకొడుకుని ఇంత పరిస్థితికి తెచ్చిన లక్ష్మమ్మ, తనకాడబ్బునంతా మొత్తంగా ఇచ్చేయడమా?!' నమ్మకంలేక, సంచీ విప్పి, నేలకుమ్మరించింది. విలాసంగా ఎగురుతూ ఉన్న నోట్లు, నాట్యం చేస్తున్నట్లు తిరుగుతూ చిల్లరా, సంగీతధ్వనులతో కిందకురికాయి. కాంతమ్మ విస్ఫారపటుతో, మాటలేకుండా కూచుండిపోయింది.

లక్ష్మమ్మ ఆయాసంగా "ఈడబ్బుతో అబ్బాయిని బాగుచేయించండి, కాంతమ్మా!" అన్నది. స్వరం చాలా మెల్లగా వెలువడింది. అలాగే రాముదగ్గరికి వెళ్ళి, నుదుటిమీద గాఢంగా చుంబించి, నిరామయంగా బయటికి వెళ్ళిపోతున్న లక్ష్మమ్మను, దిగ్భ్రమతో చూస్తుండిపోయారు, కాంతమ్మ, రంగయ్యా.

ఇంటికొచ్చి తృప్తిగా కళ్ళుమూసుకొన్న లక్ష్మమ్మకు ఏవేవో అనుభూతులు కలగసాగాయి. ఏవేవో దృశ్యాలు కనీకనిపించకుండా కళ్ళలో మెదులుతున్నాయి.

చుట్టూ కటికచీకటి. కాని ఆమె మనస్సులోనిదో వెలుగు. ఆవెలుగు ఆమెకు నిర్వికారావస్థలో ముంచెత్తుతున్నది. వణుకుతున్న పెదవులతో, తనెప్పుడూ పారాయణంచేసే భగవద్గీత శ్లోకాన్ని అనుకొంటున్నది.

"నైవ కించిత్కరోమీతి యుక్తోమన్యేత తత్వవిత్......"

"భగవంతుడా! ఎందుకు పుట్టించావు? నేనెందుకిలా కట్టెలా బ్రతుకుతున్నాను? నామొహాన ఏం చేయమని రాసి పెట్టావో తెలియటం లేదు. నువ్వు నిర్ణయించినట్లు నడవటం, తప్పితే, నేను చెయ్యగలిగిందేముంది తండ్రీ!" గీతామృతపానం చేసిన లక్ష్మమ్మ బలహీన హృదయం, బంధాలు తెంచుకోవాలని తపన పడుతోంది.

* * *

పట్నంలో పూర్తిగా కోలుకున్న రామును లక్ష్మమ్మకి చూపించాలని వచ్చిన కాంతమ్మకు, ఖాళీఇల్లు వీడ్కోలిచ్చింది. ఆమె ఎక్కడికి వెళ్ళిపోయిందో అర్థం కాలేదు కాంతమ్మకి.

"ప్రాణంలాంటి డబ్బునంతీ పోవడంతో, జీవచ్ఛవంలాతయారయి, ఎక్కడికో వెళ్ళిపోయింది" అనుకొన్నారు, కొందరు తెలియని వాళ్ళు.


"విచిత్రమైన మనిషి, విచిత్రంగానే మాయమయింది!" అనుకొన్నది కాంతమ్మ నిట్టూరుస్తూ.

కానీ, కాంతమ్మకేం తెలుసు, తానువచ్చిన దారిగుండానే ఒకగంటక్రితం, ఖాళీ రొండినిచూసి శవవాహకులు పెడుతున్న శాపనార్థాలమధ్య, లక్ష్మమ్మ మునిసిపాలిటి శవాలబండిపై వూగుతూ వెళ్ళిపోయిందని!! ●



"అబ్బే, మీ తలమాసి అనవసరం, దాన్ని వాడకుండానే బట్టతల వచ్చేసింది—"

కోనింగ్స్‌బర్గ్ వంతెనలు



మెదడుకి మేత




డాక్టర్ మహీధర నళినీమోహన్

జర్మనీలో కోనింగ్స్‌బర్గ్ అనే పట్టణం గుండా ఒక నది ప్రవహిస్తోంది. ఒక చోట ఆ నది పాయలుగా చీలింది. మధ్యలో లంకలు ఏర్పడ్డాయి. ఇక్కడి బొమ్మలో చూపినట్లు ఆ నదీ శాఖల మీద ఏడు వంతెనలు కట్టేరు. ఆ నగరవాసులు తీరుబాటువేళ వాహ్యాళికి వెళ్ళి, ఆ వంతెనలమీదుగా మధ్యలో ఉన్న లంకలలో ప్రవేశించి, ఒక గమ్మత్తు అయిన ఆట ఆడుతూ ఉంటారు. ఎక్కడో ఒక చోట బయలుదేరి ఆ ఏడు వంతెనలనూ దాటాలి. దాటిన వంతెనను మళ్ళీ దాటకూడదని నియమం. వాళ్ళు ఎన్నిసార్లు ప్రయత్నించినా ఈ విధంగా దాటడం సాధ్యమే కాలేదు. మీరు కూడా ప్రయత్నించి చూడండి సాధ్యం అవుతుందేమో.

ఆఖరికి ఆయిలర్ అనే ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు ఈ సమస్యను పరిశీలించి, ఈ విధంగా దాటడము అసాధ్యం అని తేల్చివేశాడు!

ఇటువంటి చిక్కు సమస్యలను విడదీయడానికి మనదేశంలో వీధి బడులలో ప్రతి పిల్లవాడూ ఎప్పుడో ఒకప్పుడు ప్రయత్నించే ఉంటాడు. భేద మున్నా వంతెనలు దాటడానికి బదులుగా, కాగితం మీద గీతలు గీసి ఆడుతూ ఉంటారు.

"పెనిసిలు పైకి ఎత్తకుండా, గీసిన గీతమీద మళ్ళీ గీయకుండా ఈ బొమ్మను కాగితం మీద గియ్యి చూద్దాం!" అని ఒకడు సవాలు చేయడమూ,



క్లాసులో మేష్టారు చెప్పే పాఠాన్ని పెడచెవినిబెట్టి, మిగిలిన వారంతా ఈ ముగ్గును గీయడానికి ప్రయత్నించి కాగితాలు ఖరాబు చెయ్యడమూ, ఖర్మ చాలకపోతే మేష్టారు ఈ ఆటను చూచి నలుగురికీ పేపాకి అమ్మాయినిచ్చి పెళ్ళి చేయడమూ, అక్కడితో ఆ ప్రయత్నం ఆగిపోవడమూ జరుగుతూనే ఉంటుంది. పైన చెప్పిన వంతెనలు దాటే సమస్యకీ, ఈ "ముగ్గును" గీసే సమస్యకీ చాలా దగ్గర పోలిక ఉంది. నియమాలు రెండింటికీ ఒక్కటే. ఇటువంటి సమస్యల నన్నింటినీ ఆయిలర్ పండితుడు పరిశీలించి, ఏవి అసాధ్యమో, ఏవి సాధ్యమో, సాధ్యం అయితే అవి ఎలా చేయాలో మూడు సూత్రాలతో తేల్చి కొట్టి తెచ్చి అని చెప్పివేశాడు.

ఇటువంటి సమస్యలు ఇచ్చినప్పుడు గమనించవలసిన ముఖ్య విషయాలు కొన్ని ఉన్నాయి. కొన్ని సాంకేతిక పదాలను నేర్చుకోవడమూ అవసరమే.

కొన్ని రేఖలు ఒక చోట కలుసుకున్న బిందువును "శీర్షం" అంటారు. పైన గీసిన చదరపు ముగ్గులో మొత్తం ఐదు శీర్షాలున్నాయి. (నాలుగు మూలలనూ నాలుగు, మధ్యలో ఒకటీనూ.)

2, 4, 6, 8 ...... వంటి సరిసంఖ్య గల రేఖలు కలుసుకున్న బిందువును "సరిశీర్షం" అంటారు. 1, 3, 5, 7 ...... వంటి బేసి సంఖ్య గల రేఖలు కలుసుకున్న బిందువును "బేసిశీర్షం" అంటారు. పై చదరపు ముగ్గులో మధ్యలో ఉన్న శీర్షంలో నాలుగు రేఖలు కలుసుకుంటున్నాయి. కనుక అది సరి శీర్షం. మూలలలో ఉన్న శీర్షాల దగ్గర మూడేసి రేఖలు కలుసుకుంటున్నాయి. కనుక ఈ నాలుగూ బేసి శీర్షాలు.

ఇటువంటి ముగ్గు నొకదానిని ఇచ్చి, పెనిసిలు ఎత్తకుండా, గీసిన గీతమీద మళ్ళీ గీయకుండా వ్రాయమని సమస్య ఇచ్చినప్పుడు, దూడుంగుడు మొదలు పెట్టక, ఆ బొమ్మను జాగ్రత్తగా పరిశీలించాలి. అందులో ఎన్ని బేసి శీర్షాలు ఉన్నాయో లెక్కపెట్టాలి.

1. అన్నీ సరి శీర్షాలేవుండి, బేసి శీర్షాలు అసలు లేకపోతే ఆ ముగ్గును బహుసునాయాసంగా తోచిన చోట మొదలుపెట్టి, తోచిన దారిలో నడిచి, పూర్తి చేయవచ్చు. ఇది అన్నింటికన్న సులభమైన సమస్య.


2. బేసి శీర్షాలు 1, 3, 5, 7 ...... వంటి బేసి సంఖ్యలో ఎప్పుడూ వుండవు. ఉండడం సాధ్యం కాదు. ఉంటే సరిసంఖ్యలోనే ఉంటాయి.

బేసి శీర్షాలు రెండు మాత్రమే ఉంటే ముగ్గును వ్రాయడం సాధ్యమే కాని, తోచినచోట మొదలుపెట్టి, తోచిన మార్గంలో నడచి, తోచిన చోట అంతం చేయడానికి వీలులేదు. బేసి శీర్షాలు రెండింటిలోనూ ఒకదానిమీద మొదలుపెట్టి, రెండవ బేసి శీర్షం మీద పూర్తి చెయ్యాలి. ఇల్లా చేస్తేనే సాధ్యం అవుతుంది.

3. బేసి శీర్షాలు రెండుకన్న ఎక్కువగా వుంటే, ఆ ముగ్గును వ్రాయడం బ్రహ్మతరంకూడా కాదు. ఇటువంటి సమస్యను సాధించాలని ప్రయత్నించడం వట్టి దండగ.


ఆయిలర్ నిర్వచించిన ఈమూడు సూత్రాలను ఉపయోగించి ఏ ముగ్గులు సాధ్యమో ఏవి అసాధ్యమో బహు సులువుగా నిర్ణయించవచ్చు. ఇంతకుముందు గీసిన చదరపు ముగ్గులో బేసి శీర్షాలు నాలుగు ఉన్నాయి. కనక ఈ ముగ్గును వ్రాయడం అసాధ్యం. దీనిని సాధించడానికి అనవసరంగా శ్రమ పడకండి.

ఇక్కడ మరో ముగ్గు ఉంది చూడండి.




ఈ ముగ్గులో ఉన్న ఐదూ సరి శీర్షాలే. బేసి శీర్షాలు అసలు లేవు. కనుక దీనిని సాధించడం బహు సులువు. ఎక్కడ మొదలు పెట్టినా సరిగ్గానే పడుతుంది. ఉదాహరణకు ఒక మార్గం పక్క బొమ్మలో చూపబడింది.

ఇక్కడ మరో ముగ్గు ఉంది చూడండి.



ఇందులో క్రిందివి రెండూ బేసి శీర్షాలు. (మిగిలిన మూడూ సరి శీర్షాలే) కనుక దీనిని సాధించవచ్చు. ఈ రెండింటిలో ఒక శీర్షం దగ్గర మొదలు పెట్టి, రెండో శీర్షం దగ్గర అంతం చెయ్యాలి. ఉదాహరణకు ఒక దారి పక్క బొమ్మలో చూపబడింది.

కోనింగ్స్‌బర్గు వంతెనల సమస్య ఎందుకు అసాధ్యమో ఇప్పుడు చూద్దాం. ఆ వంతెనల బొమ్మను సూక్ష్మంగా ఇక్కడ చూపినట్లు వ్రాయవచ్చు.



ఈ బొమ్మలో దాటవలసిన వంతెనలను గీతలు

(64 వ పేజీ చూడండి)

తీసుకుపోయింది. ఆమె ఆత్మలో కలిగిన యీ ఉన్నతి ఆమె రచనలో కూడా ప్రతి ఫలించింది.

అందులో కథానాయకి సహజంగా భావుకురాలు, అసాధారణమైన మేధావిని కూడా. వివాహాన్ని గూర్చి కన్యగా ఉన్నపుడు ఎన్నో కలలు కంటుంది. తన భర్తనో దైవంగా, అతని తోటి జీవితం స్వర్గ తుల్యంగా భావించుకుంటున్న ఆమె విష గుళికల వంటి జీవిత సత్యాలనెన్నింటినో మ్రింగవలసి వస్తుంది. తన కలల ప్రపంచానికీ, వాస్తవికతకీ గల అంతరాన్ని భరించలేక లౌకిక బంధాలన్నీ తెంచుకుని పిన్నవయస్సులోనే సన్యసిస్తుంది. ఆ కథ పేరు "నవజీవనం."

ఈ రకమైన కథావృత్తాన్ని రసవత్తరంగా చిత్రించటానికి ఆమె శాయశక్తులా ప్రయత్నించి కృతకృత్యురాలయింది. ఆ కథను పోటీకి పంపుతున్నట్లు భర్తకి కూడా చెప్పలేదామె. ఒకవేళ పోటీలో నెగ్గకపోతే చిన్నబోవలసి వస్తుందేమో నని ఆమె భయం.

అదీకాక యీ కథలో భర్త తనని అనుమానించటానికి వీలైన విషయాలేం లేవు. కాబట్టి అచ్చయిన తరువాత ఆ కథను చూపి అతను ఏమీ అనుకోడనే ధైర్యంతో ఉంది మాధవి.

రెండునెలలు గడచినయ్. ఈ లోపల ఆమె యింకా రచన లేమీ చెయ్యలేదు. పోటీ ఫలితాలు కోసం ఎదురు చూడటంతోనే సరిపోయిందామెకు.

చివరకు ఫలితాలు రానే వచ్చినయ్. ఆమె కథకు ప్రథమ బహుమతి లభించింది.

ఆమె కథను పాఠకులంతా ఎంతో గొప్పగా మెచ్చుకున్నారు. మాధవి ఆనందానికి అవధులు లేవు.

ఫలితం తెలిసినప్పుడు శేఖర్ కాంప్‌లో ఉండటం వలన అతనికీ సంగతి తెలియదు. పదిరోజులైనాక అతనింటికి వచ్చేక మాధవి ఎంతో సంతోషంతో భర్తకు చూపింది కథను.

సాంతం చదివిన శేఖర్ ముఖం మాడిపోయింది. పత్రిక విసిరేసి "నన్నింత డైరెక్టుగా అవమానం చెయ్యటంలో నీ ఉద్దేశ్యం ఏమిటి?" అన్నాడు తీనంగా శేఖర్.

రచయిత్రి కథ

(15 వ పేజీ తరువాయి)

"మిమ్మల్నా! అవమాన పర్చటమా?" అంది వణికిపోతూ మాధవి.

"అవును. ముమ్మాటికీ నన్నవమాన పర్చటానికే నువ్వా కథ వ్రాసేవు. పెళ్లి కాకముందు పాపం ఏ నలకూబరుడినో, నవమన్మథుడినో వూహించుకు నుంటావు. నాలాటి సామాన్యుడు దొరికేసరికి నీ కలలన్నీ భగ్నమైపోయినయ్. పెళ్లి చూపులవాడు ఆ రెండు కళ్లూ ఏమైపోయినయ్? సరిగ్గా చూసి అన్నివిధాలా నచ్చినవాడినే ఎన్నుకోపోయినావా? పోనీ గతిలేక చేసికొన్నావే అనుకో. నోరు మూసుకుని కూర్చోక పైగా లోకానికి నువ్వేదో బాధపడిపోతున్నట్లు తెలియబర్చటం కూడా ఎందుకు? ఛీ అసలు నీలాటి దాన్ని పెళ్లాడటం నాదే బుద్ధి తక్కువ. నిన్నని ఏం లాభంలే?" అంటూ అక్కడ నుండి వెళ్లిపోయేడు శేఖర్.

అపరిమితమైన దుఃఖం వల్ల మాధవికి కన్నీరు కూడా రాలేదు.

టేబులు మీద పడి ఉన్న 'ప్రగతి' లోని తన కథ మొదటి పేజీ వంక చూస్తూ నిలబడింది.

గాలికి రెపరెప లాడుతున్న ఆ పత్రిక పేజీలు చూస్తుంటే తన గత జీవిత గ్రంథంలోని పుటలు కొన్ని జ్ఞప్తికి రాసాగినయ్ ఆమెకు.

ఒకప్పుడు హైస్కూల్లో చదివే రోజుల్లో కథలు వ్రాయాలని ఎంతగా ఉబలాటపడింది! కాలేజీ రోజుల్లో తను పంపిన కథలు తిరిగి వచ్చేయని ఎంతగా కుంగిపోయింది! అలాగే మొదటిసారిగా తన కథ అచ్చయినప్పుడు తను పొందిన ఆనందం వర్ణనాతీతం.

ఒకనాడు ఏ ఆత్మసంతృప్తి కోసం, తను రచనా వ్యాసంగాన్ని ప్రారంభించిందో ఆనాటి నుండి తను కోరిన సంతృప్తి ఏమాత్రం లభించకపోగా దానికి వెయ్యి రెట్లు మానసిక వ్యథ ననుభవించింది.

ఇప్పుడు తనకున్నవి రెండే రెండు మార్గాలు. ఒకటి రచనా వ్యాసంగానికి స్వస్తి చెప్పి సామాన్య స్త్రీ లాగా భర్త తోటి సుఖజీవనం సాగించటం, రెండో జీవిత బంధాలన్నీ తెంచుకుని కాల్పనిక జగత్తులో విహరిస్తూ గొప్ప రచయిత్రిగా పేరు ప్రతిష్ఠలు సంపాదించుకోవటం.

ఈ రెంటినీ అనుభవించే అదృష్టం తనకు లేదు. తను యిందులో దేన్ని వదులుకోవాలి? మొదటిదా, రెండవదా?

స్త్రీగా ఒక పురుషుడి భార్యగా రెండవ దాన్నే వదులుకుంటానికి సిద్ధమయిందామె.

మాధవి కదిలింది.

తన కథ లచ్చయిన పత్రికలు, వ్రాసి అచ్చుకు పంపని వ్రాతప్రతులు, సగం వ్రాసి వదిలేసిన రచనలు అన్నీ తీసుకుని అగ్గిపెట్టెతో సహా పెరట్లోకి వెళ్లింది.

తన రచనలన్నీ కుప్పగా పోసి నిప్పంటించింది. ఒక్కొక్క కాగితమే అంటుకోవటం ప్రారంభించి మూడు నిమిషాల్లో పెద్దమంట లేచింది.

ఆమె కళ్ల వెంబడి ధారాపాతంగా కురుస్తోంది కన్నీరు. తన చిన్ననాటి కలలు, పసితనపు ఆశలు అన్నీ రూపుదాల్చిన రచన లింకలేవు. ఇకనుంచీ తన హృదయంలో జనించే భావాలన్నీ కూడా హృదయంలోనే పడి మ్రగ్గిపోవలసిందే. అవి బయటకు వచ్చేందుకు వీలులేకుండా జీవితం తన హృదయం చుట్టూ ఒక దట్టమైన యినుప గోడను సృష్టించింది.

పైకెగ బాకుతున్న మంటలను చూస్తూ నిలబడిన మాధవి హృదయం, చేతికందివచ్చిన చెట్టంత కొడుకు మరణిస్తే అతని చితికి నిప్పంటించిన పితృ హృదయంలా పరితపిస్తోంది.

ఏమిటా పొగ వస్తోందని తల్లితో సహా బయటకు వచ్చిన శేఖర్ ఆ దృశ్యం చూస్తూనే నిలబడిపోయేడు.


ఆ మంటలలో పడి భస్మమైపోతున్న వేమిటో అతను వెంటనే గ్రహించేడు.

కాని తన భార్య హృదయంలో రగిలే జ్వాలలో పడి భస్మమైపోతున్న భావాలను అతడేనాటికీ అర్థం చేసికోలేడు.

ఆల్బో-సాంగ్

అన్ని వయసుల
వారికీ ఆదర్శక బలవర్ధకం

మీరు అన్నివిధాల ఆరోగ్యంగా వుండాలంటే మీకు ఆల్బో-సాంగ్ అవసరం. వృద్ధులకు, యువకులకు కూడా పటిష్టమైన శరీరాన్ని ఆరోగ్యాన్ని సంపాదించుటకు ప్రత్యేకమైన పదార్థాలు ఆల్బో-సాంగ్‌లో చేర్చబడ్డాయి. ఈ రోజు ప్రతి రోజూ కూడా ఆల్బో-సాంగ్ తీసుకోండి. సర్వదా మీరు ఆరోగ్యంగా వుంటారు.



జె. అండ్ జె. డీషేన్
హైదరాబాదు (దక్కన్).



నా విదేశయాత్ర

జమునారమణరావు



29 వ తేదీ ఉదయం పదకొండు గంటలకు 'మాస్ ఫిల్మ్ స్టూడియో'కు వెళ్లాం. మన వాహినీ స్టూడియో అంత పెద్దదిగా ఉన్నదది. యు. యస్. యస్. ఆర్. లో అన్నిటికంటే పెద్దది యిదేట! ఇక్కడ యింకో స్టూడియో కూడా వున్నది. ప్రతి రిపబ్లిక్‌లోను రెండు స్టూడియోలు వుంటాయిట. ఒకదాన్లో డాక్యుమెంటరీ, సైంటిఫిక్ చిత్రాలు మరొకదాన్లో ఫీచర్ ఫిల్మ్స్ తీస్తారుట! స్టూడియో అంతా చూపించారు. ముఖ్యంగా మేకప్ రూమ్స్ చూడాలని తొందరపడ్డాం. ముఖాకృతులను మార్చే 'మాస్క్'లు ఆ రూమ్‌లో ఉన్నవి. వాటిని సైంటిఫిక్ పద్ధతులతో తయారు చేస్తారు అక్కడే. ఈ మాస్క్‌లు ఎంతో మృదువుగా ఉంటవి. ఇవి ధరించినందువల్ల మొహానికి ఏవిధమయిన హానీ కలుగ కూడదని సైంటిస్టులు దగ్గరుండి వీటిని తయారు చేస్తున్నారు.

వారి రికార్డింగ్ థియేటర్, మిక్సింగ్ థియేటర్ వేటికవి విడిగా ప్రత్యేకించి ఉన్నవి. వీటన్నిటినీ చూపించి, షూటింగ్స్ జరుగుతున్న 'పెవిలియన్, (ఫ్లోర్) దగ్గరికి తీసుకు వెళ్లారు మమ్మల్ని. సర్కస్ నృత్యం అవాళ చిత్రీకరిస్తున్న దృశ్యం. దాదాపు 30 మంది డాన్సర్స్‌తోను బఫూన్ వేషగాళ్ళతోను సాంకేతిక నిపుణులతోను నిండి వున్నదా ఫ్లోర్. ఆ చిత్ర దర్శకునికి ఆయన భార్య అయిన నటికి మమ్మల్ని పరిచయం చేశారు. వారికి నేను తీసుకు వెళ్లిన కానుకలు గుర్తుగా యిచ్చాను. షూటింగ్ విధానం అంతా మన పద్ధతుల్లోనే జరుగుతున్నది. వారికి మంచి ఎక్విప్‌మెంట్స్, లైట్స్ అవీ ఎక్కువ. ముఖ్యంగా వారికి ఏది కావాలన్నా ప్రభుత్వ సహాయం వున్నందున నిమిషాల మీద సమకూర్చబడుతుంది.

మేము స్టూడియో చూస్తూండగా అక్కడో ఖాళీ స్థలంలో ఎన్నో ట్రాక్టర్లు, ట్రక్కులు, చిన్న సైజు విమానాలు ఉన్నవి. ఏదైనా యుద్ధరంగపు దృశ్యం ఎస్తే— పరిసరాలకు సహజత్వం వుండాలని పనికిరానివి కొన్ని, పనికొచ్చేవి కొన్ని స్టూడియోకి ప్రత్యేకించి ఏర్పాటు చేసింది ప్రభుత్వం. స్టూడియో చూశాక మాకు వారు నిర్మించిన ఒక డాక్యుమెంటరీ, ఒక ఫెరీటేల్స్ (జానపదం) బాలేడాన్స్, స్పానిష్ డాన్స్ చిత్రాలను చూపించారు. ఒక్క సైంటిఫిక్ చిత్రాలనే కాక, వారు కూడా మంచి కథలతోను, కామెడీలతోను అనేక చిత్రాలు నిర్మిస్తున్నారు.

ఆ తర్వాత అక్కణ్ణించి వెళ్ళి పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పాల్గొన్నాం. 'సోవియట్ లాండ్', 'సోవియట్ ఫిల్మ్' మొదలయిన ముఖ్య పత్రికా ప్రతినిధులు వచ్చారు. వారిలో పాతిక మంది ఆడవారు, ఒకరిద్దరు మగవారు ఉన్నారు. అందులో ఆడవారి సంఖ్య అధికం గనుక, తోటి స్త్రీనయిన నాకు ప్రాముఖ్యత యిచ్చారు. వారి దేశంలో నాకు బాగా నచ్చిం దేమిటని అడిగారు. నాకు యీదేశపు పిల్లలూ— వారి భావి జీవితానికి ప్రభుత్వం చూపే శ్రద్ధా నచ్చిందనీ చెప్పి, ఒక ప్రశ్న వేశాను. "మీ దేశంలో ఎక్కడ చూసినా ప్రతిపనీ ఆడవారే చేస్తున్నట్టు మేంచూడగలిగాం. మరి మగవారంతా ఏం చేస్తూంటారు?" అని. "మా దేశంలో సైన్స్‌కి, సైంటిస్టులకి ప్రాధాన్యత ఎక్కువ గనుక మగవారంతా చాలావరకు దానికి సంబంధించిన విద్యను, ఉద్యోగాల్ని నిర్వహిస్తూ వుంటారు. అదేకాక మా దేశంలో ఆడజనాభా ఎక్కువే!" అని వారు నవ్వారు. "మీ దేశంలో పిల్లలకు ప్రత్యేకంగా చిత్రాలు, నిర్మిస్తారా?" అని వారు అడిగారు. మా భారత దేశంలోనూ పిల్లల చిత్రాలు నిర్మిస్తారని చెప్పాం. "మాదేశం నచ్చిందా?" అంటూ వారు అడిగిన ప్రశ్నకు మేము సమాధానమిస్తూ "ఈ దేశమే కాదు. ఈ దేశపు ప్రజలు భారతీయులపట్ల చూపే ఆదరణ, హృదయపూర్వకంగా యిచ్చే స్వాగతం, మాకెంతో ఆనందాన్ని యివ్వడమేగాక— మరువ రాని ఒక అద్భుతమయిన అనుభూతిని కలుగ జేసిందని, భారత సోవియట్ దేశాల మధ్య స్నేహ సౌహార్ద్రాలను పెంపొందింపచేసేది యిటువంటి కళా ప్రతినిధులని ముఖ్యంగా యీ స్నేహం చిర కాలం వర్ధిల్లాలని వాంఛిస్తున్నామని, సోవియట్ వారు కూడా మా భారతదేశానికి కళా ప్రతినిధులుగా రావాలని, మేము యిక్కడవున్న 15 రోజులు మా దేశంలో వున్నట్లే అనుభూతిని పొందగాగామని చెప్పాము. మా కృతజ్ఞతను మనఃపూర్వకంగా వెల్లడి చేశాము. ఈ పత్రికా ప్రతినిధులగోష్ఠి పూర్తి కావటానికి మూడున్నర గంటలు పట్టింది.

మధ్యాహ్నం 'లంచ్' ఇండియన్ అంబెసీ మొదటి కార్యదర్శి అయిన వెంకటేశన్ గారింట్లో. వారు తమిళులు. ఆయన భార్య, పిల్లలతో నేను తమిళంలో మాట్లాడగానే వారు ఎంతో సంబరపడ్డారు. వారి మిసెస్ చాలా అందమయినది. మన సాంప్రదాయ సిద్ధమయిన అందమయిన, కాంచీపురం చీరలో మరింత బాగున్నదామె. మా అందరికి స్వయముగా వడ్డనచేసి— ఆవకాయ, అప్పడాలు, వడియాలు, పాయసం, తైర్‌వడలాంటి నవనవ పిండి వంటకాలతో మా కడుపులు నింపారు. మేము యిక్కడినుంచి లండన్ వెళుతున్నామని ఎందుకయినా మంచిదని తలచి, ఒక సీసాలో ఆవకాయ మాత్రం పెట్టివ్వమని అడిగాను. వెంటనే సీసా నిండా ఆవకాయ నింపియిచ్చారామె. "ఎందుకమ్మా మొహమాటం! లండన్‌లో మన ఇండియన్ రెస్టారెంట్స్ బోలెడున్నవి. భయం లేదులే!" అన్నారు గుమ్మడిగారు. "ఎందుకయినా మంచిది. నేను నా బాగ్‌లో పెట్టుకుంటాలెండి జాగ్రత్తగా!" అన్నాను. అక్కడ భోజనాలు ముగించుకుని హోటలుకి చేరుకున్నాం.

ఆ సాయంత్రం ఆరు గంటలకి ప్రపంచ ఖ్యాతి గాంచిన 'భోల్‌షాయ్ థియేటర్'లో 'ఒపెరా' వున్నది. ఒపెరా అంటే మ్యూజికల్ డ్రామా.

ప్రియ పాఠకులకు

ఇంతవరకు నేను రాసిన యీ వ్యాసాన్ని నా అభిమానులు చదివియీరచనపట్ల వారికేర్పడిన నిష్పక్షపాతమయిన అభిప్రాయాలను పత్రిక ద్వారాను, ఉత్తరాల ద్వారాను తెలిపినందుకు కృతజ్ఞత. వారందరికీ... నేను రచయిత్రిని కాను. ఏదోతోచిన అభిప్రాయాలను మామూలు మాటల ద్వారా బయట పెట్టానేగాని, నేనొక రచయిత్రిగా వీటిని రాయలేదు. యిందులో ఎన్నో తప్పులుండి ఉండవచ్చు. దాన్ని సహృదయముతో అర్థంచేసుకుని పాఠకులునాపట్ల చూపిన అభిమానాన్ని పురస్కరించుకుని మిగతా ప్రయాణ విశేషాలను కూడా రాయటానికి ఉపక్రమిస్తున్నా—

మీ అభిమాన నటి

జమున...

ఉచితము!

అమూల్ బేబీ పుస్తకము



అమూల్ బేబీ పుస్తకము ఇప్పుడు ఉచితంగా తల్లులకు ఇవ్వబడుతుంది.
గర్భధారణ, ప్రసవానికి ముందర జాగ్రత్త.
ప్రసవము, తల్లి పాలు, ఇతర ఆహారములు.
మిశ్రమ ఆహారమును అలవాటు చేయుట.
పిల్లవాని దినచర్య. పిల్లవాని అభివృద్ధి.
జబ్బులను అరికట్టుట. ప్రథమ చికిత్స.
శైశవమందలి సాధారణ రోగములు మరియు జబ్బుతో నున్న పిల్లవాని యొక్క సంరక్షణను గురించి వాస్తవికమైన అధ్యాయములు గల ఈ 48 పేజీల పుస్తకము సులభశైలిలో అగ్రగణ్యుడైన ఒక స్పెషలిస్టుచే వ్రాయబడినది.

ఈ క్రింది కూపన్‌ను నింపి
పోస్ట్ బ్యాగ్ 10124,
బొంబాయి-1కు,
ఖర్చుల నిమిత్తమై
60 పైసల స్టాంపులతో పంపండి.

పోస్టు బ్యాగ్ 10124కు, బొంబాయి-1
తెలుగులో వ్రాయబడిన అమూల్ బేబీ పుస్తకము యొక్క ప్రతిని ఉచితంగా నాకు పంపండి

స్పష్టమైన పెద్ద అక్షరములలో పేరు మరియు ఎడ్రెస్

TL 10th

ASP/AMF/55 TEL

నా విదేశయాత్ర

సంభాషణలు కూడా సంగీతంతో రాగయుక్తంగా చెబుతారు. ఈ నాటకాన్ని మేము చాలాసేపు చూడలేకపోయాం. ఆ భాష అర్థం కానందునో ఏమో గాని, మేము అంతగా ఆనందించలేక పోయాం. కాని, ఆ థియేటర్ మాత్రం తప్పకుండా చూడవలసిందే! పురాతనమయిన కట్టడం. మహారాజుల పాలెస్‌లా వుంటుంది. ఆ స్టేజిలో ఒకేసారి 200 మంది నటీనటులు పాల్గొనవచ్చు. కన్నుమూసి తెరిచేలోగా దృశ్యం మారిపోతుంది,

30 వ తేదీ ఉదయం. మొదటిసారిగా మాస్కోలో 'స్నోఫాల్' ఆరంభం అయింది. తెల్ల తెల్లగా మల్లెపువ్వు పైజులో కురియసాగింది. చూడటానికి ఎంత అందంగా వుందో చెప్పలేము. పదింటికి ప్రొఫెసర్ పుప్పాల లక్ష్మణరావుగార్ని చూసేందుకు వెళ్లాము. వారింట్లో మాకు 'బ్రేక్‌ఫాస్ట్'. కార్లో బయలుదేరి వెళుతుండగా యీ మంచువాన అందం చెప్పలేము. ప్రతికారు, బస్సు, అన్నిటిపైన పేరుకు పోయిన మంచు. నడిరోడ్లలో, గట్లపైన, చెట్ల పైన, ఇండ్లమీద చూస్తూ వుండగానే నిండి పోయింది. గాలిలో యిసుక రేణువుల్లా రోడ్‌పైన పరుగెడుతూ వుంది యీ మంచు. మంచు కరుగకుండా గాలిలో పరుగెత్తడం, ఎగరడం వింతగా అని పించింది మాకు. మిత్రులు చెప్పారు: ఆ దేశాల్లో యీ చలికాలంలో రెండు రకాలయిన మంచు వాన పడుతుందిట. ఒకటి 'డ్రై' స్నో. రెండు 'వెట్' స్నో. డ్రై స్నో పవుడర్‌లాగ పడి కరుగకుండా అలానే పేరుకుని గడ్డ కడుతుందిట! వెట్ స్నో ముద్ద ముద్దలుగా పడి వెంటనే కరిగి నీరవుతుందిట. వెట్‌స్నోకి అంతా భయపడతారుట! దీన్తో వానితో 'న్యుమోనియా' వస్తుందని కబుర్లు చెప్పుకుంటూ వారింటికి చేరాము. అప్పటికే అక్కడ మన ఆంధ్ర మిత్రులు కొంతమంది కొత్తవారు మాకోసం కూచున్నారు.

పుప్పాల లక్ష్మణరావుగారు మమ్మల్ని వారికి పరిచయం చేశారు. మా అందరికి 'వుప్కా' యివ్వబడింది. లక్ష్మణరావుగారు దాదాపు పదిహేను ఏళ్లుగా రష్యాలోనే వుండిపోయారు. వయసులో చాలా పెద్దవారు. వార్ని చూడగానే నాలో భక్తి, గౌరవాలు ఏర్పడ్డాయి. వారి భార్య స్వర్గస్తురాలయింది. అయినా ఆ వయసులో ఆయన ఒంటరిగా ఆదేశంలోనే వుండిపోయి, సాహిత్య సేవకు తన జీవితాన్ని ధారపోస్తున్నారు. వారికి కూడా మమ్మల్ని, ముఖ్యంగా కళాకారులుగా వెళ్లిన మమ్మల్ని చూడగానే— తన వార్ని, తన దేశాన్ని చూసినట్లుగా పొంగిపోయారు. ఎన్నో కుశలప్రశ్నలు వేశారు. నా వివాహం గురించి, అత్తమామల గురించి అడిగి తెలుసుకున్నారు. "అమ్మా ఒక్క తెలుగు పాట పాడు తల్లీ! ఈ రేడియోలో ఎప్పుడూ ఒకే సంగీతం విని విసుగ్గా వుంది" అని అడిగారు. పెద్దవారి మాట కాదనలేక పాడాను, మన తెలుగు ప్రతిభను చాటే పాట. శ్రీ కొండేపూడి రచన "పాడరా ఓ తెలుగువాడా, పాడరా! పాడరా మన తెలుగుదేశపు భవ్యచరితల దివ్యగీతం!" అనే యీ పాట నాకెంతో యిష్టం కూడాను. పాట విని అంతా ఆనందించారు. రెండుగంటలు అక్కడ గడిపి హోటల్ చేరాం.

నాలుగింటికి సోవియట్ సినిమాటోగ్రఫీ ముఖ్య

లను చూసేందుకు వెళ్ళాం. ప్రముఖ దర్శకులు, కళాకారులు వచ్చారు. భారతదేశాన్ని సందర్శించిన ప్రసిద్ధ దర్శకుడు 'అలెగ్జాండర్‌ఫోని వార్ అండ్ పీస్ కథానాయిక 'లుద్మిలా'ని, ప్రఖ్యాత గాయకుడు 'రషీద్' మొదలైనవారందరిని కలిశాము. ఈ రషీద్ మనదేశంలో చాలాకాలం నివశించి, మన సంగీతం నేర్చుకున్నారు. మన పాటలన్నీ పాడగలరు. ఆయన పాడిన పాటలు మనదేశంలో ఎంతో ప్రసిద్ధి కెక్కినవి. వీరందరికీ గుర్తుగా చిన్న చిన్న బహుమతులను యిచ్చాను. లుద్మిలాకు వెండి నెక్లెస్ మరొక ప్రఖ్యాత రష్యన్ తారకు గద్వాల చీరను, ఆమె ధరించిన గౌన్ పైనే స్వయంగా అక్కడే కట్టేశాను. అది కట్టుకుని ఆమె తిరిగి తిరిగి అందరికీ చూపించింది. లుద్మిలాతో చాలాసేపు ముచ్చటించాను. ఆమె ప్రఖ్యాత బాలేడాన్సర్. మొదటి చిత్రమే 'వార్ అండ్ పీస్'. ప్రస్తుతం అదే చిత్రం మూడవభాగంలో నటిస్తున్నది. నేను జ్ఞాపకచిహ్నంగా నా ఫోటో యిచ్చాను. ఆమెలో యెక్కువ ఆడ్రీ హెప్‌బర్న్ పోలికలు ఉన్నవి. చిన్న పాపాయిలా కనిపిస్తుంది. నేను నటించిన చిత్రాల సంఖ్య చెప్పగానే ఆశ్చర్యపోయింది. మన షూటింగ్ విధానం గురించి అడిగి తెలుసుకున్నది. అదే మా ఉత్సవంలోని ఆఖరి సమావేశం. ఎనిమిదింటి దాకా వున్నాం.

అక్కణ్ణించి హోటల్‌కి చేరి, టాయిలెట్ అయి అంగరం మన 'పదండి ముందుక' చిత్రం ఉత్సవంలో పాల్గొనడానికి థియేటర్‌కి వెళ్లాం. ఇక్కడొక ముఖ్యమయిన సంగతి చెప్పాలి. ఆ రోజు మధ్యాహ్నం రెండుగంటల వరకు మా చిత్రం ప్రదర్శించబడుతుందో, లేదోనని సందేహం కలిగింది ఎందుకంటే చిత్రం 'బాకు'లో వుంది. మేము యిక్కడ వున్నాం. బాకు నుంచి యీ ప్రింట్ ప్లేన్‌లో మాస్కో రావాలి. పొగమంచు లేకుండా వుంటేకాని విమానం రాదు. అందువల్ల వచ్చేదాకా సందేహమే! సాయంత్రం నాలుగింటి వరకూ ఏమవుతుందోనని మేం ఆతృతగా ఎదురు చూడసాగాం. ఆ ఒక్క రోజు తప్పిందంటే తిరిగి ప్రదర్శించే అవకాశం లేదు, అక్కడికీ 27 నాటికి ఫిల్మ్ ఉత్సవాలు ముగిసినా, తిరిగి మన చిత్రానికి ప్రత్యేకంగా అవకాశం యివ్వబడింది. ఇది కూడా పోతుందేమోనని భయపడ్డాం. మా భయాన్ని పారదోలుతూ నాలుగింటికి "పదండి ముందుకు" ప్రింటు బాకునుంచి వచ్చింది. ఈ రీల్స్ తెచ్చిన వ్యక్తిని అడిగాము, అక్కడివారు యీ చిత్రాన్ని ఎలా లైక్ చేశారని. చాలా బాగున్నదని చెప్పాడతను. మాకెంతో ధైర్యమూ, ఆనందమూ కలిగాయి. నాకు తిరిగి మరొక అనుమానం పట్టుకుంది. 'నాలుగింటికి రీల్స్ వచ్చాయి. ఎప్పుడు ప్రజలకు తెలుస్తుంది? ఈ కొద్ది టైమ్‌లోనూ జనం ఏం వస్తారు?' అని నీరసపడ్డాను కాని, ఆ సినిమా థియేటర్‌లోకి అడుగు పెట్టగానే ఆశ్చర్యపోయాను. హాలు నిండా జనం కిటకిట లాడుతున్నారు. ఇంత జనం ఎలా వచ్చారని వారినే అడిగాను. ఒక్క రేడియో ఎనౌన్స్‌మెంటుతో వచ్చారని చెప్పారు. అది వినగానే ఆ దేశ ప్రజలకు మన భారతీయ చిత్రాల పట్ల ఎంత ఆసక్తి వున్నదో తెలుసుకోగలిగాను.

యధావిధిగా మిమ్మల్ని ప్రేక్షకులకు పరిచయం చేసింది మా మంత్రిణి. మన చిత్రం గురించి వారు మా పట్ల కనపరచిన అభిమానానికి కృతజ్ఞత తెలియచేశాను, మా ముగ్గురి తరపున నేను— మధుసూదనరావుగారు మాట్లాడాం. ఈ కార్యక్రమం ముగించి మేము ప్రేక్షకుల మధ్య కూచున్నాం. వారి రియాక్షన్ గమనిస్తూ. రష్యన్ కామెంట్రీ నడుస్తూ వుంది. ప్రజలు ప్రతిమాటను, భావాన్ని అర్థం చేసుకుని లీనమవుతున్నారు. విషాద సన్నివేశాల్లో వెక్కివెక్కి ఏడ్వసాగారు. మిగతా సినిమాల కంటే మా చిత్రంలో గంభీర, విషాద ఘట్టాలు అధికం గనుక, చిత్రం పూర్తి అయ్యేంత దాకా నిశ్శబ్దంగా అందులో లీనమైపోయారు ప్రేక్షకులు.

చిత్రం అంతంలో మన ప్రియ నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూని చూడగానే, కరతాళధ్వనులతో థియేటర్ మారుమోగింది. వారికి మన సంగీతం, నాట్యాలు చాలా యిష్టమని మేము గమనించాం. మా చిత్రంలో కూడా వున్న రెండు పాటలు అలానే వుంచి వుంటే బాగుండేదనిపించింది. అయినా వారు ఆ లోపాన్ని వ్యక్తపర్చలేదు. అంతా నవ్వుముఖాలతో మాకు వీడ్కోలు యిచ్చారు. మన తెలుగు సోదరులు, లక్ష్మణరావుగారు సినిమా పూర్తి కాగానే మా దగ్గరికి వచ్చి తమ సంతోషాన్ని వెలిబుచ్చుతూ— మాకొక రష్యన్ వనితను పరిచయం చేశారు. "సినిమా చాలా బాగుందండీ, మీ తెలుగు సినిమాలంటే నాకు చాలా యిష్టం!" అన్నదామె. స్పష్టమయిన తెలుగులో. ఒక్కసారిగా మేము నోళ్ళు ఆవులించాం. ఆమె తెలుగు సాహిత్యాన్ని రష్యన్‌లోకి అనువదిస్తారుట! ఆమెకు మన తెలుగుభాష పట్ల వున్న అభిమానానికి మాకెంతో ఆనందం కలిగింది. ఆమెతో తెలుగులో చాలాసేపు ముచ్చటించాము. మమ్మల్ని ఇంకా చూడాలనే ఆపేక్ష కొద్దీ ప్రేక్షకులు బయటకు వెళ్లి చూస్తూనే వున్నారు. అద్దం కిటికీలలోంచి ఒక వృద్ధురాలు నన్ను తన దగ్గరకు రమ్మని సైగ చేసింది. మా మధ్య అద్దం అడ్డుగా వుంది. 'కరోషో' అంటూ ఆ అద్దం మీద ముద్దు పెట్టుకుంది. నేనూ కూడా ఆమెకు దగ్గరగా వెళ్లి అద్దం పైనే ముద్దు పెట్టుకొన్నాను. మా వాళ్ళందరూ మా చుట్టూ మూగారు. అందరి దగ్గరా శలవు తీసుకుని హోటల్‌కి వెళ్లాం.

డిసెంబర్ మొదట తేదీన మా లండన్ ప్రయాణం. కాని, ఆ రోజు పొగమంచు ఎక్కువగా వున్నందున మరునటి రోజు వాయిదా పడ్డది. తొమ్మిదింటికి బయటికి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నాను. తలుపు తట్టిన చప్పుడు. తలుపు తీశాను. ఎదురుగా 'లుద్మిలా సవలీవా' (వార్ అండ్ పీస్ కథానాయిక) కనిపించింది. అంత హఠాత్తుగా ఆమె నన్ను చూసేందుకు రావటం ఎంతో ఆశ్చర్యం కలిగించింది. అదే అన్నాను. మిమ్మల్ని చూడటానికి వచ్చాను. మీ ఫోటో నా దగ్గర వుంది నా ఫోటో మీ కిచ్చి వెళదామని అన్నది. ఒక పావుగంట కూచుని షూటింగ్ వున్నందున తన ఫోటో నాకు యిచ్చి వెళ్లిపోయింది. ఎంత మంచితనం, వినయం అనిపించింది.

పదిన్నరకు లెనిన్ మ్యూజియమ్ చూశాం. పన్నెండింటికి 'పెనరమా' చూశాం. ఇది అద్భుత మధుర కళా సృష్టి. 300 అడుగుల చుట్టు కొలత, 50 అడుగుల ఎత్తున 8 విభాగాలతో కూడిన కాన్వాస్‌పై నెపోలియన్‌తో జరిగిన యుద్ధరంగాన్ని చిత్రకారుని కుంచె చిత్రించింది. మనం మధ్య నించుని చుట్టూ చూస్తే ఎటు చూసినా యుద్ధరంగం కనిపిస్తుంది. అలా చూడగా, చూడగా మనం ఆ సైనిక బలాల మధ్య వుండిపోయినట్టూ మన చుట్టూ యుద్ధం జరుగుతున్నట్టూ అనుభూతిని పొందగలం. సహజత్వం ఉండిన చిత్రశాల అది చిత్రకారుని సృష్టి అభినందించకుండా వుండలేము.


ఒంటి గంటకు హోటల్‌కి వెళ్ళా మన సోదరులతో చెప్పము విన్న మీరు మమ్మల్ని భోజనానికి పిల్చారు. ఈ పూట మేమే పిలవని పేరంటానికి వస్తున్నామని!.. కూరగాయలు తెప్పించమని, వంట చేయడానికి, తినడానికి వస్తున్నామని తెలియజేశాము. సాయంత్రం అయిదింటికి వారి ఫ్లాట్‌కి వెళ్ళాం. వంటలు చేసుకుని, భోజనాలు ముగించి హోటల్‌కి చేరాం.

2వ తేదీ ఉదయం సామానంతా సర్దుకొని తెలుగు సోదరులందరికీ మా కృతజ్ఞత తెలియజేసుకున్నాము. వారూ మేము వెళ్లి పోతున్నందుకు ఎంతో బాధపడ్డారు. మా కృతజ్ఞతకు వారు సమాధానం చెబుతూ "ఏమండీ, మీరు అంత కృతజ్ఞతలు చెప్పనవసరంలేదు. ఆంధ్రదేశంలో మీ దర్శనానికి మేమంతా ఎంతో తహతహ లాడతాం. శెలవుదినోత్సవాలకు వచ్చినపుడు మిమ్మల్ని చూడటానికి ఎన్నో అవస్థలు పడాలి అలాంటిది మీరు యిక్కడికి వచ్చి మాతో ఒకరిగా కలిసి మెలిసి తిరగడం, అందులోనూ ఏమాత్రం గర్వం లేకుండా మాతో మీరు 'మూవ్' కావడం మా అదృష్టమని అనుకుంటున్నాం" అన్నారు ఎంతో నమ్రతగా.

అటువంటి సోదరుల్ని వదిలి రావాలంటే నాకు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. భారతదేశం చేరగానే ఉత్తరాలు రాస్తామని మళ్లీ కృతజ్ఞతలు చెప్పి అందరితో మాస్కో ఎయిర్‌పోర్టు చేరాం. ఇండియన్ ఎంబసీ వారు, కినిమాటోగ్రఫీ ముఖ్యులు, తెలుగు సోదరులందరూ మాకు వీడ్కోలు యివ్వటానికి వచ్చారు. ఆ 15 రోజులు వారంతా మా పట్ల చూపిన ఆదరాభిమానాలను తలచుకొంటూ యీ ప్రముఖ దేశాన్ని ఇక్కడి ప్రజల్ని మళ్లీ చూడగలమా అనిపించింది. జరిగిన ఉత్సవాల మధుర స్మృతులు గుర్తు కొచ్చి కలలా గడచిపోయిందే కాలం అనుకున్నాను. ఈ అనుభూతులతో హృదయం బాధతో బరువెక్కగా చేతిలోని సరంజామా కూడా అంత కంటే భారంగా తయారయింది. 'దస్ విదన్యా' (గుడ్ బై) చెప్పి బరువయిన అడుగులతో ఎయిర్ ఫోర్ట్ వదిలి ఎయిర్ ఇండియా ప్లేన్‌లో ఎక్కాము. మా విమానం భూభాగాన్ని వదిలే దాకా కర్చీఫులు గాలిలో ఎగురుతూనే ఉన్నవి.

ఈ పర్యటనానుభవాన్ని వ్యాస రూపంలో లిఖించేటప్పుడు అదంతా ఒక కలలా వుండి, అప్పుడే విదేశాల నుంచి వచ్చి రోజులైపోయిందా అనిపిస్తుంది. 'లాంగ్ లివ్ సోవియట్ కినిమాటోగ్రఫీ!'

(ఇంకా వుంది)



బియ్యంలో వడ్లుమాత్రం ఉండక రాళ్ళు విడ్లు కలిసి ఉంటాయి ఎందుకు?

—జి. వి. సుందరాదేవి, పుత్తూరు.

ఒకటి— రాతియుగాన్ని జ్ఞాపకం చేసుకోడానికి రెండోది ఈ దౌర్భాగ్యపు కలియుగాన్ని అర్థం జేసుకోడానికి.

సినిమాల్లో కనిపించే పార్కుల్లో ప్రేమ విహారాలు, ప్రేయసీ ప్రియుల జలక్రీడలు, పూలతోటల్లో పరిహాసాలు నిజజీవితాల్లో కనిపించవు. కనిపించినా సినిమాల్లో చూసి ఆనందించిన వాళ్ళే— బయట వీటిమీద విరుచుకు పడతారు, ఎందుకు?

— వి. వి. సుబ్బారావు, చింతలపల్లి.

నిజ జీవితంలో ఆనందంగా బ్రతకడమే కష్టంగా వున్న ఈ దేశంలో తెరమీద కనపడే నీడల్ని చూచిలయినా ఆనందించవచ్చని.

హాస్య నటులు విషాద చిత్రలలో రాణించగలరా?

కె. కామేశ్వరరావు, పర్లాకిమిడి.

రాణించడానికి పరిమితులు లేవు

ప్రపంచ మంతా సినిమా పరిశ్రమను ఒక్కసారిగా నిషేధిస్తే ఎలా ఉంటుంది?

జె. వి. జి. సుందర్, హైదరాబాద్.

యిప్పటి పరిస్థితిమాస్తే, ఆరోజు కూడా వస్తుందేమో?

హాస్య సన్నివేశాలలో సాధారణంగా భార్యలు వివిధ రూపాలలో భర్తలను హింసిస్తున్నట్లే చిత్రీకరిస్తూంటారు, ఎందుకు?

—బి. రాధాస్వామి, విశాఖపట్టణము.

తదరినానా ... ఎంత వారైనా ... కాంత దాసులే గా ... సరిగమపదనిస..

సెన్సారు బోర్డులో అంతా బ్రహ్మచారులను నియమిస్తే......?

కె. కృష్ణమూర్తి, వేడంగిపాలెం.



శ్రీమద్రమారమణ గోవిందో హరి.

నేటి యువతీ యువకులు ఎక్కువగా సినిమాల్లో నటించాలని కుతూహల పడుతున్నారు. ఎందుకు? వారికి మీరిచ్చే అమూల్య సలహా ఏమిటి?

—టి. రామారావు, ఖమ్మం.

యువతీ యువకులు తప్పకుండా రావలసిందే! ముందు అనుకరణ తగ్గించాలి. నాటకాల్లో నటిస్తూ పెద్దల అడుగుజాడల్లో నడుస్తే తప్పక అవకాశాలు వస్తాయ్!

మనలో మనమాట. ప్రఖ్యాత గాయనీమణులైన శ్రీమతి సుశీల, లతా మంగేష్కర్‌లు ఒక్కలాగే ఉంటారెందుకు?

—పి. లక్ష్మి, హైదరాబాద్.

సరస్వతి పుత్రికలు గనక!

సినిమాల్లో రౌడీలకు గళ్ళలుంగీ, రంగు బనీను గుర్తులు. మరి బయటి రౌడీలకు?.....

—కె. విజయ, శివవరం.

చె... చె... చె... చేసే

కూ...కూ...కూసీలే!

కొన్ని సినిమాల్లో హీరోను యిద్దరు అమ్మాయిలు ప్రేమించినట్లు చూపి, ఒక అమ్మాయిని (డైరెక్టరు) చంపేస్తారు. రెండవ అమ్మాయినిచ్చి హీరోకి పెళ్లి చేస్తారేం? ఇద్దరినీ పెళ్లి చేసుకొని భరించలేడా ఆ హీరో?

—ఎం. శంకర్, వెల్లటూర్.

హీరో ధరించలేడని కాదు-చట్టం సహించలేదని!

సాధారణంగా సినిమాలో 'హీరోయిన్ హీరో'తో మాట్లాడినపుడు 'మీరు' అని, పాటలు పాడినపుడు 'నీవు' అని, రెండు రకాలుగా సంబోధించడం జరుగుతుంది ఎందుకు?

మాచర్ల జ్యోతి, హైదరాబాద్.

'మీరు' అనేది గౌరవ సూచకం. 'నీవు' అనేది ప్రేమసూచకం.

మానవుడు డబ్బును సృష్టిస్తున్నాడా? లేక డబ్బు మానవుని సృష్టిస్తుందా?

బి. సబిత్, అనంతపురం.



పైసాలోనే వుంది పరమాత్మ! డబ్బు ఎంతవనైనా చేస్తుంది. కొంటుంది సృష్టిస్తుంది.

కొన్ని సినిమాలలో దేవుడిముందు హీరోయిన్ నిలబడి చేతులు మోడ్చి దేవ దేవ అని ప్రార్థించే సరికే— దేవుడు ప్రత్యక్ష మవుతాడు. మేము ఎంత చేసినా, ప్రత్యక్షం కాడు, ఎందుకు మరి?

—పి. వెంకటేశ్వర్లు, గుడ్లూరు.

సినిమాలో కనిపించే దేవుడు భద్రయ్యతోనో, వీరాజుతోనో మేకప్ వేయించుకున్న వ్యక్తి, మీకు దేవదేవుడు ప్రత్యక్ష మవడానికి యింకా టయిముంది. భక్తితో పూజిస్తానే వుండండి. తప్పక ప్రత్యక్ష మౌతాడు.

మీరు ఓ రచయిత ఎందుకు కాగూడదు?

యస్. శేషమ్మ, కంభం.

కావాలనేవుంది- కానీ-తిక్క నా, పోతనా దెబ్బతింటారని ఊరుకున్నాను.

హాస్యనటులు లేకపోతే నేటి చిత్రాల గతి ఏమిటుంది?

మురళీధరరావు, ఖర్గపూర్.

ఏమీ కాదు! ట్రాజెడీ అవుతుంది.

మీ "శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న" ఎంతవరకూ వచ్చాడు? ఎప్పుడొస్తాడు?

పి. గోపాల్‌రావు, ఆలూరు.

'రామన్న' అష్టకష్టాలు పడి, 'మర్యాద రామన్న' బిరుదు సంపాదించుకుని, 'శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న'గా రాజయి, దర్బారులో ప్రవేశించి రాజ్యాన్ని రామ రాజ్యంగా పాలించటం వరకు వచ్చాడు. తొందరపడకండి, త్వరలోనే వస్తాడు.

ఈ పత్రికకి మీ ఫోటో ముఖ చిత్రంగా ఎప్పుడైనా చూశారా?

బి. ఏ. నాగేంద్రబోస్, మడకశిరా.

చూశాను (19-11-65 సంచిక) నా అభిమానులంతా చూసి, నేను చాల అందంగా ఉన్నానని కూడా వ్రాశారు.

బ్లాక్ మనీ ఎక్కువగా సినిమాతారల వద్దనే ఎందుకుంటుంది?

వై. నాగరాజా, వరంగల్.

వేస్తున్న పన్నులకు ఊపిరాడక.

మీరు ఎప్పుడూ గీతాంజలినే మీ హీరోయిన్‌గా ఎన్నుకుంటారు ఎందుకు?

జి. సీతాదేవి, కోరుకొండ.

ఎన్నుకునేది నేను కాదు. ప్రొడ్యూసరు.

మీరు ఏదయినా జానపద చిత్రంలో విలన్‌పాత్ర ధరించి, కత్తిపట్టి యుద్ధం చేస్తుండగా చూడాలనుంది. నా కోరిక నెరవేరుతుందంటారా?

బి. రామారావు, హైదరాబాద్.

'కార్తవరాయని కథ'లో విలన్ పాత్ర ధరించి యన్. టి. ఆర్ చేత దెబ్బలు తిన్నానే! యింకా మీ కోరిక తీరలేదా?

మీరు సైకిల్ కొరకు సినిమాలో చేరాలని పత్రికలో పరిచయము చేసుకున్నారుకదా! ఇప్పటికి మీ ఆశయం నెరవేరి వుండవచ్చునే! యింకా ఎందుకు నటిస్తున్నారు?


వాదిరాజా, కర్నూలు.

కొన్నది రు. 150-00 లకు. దాని

హాస్యనటుడు అల్లు రామలింగయ్య

* నేను మీకంటే హాస్యనటుడిగా ఎక్కువ పేరు ప్రఖ్యాతులు పొందితే ఏం చేసుకుంటారు?

బచ్చు సత్యనారాయణ, కొత్తపాలెం




ఒక చిరునవ్వు, ఒకముద్దు, ఒక షేక్‌హేండ్ యిస్తే బాగుంటుందనుకుంటాను.

రిపేరింగ్ రు. 1500-00 లు అయినది. యింకెంత అవుతుందో? అర్థం కావడంలేదు. దానికోసమే నటిస్తున్నాను.

మీరు సైకిల్ కొనాలని మద్రాసువచ్చి సినిమాలో చేరారే, ఇంతకీ సైకిల్ కొన్నారా?

వై. ఈరన్నరావు, ఆదోని.



ఓ......

పెద్దవాళ్ళు పిల్లలు లాగా ఎందుకు ఏడ్వలేరు?

మట్టా రామారావు, వాల్తేరు



అదే పెద్దవాళ్ళనున్న గమ్మత్తు.

ఎందుకు?

కొందరు ఏడ్చినా నవ్వినట్టుగా వుంటుంది.

కొందరు నటీనటులు ఉన్నతస్థితికివెళ్ళి పెద్ద పేరు సంపాదించుకున్నా, అకస్మాత్తుగా మళ్ళీ ఏ చిత్రంలోనూ కనిపించరెందుకండీ?

ముంతాజ్ బేగం, గణపతినగరం.

సంపాదించుకున్న పేరు ప్రతిష్టలు పోగొట్టుకోకుండా ఉండటానికి

మీరు స్వంతంగా చిత్రాల్లో పాడగలిగికూడ ఎందుకు పాడరు?

డి. అరుంధతి, హైదరాబాద్.

అమ్మ బాబోయ్! పిఠాపురం, మాధవపెద్ది నామీదకి యుద్ధానికి రారూ!



కొత్త నటి శ్రీదేవి

తండాగాము మగవాడుకదా! మరి ఆడదానిని పిలిచినట్లు – చండవగాము రావే, జాబిల్లి రావే! అని పిలుస్తారెందుకు?

టి. యస్. శంకర్రావు, పామిడి.



ముద్దుకి 'నో' లింగభేదం!

మీ సినీలోకంలో చౌకగా దొరికే ప్రేమ మాత్రం, బ్లాక్ మార్కెట్లో కూడా కరువై పోయింది ఎందుకని?

యస్. చంద్రశేఖరరెడ్డి, తెనాలి.


సినిమాలో 'ప్రేమ' మీరు అనుకున్నంత చౌకగా ఎప్పుడూ దొరకదు బ్రదర్! నిరాశపడకుండా దొరికేంత వరకు ప్రయత్నిస్తూనే వుండండి–బ్లాక్ మార్కెట్ లో మాత్రం వద్దు–డేంజర్!

మీకు దేవుడు ప్రత్యక్షమయితే ఏం కోరుకుంటారు?

జి. ఆర్. వల్లి, కోరుకొండ.

దేవదేవా! అడుగడుగునా నిన్ను ధ్యానిస్తూ, అనంతమైన ఈ కళా సముద్రాన్ని యిరవై నాలుగేళ్ళుగా ఈదుతున్నాను. యిన్నాళ్ళకు నా తపస్సు ఫలించింది. ప్రప్రథమంగా హాస్య కథానాయకుడిగా నటిస్తూ నేను తీస్తున్న శ్రీ శ్రీ శ్రీ మర్యాద రామన్న చిత్రం, నా ప్రేక్షకులతో పాటు నీవుకూడ చూసి, ఆశీర్వదిస్తూ నవ్వులవాన కురిపించు తండ్రీ అని

పద్మనాభం



మరాఠా నాయకుడు...

109 కన్నా రావు.

అసలే కరువుతో అల్లల్లాడిపోయిన ఈ రాష్ట్రం భవిష్యత్తు ఎలా ఉంటుందో వూహించటం కష్టం.

వ్యాఖ్యానాలు

20 ఏళ్లగా పరిపాలిస్తున్న కాంగ్రెసు పార్టీ బలహీనతలని ఇప్పటికి ఎందరో క్షుణ్ణంగా అనుశీలించారు, ఇంకా అనుశీలిస్తూనే ఉన్నారు!

పై ఎన్నికలని బట్టి స్థూలంగా కొన్ని వ్యాఖ్యానాలకి సాహసించవచ్చు. బిజూ పట్నాయక్, అతుల్య ఘోష్ వంటి 'నాయకు'లని జవహర్‌లాల్ నెహ్రూ కూడా అరికట్టలేదు. వారి నిరంకుశ దుష్పరిపాలన ప్రజలలో అసహ్యం కలిగించిందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

బీహార్ కరువు సమయంలో శ్రీ కె. బి. సహాయ్ వర్గం వారి నిర్దాక్షిణ్య వైఖరి అక్కడి వారికి వారిపట్ల ఏహ్యభావం కలిగించినదని అన్నా తప్పులేదు. (రెండు చోట్ల ఓడిపోయి, ఒకచోట డిపాజిట్ కోల్పోయిన శ్రీ సహాయ్‌ని అధికారంలో ఉంచటానికి ఇష్టపడిన వారిలో శ్రీ కె. కామరాజ ఒకరని లోగడ వార్తలు వెలువడ్డాయి) వామపక్షాల వారు మరి కొంత ఐకమత్యం చూపించినట్లయితే బీహార్‌లో కాంగ్రెసు మరింత దుర్గతినేదివో! ప్రతిపక్షం వారు పరస్పర సహకారంతోనే కేరళ, ఒరిస్సా బెంగాల్‌లలో కాంగ్రెసుని వోడించగలిగారు (రెండు చీలిక కమ్యూనిస్టు పార్టీల వైరం బెంగాల్‌లో ఈ ఐకమత్యాన్ని, సహకారాన్ని కొంత తగ్గించిందని భావించవచ్చు.)

కేరళ గురించి ప్రత్యేక వ్యాఖ్యానం అనవసరం. కాని అసలే వోడిపోయిన కాంగ్రెసు, రెండు కమ్యూనిస్టు పార్టీలకన్నా ఎక్కువ వోట్లు తెచ్చుకున్న విషయం మాత్రం గమనార్హం. అంతః కలహాలు కాంగ్రెసు వోటమికి బాగా తోడ్పడి ఉంటాయి.

మద్రాసులో కాంగ్రెసు నాయకులు సోషలిజం గురించి మాట్లాడుతూనే ధనికవర్గాలని సన్నిహితం చేసుకుని కృత్రిమ బలాన్ని ప్రదర్శించగలిగారు,

ఎన్నికలు

(11–వ పేజీ తరువాయి)

కొన్ని చారిత్రాత్మక కారణాల వల్ల కాంగ్రెసు 'తత్వం' లోని ముఖ్యాంశాలని కొన్నిటిని ఎన్నడూ స్వీకరించని ఇక్కడి ప్రజలు తమిళేతర ద్వేషమే ప్రధాన సూత్రంగా కల ఒక పార్టీని ఎన్నుకున్నారు. (విచిత్రం ఏమిటంటే ద్రా. ము. క. ప్రముఖులు చాలా మంది 'అసల'యిన తమిళులు కారు; మలయాళం తెలుగు, కన్నడం, 'అంశాలు' కలవారు. చివరికి ద్రా. ము. క. ముఖ్య సలహాదారుడయిన శ్రీ రాజగోపాలాచారి గారు బ్రాహ్మణ కులానికి చెందినవాడు. కాంగ్రెసు మీద కోపంతో 'బ్రాహ్మణ మేధావులు' చాలామంది బ్రాహ్మణకులం తమ శత్రువులయిన ఆర్యుల సంతతికి చెందినదని దూషించే ద్రావిడ మున్నేట్ర కజగానికే వోట్లు వేశారు. వీరి వోట్ల సంఖ్య అతిస్వల్పమయింది కాని ఎవరో అన్నట్లు, 'ఒకప్పుడు బ్రాహ్మణులే అన్ని ఉద్యోగాలూ సంపాదించుకుంటున్నారని ప్రచారం చేసే జస్టిస్ పార్టీ నుంచే ద్రా. ము. క. పెరిగింది. కాంగ్రెస్ బ్రాహ్మణుల పార్టీ అనే ఆరోపణని ఒకసారి శ్రీ రాజేంద్ర ప్రసాద్ ఖండించవలసి వచ్చింది. నేడు కాంగ్రెసు కింద తమకి అన్యాయం జరుగుతోందనే బ్రాహ్మణులు చాలామంది ద్రా. ము. క.కి వోట్లు వేశారు!'

కేంద్రం

ఇది రాసేప్పటికి 479 లోక్‌సభ సీట్లనిండాయి. వాటిలో 253 కాంగ్రెసుకి వచ్చాయి. కేంద్రంలో కాంగ్రెసుకి మెజారిటీ— ఎంత చిన్నదయినా!— లభించిందన్నమాట.

పై ఫలితాలలో గమనించదగ్గ కొన్ని ముఖ్యమయిన విషయాలు—

1. 25 సీట్లకి పైన సంపాదించుకున్న పార్టీలు (కాంగ్రెసుకాక): కుడి కమ్యూనిస్టులు, స్వతంత్ర జనసంఘం, ద్రా. ము. క లు మాత్రమే.

2 లోక్‌సభలో సగానికిపైగా కాంగ్రెసు సీట్లు గెలిచిన ముఖ్య రాష్ట్రాలు: ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, హర్యానా, కాశ్మీర్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మైసూర్, పంజాబ్.


3. సగానికి తక్కువ లోక్‌సభ సీట్లు గెలిచిన రాష్ట్రాలు: గుజరాత్, కేరళ— మద్రాసు ఒరిస్సా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బెంగాల్.

4. కాని, గుజరాత్‌రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసు దే పైచెయ్యి. రాజస్థాన్‌లోనూ, కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పరచినా లోక్‌సభకి సగానికి తక్కువమంది సభ్యులనే పంపగలుగుతుంది.

5. కేరళ, బెంగాల్, మద్రాసు, ఒరిస్సాలలో పై సమస్యలేదు. అక్కడ ప్రభుత్వాలు ఏర్పరచే వర్గాలే లోక్‌సభలోనూ ప్రాతినిధ్యం కలిగి ఉంటాయి.

6. ఉత్తరప్రదేశ్ ఫలితాలు పూర్తిగా వచ్చేదాకా ఇక్కడి పరిస్థితిని గురించి వూహాగానాలు చెయ్యటం కష్టం! కాని, కాంగ్రెస్ లోక్‌సభలో సుమారు సగం సీట్లు సంపాదించుకునే అవకాశాలు ఉన్నాయి.

పైన వివరించిన వాటన్నిటినీ కలిపి చూస్తే కొన్ని సందేహాలు వస్తాయి.



"ఇప్పుడు నేనెవర్ని ప్రధానిని చేయాలి.."
(హిందుస్తాన్ టయిమ్స్ సౌజన్యంతో),

—కొత్త ప్రధానమంత్రిని కేంద్రకాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఎన్నుకునేట్లయితే అది ఎటువంటి విధానం అవలంబించాలి?

—ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, హర్యానా, కాశ్మీర్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, మైసూర్, పంజాబ్‌లమధ్య ఒప్పందం కుదిరి వాటి కాంగ్రెసు సభ్యులంతా ఒకే వ్యక్తిని బలపరుస్తారా?

—గుజరాత్, రాజస్థాన్‌లలో కాంగ్రెసు ప్రభుత్వమే ఉన్నా, వాటిలోక్‌సభ (కాంగ్రెసు) సభ్యుల వైఖరి ఎలా ఉంటుంది?

—అసలే కాంగ్రెసు ప్రభుత్వానికి అవకాశంలేని కేరళ, మద్రాసు, ఒరిస్సా, బెంగాల్‌ల మాట ఏమిటి?

—భారత్‌దేశం కేంద్రరాజకీయాలకి కీలకం అయిన ఉత్తరప్రదేశ్ పాత్ర ఎలా ఉంటుంది?

ఈ ప్రశ్నలకి సమాధానాలు ఇవ్వటం కష్టంకాని ఆసమాధానాలలోనే కొత్త ప్రధానమంత్రి ఎన్నిక సమస్య ఇమిడి ఉందంటే అతిశయోక్తి కాదు.

అంతేకాక, ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, హర్యానా, కాశ్మీరు, మహారాష్ట్ర మధ్యప్రదేశ్, మైసూర్‌లకాంగ్రెసు నాయకులు ప్రధానమంత్రి ఎన్నికలో ముఖ్యపాత్ర వహిస్తారని అంటేకూడా అతిశయోక్తి కాదు.

బీహార్, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లు ఎటువంటి పాత్రవహిస్తాయో చెప్పటం కష్టం.

భారత దేశప్రధానమంత్రి ఎన్నిక ముఖ్యమయిన విషయమేకాని ప్రధానమంత్రి ఎన్నికయిన తర్వాత కేంద్ర— రాష్ట్ర సంబంధాల మాట ఏమిటి? ఒరిస్సాలో స్వతంత్రపార్టీ ప్రభుత్వంపట్లను చూపగలిగే సహనం, కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం పట్ల చూపగలదా?

అతిస్వల్పమయిన మెజారిటీతో ఢిల్లీలోని కాంగ్రెసు కేంద్రప్రభుత్వం 10, 11 రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలతోను, 5, 6 రాష్ట్రాలలో కాంగ్రెసుకి వ్యతిరేకంగా ఉన్నపార్టీలు నిర్మించిన రాష్ట్రాలతోనూ ఎలా నెగ్గుకు వస్తుంది? భారత దేశం సమయిక్యత మాట ఏమిటి? —ఆర్. ●



''ఇద్దరు మొనగాళ్ళు''లో కృష్ణకుమారి

చిత్రలహరి

కామమంజరి ప్రొడక్షన్స్‌వారు భయానక చిత్రం ఒక దాన్ని ప్రారంభించారు. గతనెల 20 వ తేదీ ఉదయం 7—10 గం. లకు గోల్డెన్ స్టూడియోస్ లోని 'బి' ఫ్లోర్ లో ముహూర్తం జరిపారు. తొలి షాట్ శ్రీ వెంకటేశ్వరస్వామిపైన తీశారు. మొదటి రోజు షూటింగులో ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న రాజశ్రీ, శోభన్‌బాబు పాల్గొన్నారు. బాలయ్య, వాణిశ్రీ, రాజబాల, కుమారి పద్మజ, అల్లు రామలింగయ్య, నాగయ్య, రావి కొండలరావు, ఛాయాదేవి యితర ముఖ్య పాత్రధారులు. కథ: కొమ్మూరి సాంబశివరావు, మాటలు: పాటలు: ఆరుద్ర, సంగీతం: సుసర్ల దక్షిణామూర్తి, కెమెరా: యస్. యస్. లాల్, కళ: రాజేంద్రకుమార్, నిర్మాతలు: పి. నరసింగరావు, జి. గోపాలశర్మ, దర్శకుడు: గురుదేవ్.

*　　　*　　　*


ఈ సంవత్సరం పరిచయం అవుతున్న కొత్త దర్శకుల్లో శ్రీ గురుదేవ్ ఒకరు. ఈయన రాజ్యం ప్రొడక్షన్‌లో చిరకాలం సహకార దర్శకునిగా శ్రీ కమలాకర కామేశ్వరరావుగారి దగ్గర పనిచేసి, విశేషమయిన అనుభవం గడించిన యువకుడు.

*　　　*　　　*

"తల్లి కూతురునేపు చూడాలి!'' అన్నారు పి. పుల్లయ్యగారు. "హేపీగానా?'' అడిగింది ఛాయాదేవి. "హేపీ యేమిటే, మధ్యరకం!'' అన్నది కృష్ణకుమారి. కొత్తవును. క్లాకారిలో హేపీ యేమిటి, మధ్యరకానే!'' అంటూ సరిదిద్దుకున్నది ఛాయాదేవి. ఆమెపక్కనున్న చెలికత్తెకు నవ్వొచ్చినట్లుంది కాబోలు, గట్టిగా నవ్వేసింది. "ఎందుకే సీకు (నవ్వు) రావు?'' అడిగింది. ఈసారు నోటిదగ్గర చెయ్యి అడ్డం పెట్టుకుని మరీ నవ్వింది అమ్మాయి. ఛాయాదేవికి ఒళ్ళు మండుకొచ్చి, "ఈసారి సికిలా అంటే నరుకుతాను చూడు!'' అన్నది. అక్కడున్న వాళ్ళంతా యీ మాటలకు ఘొల్లుమన్నారు.

*　　　*　　　*

ఈ సందడి శ్రీ దేవి ప్రొడక్షన్స్‌వారి 'భువనసుందరికథ' సెట్‌లది. ఈ చిత్రం తాలూకు షూటింగు ముమ్మరంగా సాగుతున్నది. మూడువంతుల చిత్రం పూర్తి అయింది. యన్. టి. రామారావు, కృష్ణకుమారి, మిక్కిలినేని, ఉదయ్‌కుమార్, వాణిశ్రీ, జయశ్రీ, ధూళిపాళ, ముక్కామల, సత్యనారాయణ ముఖ్య భూమికలు పోషిస్తున్నారు. కథ: జి. వి జి , సంభాషణలు: బి. ఎల్. ఎన్. ఆచార్య, సంగీతం: ఘంటసాల: కళ: వాలి, కెమెరా: సి. నాగేశ్వరరావు, దర్శకుడు: సి పుల్లయ్య, నిర్మాత: తోట సుబ్బారావు.




'గొల్లభామ'లో విజయనిర్మల

*　　　*　　　*

శ్రీ యస్. వి. రంగారావు నటిస్తూ వున్న రెండు దశాబ్దాలకుపైగా అయింది. ఈ ఇరవై ఏళ్ళలోను నటుడుగా విభిన్నపాత్రల్లో రాణించారు. వైవిధ్యంగల పలుభూమికల్ని యిపుడాయన ధరిస్తున్నారు. దక్కని ఆశయాలుకల వ్యక్తి శ్రీ రంగారావు. నటుడుగా ఒక పక్కనుంచి బిజీగా ఉంటూనే, యస్ వి. ఆర్. ఫిలిమ్స్‌వారి "చదరంగం'' చిత్రానికి మరోపక్కనుంచి దర్శకత్వం వహిస్తున్నారు. నటుడిగానేకాక, దర్శకుడుగా కూడా ఆయన సెట్లో





'శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న'లో పద్మనాభం

సింతో ఉత్సాహంగా పని చేస్తారు. కళా వాశిబి తీయాల్సి ఉంటే, అది ఆయనకు కావలసినట్లు వచ్చే దాకా చిత్రీకరిస్తారు. అలాంటి పట్టుదల, కార్యదీక్ష రంగారావుగారిలో వుండటం నేనెప్పుడూ గమనించాను. [illegible] "చదరంగం" సెట్స్‌పై ఆయనను కలిసినప్పుడు మూడు వంతుల చిత్రం పూర్తి అయిందని, మరికొంత ఇన్‌డోర్‌లోనూ కొంత అవుట్‌డోర్‌లోనూ మాత్రం మిగిలి వుందని—ఏప్రిల్ మాసాంతానికి చిత్రం రెడీ అవుతుందని చెప్పారు. జమున, యస్. వి. రంగారావు, హరనాథ్, రమణారెడ్డి, ధూళిపాళ, రాజబాబు, రామకృష్ణ, సూర్యకాంతం, అంజలీదేవి, రమాప్రభ ముఖ్యతారాగణం. రసవత్తరంగా సాగిన ఒక కుటుంబ గాథ ఈ చిత్రానికి ఇతివృత్తం. రచన: డి. వి.



'భువనసుందరి కథ'లో కృష్ణకుమారి

నరసరాజు, గీతాలు: దాశరథి, సంగీతం: టి. వి. రాజు, కెమెరా: చంద్రశేఖర్, కళ: ఏ. కె. శేఖర్, స్టిల్స్: మోహన్ (బదర్స్), నిర్మాత: బడేటి సత్యనారాయణ. పూర్ణా పిక్చర్స్‌వారి ద్వారా ఈ చిత్రం విడుదల అవుతుంది.


*　　*　　*

జయభారత్ ఫిలిమ్స్ అనే కొత్తసంస్థ "చిట్టి బాబు—పొట్టి దెయ్యం" పేరుతో ఒక హాస్యరస జానపద చిత్రాన్ని ఆరంభించనున్నది హైదరాబాద్‌లో. కాంతారావు, పద్మనాభం, రాజశ్రీ, సంధ్యారాణి, [illegible]ంగి, ప్రభృతులు ముఖ్యపాత్రలు పోషిస్తారు. సంగీతం: రాజన్, నాగేంద్ర, కెమెరా: డబ్ల్యు. ఆర్. సుబ్బారావు నిర్వహించే ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలు, దర్శకత్వం: జి. కృష్ణమూర్తి బి.ఏ., నిర్మాతలు: జి. యస్. గుప్త, వెంకటసత్యం. మార్చి నెల నుంచి హైదరాబాదులోని [illegible] మూవిటోన్



"నువ్వే" లో [illegible]

VENUS TUTORIAL COLLEGE, MADRAS-17.
స్థాపితం: 1960 | (**53-A**, ఉస్మాన్ రోడ్డు, త్యాగరాయనగరు) || ఫోన్: 440603
బెనారస్ & ఆంధ్రా మెట్రిక్యులేషన్ (మార్చి 1968)
(1) బెనారస్ & ఆంధ్రా మెట్రిక్యులేషన్ జూనియర్, సీనియర్ తరగతులు జూన్ 1967 మొదటి వారములో ప్రారంభము. (2) కాలేజి ప్రవేశపరీక్షలో వచ్చు మార్కులనుబట్టి ఆయా తరగతులలో సీట్లు ఇవ్వబడును. (3) క్లాసులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గం.ల వరకు జరుగును. (4) పోస్టలు ట్యూషన్ లేదు. లేబొరేటరి వసతికలదు. (5) అప్లికేషన్ ఫారం, ప్రాస్పెక్టసు 50 పై.
Y. RAMOJIRAO, M.Ed., Principal.



MTP-1-P-1-65/66 TL

చిత్రలహరి

స్టూడియోలో యీ చిత్రం రెగ్యులర్ షూటింగ్ జరుగగలదని తెలుస్తున్నది.

* * *

వాసు మూవీస్ వారి "మా వదిన" చిత్ర నిర్మాణం పూర్తి అయి, రీరికార్డింగ్ జరుపుకొంటున్నది. శరత్‌బాబు నవల "రామేర్ సుమతి" ఆధారంగా నిర్మించబడిన యీ చిత్రంలో కృష్ణకుమారి, కాంతారావు, మాస్టర్ బాబు, బేబీ మల్లిక, యస్. వి. రంగారావు, ప్రభాకరరెడ్డి, నాగయ్య, ఛాయాదేవి, మీనాకుమారి మున్నగువారు నటించారు. సంభాషణలు: మద్దిపట్ల సూరి, సంగీతం: అశ్వద్ధామ, కెమెరా: ఎం. కె. రాజు, కళ: చలం, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ, నిర్మాతలు: బాబూరావు, ప్రసాద్.

* * *

వీనస్ పద్మినీ కంబైన్స్ వారి సాంఘిక చిత్రానికి గత నెలలో కొంత పని జరిగింది. కృష్ణ, యస్. వి. రంగారావు, రామ్మోహన్, శోభన్‌బాబు, పద్మనాభం, వాణిశ్రీ, భారతి, అంజలీదేవి ముఖ్యపాత్రలు ధరిస్తున్నారు. సంభాషణలు: ఆరుద్ర, సంగీతం: కె. వి. మహాదేవన్, కెమెరా: రామమూర్తి, దర్శకుడు: వి. మధుసూదనరావు, నిర్మాత: టి. గోవిందరాజన్, అసోసియేట్: టి. వి. యస్. శాస్త్రి.

* * *

నవజ్యోతి ఫిలిమ్స్‌వారి "ఇదా ప్రపంచం" చిత్రం షూటింగు చకచక కొనసాగుతున్నది. గుమ్మడి, నాగయ్య, చలం, సత్యన్నారాయణ, గీతాంజలి, భారతి, బేబీ ఇందిర, బేబీ మల్లిక మున్నగువారు నటిస్తున్నారు. రచన: భమిడిపాటి రాధాకృష్ణ, సంగీతం: టి. చలపతిరావు, కెమెరా: లక్ష్మణ్ గోరే, దర్శకుడు: ఎం. మల్లికార్జునరావు, నిర్మాతలు: ఎం. సాంబశివరావు, జి వందనం.

* * *

ఇందిరారమణ పిక్చర్స్ వారి జానపద చిత్రం "సత్యమే జయం" మార్చిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాజశ్రీ, శోభన్‌బాబు జి. వరలక్ష్మి, గుమ్మడి, రామకృష్ణ, ప్రసన్నలక్ష్మి, వాణిశ్రీ, రాజబాబు, బాలకృష్ణ, రమణారెడ్డి, ముక్కామల ముఖ్యపాత్రధారులు. రచన: జి. కృష్ణమూర్తి, సంగీతం: కోదండపాణి, కెమెరా: కన్నప్ప, కళ: బి. నాగరాజన్, దర్శకుడు: పి. వి. రామారావు బి.ఏ., నిర్మాత: టి. సి. సుబ్బాప్ప.

* * *

రాజ్యం ప్రొడక్షన్స్ సంస్థ చాలా కాలం తర్వాత మళ్ళీ ఒక సాంఘిక చిత్రాన్ని నిర్మించే సన్నాహంలో ఉన్నది. ఈమధ్య ఆ సంస్థ అధినేత శ్రీ శ్రీధరరావు గార్ని కలిసినపుడు "నాగేశ్వరరావు యీ చిత్రంలో నాయకుడుగా నటించగలరనీ, మిగిలిన తారాగణం ఎన్నిక యింకా పూర్తి కాలేదనీ సాంకేతిక నిపుణులు వీలయినంతవరకూ తమ గత చిత్రాలకు పని చేసిన వారే ఉండగలరనీ" చెప్పారు. హైదరాబాద్‌లో నిర్మించబడే యీ చిత్రం కార్యకలాపాలు ఏప్రిల్ నుంచి ఆరంభం అవుతవి.

—మోహన్‌కుమార్

పుస్తకాలు

నాకు చచ్చిపోవాలనివుంది
(కథల సంపుటి)

రచన : శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ : క్రౌన్ 1/8 సైజు 196 పేజీలు వెల రు 3లు : ప్రతులకు విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ—2

"నిజంగా నిజంగా నాకుచచ్చిపోవాలని వుంది" అంటూ మొహానికి చేతులు కప్పుకుని బావురు మంది వరలక్ష్మి. (నాకు చచ్చిపోవాలనివుంది)

"నన్ను క్షమించరూ? నన్ను . నన్ను . వారం రోజుల క్రిందట నాకో పాడుకల . పీడకల వచ్చింది" అని బాధవెళ్లబోసుకున్నది హేమ (నవ్వింది జాబిల్లి)

ఇద్దరి బాధా ఒక్కలాంటిదే, ఒక్కటే అయితే, వలాలు గడించిన అనుభవంకంటే శేఖర్‌వల్ల హేమ నేర్చుకున్న పాఠం గొప్పది

* * *

చదువూ సంస్కారమూ గలది విశాల క్రాడి పోయాడు, తల్లి విరక్తువు 'నాఆలోచన లెందుకూ కొరగాకుండా పోయాయి నేననుకున్న దేమీచెయ్య లేక పోయాను' అనే నిస్పృహ (తృప్తి)

పద్మ చదువుకున్నదే అత్తింట అడుగు పెట్టగానే చదువుసంధ్యలకు తిలోదకాలివ్వక తప్పలేదు 'ఇలాంటి కష్టవిష్కారాలు ఏమీచెయ్యలేవు తప్ప కుండా ఓ రోజువస్తుంది మనం సుఖపడటానికి' —ఇదీఆమె ఆశ (ఓరోజు వస్తుంది)

* * *

అయితే, విశాలకూ, పద్మకూ మధ్య ఒకటే తృప్తి—భర్త తమను అర్థం చేసుకున్నాడన్నది

* * *

ఆడపిల్ల ఎంత చదువుకున్నా మరీ మగరాయుళ్లా వుంటే బాగుండదు, నాజూకుగా వుండాలి పని పాటులు తెలియాలి

అందరికీ నచ్చిన అమ్మాయి రావుకి నచ్చలేదు (సంబంధాలు)

కోడలిగా అత్తగారి ముందు గర్వంగా తలెత్తుకో లేక పోయింది, కమల (కమల)

—కారణం?

* * *

డ్యాన్సు ప్రోగ్రాం అంటే చెవికోసుకుంటుంది కమల ప్రోగ్రాంపెట్టుకుని, పతీసమేతంగా రెడీ అయింది

సిద్ధం— ఓచుట్టం!—

'వేళాపాళా లేదు చుట్టాలు రావటానికి'—విసు క్కుంది మర్యాదచెయ్యక తప్పలేదు అయితే— మర్నాడు పొద్దున చేతిలో ఐదుపదులు నాట్యంచెయ్యగా ఆమె మనసు ఏమంది?— (చుట్టమై చూడొచ్చి)

* * *

'తమ్ముడు రాఘవరావు ఓమంచి రచయిత కావాలి ఆదివాకోరికలలో ఒకటి' (వాకోరిక)

అందుకే ఆమెవిమర్శ ఇది రాఘవరావు ధానికేకాదు. 'కాబోయే కథకులకు కూడా పనికొచ్చేదికదా'

* * *

'అగ్నిమనసు'—చిట్టచివరి చిన్నకథ అన్నిటిలోకీ తలమానికం, హృదయాన్ని కదిలించి వేస్తుంది.

'నాకేమీ ఆరోగ్యం వేనెట్టుకోను, వెధవ చీమిడి ముక్కువాడూను అధరామృతం కారిందికారినట్టే వుంటుంది. ఇవ్వాళే ఇస్త్రీబట్టలు వేసుకున్నాను . ప్లీజ్!—ఉయ్యాల్లో వేసెయ్యి!— నాకేమీఇష్టంలేదు'—ఇవి కన్నతండ్రి శివరాం తొలిమాటలు

మరి, అతని మలిమాటలు?—

'నన్ను క్షమించు శశీ!— నామూర్ఖత్వం నాకు బాగా అర్థమైంది బాబు జన్మకి మవ్వొక్కదానివే కారణంకాదు నేనుకూడా ఇక నన్నెప్పుడూ యిలా శిక్షించకు శశీ!—యేడీ?— బాబుని భుజం మీద వేసుకుంటాను నువ్వు అన్నం తిను'

శివరాంలో ఇంతటి మార్పుకి కారణం?— శశి విధించిన శిక్ష ఏమిటాశిక్ష?—చదివి తెలుసుకోవాలి

ఈసంపుటిలోని కథలు తొమ్మిదీ నవరసభరితాలు కావు రచయిత్రి పాఠకులకు అందించాలనుకున్న తొమ్మిది సందేశాలు తొమ్మిది అభ్యుదయ భావాలు సంస్కరణాభిలాష తొణికిసలాడే తొమ్మిది జీవిత తరంగాలు.

చదువుతున్న కమల
(సాంఘిక నవల)

శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ రచన. క్రౌన్ 1/8 సైజు 179 పేజీలు వెల: రు 2—50, ప్రచురణ ముప్పాళ సీతారామస్వామి పబ్లికేషన్స్, ఎన్ ఎ డి పోస్టు—విశాఖపట్నం—9

కమల మనికమల అందరు కమలల్లాంటిదీ కాదు. చదువుకున్న కమల ఎన్నో పుస్తకాలు చదివింది, చదువుతూంది ఉత్తచదవటమేకాదు, స్టడీచేస్తుంది స్టడీచేసి బోలెడన్ని విషయాలు తెలుసుకుంటుంది పుస్తకాల విజ్ఞానాన్ని జీవితానికి అన్వయించుకోవాలని ప్రయత్నిస్తుంది

మధుమూర్తి కమలమ్మ మగిడు, శేషమ్మకొడుకు వెంకటాపయ్యగా రబ్బాయి అటు అర్థాంగిని కాదన లేడు, ఇటు తలిదండ్రుల కెదురు చెప్పలేడు

శేషమ్మ— వెంకటాపయ్య మధుమూర్తికి తల్లీ, తండ్రీ కమలకి అత్తామామ ఇద్దరికిద్దరే ఆకాలపు మనుష్యులు వాళ్ల ధోరణేవాళ్లది ఇతరుల మంచి చెడ్డలతో వాళ్లకి పనిలేదు వాళ్లకి తోచదు, ఒకళ్లు చెబితే వినరు

రెండూ రెండూ నాలుగు ఈ నలుగురి మనస్తత్వాల చిత్రణతో ఈనవల పిల్లకితోడు మరి ముగ్గురు బుడతలు— రాముం, ప్రేమ, కుమార్

ఒకనాడు— వంటివాడికి ముస్తాబు చేసి, కమల కొంటెగా భర్తకేసిచూసింది "ఇకమీరు డాక్టరుదగ్గరికి వరిగెత్తండి"

కంగారు పడ్డాడు, మూర్తి—కుర్రవాడి కేమ యిందోనని

"మనకి పిల్లలు చాలు," అంటూ నవ్వింది కమల.


—ఇదే మన చదువుకున్న కమలకీ, ఇతర కమలలకీ తేడా.

పెద్దపెద్ద డాక్టర్లు కూడా చెప్పలేని—చెప్పినా నచ్చచెప్పలేని— నచ్చచెప్పినా నప్పించలేని 'ఫామిలీ ప్లానింగ్'సూత్రాన్ని ఎంత సున్నితంగా మనాయా సంగా ఎబ్బెట్టు లేకుండా, హితవుగా చెప్పారు, శ్రీమతి రంగనాయకమ్మ!—

సామాన్య సంసారులు—అంటే, అందా తుగా అందరూకూడా చదువుకున్న కమలనించి నేర్చుకో వలసిన విషయాలు ఎన్నయినా ఉన్నాయి ఒక్కసారి పాత్రలుతో పాటు కమల ఒక పాత్రే అయినా, నవల చదివాక ప్రతి ఇల్లాలూ ఒక 'చదువుతున్న కమలగా' తయారవుతుంది

కథలో చప్పచప్పగా ఉన్న మధుమూర్తితో చివరికి వచ్చేసరికి అంతటి చైతన్యం కలిగటం నిజంగా ఆశ్చర్యమే!—ఆ చైతన్యానికి కారణం— కమలాయుత్రి రచయిత్రి రంగనాయకమ్మ గారా?—

(శివకుమారి)●



ఆ పి - యు పి ...

సాంస్కృతిక గోష్ఠి

అల్లూరి రామకృష్ణహయ్యర్ సెకండరీ పాఠశాలలో ఇటీవల విద్యార్థులచే ఏర్పాటుచేయబడిన గోష్ఠిలో మాటాడుతూ, మాజీ ప్రిన్సిపాల్ శ్రీ గుర్రం సుబ్బరామయ్య తెలుగు సాహిత్యములు కవిత్రయము యొక్క ప్రత్యేక విశిష్టతను గురించి ఉపన్యసించారు. కవిత్రయము, హోమర్, వర్జిల్ షేక్స్పియర్లకు ఎంత మాత్రము తీసిపోరని చెప్పారు.

కవిత్రయ యొక్క ఉదాత్తభావములను ఆంధ్రేతర ప్రపంచమునకు అందజేయు నుద్దేశ్యముతో వారు మహాభారతమును ఆంగ్లభాషలోనికి (Blankverse) అనువదించు ఉద్యమము మూడు వత్సరముల క్రిందట మొదలిడి యిప్పటికి విరాటపర్వము నుండి అనుశాసనిక పర్వము వరకు 42,017 చరణములను పూర్తి చేసిరి. అందుకొన్ని చరణములను ఆలాపించి సభికులను ముగ్ధులను చేసిరి.

శ్రీ అల్లంపాటి రమణారెడ్డి అధ్యక్షత వహించిరి శ్రీ యం. నరసింహాచారి ఉపన్యాసకుని సభికులకు పరిచయము చేసిరి. డాక్టరు ఎ. వి. రమణారెడ్డి వందన సమర్పణ చేశారు.

రైల్వే కల్చరల్ అసోసియేషన్

ద్రోణాచలం 'రైల్వే కల్చరల్ అసోసియేషన్' వారు రిపబ్లిక్ దినోత్సవాలు జరుపుకున్నారు. వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు చెయ్యటమేకాక కొందరు ప్రముఖ కళాకారులని సన్మానించారు.

బృందావన్ ఫైన్ ఆర్ట్సు

మైలాపూర్‌లోని బృందావన్ ఫైన్ ఆర్ట్సు ఆధ్వర్యంలో భరత నాట్య ప్రదర్శనము, చిల్డ్రన్ గార్డెన్ స్కూలు పిల్లలచే 'గిరిజా కల్యాణం' నృత్య నాటికను పాఠశాల ఆవరణలో ఇటీవల ప్రదర్శించారు. ప్రొఫెసర్ పి. సాంబమూర్తిగారు అధ్యక్షత వహించారు. (బ. వి.)

ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఆవడిలోని ట్యూబ్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఇండియా వారి కేంటీన్‌ను ఇటీవల ఆవిష్కరించారు. ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ బర్మింగ్‌హామ్ (యు.కె.) చెయిర్మన్ శ్రీ లార్డ్ ప్లవుడెన్ ప్రారంభోత్సవం జరిపారు. ట్యూ. ఇ. (ఇం) చెయిర్మన్ సర్. ఎ. రామస్వామిమొదలియార్ అధ్యక్షత వహించారు. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎ. యమ్. యమ్. అరుణాచలం అతిథుల్ని ఆహ్వానించారు.

సంగీత నాటకపోటీల సదస్సు

ఆంధ్రప్రదేశ్ సమాచార పౌర సంబంధశాఖ యాజమాన్యాన కృష్ణాజిల్లా సంగీత నాటక పోటీల సదస్సు బందరు లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌వారి ఓపెన్ ఎయిర్ థియేటరులో ఈమధ్య నిర్వహించబడింది.

ప్రారంభంలో కృష్ణాజిల్లా పౌర సంబంధాధికారి శ్రీ యస్. దొరస్వామిరెడ్డి స్వాగతం చెప్పారు. సదస్సును సుప్రసిద్ధ దేశభక్తులు శ్రీ కొడాలి ఆంజనేయులు ప్రారంభించారు. ప్రభుత్వ న్యాయవాది శ్రీ తురగా వెంకటరావు అధ్యక్షత వహించారు.

కృష్ణాజిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి కాతిరిన్ జయకర్ జాన్సను బహుమతీ ప్రదానం జరిపారు. శ్రీ ఎస్. దొరస్వామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

* * *


పెక్కు నాటక ప్రదర్శనాల్లో ఉత్తమ నటి బహుమతి పొందినది శ్రీమతి డి. సభారంజని అని, ఉత్తమ ద్వితీయ నటి బహుమతి పొందినది శ్రీమతి చంద్రకళ అని గమనించగోర్తాము. సం॥

పెద్దడుకి వేత

(51 వ పేజీ తరువాయి)

తోనూ, ఏది ఒడ్డునూ లంకలనూ బిందువులతోనూ సూచించాం. ఇందులో ఉన్న నాలుగు శీర్షములూ బేసివే. కనుక ఇది అసాధ్యమని వేరే చెప్పే దేమిటి?

అభ్యాసంకోసం ఈ క్రింది ముగ్గులు ప్రయత్నించండి.



Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S.Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

సైంటిస్టులు

నొప్పిని అతి శీఘ్రంగా తొలగించునట్టి విధానమును

కనుగొన్నారు

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'

ఇప్పుడు, మొదటిసారిగా భారతదేశంలో ప్రవేశపెట్టబడినది

క్రొత్త మేలు సాధనమ్ము : "ఆస్ప్రో" యొక్క కీర్తిగల సంస్థలో, నొప్పి సమస్య మీద పని చేస్తున్న సైంటిస్టులు ఇప్పుడు, క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను కనుగొన్నారు — ఇది బాధను అతి శీఘ్రంగా పోగొట్టే సాధనము.

మైక్రోఫైన్డ్ అంటే ఏమిటి : మైక్రోఫైన్డ్ అంటే, ఆస్ప్రోలోని నొప్పిని పోగొట్టే పదార్థము మునుపటి కన్న చిన్నగా క్రొత్త ప్రత్యేకమైన పద్ధతిలో చెయ్యబడినది. ప్రతి మాత్రలోను ఇప్పుడు ఇంచుమించు 15 కోట్ల అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, రెండింతల కన్నా ఎక్కువగా నొప్పిని పోగొట్టే శక్తి అతి శీఘ్రంగా పని చేసి, మునుపటి కన్న శీఘ్రంగా నొప్పిని తొలగించును.

అతి శీఘ్రంగా పని చేస్తుంది-చాలా సేపు వుంటుంది : క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రోలోని చురుకైన పదార్థము సునాయాసంగా, అతి త్వరగా ఇమిడి శరీరమందు 6 నుండి 7 గంటల దాకా వుంటుంది. అందువలనే, మైక్రోఫైన్డ్ ఆస్ప్రో అతి శీఘ్రంగా నొప్పిని తొలగిస్తుంది, మరియు చాలా సేపు వుంటుంది.

తీసుకోవడం చాలా సులభము : క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను మీకు ఇష్టమైనట్లు తీసుకోవచ్చును. అలాగే కాని, నీళ్లలో కలిపి కాని, ఒక గ్లాసుడు నీళ్లతో కాని, లేక వేడి పానీయముతో కాని తీసుకోవచ్చును.

దీనికోసం క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను వాడండి : నొప్పి, తల నొప్పి, ఒళ్లు నొప్పి, పంటి పోటు, కీళ్ల నొప్పి, జ్వరములో కూడిన ఒణుకు, ఫ్లూ, ఒళ్లు నొప్పులతో కూడిన జ్వరము, గొంతుకనొప్పి.

మోతాదు : పెద్దవారికి : రెండు బిళ్లలు, అవసరమైతే మళ్లీ వేసుకోవచ్చు. పిల్లలకు : ఒక బిళ్ల, లేక డాక్టర్ సలహా ప్రకారము వేసుకోవలెను.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' ఈ విధంగా పనిచేస్తుంది



బిళ్లలోని అణువు ఎంత పెద్దదిగా వుంటే అంత నెమ్మదిగాను అది ఇముడుతుంది — అందువల్ల ఇది, నొప్పి తగ్గడానికి చాలా సేపు లగాలి.



ఇది మైక్రోఫైన్డ్ చెయ్యబడుట వలన, ప్రతి, క్రొత్త మైక్రోఫైన్డ్ ఆస్ప్రో, బిళ్లలోను ఇంచుమించు 15 కోట్ల అతి సూక్ష్మమైన అణువులు వుంటాయి. అందువలన, ఇది అతి త్వరగా ఇమిడి, అతి శీఘ్రంగా నివారణ నిచ్చును.

క్రొత్త మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో', నొప్పిని, నివారించుటకు, ఇప్పుడు మీకు లభించే వాటిలో అతి అద్భుతమైన సాధనము.





క్రొత్త

మైక్రోఫైన్డ్

'ఆస్ప్రో'

అతి శీఘ్రంగా నొప్పిని తొలగించును

నికోలస్ ఉత్పత్తి